'జాతికి జల సౌభాగ్యం కల్పించిన రోజే
నాకు అసలైన పండుగ రోజు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM
పేజీలు: 14+4 వెల: ₹ 6.50
సంపుటి: 18
సంచిక: 289

శుక్రవారం 9-1-2026

రూ.8 లక్షల కోట్ల సంపద ఆవిరి

వెంటాడిన వాణిజ్య ఉద్రిక్తత.. సెన్సెక్స్ 780 పాయింట్ల పతనం - బిజినెస్‌లో

క్వార్టర్స్‌లో సింధు

మలేసియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో మెరిసిన స్టార్ షట్లర్ - స్పోర్ట్స్‌లో

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌లోని దుండిగల్ పోలీసుస్టేషన్‌లో హెడ్-కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న **మాలోత్ స్వరూప** తెలుగులో అభియోగపత్రం దాఖలు చేసిన తొలి మహిళగా రికార్డు సృష్టించారు. దీంతోపాటు పోలీసు పరిభాషలో ఫైనల్ రిపోర్టుగా పిలిచే నివేదికనూ తెలుగులో రూపొందించి, ఉన్నతాధికారికి సమర్పించిన తొలి అధికారిణిగా రికార్డుకెక్కారు. తాను పనిచేస్తున్న పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ పోలిశెట్టి సతీష్‌తోపాటు కమిషనర్ మస్తీపురం రమేష్‌లు దీనికి స్ఫూర్తి అని స్వరూప చెప్తున్నారు. ఆ 'తొలి తెలుగు మహిళ' దీని పూర్వాపరాలను 'సాక్షి'తో ఇలా పంచుకున్నారు.

తెలుగులోనే తొలి ఛార్జి'షీ'ట్

తెలుగులో అభియోగపత్రం దాఖలుచేసిన తొలి మహిళా పోలీస్

సాధారణంగా ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే అధికారిక ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఆంగ్లంలోనే ఉండటం పరిపాటి. 'జెన్-జెడ్'ను మినహాయిస్తే... గ్రామాల్లోనే కాదు, పట్టణాలు, నగరాల్లోనూ ఆ భాషపై పట్టు ఉన్న వారు చాలా తక్కువ. దీంతో అనేకమంది ఆ సమాచారాన్ని తెలుసుకోవడానికి బాగా చదువుకున్న వారిమీద ఆధారపడాల్సిందే. ఇక పోలీసు విభాగం విషయానికి వస్తే తమ వద్దకు వచ్చే ఫిర్యాదు తెలుగు భాషలో ఉన్నా... అధికారులు దాన్ని ఆంగ్లంలోకి తర్జుమా చేసి మరీ కేసు నమోదు చేస్తారు. దర్యాప్తు, కేసు డైరీలతో పాటు ఛార్జిషీట్ అనే అభియోగపత్రం కూడా ఇంగ్లీషులోనే రూపొందించి న్యాయస్థానానికి సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మినహా దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల పోలీసు విభాగాలూ తమ మాతృభాషలోనే కార్యకలాపాలు సాగిస్తుంటాయి. అనివార్య కారణాల వల్ల తెలుగు రాష్ట్రాల్లో మాత్రం ఇది అమలు కావట్లేదు. ప్రస్తుతం సైబరాబాద్ పోలీసు కమిషనర్‌గా ఉన్న మస్తీపురం రమేష్ గతంలో హైదరాబాద్ ఈస్ట్‌జోన్‌కు డీసీపీగా పనిచేశారు. అప్పట్లో తెలుగును పోలీసు విభాగంలో అమలులోకి తీసుకురావడానికి ప్రయత్నించారు. ఆయన స్ఫూర్తితోనే అప్పట్లో చాదర్‌ఘాట్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేసిన పోలిశెట్టి సతీష్ 2021లో రెండు కేసులకు సంబంధించిన అభియోగ పత్రాలను తెలుగులో రూపొందించి కోర్టుకు సమర్పించారు.

గతంలో సైబరాబాద్ పోలీసు కమిషనర్‌గా పని చేసిన అవినాష్ మహంతి హెడ్-కానిస్టేబుల్ స్థాయి అధికారులను దర్యాప్తు అధికారులుగా మార్చారు. కొన్ని కేసుల్ని వీళ్లే దర్యాప్తు చేసి, అభియోగపత్రాలు దాఖలు చేసేలా వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

మాది మెదక్ జిల్లా. నేను దుండిగల్‌లోనే పుట్టిపెరిగాను. అక్కడి జిల్లా పరిషత్ స్కూల్ నుంచి ఇంటర్మీడియట్ వరకు తెలుగు మీడియంలో చదివాను. గ్రాడ్యుయేషన్ మాత్రం ఇంగ్లీషు మీడియంలో పూర్తి చేయాల్సి వచ్చింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిర్వహించిన తొలి రిక్రూట్‌మెంట్‌లోనే కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాను. ప్రస్తుతం హెడ్-కానిస్టేబుల్ హోదాలో పని చేస్తున్నాను. ఇటీవల డీజీపీ బి. శివధర్ రెడ్డి చేతుల మీదుగా 'సైబర్ యోధ' అవార్డు అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను. సైబర్ క్రైమ్ కేసుల్లో పెండెన్సీ లేకుండా చూసినందుకు నాకీ అవార్డు లభించడం చాలా సంతోషం.

– స్వరూప, హెడ్-కానిస్టేబుల్
దుండిగల్ పోలీసుస్టేషన్

తెలుగులోనే ఉంటే న్యాయం జరుగుతుందని...

ఆయా కేసులకు సంబంధించిన ఎఫ్ఐఆర్, చార్జ్ షీట్స్ ఇంగ్లీషులో ఉంటున్నాయి. దీనివల్ల తన ఫిర్యాదులోని అంశాలను ఎలా దర్యాప్తు చేశారో, అభియోగపత్రాల్లో ఏం పొందుపరిచారో బాధితులకు తెలియట్లేదు. తాను చేసింది ఏ చట్ట ప్రకారం నేరమనేది నిందితుడికీ అర్థం కాదు. కొన్ని సందర్భాల్లో వీరిద్దరూ కోర్టు పత్రాలనూ చదవలేరు. ఇవన్నీ తెలుగులో ఉంటే దర్యాప్తులోని లోపాలను బాధితులు కూడా కనిపెట్టి నిర్లక్ష్యం చేసిన అధికారుల్నీ నిలదీస్తారు. అలా సరైన న్యాయం పొందగలుగుతారు. బీఎన్ఎస్ ప్రకారం మాతృభాషలోనూ అభియోగపత్రం దాఖలు చేసే అవకాశం ఉంది.

– పోలిశెట్టి సతీష్,
ఇన్‌స్పెక్టర్,
దుండిగల్ పోలీసుస్టేషన్

వీలున్నంత వరకు తెలుగులోనే అందిస్తాం

దుండిగల్ హెడ్-కానిస్టేబుల్ స్వరూపను ఆదర్శంగా తీసుకుని, ఎందరో స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వానికి-ప్రజలకు మధ్య భాష ఓ అగాథంలా మారిపోయింది. సామాన్యుల కోసం పని చేసే ప్రభుత్వాలు, యంత్రాంగాలు వారికి అర్థమయ్యేలా సాధారణ వాడుక భాషలోనే ఉత్తరప్రత్యుత్తరాలు జరపాలి. పరిపాలనపరమైన అనేక అంశాలపై వివిధ సర్క్యులర్లు నిత్యం పంపిస్తూ ఉంటాం. వీటితో పాటు వీలున్నంత వరకు మెమోలను కూడా తెలుగులోనే జారీ చేయాలని నిర్ణయించాం. ఓ సబ్-ఇన్‌స్పెక్టర్ వ్యవహారానికి సంబంధించిన తొలి సర్క్యులర్‌ను ఇప్పటికే తెలుగులో ఇచ్చాం.

– మస్తీపురం రమేష్,
సైబరాబాద్ పోలీసు
కమిషనర్

ప్రస్తుతం పోలీసు విభాగంలోకి విద్యాధికులే వచ్చి చేరుతున్నారు. అయితే వారికి ఆంగ్లంపై పట్టు తక్కువ కావడం వల్ల ఆసక్తి ఉన్నప్పటికీ అభియోగపత్రాల దాఖలులో ఉన్న ఇబ్బంది మూలాన దర్యాప్తు అధికారులుగా మారట్లేదు. ఈ విషయం గమనించిన ఇన్‌స్పెక్టర్ పోలిశెట్టి సతీష్ తెలుగులోనే రూపొందించి, దాఖలు చేయడానికి ప్రయత్నించమని ప్రోత్సహించారు.

ఆ స్ఫూర్తితో తెలుగులో చార్జ్‌షీట్స్ వేయాలని నిర్ణయించుకున్నా. బౌరంపేటకు చెందిన వెంకటేష్ తన కిరాణా దుకాణంలో అక్రమంగా మద్యం నిల్వ చేసి విక్రయిస్తున్నాడు. అతన్ని అదుపులోకి తీసుకుని మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్న దానిపై ఎక్సైజ్ చట్టం కింద కేసు నమోదైంది. ఈ కేసులో దర్యాప్తు పూర్తి చేసి తెలుగులో రూపొందించిన అభియోగపత్రాన్ని మేడ్చల్‌లోని మొదటి తరగతి మేజిస్ట్రేట్‌కు సమర్పించా. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ... ఓ మహిళ వలస కూలీ, ఆమె కుమార్తె తప్పిపోయిన కేసు దర్యాప్తును పూర్తిచేశాను. వారి ఆచూకీ కనిపెట్టి, కుటుంబీకులకు అప్పగించిన తర్వాత కేసు మూసివేయాల్సి ఉంటుంది. దానికి సంబంధించిన తుది నివేదికను తెలుగులో రూపొందించి మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డికి సమర్పించా. సాధారణంగా ఇలాంటి కేసులకు సంబంధించిన చార్జ్‌షీట్, ఫైనల్ రిపోర్టులను గరిష్టంగా రెండు గంటల్లో తయారు చేయవచ్చు. అయితే తెలుగులో పదాలు వెతుక్కోవాల్సి రావడంతో మూడేసి రోజులు పట్టింది. భవిష్యత్తులోనూ ఈ విధానాలను కొనసాగిస్తా!

– శ్రీరంగం కామేష్,
క్రైమ్ రిపోర్టర్, సాక్షి, హైదరాబాద్

● అధ్యయనం

పట్నాల్లో, నగరాల్లో బిడ్డలకు పాలివ్వడానికి తల్లులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తాజా నివేదిక తెలియచేస్తోంది. పల్లెలతో పోలిస్తే పట్టణాల్లో, నగరాల్లో పాలిచ్చే తల్లులను ఇతరులు చూసే విధానం వారిని తీవ్రంగా అసౌకర్యం పాలు చేస్తోంది. దాంతో తల్లులు బయటకు రావడమే లేదని ఇప్పుడు కావాల్సింది ప్రతిచోటా బ్రెస్ట్‌ఫీడ్ రూమ్‌ల కంటే 'పాలివ్వడాన్ని' మామూలుగా చూసేలా సమాజంలో మార్పు రావాలని ఈ నివేదిక చెబుతోంది.

అమ్మ పాలకు ఇంకా అడ్డంకులా?

తల్లిపాలే బిడ్డకు తొలి ఆహారం. పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు పట్టిస్తే వారి ఆరోగ్యానికీ తల్లుల ఆరోగ్యానికీ ఎంతో మేలు. పాలు ఇవ్వలేని సమస్యలున్న తల్లులను మినహాయిస్తే మిగిలిన తల్లులందరికీ బిడ్డకు పాలివ్వడం అనిర్వచనీయమైన అనుభూతి. అయితే పల్లెలతో పోల్చితే పట్టణాలు, నగరాల్లో బహిరంగ ప్రదేశాల్లో ఈ పని అత్యంత అసౌకర్యంగా మారుతోందని 'ప్రివెంటివ్ మెడిసిన్ రీసెర్చ్ అండ్ రివ్యూస్' అకడమిక్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం వెల్లడి చేసింది. ప్రభుత్వం ఒకవైపు తల్లి పాలు ఇమ్మని ప్రచారం చేస్తున్నా అనేక అడ్డంకుల వల్ల బాలింతలు పసిబిడ్డలతో బహిరంగ ప్రదేశాలకు రావడాన్ని పరిమితం చేసుకుంటున్నారని ఈ అధ్యయనం చెప్పింది.

కారణాలు

- పాలిచ్చే అవయవాన్ని లైంగిక దృష్టితో చూసే ధోరణి
- పురుషులతో పాటు స్త్రీలకూ ఉన్న అభ్యంతర దృష్టి
- వస్త్రధారణలో పరిమితులు
- కూడని పని చేస్తున్నట్టుగామాటిమాటికి సర్దుకోవాల్సి రావడం

మన దేశంలో 88.6 శాతం ప్రసవాలు వ్యవస్థాగతంగా అంటే వైద్యకేంద్రాల్లో జరుగుతుంటే వీరిలో 63.7 శాతం మంది తల్లులు మాత్రమే ఏడాది వరకూ తమ పిల్లలకు తల్లిపాలు ఇస్తున్నారు. ఆ ఇచ్చే తల్లులకు కూడా బయట సౌకర్యమైన స్థితి లేదని అధ్యయనం చెబుతోంది.

భయంతో తల్లిపాలకు దూరం

'బిడ్డకు తల్లి పాలివ్వడం అత్యంత సహజమైన, అవసరమైన ప్రకియ. కానీ ఆమె చుట్టూ అటువంటి వాతావరణం ఏర్పాటు చేయడంలో సమాజం విఫలమైంది' అంటున్నారు బ్రెస్ట్‌ఫీడింగ్ ప్రమోషన్ నెట్‌వర్క్ ఆఫ్ ఇండియా (బీపీఎన్ఐ) సంస్థ కేంద్ర సమన్వయకర్త డాక్టర్ బిడ్లా. 'ఇతరులు చూస్తారనో, ఎవరైనా తప్పుగా అనుకుంటారనో భయంతో చాలామంది బయటి ప్రదేశాలకు వెళ్లినప్పుడు బిడ్డకు పాలివ్వడం మానేస్తున్నారు. మహిళలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంతోపాటు సమాజంలో నెలకొన్న దురభిప్రాయాలను దూరం చేయాలి' అని ఆమె అంటున్నారు.

దుస్తులది కీలకపాత్ర

బహిరంగ ప్రదేశాలలో చంటి పిల్లలకు పాలివ్వడంలో మన దేశంలో దుస్తులది కీలకపాత్ర అని అధ్యయనం తెలిపింది. చీర కొంగు, దుపట్టా లేదా ప్రత్యేకంగా కుట్టించుకున్న దుస్తులు ఉన్నప్పుడు చాటుచేసి తల్లులు సౌకర్యంగా పాలు ఇవ్వగలుగుతున్నారని, ఇతర దుస్తుల్లో ఉంటే పాలివ్వడం సమస్యగా మారుతుందని ఈ అధ్యయనం చెప్పింది. బ్రెస్ట్‌ఫీడింగ్ రూమ్‌ల ఏర్పాటు కంటే కూడా నిస్సంకోచంగా పాలు ఇచ్చే విధంగా సమాజ భావజాలం మారాలని అధ్యయనం చెప్పింది. స్పష్టంగా చెప్పాలంటే బహిరంగ ప్రదేశాల్లో పిల్లలకు తల్లి ఏదైనా తినిపిస్తుంటే కలగని అసౌకర్యం పాలు ఇస్తుంటే ఎందుకు వస్తుందనేది సమాజం ఆలోచించాలని తెలిపింది.

పరిమితం... అనవసరం

బహిరంగ ప్రదేశాల్లో పాలు ఇచ్చే స్థితి లేకపోవడం వల్ల పాలిచ్చే తల్లులు తమ కదలికలను పరిమితం చేసుకుంటున్నారు. లేదా బయటకు వచ్చే ముందు అవసరం లేకున్నా చంటిబిడ్డకు పాలు తాగించి వస్తున్నారు. తల్లులు తమ ఉపాధి, పనుల కోసం బయటకు రాకుండా ఉండటం ఎంత సరికాదో అవసరం లేకపోయినా వేళగాని వేళలో పాలు తాగించడమూ సరికాదు. ఈ ఆటంకాలన్నింటి గురించి ఆలోచించే నగరాల్లో, పట్టణాల్లోని తల్లులు బిడ్డ పుట్టిన వెంటనే పోత పాలు పట్టించక తప్పని నిర్ణయానికి వస్తున్నారనేది ఒక పరిశీలన.

బ్రెస్ట్ ఫీడింగ్ రూంలు ఏవీ?

గతంలో మహిళలు వాష్‌రూంలు లేక చాలా ఇబ్బంది పడేవారు. ప్రస్తుతం చాలాచోట్ల మహిళల కోసం వాష్‌రూంలు ఏర్పాటు చేశారు. అయితే బ్రెస్ట్ ఫీడింగ్ రూంల ఏర్పాటు మాత్రం ఆ స్థాయిలో జరగలేదు. బస్టాండ్, రైల్వే స్టేషన్‌లలో ఏర్పాటు చేసినా తగ్గ ప్రచారం లేదు. కొన్నిచోట్ల నిర్వహణ సరిగా లేక వాటిని ఇతరులు వినియోగిస్తున్నారు. ఇన్ని ఇబ్బందుల మధ్య బిడ్డలకు పాలివ్వడం తల్లులకు సంకటంగా మారింది.

మారాల్సింది సమాజమే!

బిడ్డలకు పాలిచ్చేందుకు తల్లులను సంసిద్ధం చేయాల్సిన అవసరం సమాజంలోని అందరిపైనా ఉందని నిపుణులు అంటున్నారు. వారికి తగిన స్థలం చూపించడం, సౌకర్యంగా భావించేలా వాతావరణాన్ని ఏర్పాటు చేయడం, గోప్యత భంగం రాకుండా చూసుకోవడం అవసరం అంటున్నారు. ఇటీవల కాలంలో బహిరంగ ప్రదేశాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు పెరగడం కూడా తల్లుల్లో భయాన్ని పెంచుతోంది. ఈ భయాన్ని పోగొట్టేలా వారి కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాల్సి ఉందని అంటున్నారు.

సినిమా

కాశీలో రుద్ర తాండవం

● మహేశ్‌బాబు

'వారణాసి'లో ప్రత్యర్థుల బెండు తీస్తున్నారట రుద్ర. ఈ రుద్ర తాండవం ఎలా ఉంటుందో సిల్వర్ స్క్రీన్‌పై ఆడియన్స్ చూసేందుకు కొంత సమయం ఉంది. మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న ఫారెస్ట్ అడ్వెంచరస్ అండ్ మైథాలజీ సినిమా 'వారణాసి'. ఈ చిత్రంలో రుద్ర పాత్రలో మహేశ్‌బాబు, మందాకినిగా ప్రియాంకా చోప్రా, కుంభగా పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నారు. ఓ కీలక పాత్రలో ప్రకాశ్‌రాజ్ నటిస్తున్నారు. ఈ సినిమా కొత్త షెడ్యూల్ ఇటీవల హైదరాబాద్‌లో మొదలైంది. ముందు మహేశ్‌బాబు, ప్రకాశ్‌రాజ్ కాంబినేషన్‌లోని సన్నివేశాలను చిత్రీకరించారట. ప్రస్తుతం మహేశ్‌బాబు పాల్గొనగా ఓ యాక్షన్ సీక్వెన్స్‌ను షూట్ చేస్తున్నారని సమాచారం. ఈ సినిమా చిత్రీకరణ కోసం కాశీ నగరాన్ని తలపించేలా ఓ భారీ సెట్ వేశారు మేకర్స్. ఈ సెట్‌లోనే ఈ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నారని సమాచారం. కేఎల్. నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ నిర్మిస్తున్న ఈ చిత్రం 2027 వేసవిలో విడుదల కానుంది.

పవర్‌ఫుల్ రాయ

● యశ్

'కేజీఎఫ్, కేజీఎఫ్ 2' వంటి సూపర్‌హిట్ మూవీస్ తర్వాత యశ్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్'. కియారా అద్వానీ, నయనతార, హూమా ఖురేషి, తారా సుతారియా, రుక్మిణీ వసంత్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో కన్నడ, ఇంగ్లిష్ భాషల్లో ఈ సినిమా తెరకెక్కుతోంది. వెంకట్ కె. నారాయణ, యశ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఇంగ్లిష్, కన్నడ భాషల్లో నేరుగా, హిందీ, తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో డబ్బింగ్ వెర్షన్‌ని మార్చి 19న విడుదల చేయనున్నారు. ఇదిలా ఉంటే... జనవరి 8న యశ్ బర్త్ డే సందర్భంగా 'టాక్సిక్'లో ఆయన నటించిన రాయ క్యారెక్టర్ టీజర్‌ని రిలీజ్ చేశారు. ''రాయ పాత్ర పవర్‌ఫుల్‌గా, బోల్డ్‌గా ఉంటుంది. అలాగే ఈ చిత్రంలోని ప్రతి పాత్ర పవర్‌ఫుల్‌గా, కథను ముందుకు తీసుకెళ్లాలా ఉంటుంది'' అని యూనిట్ తెలిపింది.

రాజుగారికి పెద్ద ప్రాబ్లమ్ వచ్చింది

● నవీన్ పొలిశెట్టి

''అనగనగా ఒక రాజు... ఆ రాజుకి చాలా పెద్ద మనసు', 'ఆ మనసులోకి దగదగ మెరిసిపోయే నగలు వేసుకొని యువరాణి దిగింది' అంటూ నాగార్జున వాయిస్ ఓవర్‌తో వినిపించే డైలాగ్స్‌తో 'అనగనగా ఒక రాజు' సినిమా ట్రైలర్ సాగింది. నవీన్ పొలిశెట్టి, మీనాక్షీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా 'అనగనగా ఒక రాజు'. మారి దర్శకత్వంలో శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 14న విడుదల కానుంది. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. 'అప్పుడు రాజుగారికి పెద్ద ప్రాబ్లమ్ వచ్చింది', 'ఏంటి ప్రాబ్లమ్', 'ప్రశాంతంగా ఉన్నోణ్ణి ప్రశాంత్ నీల్ జోన్‌లోకి తీసుకొచ్చారు కదరా!' వంటి సంభాషణలు ట్రైలర్‌లో ఉన్నాయి. ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ–''నాకు జరిగిన ఒక రోడ్డు ప్రమాదం వల్ల నా సినిమా రావడం ఆలస్యమైంది. ఆ లోటును భర్తీ చేసేలా ఈ సినిమా రెట్టింపు వినోదాన్ని అందిస్తుంది''అని చెప్పారు. ''ఎంటర్‌టైన్మెంట్‌తో పాటు మంచి ఎమోషన్స్ ఉన్న సినిమా ఇది. నవీన్‌గారిని కొత్తగా చూస్తారు'' అని తెలిపారు మారి. ''పండగ సినిమాకి కావాల్సిన అన్ని అంశాలూ ఈ చిత్రంలో ఉన్నాయి'' అని పేర్కొన్నారు సూర్యదేవర నాగవంశీ. ''ఈ చిత్రంలో నేను చేసిన చారులత పాత్ర నా మనసుకు బాగా దగ్గరైంది'' అన్నారు మీనాక్షీ చౌదరి.

చాదస్తం అంటే ఏంటో అడగండి!

● శ్రీవిష్ణు

'చాదస్తం అంటే ఏంటో అడగండి... చాట్ జీపీటీ వీడి పేరే చెబుతుందండీ..., పంచాంగాలకే పద్ధతి నేర్పే గురుడండి' అంటూ సాగుతుంది 'దేఖో విష్ణు విన్యాసం' పాట. శ్రీవిష్ణు, నయన సారిక హీరో హీరోయిన్లుగా నటిస్తున్న 'విష్ణు విన్యాసం' చిత్రంలోని పాట ఇది. హేమ, షాలిని సమర్పణలో యదునాథ్ మారుతీరావు దర్శకత్వంలో సుమంత్ నాయుడు .జి నిర్మిస్తున్న ఈ చిత్రం ఫిబ్రవరిలో విడుదల కానుంది. ఈ సినిమా షూటింగ్ తుది దశకు చేరుకుంది. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా జరుగుతున్నాయి. గురువారం ఈ సినిమాలోని 'దేఖో విష్ణు విన్యాసం' పాట లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు. సంగీత దర్శకుడు రధన్ స్వరపరచిన ఈ పాటకు రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించగా శ్రీకృష్ణ పాడారు. భాను కొరియోగ్రఫీ చేశారు.

హైదరాబాద్ నేపథ్యంలో...

● శోభిత

శోభిత ధూళిపాళ్ల, విశ్వదేవ్ రాచకొండ లీడ్ రోల్‌లో నటించిన తాజా చిత్రం 'చీకటిలో...'. చంద్ర పెమ్మరాజు రచనా సహకారంతో శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించారు. చైతన్య విశాలక్ష్మి, ఈషా చావ్లా, ఝాన్సీ, ఆమని, వడ్లమాని శ్రీనివాస్ ఇతర కీలక పాత్రలు పోషించారు. సురేష్ ప్రొడక్షన్ బ్యానర్‌పై డి. సురేష్ బాబు నిర్మించిన ఈ మూవీ ప్రైమ్ వీడియోలో ఈ నెల 23 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా డి. సురేష్ బాబు మాట్లాడుతూ–"హైదరాబాద్ నేపథ్యంలో చిత్రీకరించిన క్రైమ్ సస్పెన్స్ సినిమా ఇది. సంధ్య అనే ఒక ట్రూ క్రైమ్ పాడ్‌కాస్టర్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సంధ్య పాత్రలో శోభిత ధూళిపాళ్ల నటించారు. ఎప్పుడూ సందడిగా ఉండే హైదరాబాద్‌లో జరిగే కొన్ని దారుణమైన చీకటి రహస్యాలను ఆమె వెలికి తీస్తుంది. అమెజాన్ ఒరిజినల్ కోసం ప్రైమ్ వీడియోతో కలిసి పనిచేయడం ఒక అద్భుతమైన అనుభవాన్ని ఇచ్చింది. మా మూవీ కేవలం వినోదాన్ని అందించడమే కాకుండా ప్రేక్షకులను కట్టిపడేసే పాత్రలతో అలరిస్తుంది" అని పేర్కొన్నారు.

బులియన్

(బంగారం 10 గ్రా.: వెండి కిలో)
జనవరి 8న ముగింపు రూ.లలో

నగరం	బంగారం (24 క్యారెట్లు)	బంగారం (22 క్యారెట్లు)	వెండి
హైదరాబాద్	1,40,510	1,28,810	2,48,000
విజయవాడ	1,40,110	1,26,500	2,49,400
విశాఖపట్నం	1,38,000	1,26,500	2,72,000
రాజమండ్రి	1,40,110	1,30,030	2,49,400
ప్రొద్దుటూరు	1,39,200	1,28,060	2,43,500
చెన్నై	1,39,090	1,27,500	2,72,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

'గ్రామాల్లో సంపద పెరగాలి. పెరిగిన సంపద గ్రామీణ ప్రజలకే చెందాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 6.50

సంపుటి: 18 సంచిక: 289

శుక్రవారం 9-1-2026

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

మనిషి భయాన్ని పసిగడతాయి

కనిపించిన ప్రతి కుక్కనూ పట్టుకెళ్లమని చెప్పలేదన్న సుప్రీంకోర్టు - 8లో

అబార్షన్ కోరుకునే హక్కుంది

గర్భాన్ని కొనసాగించాలనడం మహిళను వేధించడమేనన్న ఢిల్లీ హైకోర్టు - 8లో

సంజీవని తాకట్టు

శ్రీశైలం ప్రాజెక్టు గరిష్ఠ నీటి మట్టం 885 అడుగులు. పోతిరెడ్డిపాడు నుంచి పూర్తి స్థాయిలో నీటిని తరలించాలంటే 881 అడుగులు ఉండాలి. తెలంగాణ 777-825 అడుగుల మధ్య రోజుకు 8 టీఎంసీల నీళ్లు వాడుకుంటుంటే, మనం కేవలం 0.6 టీఎంసీలు మాత్రమే తీసుకుంటున్నాం. ఇలాగైతే నీటి మట్టం ఎప్పుడు 881 అడుగులకు చేరుతుంది? ఎప్పుడు శ్రీశైలం నిండుతుంది? శ్రీశైలంలో 881 అడుగుల స్థాయిలో నీళ్లు ఎన్ని రోజులు ఉంటాయి? ఎప్పుడు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కిందనున్న రిజర్వాయర్లకు నీళ్లు వస్తాయి? రాయలసీమ, నెల్లూరు ప్రాంతాల పరిస్థితి ఏమిటి ? చిత్తూరు జిల్లాలోనే పుట్టిన చంద్రబాబు ఏరోజైనా ఈ ఆలోచన చేశాడా?

- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్

రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు 'రాయలసీమ ఎత్తిపోతల' ఇన్సూరెన్స్ లాంటిది
ఇలాంటి పథకాన్ని చంద్రబాబు తన స్వార్థ ప్రయోజనాల కోసం తాకట్టు పెట్టారు

చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలు.. చేసేవన్నీ దొంగ పనులంటూ నిప్పులు చెరిగిన వైఎస్ జగన్

శ్రీశైలంలో 777 నుంచి 825 అడుగుల మధ్య రోజూ 8 టీఎంసీలు తరలిస్తున్న తెలంగాణ

ఇలాగైతే శ్రీశైలం 881 అడుగులకు ఎప్పుడు చేరాలి? పోతిరెడ్డిపాడు ద్వారా 44 వేల క్యూసెక్కులు ఎప్పుడు తరలించాలి?

అందుకే రాష్ట్రానికి హక్కుగా దక్కిన వాటా జలాలను వాడుకునేందుకే 'రాయలసీమ ఎత్తిపోతల'కు శ్రీకారం

తెలంగాణ ప్రజలకు నష్టం చేయాలని ఏనాడూ అనుకోలేదని పునరుద్ఘాటన

2లో

గుక్కెడు నీళ్ల కోసం అల్లాడుతున్న ప్రజల గొంతు తడపాలన్నదే మా తపన, తాపత్రయం

- సీఎం చంద్రబాబుతో ఏకాంతంగా సమావేశమై ఈ పథకాన్ని ఆపేయించానన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి
- రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను బాబు ఖండిస్తారని.. రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టరని అందరూ ఆశించారు
- కానీ.. బరితెగించి రాయలసీమ ఎత్తిపోతల అవసరమే లేదన్నారు.. జల వనరుల మంత్రితోనే ఆ మాట చెప్పించారు
- తద్వారా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి-చంద్రబాబు రహస్య ఒప్పందానికి అధికారికంగా ఆమోద ముద్ర వేసినట్లే
- స్వలాభం కోసం ప్రజలకు ఎంతటి ద్రోహం, మోసమైనా చేయడానికి బాబు వెనుకాడడని మరోసారి రుజువైంది
- తన స్వార్థం కోసం పిల్లనిచ్చిన మామ ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచినట్టే.. జన్మనిచ్చిన సీమకూ వెన్నుపోటు
- ఇప్పటికైనా రాయలసీమ ఎత్తిపోతల పనులు ప్రారంభించాలి.. లేదంటే ఉద్యమిస్తాం
- మేం అధికారంలోకి రాగానే వాయువేగంతో పూర్తి చేస్తామని స్పష్టీకరణ

భూ దోపిడీ.. క్రెడిట్ చోరీ

- 'భోగాపురాన్ని' తన ఖాతాలో వేసుకునేందుకు కళ్లార్పకుండా బాబు అబద్ధాలు: వైఎస్ జగన్
- గతంలో కేంద్రంలో భాగస్వామిగా ఉండి కూడా అనుమతులు తేవడంలో చంద్రబాబు విఫలం
- వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాకే అన్ని అనుమతులతో ప్రాజెక్టు ముందుకు..
- 2026లో విమానం ఇక్కడ నుంచి టేకాఫ్ అవుతుందని చెప్పా.. అదే జరుగుతోంది

మాది సంక్షేమ క్యాలెండర్.. బాబుది అప్పుల క్యాలెండర్

- చంద్రబాబు సర్కారుపై వైఎస్ జగన్ మండిపాటు
- మేం ఐదేళ్లలో చేసిన అప్పుల్లో 90.87 శాతం రెండేళ్లు తిరక్కుండానే అప్పు చేసిన చంద్రబాబు సర్కార్
- రూ.3.02 లక్షలకోట్లు అప్పు చేసినా ప్రజలకు చేసిన మంచేమీ లేదు.. ఎక్కడ చూసినా పేకాట క్లబ్బులు, ప్రతి ఊళ్లో రేషన్ మాఫియా, ప్రతి పనికీ లంచం

మా హయాంలోనే పారిశ్రామిక వృద్ధి

ఆర్బీఐ నివేదిక సాక్షిగా చంద్రబాబు దుష్ప్రచారం బద్దలు: వైఎస్ జగన్

- వివరాలు 6,7 పేజీల్లో..

నేటి గుడ్లు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹84				
	ఫారం దగ్గర లైవ్ బర్డ్	157	డ్రెస్డ్ స్కిన్‌తో	267
	రిటైల్ లైవ్ బర్డ్	184	స్కిన్ లెస్	304

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

మద్యం సిండికేట్ దోపిడీకి పచ్చజెండా

- 2014–19 మధ్య ఖజానాకు గండికొట్టినట్లుగానే మళ్లీ అదే స్కెచ్
- అప్పట్లో బార్లపై ప్రివిలేజ్ ఫీజు రద్దు.. ఇప్పుడు ఏఆర్ఈటీ తొలగింపు
- తద్వారా సిండికేట్‌కు ఏటా రూ.500 కోట్ల అదనపు లాభం
- ధరలకూ రెక్కలు.. మద్యం ప్రియులపై ఏటా రూ.3 వేల కోట్ల బాదుడు

11లో

ఈసారి 500%

రష్యా నుంచి చమురు కొంటే సుంకాల మోత

భారత్, చైనాలను కట్టడి చేయడమే లక్ష్యంగా అమెరికా చర్యలు



'శాంక్షనింగ్ రష్యా యాక్ట్ ఆఫ్ 2025'బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్

బిల్లుపై వచ్చే వారమే అమెరికా కాంగ్రెస్‌లో ఓటింగ్.. ఆమోదం పొందితే టారిఫ్‌లు విధించే అధికారం ట్రంప్‌కు..

రిపబ్లికన్ సెనేటర్ లిండ్సే గ్రాహం వెల్లడి

12లో

ట్రంప్ 'ఉపసంహరణ' తంత్రం 8లో

'లిఫ్ట్'పై డైవర్షన్!

'రాయలసీమ ఎత్తిపోతల' నిలిపివేతపై వైఎస్ జగన్ నిలదీయడంతో దిక్కుతోచని చంద్రబాబు సర్కార్

12లో

- దాన్నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి మరో డ్రామా
- రాజధానిపై వైఎస్ జగన్ మాటలను వక్రీకరిస్తూ మంత్రులు, ఎల్లో మీడియా దుష్ప్రచారం.. రివర్ బెడ్‌కు.. రివర్ బేసిన్‌కూ తేడా తెలియకుండా అజ్ఞానంతో కారుకూతలు
- రాజధాని రైతుల ఆవేదనపై ప్రభుత్వాన్ని నిలదీస్తే.. ఇంత ఉలికిపాటు ఎందుకంటున్న మేధావులు, రైతులు



సంజీవని తాకట్టు

రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు 'రాయలసీమ ఎత్తిపోతల' ఇన్సూరెన్స్ లాంటిది

ఇలాంటి పథకాన్ని చంద్రబాబు తన స్వార్థ ప్రయోజనాల కోసం తాకట్టు పెట్టారు

బాబు చెప్పేవన్నీ అబద్ధాలు.. చేసేవన్నీ దొంగ పనులంటూ నిప్పులు చెరిగిన వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: తీవ్ర దుర్భిక్ష ప్రాంతాలైన రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు రాయలసీమ ఎత్తిపోతల సంజీవని అని, ఇన్సూరెన్స్ పాలసీ వంటిదని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్ఘాటించారు. అలాంటి రాయలసీమ ఎత్తిపోతలపై సీఎం చంద్రబాబు, ఆయన ప్రభుత్వంలోని జల వనరుల శాఖ మంత్రి మాట్లాడుతున్న మాటలు వింటుంటే 'వీళ్లు అసలు మనుషులేనా?' అనిపిస్తోందని మండిపడ్డారు. వాళ్లు మాట్లాడిన ప్రతీ మాట రాక్షసులను గుర్తు చేస్తోందంటూ దుయ్యబట్టారు. ఏపీ సీఎం చంద్రబాబుతో ఏకాంతంగా సమావేశమైనప్పుడు (క్లోజ్డ్ డోర్ మీటింగ్) రాయలసీమ ఎత్తిపోతల పనులు ఆపేయాలని తాను అడిగానని, తనపై ఉన్న గౌరవంతో చంద్రబాబు ఆ ప్రాజెక్టును ఆపేశారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆ రాష్ట్ర అసెంబ్లీ నిండు సభలో ప్రకటించడాన్ని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డితో సాన్నిహిత్యం కోసం చంద్రబాబు రాష్ట్రాన్ని ఏ విధంగా అమ్మకానికి పెట్టారో చెప్పేందుకు రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనే నిదర్శనమన్నారు. చంద్రబాబు సీఎం కుర్చీలో కూర్చొని స్వప్రయోజనాల కోసం సొంత రాష్ట్రాన్ని ఏ విధంగా తాకట్టు పెట్టాడో.. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తన స్వార్థం కోసం ఏ విధంగా పణంగా పెడుతున్నాడో చెప్పేందుకు రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలే సాక్ష్యాలని ధ్వజమెత్తారు. రాయలసీమ, నెల్లూరు జిల్లాల రైతుల దృష్టిలో చంద్రబాబు ఓ విలన్ క్యారెక్టర్‌గా కన్పిస్తున్నారన్నారు. బహుశా దేశ చరిత్రలో ఇలాంటి చరిత్ర హీనుడు ఎవరూ ఉండబోరని నిప్పులు చెరిగారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ రాయలసీమ ఎత్తిపోతల, భోగాపురం విమానాశ్రయం క్రెడిట్ చోరీ, పెట్టుబడులు–ఉపాధి కల్పన–అప్పులపై నాణేనికి మరో పార్శ్వం తదితర అంశాలకు సంబంధించి సాక్ష్యాధారాలతో సహా వాస్తవాలను వివరిస్తూ చంద్రబాబు సర్కార్ వ్యవహార శైలిని ఏకిపారేశారు. రాయలసీమ ఎత్తిపోతలపై చంద్రబాబు, జలవనరుల శాఖ మంత్రి కలిసి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలను ఖండిస్తారని అందరూ ఆశిస్తే.. ఆశ్చర్యకరంగా బాబు రహస్య ఒప్పందానికి అధికారికంగా ఆమోద ముద్ర వేసినట్లుగా కన్పిస్తోందన్నారు. తక్షణమే రాయలసీమ ఎత్తిపోతల పనులను ప్రారంభించి.. రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించాలని, లేదంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రాయలసీమ ఎత్తిపోతలను వాయు వేగంతో పూర్తి చేసి, రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

నిజంగా రాయలసీమ ఎత్తిపోతల అనేది గొప్ప ఆలోచన. గొప్ప ఉద్దేశం. కరువు కోరల్లో చిక్కుకున్న రాయలసీమ ప్రాంతంలో వ్యవసాయం ప్రశ్నార్థకమైన పరిస్థితులు.. తాగడానికి మంచినీళ్లు కూడా ఒక్కోసారి దొరకని పరిస్థితి. ఇలాంటి ప్రాంతానికి ఈ రాయలసీమ ఎత్తిపోతల అనేది ఒక ఇన్సూరెన్స్ పాలసీ లాంటిది. రాయలసీమతోపాటు నెల్లూరు, చెన్నైలకు సంజీవని లాంటిది. ఈ విషయంలో అందరూ ఆలోచించాలని చెబుతున్నా. శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు. శ్రీశైలం నుంచి రాయలసీమకు, నెల్లూరుకు, చెన్నై ప్రాంతాలకు నీటిని విడుదల చేసే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ స్పిల్ లెవల్ 841 అడుగులు. కానీ ప్రస్తుతం ఉన్న పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ గరిష్ఠ సామర్థ్యం 44 వేల క్యూసెక్కులు. ఆ స్థాయిలో ప్రధాన కాలువలోకి నీళ్లు రావాలంటే శ్రీశైలంలో 881 అడుగుల్లో నీళ్లుండాలి. శ్రీశైలంలో 841 అడుగుల్లో నీరు ఉంటే కేవలం 2 వేల క్యూసెక్కులు, 854 అడుగులకు చేరితే 7 వేల క్యూసెక్కుల నీరు మాత్రమే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి ప్రధాన కాలువలోకి వస్తుంది. ఈ లెక్కన 44 వేల క్యూసెక్కుల నీరు కిందకు (కాలువలోకి) రావాలంటే శ్రీశైలంలో 881 అడుగులకు నీరు చేరాలి. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి తెలుగుగంగ, గాలేరు–నగరి, ఎస్సార్బీసీ, చెన్నైకి తాగునీరు రూపంలో దాదాపు 101 టీఎంసీల కేటాయింపులున్నా సరే... గడిచిన 20 ఏళ్లలో కేవలం 3–4 సార్లు మాత్రమే కేటాయించిన మేరకు నీళ్లు వాడుకోగలిగాం. అందరూ ఆలోచించాల్సిన వాస్తవాలు ఇవి. ఇలాంటి దుర్భర పరిస్థితులు ఒకవైపు ఉండగా, విభజన తర్వాత తెలంగాణలో ఏం జరిగిందో ఒకసారి పరిశీలించాలి.

'రాయలసీమ ఎత్తిపోతల' గొప్ప ఆలోచన

ఓటుకు కోట్లు కేసు కోసం రాష్ట్ర ప్రయోజనాలు ఫణం

→ 2015లో ఇక్కడ చంద్రబాబు సీఎంగా ఉండగా, అక్కడ తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడింది. ఈ సమయంలో కల్వకుర్తి ఎత్తిపోతల సామర్థ్యం 25 టీఎంసీల నుంచి 40 టీఎంసీలకు పెంచారు. శ్రీశైలంలో 802 అడుగుల నుంచే నీళ్లు తోడుకునేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం ఈ పనులు చేపట్టింది. మరోవైపు 800 అడుగుల్లోనే రోజుకు మరో 2 టీఎంసీలు వాడుకునేందుకు వీలుగా పాలమూరు–రంగారెడ్డి–దిండి ప్రాజెక్టు పనులు మొదలు పెట్టారు. ఇంకో వైపున 825 అడుగులకే ఎస్ఎల్‌బీసీ నుంచి మరో 40 టీఎంసీలు తీసుకెళ్లేలా నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి.

→ శ్రీశైలంలోకి నీళ్లు రాకముందే జూరాల నుంచి నెట్టంపాడు, కోయిల్ సాగర్, భీమా ఎత్తిపోతల ద్వారా మరొక టీఎంసీ నీళ్లు అటు నుంచి అటే తెలంగాణకు తరలిస్తున్న పరిస్థితి. ఇంకొక వైపు 777 అడుగుల నుంచి శ్రీశైలం ఎడమ వైపున ఉన్న పవర్ హౌస్‌లో విద్యుదుత్పత్తి కోసం రోజుకు 4 టీఎంసీల నీళ్లు ఇష్టమొచ్చినట్టుగా ఎడాపెడా తీసుకొని శ్రీశైలం నుంచి ఖాళీ చేస్తున్నారు. ఈ విషయాలన్నీ గమనించాలి.

→ ఇటువైపు మన రాష్ట్రంలో నీళ్ల లేక ప్రజలు అల్లాడిపోతుంటే.. మరొకవైపు అటు యథేచ్ఛగా ఎత్తిపోతలు, పవర్ హౌస్ ద్వారా విద్యుదుత్పత్తి చేస్తూ రోజుకు 8 టీఎంసీలను శ్రీశైలం నుంచి తెలంగాణ దిగువకు తరలిస్తూ శ్రీశైలాన్ని ఖాళీ చేస్తున్న పరిస్థితి నెలకొంది. ఏపీది అడ్డుకోలేని పరిస్థితి. శ్రీశైలం ఎడమ వైపున పవర్ హౌస్‌లో విద్యుత్ ఉత్పత్తికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ రోజుకు 4 టీఎంసీల నీళ్లను ఖాళీ చేస్తున్నా అడ్డుకోలేకపోతున్నాం. నాగార్జున సాగర్ ఎడమ గట్టు పవర్ హౌస్, దాని నిర్వహణ అన్నీ వాళ్ల చేతుల్లోనే ఉన్నాయి.

→ మొన్నటి వరకు మన భూ భాగంలో ఉన్న నాగార్జున సాగర్ కుడి కాలువ హెడ్ రెగ్యులేటర్, దాని నిర్వహణ కూడా తెలంగాణ చేతుల్లోనే ఉండేది. ఎన్నికలకు ముందు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాగార్జునసాగర్ కుడి కాలువ హెడ్ రెగ్యులేటర్, దాని నిర్వహణను స్వాధీనం చేసుకుంది. నాగార్జున సాగర్ కిందనున్న పులిచింతల ప్రాజెక్టు, దాంట్లో ఎడమ వైపున ఉన్న పవర్ హౌస్ కూడా తెలంగాణ చేతుల్లోనే ఉంది. రాష్ట్రానికి, రాయలసీమకు తీవ్ర విఘాతం కల్గించే ఈ నిర్ణయాలన్నీ రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు హయాంలో తీసుకున్నవే. ఇందుకు కారణం.. ఓటుకు కోట్లు కేసులో ఆడియో, వీడియోలతో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబు నోరు మెదపని పరిస్థితి. అప్పట్లోనే మన రాష్ట్ర హక్కుల కోసం ప్రతిపక్ష నేతగా ఉన్న నేను కర్నూలులో జల దీక్ష కూడా చేశాను.

చంద్రబాబు మౌనం.. రాష్ట్రానికి శాపం

→ చంద్రబాబు మౌనం వల్ల శ్రీశైలం ప్రాజెక్టులో ఎడమ వైపు తెలంగాణ చేపట్టిన ఎత్తిపోతల ప్రాజెక్టుల పనులు 2019 వైఎస్సార్‌సీపీ వచ్చే నాటికి చకచకా జరుగుతున్నాయి. కల్వకుర్తి, ఎస్ఎల్‌బీసీ విస్తరణ పనులతోపాటు పాలమూరు–రంగారెడ్డి–దిండి ఎత్తిపోతల పథకాలలో ఏ ఒక్కదానికి పర్యావరణ అనుమతుల్లేవు. ఈ పనులు ఆపాలని ఎన్జీటీ (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్) 2021 అక్టోబర్‌లో మా ప్రభుత్వం ఉన్నప్పుడు ఆదేశాలిచ్చినా వారు పట్టించుకోలేదు.

→ ఇదే విషయమై ఎన్జీటీ 2022లో తెలంగాణ ప్రభుత్వానికి రూ.920 కోట్ల జరిమానా కూడా విధించింది. ఒకవైపు తెలంగాణ ప్రభుత్వం ఎత్తిపోతలు, పవర్ హౌస్ ఆపరేషన్స్ ద్వారా శ్రీశైలంలో 777 అడుగుల నుంచి 825 అడుగుల వరకు రోజుకు 8 టీఎంసీల నీళ్లు తీసుకుంటున్న పరిస్థితి. మరోవైపు మన రాష్ట్ర పరిస్థితి చూస్తే 834 అడుగుల వద్ద మల్యాల వద్ద చిన్న ఎత్తిపోతల ద్వారా 0.3 టీఎంసీలు, ముచ్చుమర్రిలో 795 అడుగుల వద్ద 0.3 టీఎంసీల నీటిని మాత్రమే వాడుకోగలుగుతున్నాం.

→ తెలంగాణ వాళ్లు 8 టీఎంసీలు నీళ్లు వాడుకుంటుండగా, మనం కేవలం 0.6 టీఎంసీలు మాత్రమే తీసుకుంటున్నాం. శ్రీశైలం గరిష్ఠ నీటి మట్టం 885 అడుగులు.. పోతిరెడ్డిపాడు నుంచి పూర్తి స్థాయిలో నీటిని తరలించాలంటే 881 అడుగులు ఉండాలి. రోజుకు 777–825 అడుగుల వద్ద 8 టీఎంసీలు నీళ్లు ఖాళీ అవుతుంటే.. ఎప్పుడు 881 అడుగులకు నీరు చేరుతుంది? ఎప్పుడు శ్రీశైలం నిండుతుంది? శ్రీశైలంలో 881 అడుగుల స్థాయిలో నీళ్లు ఎన్ని రోజులు ఉంటాయి? ఎప్పుడు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కిందనున్న రిజర్వాయర్లకు నీళ్లు వస్తాయి? రాయలసీమ, నెల్లూరు ప్రాంతాల పరిస్థితి ఏమిటి ? చంద్రబాబు చిత్తూరు జిల్లాలోనే పుట్టాడు. ఏరోజైనా ఆలోచన చేశాడా?

రిజర్వాయర్లకు.. స్టెబిలైజింగ్ రిజర్వాయర్లకు తేడా తెలియదా?

→ రాయలసీమ ఎత్తిపోతల ద్వారా శ్రీశైలం ప్రాజెక్టులో 800 అడుగుల నుంచి రోజుకు 3 టీఎంసీలు వాడుకునే అవకాశం ఉంటుందన్న జ్ఞానం కూడా ఈ పెద్దమనిషికి లేదు. పైగా ఈ ప్రాజెక్టును ఇంకా గందరగోళంలో పడేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రయోజనాలను, కరువు పీడిత రాయలసీమ, నెల్లూరు ప్రజలను చులకన చేసి మాట్లాడుతున్నాడు. ఆ ఎత్తిపోతలలో కింద స్టెబిలైజింగ్ రిజర్వాయర్లను పట్టుకొని రిజర్వాయర్లంటాడు. అక్కడ కట్టింది రిజర్వాయర్లు కాదన్న విషయాన్ని తెలుసుకోకుండా మాట్లాడుతున్నారు.

→ స్టెబిలైజింగ్ రిజర్వాయర్లు కట్టకపోతే కుప్పంకు, చిత్తూరుకు తాగునీళ్లు కూడా పోయే పరిస్థితి ఉండదు. తాను పుట్టిన చిత్తూరు జిల్లా ప్రజలపై మమకారం లేదు. తనకు ఓటేసి గెలిపించిన కుప్పం ప్రజలపై కృతజ్ఞతా లేదు. హంద్రీ–నీవా ద్వారా ఉమ్మడి చిత్తూరు జిల్లాకు 500 కిలోమీటర్లకు పైబడి నీళ్లు ప్రయాణం చేయాలి. ఈ ప్రాంతం పూర్తిగా శివారు (టెయిల్ ఎండ్)లో ఉంటుంది. ఈ పరిస్థితిని అధిగమిస్తూ చిత్తూరు జిల్లాకు నీళ్లు ఇవ్వాలని, కుప్పంకు నీళ్లు ఇవ్వాలని ఆలోచన చేశాం. జీఎన్ఎస్ఎస్ (గాలేరు–నగరి) ద్వారా గండికోటకు నీళ్లు వస్తే.. అక్కడ ఎత్తిపోతలు పెట్టి హెచ్ఎన్ఎస్ఎస్ (హంద్రీ–నీవా) కాలువలోకి మరిన్ని నీళ్లు పంపి తద్వారా తంబళ్లపల్లి, పీలేరు మదనపల్లె, పుంగనూరు, కుప్పం, చిత్తూరులకే కాకుండా రాయచోటికి నీళ్లు ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది.

→ ఇదే ఆలోచనతో పనులు చేపట్టాం. దాంట్లో భాగంగానే ఈ స్టెబిలైజేషన్ రిజర్వాయర్లు నిర్మించాం. వీటి నిల్వ సామర్థ్యం ఎంతో తెలుసా? కాలేటి వాగు సామర్థ్యం 1.2 టీఎంసీలు. ముదివేడు సామర్థ్యం 2 టీఎంసీలు. నేతిగుంటిపల్లి సామర్థ్యం ఒక టీఎంసీ. ఆవులపల్లి సామర్థ్యం 3 టీఎంసీలు. మా హయాంలో వీటిని కట్టాం. 500 కిలోమీటర్లు దాటి శివారు ప్రాంతానికి వెళ్లాలంటే, ఈ స్టెబిలైజింగ్ రిజర్వాయర్లు లేకపోతే ఎలా వెళ్తాయో ఒక్కసారి ఆలోచన చేయండి.

భావోద్వేగాలను రెచ్చగొట్టి..

→ అటు తెలంగాణ కానివ్వండి.. ఇటు ఆంధ్రప్రదేశ్ కానివ్వండి.. అందరూ మాట్లాడేది ఒకటే భాష. అందరూ అన్నదమ్ములమే. తెలంగాణ ప్రాంతం వాళ్లకు నష్టం చేయాలని జగన్ ఏరోజూ ఆలోచన చేయడు. కానీ మన రాష్ట్ర ప్రజలకు నష్టం జరగకుండా చూసుకోవడం మన ధర్మం. ఇందులో ఎమోషనల్ డ్రామాలు ప్లే చేసి, భావోద్వేగాలను రెచ్చగొట్టి, ఇరు ప్రాంతాల ప్రజల మధ్య గొడవలు సృష్టించే కార్యక్రమం పాలకులుగా కొంత మంది చేస్తున్నారు. ఇది చాలా తప్పు. వాస్తవాలు, నిజాలు నిక్కచ్చిగా చెప్పాలి. అప్పుడే ప్రజలు అర్థం చేసుకుంటారు.

→ అందరూ అన్నదమ్ములుగానే ఉన్నాం. కలిసి మెలిసి ఉన్నాం.. కలిసి మెలిసి పెరిగాం. అలాగే ఉండాలి. గతంలో రాయలసీమలో ఏ ప్రాజెక్టును కూడా పూర్తిగా వాడుకోలేని పరిస్థితి. చంద్రబాబు 40 ఏళ్ల ఇండస్ట్రీ అంటాడు. 14 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా చేశాడు. మళ్లీ సీఎం పదవిలో కూర్చొని 19 నెలలవుతోంది. రాయలసీమలో ఉన్న రిజర్వాయర్లలో పూర్తి సామర్థ్యం మేరకు నీళ్లు నింపుకోలేని పరిస్థితిలో ఉన్నాం. ఇదే పెద్దమనిషి ప్యాకేజీలు విడగొడతాడు.. జీవో నెంబర్ 22, జీవో నెంబర్ 63 అంటూ డబ్బులు దోచేయడానికి జీవోలు జారీ చేస్తాడు. రేట్లు పెంచి, నామినేషన్ల పద్ధతిలో పనులిచ్చి దోచుకునే కార్యక్రమం చేస్తాడు. కొత్త రిజర్వాయర్ల నిర్మాణం మాట ఎలా ఉన్నా, ఉన్న రిజర్వాయర్లకు నీళ్లు నింపే కార్యక్రమం చేపట్టకపోతే చరిత్రహీనులుగా మిగిలిపోతాం.



రాయలసీమ లిఫ్టునకు వ్యతిరేకంగా కేసులు వేయించాడు

→ ఇలాంటి విపత్కర పరిస్థితుల మధ్య మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పరిస్థితిని చక్కబెట్టే దిశగా అడుగులు పడ్డాయి. ఇందులో భాగమే రాయలసీమ ఎత్తిపోతల. శ్రీశైలంలో 800 అడుగుల నుంచే మనం కూడా 3 టీఎంసీల నీళ్లు తీసుకుని వెళ్లే వెసులుబాటును ఈ ఎత్తిపోతల ద్వారా కల్పించాం. దాదాపు రూ.1,000 కోట్లు ఖర్చుతో చేపట్టి చకచకా పనులు కూడా జరిగాయి. ఈ ఎత్తిపోతల పూర్తయితే మా ప్రభుత్వానికి, వైఎస్ జగన్‌కు ఎక్కడ క్రెడిట్ వస్తుందో అనే భయంతో చంద్రబాబు ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సొంత టీడీపీ కార్యకర్తలతోనే తెలంగాణ నుంచి కేసులు వేయించి అడ్డుకోవాలని చూశాడు. ఎంత దుర్మార్గుడో చూడండి.

→ అయినా సరే రాయలసీమ, నెల్లూరు రైతులకు మేలు చేకూర్చేందుకు, తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రాజెక్టును ముందుకు కొనసాగించాం. ఈ ప్రాంత రైతుల దురదృష్టమేమిటంటే మా ప్రభుత్వం మళ్లీ రాకపోవడం. ప్రభుత్వం మారిన తర్వాత ఈ ప్రాజెక్టుకు చంద్రగ్రహణం పట్టింది. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో రహస్య ఒప్పందం చేసుకుని రాష్ట్రానికి, సీమకు తీరని అన్యాయం చేశాడు చంద్రబాబు. కేవలం ఎన్జీటీ అభ్యంతరాల తర్వాత ఈఏసీ (ఎక్స్‌పర్ట్ అప్రైజల్ కమిటీ) 2024 నవంబర్, 2025 జనవరి, ఫిబ్రవరిలలో మూడుసార్లు సమావేశమైతే రాష్ట్ర ప్రభుత్వం తరఫున చంద్రబాబు కనీసం నోరు మెదపలేదు. రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించే ఈ ప్రాజెక్టును ఈ పెద్దమనిషి ఖూనీ చేశాడు.

→ ఒకటికి మూడుసార్లు సమావేశమై తమ వాదన విన్పించేందుకు అవకాశం ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తి చూపకుండా ఈ ప్రాజెక్టుపై కత్తి పెట్టాడు. అసలు ఈ ప్రాజెక్టే వేస్ట్ అన్నట్టుగా మాట్లాడతాడు. తన మనుషులతో మాట్లాడిస్తున్నాడు. పైగా ఆశ్చర్యకరంగా శ్రీశైలం డెడ్ స్టోరేజ్‌లో 34 టీఎంసీలే.. దాంట్లో ఏపీ వాటా 22 టీఎంసీలే.. దీని కోసం లిఫ్టు ఎందుకంటూ చంద్రబాబు అంటున్నాడు. చంద్రబాబూ.. నువ్వు అసలు మనిషివేనా.. నీకు బుద్ధి ఉందా అని అడుగుతున్నా. అటువైపు 777–825 అడుగులకే రోజుకు 8 టీఎంసీల నీరు వాడుకుంటుంటే 881 అడుగులకు నీళ్లెప్పుడు చేరతాయి.. ఆ తర్వాత పోతిరెడ్డిపాడుకు ఎప్పుడు వస్తాయన్న కనీస ఆలోచన చేయకుండా మాట్లాడుతున్నాడంటే ఆయన్ను ఏమనాలి?

మా హయాంలో ఒక్కొక్కటిగా చక్కదిద్దుతూ వచ్చాం

→ రాయలసీమలో పేరుకు రిజర్వాయర్లున్నాయి. కానీ ఏ ఒక్క రిజర్వాయర్‌లోనూ వాటి పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు నీరు నింపలేని పరిస్థితి ఉండేది. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పరిస్థితిని ఒక్కొక్కటిగా సరిదిద్దుతూ వచ్చాం. ప్రజలకు మేలు చేయాలనే తపనతో పని చేశాం.

→ తెలుగు గంగ లింక్ కెనాల్ 0 నుంచి 18 కిలోమీటర్ల డిజైన్ మేరకు నీటిని పంపించుకోలేని పరిస్థితి ఉండేది. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.500 కోట్లు ఖర్చు పెట్టి డిజైన్ మేరకు దాంట్లో 15 వేల క్యూసెక్కులు పంపేలా ఆధునికీకరించి వాడుకలోకి తీసుకొచ్చాం.

→ ఎస్ఆర్‌బీసీ–జీఎన్ఎస్ఎస్ కాలువ సామర్థ్యం రెండూ కలిపి 30 వేల క్యూసెక్కులకు పెంచే కార్యక్రమం చేపట్టాం. నిప్పుల వాగు నుంచి నెల్లూరు వరకు 30 వేల క్యూసెక్కులు వెళ్లేలా పనులు చేపట్టాం.

→ హెచ్ఎన్ఎస్ఎస్ ప్రధాన కాలువలో కేవలం 2 వేల క్యూసెక్కుల నీళ్లు వెళ్తుంటే, మేము వచ్చిన తర్వాత ఆ కాలువ సామర్థ్యాన్ని 6,300 క్యూసెక్కులకు పెంచే పనులకు శ్రీకారం చుట్టాం.

→ అవుకు టన్నెల్(సొరంగం)లో ఫాల్ట్ జోన్ సమస్యను గత ప్రభుత్వాలేమీ పట్టించుకోలేదు. మేము వాటిని అధిగమించి మొదటి టన్నెల్ ద్వారా 10 వేల క్యూసెక్కులు, రెండో టన్నెల్ ద్వారా మరో 10 వేల క్యూసెక్కుల నీళ్లు పంపగలిగాం. రెండు టన్నెళ్లు పూర్తి చేసేందుకు రూ.260 కోట్లు ఖర్చు చేశాం. అవుకులో మూడో టన్నెల్ పనులు కూడా మొదలు పెట్టాం.

→ గండికోట రిజర్వాయర్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 27 టీఎంసీలు. కానీ.. ఏరోజూ 14–15 టీఎంసీలకు మించి నీళ్లు నిల్వ చేయలేదు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1,000 కోట్లు ఆర్అండ్ఆర్ మీద ఖర్చు పెట్టి 27 టీఎంసీల నీళ్లు నిలిచేలా చేశాం.

→ చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం మేరకు 10 టీఎంసీల నీళ్లు నిలపలేదు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.280 కోట్లు ఖర్చు చేసి.. ఆర్ అండ్ ఆర్ పనులు పూర్తి చేసి 10 టీఎంసీల నీళ్లు నిలిపేలా చేశాం.

→ బ్రహ్మంసాగర్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 17 టీఎంసీలు. కానీ.. ఏ రోజూ ఆ స్థాయిలో నిల్వ చేయలేదు. మేము వచ్చిన తర్వాత డయా ఫ్రమ్ వాల్ కొత్తది వేసి.. లీకేజీ సమస్యను అరికట్టి రూ.90 కోట్లు ఖర్చు చేసి.. 17 టీఎంసీల నీళ్లు నింపాం.

→ వెలుగొండలో రెండు టన్నెళ్లను పూర్తి చేసి రెండు దశాబ్దాల కలను సాకారం చేసి, జాతికి అంకితం చేశాం. మిగిలింది ఆర్ అండ్ ఆర్, లైనింగ్ పనులు మాత్రమే.

→ కొన్ని దశాబ్దాలుగా తెలుగుగంగలో అంతర్భాగమైన సోమశిల, కండలేరు రిజర్వాయర్లలో పూర్తి సామర్థ్యంలో ఏ రోజూ నీళ్లను నిలపలేదు. మేము వచ్చిన తర్వాత ఆర్ అండ్ ఆర్ పూర్తి చేసి సోమశిలలో 78 టీఎంసీలు, కండలేరులో 68 టీఎంసీల నీళ్లను నిలుప గలిగాం. రూ.120 కోట్లు ఖర్చు చేసి ఈ డ్యామ్‌లలో పూర్తి సామర్థ్యంలో నీళ్లు నిలబెట్టగలిగాం.

→ దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న నెల్లూరు బ్యారేజ్, సంగం బ్యారేజ్ పనులు మా హయాంలో పూర్తి చేశాం. ఇక్కడ నుంచి కూతవేటు దూరంలో ఉంది పులిచింతల ప్రాజెక్టు. ఏ ఒక్కరోజూ పూర్తి సామర్థ్యం మేరకు ఇక్కడ నీటిని నిల్వ చేయలేదు. మేము వచ్చిన తర్వాత ఆర్ అండ్ ఆర్‌కు రూ.200 కోట్లు ఖర్చు చేశాం. 45 టీఎంసీలు స్టోరేజ్ చేశాం. ఇవన్నీ మా హయాంలో జరిగాయి. చిత్తశుద్ధి, సిన్సియారిటీ, కమిట్‌మెంట్ ఉంటే ఏదైనా దేవుడు ఆశీర్వదిస్తాడు. పనులు జరుగుతాయి. అవి చంద్రబాబులో లోపించాయి.

రాయలసీమ ఎత్తిపోతలపై చంద్రబాబు, జల వనరుల శాఖ మంత్రి కలిసి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలను ఖండిస్తారని అందరూ ఆశించారు. రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టే స్థాయికి దిగజారిపోరని ప్రతి రైతూ ఆశించారు. కానీ.. ఆశ్చర్యకర రీతిలో రాయలసీమ ఎత్తిపోతల అవసరమే లేదంటూ చంద్రబాబు బరితెగించి మాట్లాడటమే కాకుండా, జలవనరుల మంత్రితో మాట్లాడించిన మాటలు చూస్తుంటే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో తను (చంద్రబాబు) చేసుకున్న రహస్య ఒప్పందానికి అధికారికంగా ఆమోద ముద్ర వేసినట్లుగా కన్పిస్తోంది. స్వలాభం కోసం ప్రజలకు ఎంతటి ద్రోహమైనా, ఎంతటి మోసమైనా చేయడానికి చంద్రబాబు వెనుకాడడని మరోసారి రుజువైంది. తన స్వార్థం కోసం పిల్లనిచ్చిన మామ ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచినట్టే.. జన్మనిచ్చిన సీమకు కూడా ఏమాత్రం వెనుకాడకుండా వెన్నుపోటు పొడుస్తాడన్నది మరోసారి నిరూపితమైంది.

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి తెలుగుగంగ, గాలేరు–నగరి, ఎస్సార్బీసీ, చెన్నైకి తాగునీరు రూపంలో దాదాపు 101 టీఎంసీల కేటాయింపులున్నాయి. ప్రస్తుత స్పిల్ లెవల్ 841 అడుగులు. ఈ స్థాయిలో నీరు ఉంటే కేవలం 2 వేల క్యూసెక్కులు వస్తుంది. 854 అడుగులకు నీరు చేరితే 7 వేల క్యూసెక్కులు వస్తుంది. ఈ లెక్కన పూర్తి సామర్థ్యం 44 వేల క్యూసెక్కుల నీరు కిందకు (కాలువలోకి) రావాలంటే శ్రీశైలంలో 881 అడుగులకు నీరు చేరాలి. గత 20 ఏళ్లలో కేవలం మూడు, నాలుగు సార్లు మాత్రమే కేటాయించిన మేరకు నీళ్లు వాడుకోగలిగాం. మరొకవైపు యథేచ్ఛగా ఎత్తిపోతలు, పవర్ హౌస్ ద్వారా విద్యుదుత్పత్తి చేస్తూ రోజుకు 8 టీఎంసీలను శ్రీశైలం నుంచి తెలంగాణ దిగువకు తరలిస్తూ శ్రీశైలాన్ని ఖాళీ చేస్తున్న పరిస్థితి. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో రాయలసీమ ఎత్తిపోతల అత్యంత ఆవశ్యకం.

గుక్కెడు నీళ్ల కోసం అల్లాడిపోతున్న ప్రజల గొంతు తడపాలని, ప్రజలకు మంచి చేయాలని ఆలోచన చంద్రబాబుకు ఎప్పుడూ ఉండదు. ఎప్పుడుచూసినా దిక్కుమాలిన అబద్ధాలు, మోసాలు. ప్రజల కోసం చీకు, చింతా లేవు. చెప్పేవన్నీ అబద్ధాలు, చేసేవన్నీ దొంగ పనులే. రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు కొత్తదేమీ కాదు. రాయలసీమ, నెల్లూరు, చెన్నైకి తాగునీటి అవసరాలు తీర్చేందుకు గతంలో కేటాయింపుల మేరకు ముందే కట్టి ఉన్న రిజర్వాయర్లకు నీటిని సప్లిమెంట్ చేసే పథకమే ఇది.

కృష్ణా నదిలో వరద వచ్చే రోజులు ఏటా తగ్గిపోతున్నాయి. ఏడాదిలో 20–30 రోజులకు మించి వరద రావడం లేదు. మరొకవైపు లిఫ్టులు, పవర్ హౌస్‌ల ద్వారా తెలంగాణ ఎడాపెడా రోజుకు 8 టీఎంసీల నీళ్లు తోడేస్తోంది. శ్రీశైలం నుంచి 777–825 అడుగులకే నీళ్లు ఖాళీ చేసేస్తున్నారు. ఈ పరిస్థితిలో తక్కువ సమయంలోనే ఇప్పటికే కట్టి ఉన్న ప్రాజెక్టులకు నీళ్లు నింపలేని పరిస్థితిని చక్కదిద్దేందుకే ఈ ప్రాజెక్టు చేపట్టాం. దీంట్లో కొత్త రిజర్వాయర్లు ఏమీ లేవు. ఉన్న రిజర్వాయర్లకు నీళ్లు పంపేందుకు ఉద్దేశించిందే ఈ ప్రాజెక్టు.

అటు తెలంగాణ.. ఇటు ఆంధ్రప్రదేశ్.. అందరు మాట్లాడేది ఒకటే భాష. అందరూ అన్నదమ్ములమే. తెలంగాణ ప్రాంతం వాళ్లకు నష్టం చేయాలని జగన్ ఏ రోజూ ఆలోచన చేయడు. కానీ మన రాష్ట్ర ప్రజలకు నష్టం జరగకుండా చూసుకోవడం మన ధర్మం. కొంత మంది పాలకులు ఇందులో ఎమోషనల్ డ్రామాలు ప్లే చేసి, భావోద్వేగాలను రెచ్చగొట్టి.. ఇరు ప్రాంతాల ప్రజల మధ్య గొడవలు సృష్టించే ప్రయత్నం చేయడం చాలా తప్పు. అందరూ అన్నదమ్ములుగానే ఉన్నాం.. కలిసి మెలిసి ఉన్నాం.. కలిసి మెలిసి పెరిగాం.. అలాగే ఉండాలి.

– వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అప్పటి పోస్టులే పిడుగురాళ్ల మెడికల్ కాలేజీకి సర్దుబాటు

- 837 పోస్టులు వైఎస్ జగన్ ప్రభుత్వంలోనే మంజూరు
- ఇప్పుడు ఆదోని, మార్కాపురం, మదనపల్లె, పులివెందుల కళాశాలల నుంచి సర్దుబాటు

సాక్షి, అమరావతి: వైఎస్ జగన్ ప్రభుత్వంలో మార్కాపురం, పులివెందుల, ఆదోని, మదనపల్లె వైద్య కళాశాలలు, బోధనాస్పత్రులకు మంజూరు చేసిన 837 పోస్టులను చంద్రబాబు ప్రభుత్వం పిడుగురాళ్ల వైద్య కళాశాలకు, బోధనాస్పత్రికి సర్దుబాటు చేసింది. ఈ మేరకు గురువారం వైద్య శాఖ కార్యదర్శి సౌరబ్‌గౌర్ ఉత్తర్వులు జారీ చేశారు. 2024–25 విద్యా సంవత్సరంలో మార్కాపురం, మదనపల్లె, ఆదోని, పులివెందుల వైద్య కళాశాలలను ప్రారంభించేందుకు వీలుగా నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్‌ఎంసీ) నిబంధనలకు అనుగుణంగా గత ప్రభుత్వంలో పోస్టులు మంజూరు చేశారు. పులివెందుల వైద్య కళాశాలకు 50 ఎంబీబీఎస్ సీట్లను సైతం ఎన్‌ఎంసీ మంజూరు చేసింది. అయితే, కళాశాలలను పీపీపీలో ప్రైవేట్‌కు కట్టబెట్టడం కోసం పులివెందుల కళాశాల అనుమతులను చంద్రబాబు రద్దు చేయించారు. మిగిలిన మూడు కళాశాలలను ప్రారంభించకుండా వదిలేశారు. ఇప్పుడు ఆ కళాశాలల్లోని 237 పోస్టులు పిడుగురాళ్ల వైద్య కళాశాలకు, ఆయా బోధనాస్పత్రుల్లోని 600 పోస్టులను పిడుగురాళ్ల బోధనాస్పత్రికి సర్దుబాటు చేశారు.

జస్టిస్ ఎన్వీ రమణ వల్లే
హైకోర్టు న్యాయమూర్తి అయ్యాను

- వీడ్కోలు కార్యక్రమంలో న్యాయమూర్తి జస్టిస్ మల్లికార్జునరావు
- ఈ నెల 18న పదవీ విరమణ చేయనున్న న్యాయమూర్తి
- సంక్రాంతి సెలవుల నేపథ్యంలో ముందే వీడ్కోలు

జస్టిస్ మల్లికార్జునరావు వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

సాక్షి, అమరావతి: హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావుకు హైకోర్టు ఘనంగా వీడ్కోలు పలికింది. జస్టిస్ మల్లికార్జునరావు ఈ నెల 18న పదవీ విరమణ చేయనున్నారు. ఈ నెల 9 నుంచి హైకోర్టుకు సంక్రాంతి సెలవులు కావడం, 18వ తేదీ ఆదివారం కావడంతో హైకోర్టు ఆయనకు గురువారమే వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసింది. ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి న్యాయమూర్తులందరూ హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ మల్లికార్జునరావు మాట్లాడుతూ, 'జిల్లా జడ్జిగానే పదవీ విరమణ చేస్తానని నేను భావించా. అయితే అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ వల్ల పరిస్థితులు మారాయి. నేను కూడా హైకోర్టు న్యాయమూర్తిని అయ్యాను' అని తెలిపారు. అంతకుముందు సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ జస్టిస్ మల్లికార్జునరావు న్యాయాధికారిగా, న్యాయమూర్తిగా న్యాయవ్యవస్థకు ఎనలేని సేవలు అందించారన్నారు. అదనపు సొలిసిటర్ జనరల్ (ఏఎస్‌జీ) చల్లా ధనంజయ, అడ్వొకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్, హైకోర్టు న్యాయవాదుల సంఘం ఇన్‌చార్జ్ అధ్యక్షుడు కేవీ రఘువీర్‌లు జస్టిస్ మల్లికార్జునరావు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ మల్లికార్జునరావు కుటుంబ సభ్యులు, అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) ఇవన సాంబశివ ప్రతాప్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) మెండ లక్ష్మీనారాయణ, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ (డీఎస్‌జీ) పసల పొన్నారావు, హైకోర్టు న్యాయవాదులు, రిజిస్ట్రార్లు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయవాదుల సంఘం ఘన సన్మానం

అనంతరం జరిగిన కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాదుల సంఘం జస్టిస్ మల్లికార్జునరావు దంపతులను ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి చేజర్ల సుబోధ్, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీఏ క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్(వైఎస్సార్‌టీఏ) నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌టీఏ రాష్ట్ర అధ్యక్షుడు కె.జాలిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జంషీద్, ట్రెజరర్ ఎస్.ప్రేమ్ సాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సీకే వెంకట్‌నాథ్‌రెడ్డి, వివిధ జిల్లాల అధ్యక్షులు బి.సురేశ్, ఎం.వి.మహంకాళీరావు, జి.వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీఏ నూతన సంవత్సర డైరీని ఆవిష్కరిస్తున్న మాజీ సీఎం వైఎస్ జగన్

హడ్కో ద్వారా ఏపీ టిడ్కో రూ.4,451 కోట్ల అప్పు

అసలు, వడ్డీకి చంద్రబాబు ప్రభుత్వం గ్యారెంటీ

- ఉత్తర్వులు జారీచేసిన సర్కారు
- హడ్కో నుంచి ఇప్పటికే రాజధానికి రూ.11,000 కోట్ల అప్పు
- తాజా అప్పుతో కేవలం హడ్కో నుంచి బాబు సర్కారు చేసిన మొత్తం రుణాలు రూ.15,451 కోట్లు

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వ గ్యారెంటీల అప్పులకు అంతులేకుండా పోతోంది. బడ్జెట్ అప్పులు మంగళవారాల్లో చేస్తుండగా.. బడ్జెట్ బయట వివిధ కార్పొరేషన్ల పేరుతో ప్రతీనెలా అప్పులు చేస్తోంది. తాజాగా.. హడ్కో ద్వారా ఏపీ టిడ్కో రూ.4,451 కోట్లు అప్పు తీసుకునేందుకు బాబు సర్కారు గ్యారెంటీ ఇస్తూ గురువారం ఉత్తర్వులు జారీచేసింది. గృహ నిర్మాణం, మౌలిక సదుపాయాల కోసం ఈ మొత్తాన్ని వినియోగించనున్నట్లు అందులో పేర్కొంది. ఈ మొత్తానికి ప్రభుత్వ హామీతో పాటు ఆర్థిక శాఖ నుంచి కంఫర్ట్ లెటర్‌ను అందించడానికి సర్కారు అంగీకరించింది. అసలు, వడ్డీకి హామీ ఇస్తున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టంచేసింది. రుణ వ్యవధి మొత్తం కాలానికి ప్రభుత్వ హామీ చెల్లుబాటవుతుంది. వడ్డీ రేటు, కాలపరిమితి, మారటోరియం వ్యవధి మొదలైన షరతులు వంటి వివరాలతో పాటు అసలుతో పాటు వడ్డీ తిరిగి చెల్లింపు షెడ్యూల్‌ను సమర్పించాల్సిందిగా ఏపీ టిడ్కోకు ప్రభుత్వం సూచించింది. రుణ సంస్థకు బాధ్యతలను చెల్లించడంలో టిడ్కో విఫలమైన సందర్భంలో మాత్రమే ప్రభుత్వ హామీ అమలులోకి వస్తుందని ప్రభుత్వం స్పష్టంచేసింది. రుణ డీడ్‌పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక శాఖ అధీకృత అధికారి సంతకం చేస్తారు. మొత్తం రుణంపై ఏపీ టిడ్కో ఐదు శాతం గ్యారెంటీ కమీషన్‌ను చెల్లించాల్సిందిగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఇప్పటికే రాజధాని పేరుతో హడ్కో నుంచి రూ.11,000 కోట్లు అప్పుచేసింది. ఇప్పుడు చేస్తున్న ఈ రూ.4,451 కోట్లతో కలిపితే చంద్రబాబు సర్కారు హడ్కో నుంచి చేసిన మొత్తం అప్పు రూ.15,451 కోట్లకు చేరుతోంది.

ఇదండీ బాత్

వెన్నుపోటు ఆయనకు వెన్నతో పెట్టిన విద్య.. నాడు మామకు.. నేడు సీమకు

ఉద్యోగుల సహనాన్ని పరీక్షిస్తే ప్రభుత్వానికి పతనమే!

- ఒక్క డీఏతో ఎన్ని పండుగలు చేసుకోవాలి?
- పెండింగ్‌లో రూ.34 వేల కోట్ల బకాయిలు
- సంక్రాంతిలోపు సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదు
- ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య చైర్మన్ కాకర్ల వెంకట్రామిరెడ్డి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కాకర్ల వెంకట్రామిరెడ్డి, ఉద్యోగ సంఘాల నేతలు

కడప రూరల్: ప్రభుత్వ ఉద్యోగుల సహనాన్ని పరీక్షిస్తే పతనం తప్పదని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య చైర్మన్ కాకర్ల వెంకట్రామిరెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కడపలోని వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దీపావళి పండుగకు ముందు సీఎం చంద్రబాబు ఒక డీఏ ఇచ్చి పండుగ చేసుకోమని చెప్పారని, ఆ ఒక్క డీఏతో ఎన్ని పండుగలు చేసుకోవాలని ప్రశ్నించారు. ఉద్యోగులకు దాదాపు రూ.34 వేల కోట్ల బకాయిలు ఉంటే చంద్రబాబు రూ.210 కోట్లను రెండు విడతలుగా ఇస్తామని హామీ ఇచ్చి చేతులెత్తేశారన్నారు. పోలీసులకు 6 సరెండర్ లీవులను పెండింగ్ పెట్టిన ఘనచరిత్ర చంద్రబాబు సర్కారుకే దక్కుతుందన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో 11వ తేదీ వరకు జీతాలు పడని పరిస్థితి ఏర్పడిందన్నారు.

రాష్ట్రానికి ఏ వైరస్ సోకింది?

గత ప్రభుత్వం కరోనా కష్టకాలంలో కూడా ఉద్యోగులకు ఇచ్చిన హామీలలో 80 శాతం తొలి ఏడాదిలోనే అమలు చేసిందని వెంకట్రామిరెడ్డి గుర్తు చేశారు. ఇపుడు రాష్ట్రానికి ఏ వైరస్ సోకిందని హామీలు నెరవేర్చడం లేదని నిలదీశారు. గత ప్రభుత్వ హయాంలో దాదాపు 3,500 మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేశారన్నారు. ఈ ప్రభుత్వానికి పీఆర్సీని నియమించే ఉద్దేశం ఉందా? లేదా? అని ప్రశ్నించారు. ఐఆర్, డీఏ ఎప్పుడు మంజూరు చేస్తుందో తెలియని పరిస్థితి దాపురించిందన్నారు. ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ పథకం సక్రమంగా అమలుకు నోచుకోకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉద్యోగులపై వేధింపులు సైతం ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు 158 యాప్‌లను ఒక్క యాప్‌గా చేయడం దారుణమన్నారు. సంక్రాంతిలోగా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాల ద్వారా సాధించుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో సమాఖ్య కో–చైర్మన్ లెక్కల జమాల్‌రెడ్డి, జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, ఉద్యోగ సంఘాల నాయకులు నారాయణరెడ్డి, రాఘవరెడ్డి, వల్లెం శివశేషాద్రిరెడ్డి, వల్లెం సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

కానుకల లెక్కింపు విధానం ఏ మాత్రం సరికాదు

టీటీడీ ఈవోకు హైకోర్టు స్పష్టీకరణ

సాక్షి, అమరావతి: శ్రీవారి పరకామణిలో కానుకల లెక్కింపు సేవకు వచ్చే భక్తులను అమానవీయ రీతిలో తనిఖీలు చేసే విషయంలో తాను చేసిన సూచనలపై టీటీడీ ఈవో స్పందించకపోవడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. ఈ తనిఖీలు రాజ్యాంగం కల్పించిన హక్కులను హరిస్తున్నాయని ఉద్ఘాటించింది. కానుకల లెక్కింపులో టేబుళ్లను ఉపయోగించాలన్న తమ సూచన ఆచరణ సాధ్యం కాదని ఈవో చెప్పడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. కానుకల లెక్కింపు విషయంలో ప్రస్తుత విధానాన్ని సంప్రదాయంగా పేర్కొంటూ ఈవో సమర్థించుకోవడాన్ని తప్పుపట్టిన హైకోర్టు, కానుకలను కింద పోసి వాటిని తొక్కుతూ అటూ ఇటూ తిరుగుతున్న విషయాన్ని గుర్తుచేసింది. ఆ అంశాల్లో సంస్కరణలకు కొత్త ఆలోచనలను కోర్టు ముందుంచాలని టీటీడీని న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ గురువారం ఆదేశించారు.

ప్లాన్ బీలో అమలుకు ప్రయత్నం

పరకామణిలో దొంగతనం ఘటన నేపథ్యంలో సంస్కరణలపై హైకోర్టు ఆదేశాల మేరకు టీటీడీ సమర్పించిన ప్లాన్–ఏపై జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. పరకామణి సంస్కరణలు ఈవో ఒక్కడి నిర్ణయం కాదని, పాలక మండలి నిర్ణయం అవసరమని టీటీడీ న్యాయవాది శ్రీనివాసబాబా తాజాగా కోర్టుకు తెలిపారు. అయితే కోర్టు సూచనలను ప్లాన్–బీలో అమలు చేయడానికి ప్రయత్నిస్తామని చెప్పారు.

ఏవీఎస్వో మృతిపై దర్యాప్తు వేగవంతం కావాలి

పరకామణిలో చోరీ వ్యవహారంపై ఫిర్యాదుదారుగా ఉన్న అప్పటి పరకామణి అసిస్టెంట్ విజిలెన్స్ సెక్యూరిటీ ఆఫీసర్ (ఏవీఎస్వో) సతీష్ కుమార్ అనుమానాస్పద మృతిపై దర్యాప్తును వేగవంతం చేయాలని సీఐడీని కోర్టు ఆదేశించింది. ఈ కేసులో చార్జిషీట్ దాఖలు చేసేంత వరకు దర్యాప్తును తాము పర్యవేక్షిస్తామని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఈ నెల 31కి వాయిదా వేసింది.

లోక్ అదాలత్ ఉత్తర్వుల చట్టబద్ధతపై విచారణ 29కి వాయిదా

కాగా, పరకామణిలో చోరీ కేసును రాజీ చేస్తూ లోక్ అదాలత్ జారీ చేసిన ఉత్తర్వుల చట్టబద్ధతపై విచారణ జరుపుతున్న ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది. ప్రైవేటు ఉద్యోగినైన తనను ప్రభుత్వ ఉద్యోగిగా పేర్కొంటూ తన ఆస్తుల విషయంలో ఏసీబీ దర్యాప్తునకు ఆదేశిస్తూ సింగిల్‌జడ్జి ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ రవికుమార్ దాఖలు చేసిన అప్పీల్‌పై విచారణను కూడా ధర్మాసనం అదే రోజుకు వాయిదా వేసింది.

సిద్ధార్థ అకాడమీ..
స్వర్ణోత్సవ వైభవం



1975లో దార్శనికులైన దాతలబృందం స్థాపించిన సిద్ధార్థ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ నిరంతర విద్యావ్యాప్తికి పునరంకితమవుతూ స్వర్ణకాంతులు వెదజల్లుతోంది. అత్యుత్తమ జ్ఞానం, నైపుణ్యంతో కూడిన విద్యాబోధనతో లక్షలాది విద్యార్థులను ఐదు దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానంలో విజేతలుగా, ఉత్తమపౌరులుగా మలచింది. సంప్రదాయ విద్య, సాంకేతిక విద్య, ఉన్నత విద్య... అన్ని రకాల కోర్సులతో అందరికీ విద్యను అందుబాటులోకి తెచ్చి విజ్ఞానసర్వస్వంగా నిలిచింది సిద్ధార్థ.

- 18 విద్యాసంస్థలు.. విద్యార్థులు 28,000, బోధన, బోధనేతర సిబ్బంది 4,000
- 170 విద్యా కార్యక్రమాలు 3 లక్షల 50 వేల పుస్తకాలతో గ్రంథాలయాలు
- 11300 పరిశోధక పత్రాలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురణ
- 750 పేటెంట్ల నమోదు సైన్స్, ఇంజనీరింగ్ మేధో హక్కులు
- 15 ఎన్.సి.సి. కేడెట్లు ఢిల్లీ గణతంత్ర వేడుకలకు ఎంపిక
- 1st ఎలక్ట్రానిక్ డేటా సమాచారవ్యాప్తికి దేశంలోనే మొదటిసారిగా VSAT సదుపాయ కల్పన

తేదీ : 10 జనవరి 2026, శనివారం,
సా॥ 4.30 ని. లకు
వేదిక : పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ & సైన్స్ ప్రాంగణం, విజయవాడ


ముఖ్య అతిథి
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు
ఆంధ్ర ప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి వర్యులు

విశిష్ట అతిథి
శ్రీ అనం రామనారాయణ రెడ్డి గారు
గౌరవ దేవాదాయ శాఖ మంత్రి వర్యులు, ఆంధ్రప్రదేశ్.

స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న సిద్ధార్థ సంస్థలు
పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ & సైన్స్
A.G. & S.G. సిద్ధార్థ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల

సిద్ధార్థ అకాడమీ నిర్వహణలో విద్యాసంస్థలు...
- పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ & సైన్స్
- A.G. & S.G. సిద్ధార్థ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల
- వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ స్కూల్
- శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల
- వై.వి. రావు సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్
- వెలగపూడి రామకృష్ణ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ (సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ (డీమ్డ్ యూనివర్సిటీ)
- శ్రీమతి వెలగపూడి దుర్గాంబ సిద్ధార్థ న్యాయ కళాశాల
- కె.సి.పి. సిద్ధార్థ ఆదర్శ్ రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్
- కొమ్మారెడ్డి వెంకట సదాశివరావు సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్
- ప్రసాద్ వి. పొట్లూరి సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ
- సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ & క్యాటరింగ్ టెక్నాలజీ
- డా. పిన్నమనేని సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ & రీసెర్చ్ ఫౌండేషన్
- డాక్టర్ సి. శోభనాద్రి సిద్ధార్థ స్కూల్ ఆఫ్ నర్సింగ్
- డాక్టర్స్ సుధ & నాగేశ్వరరావు సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్
- డాక్టర్ సి. శోభనాద్రి సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ నర్సింగ్

సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ & టెక్నికల్ ఎడ్యుకేషన్
సిద్ధార్థ నగర్, విజయవాడ -520 010
91-866-2475866, 2476026
siddhartha.academy@yahoo.in

సాక్షి

శుక్రవారం, 9 జనవరి 2026

కాలుష్యం కోరలు తీసేదెలా?

సంకల్పం ఉంటే దేన్నయినా సాధించవచ్చంటారు. అది కొరవడటం దేశ రాజధాని నగరానికి శాపంగా మారింది. కనుకనే కాలుష్యం అక్కడి నుంచి కదలనంటున్నది. ఈ సంగతి తెలిసే సుప్రీంకోర్టు ధర్మాసనం బుధవారం వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సీఏక్యూఎం)ను తీవ్రంగా తప్పుబట్టింది. ప్రధాన కాలుష్య కారకాలను గుర్తించి, ఏయే పరమాణువులు ఏ మేరకు కారణమవుతున్నాయో, వాటిని అరికట్టడానికి ఏం చేయాలో చెప్పాలని కోరింది. మనం పీల్చే గాలితోపాటే నైట్రేట్‌లూ, సల్ఫేట్‌లూ, కర్బనాలు, కాడ్మియం, పాదరసం వంటి అత్యంత ప్రమాదకర పరమాణువులు ఊపిరితిత్తుల్లో ప్రవేశిస్తున్నాయి. నెత్తురుతోపాటే శరీరమంతటా ప్రవహిస్తున్నాయి. ఇవన్నీ గుండెపోటు, ఊపిరితిత్తుల క్యాన్సర్, నవజాత శిశు మరణాలూ తదితర దారుణాలకు కారణమవుతున్నాయి. అయినా అన్ని వ్యవస్థలూ కాలుష్యాన్ని ఆషామాషీగా తీసుకుంటున్నాయి. వివిధ అధ్యయనాలు చెబుతున్న దాన్నిబట్టి ఢిల్లీ వరకూ చూస్తే వాహనాల కాలుష్యమే అధికం. ఆ తర్వాత వరసగా పారిశ్రామిక ఉద్గారాలు, నిర్మాణరంగం వల్ల వెలువడే ధూళి, పంట వ్యర్థాలు తగలబెట్టినందువల్ల వచ్చే పొగ ఉంటాయి. కానీ నిర్దిష్టమైన డేటా లేనందువల్ల అరికట్టడం విషయంలో వెనకబడిపోతున్నాం.

రెండు దశాబ్దాల క్రితం చైనా రాజధాని నగరం బీజింగ్ పరిస్థితి ఇదే. 2008లో బీజింగ్ ఒలింపిక్స్ జరుగుతున్న సందర్భంగా ఆ దేశం తొలిసారిగా కాలుష్యంపై రణభేరి మోగించింది. పలు తాత్కాలిక చర్యలు ప్రారంభించారు. అటుతర్వాత అయిదేళ్లపాటు అధ్యయనాలు నిర్వహించారు. వాటితోపాటే ప్రయోగాత్మకంగా వివిధ రకాల విధానాలు అమల్లోకి తెచ్చారు. ప్రధాన కాలుష్య కారకాలను గుర్తించారు. వాటి తీవ్రత ఆధారంగా వర్గీకరించారు. వాతావరణంలో అతి సూక్ష్మ ధూళి కణాల(పీఎం 2.5)ను సాధ్యమైనంత మేర తగ్గించాలని సంకల్పించారు. అటు తర్వాత 2013లో అయిదేళ్ల జాతీయ కార్యాచరణ పథకం రంగప్రవేశం చేసింది. బొగ్గు ఆధారిత బాయిలర్లను మూసివేయాలని నిర్ణయించటంతోపాటు ప్రజా రవాణా వ్యవస్థను అంచెలంచెలుగా మెరుగుపరిచారు. వివిధ పరిశోధనల ద్వారా కొత్త సాంకేతికతల్ని ఆవిష్కరించారు. హరిత ఇంధన వాడకమే వీటన్నిటి ధ్యేయం. కనుకనే అత్యంత కాలుష్య ప్రాంతాలుగా గుర్తించినవి కాస్తా నాలుగేళ్లలో గణనీయంగా మెరుగుపడ్డాయి. ఈ మెరుగుదల 35 శాతంపైగా ఉంది. మధ్యలో కరోనా మహమ్మారి విరుచుకుపడినా కాలుష్యంపై పోరు ఎక్కడా తగ్గలేదు. చైనా మాత్రమే కాదు... మనకన్నా బాగా వెనకబడిన ఫిలిప్పీన్స్, పెరూ, ఉరుగ్వే వంటి దేశాలు సైతం కాలుష్యాన్ని అరికట్టడంలో మెరుగైన విజయాలు సాధించాయి.

ఒక్క ఢిల్లీ అనేమిటి... హైదరాబాద్ మొదలుకొని పది నగరాల వరకూ దాదాపు ప్రతిచోటా ఏడాది పొడవునా కాలుష్యం బుసలు కొడుతోంది. ఢిల్లీలో గురువారం సాయంత్రానికి వాయు నాణ్యత సూచీ(ఏక్యూఐ) 328 (విపత్కరం)గా ఉన్నదని వెల్లడైందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉన్నదో ఊహించుకోవచ్చు. 2022 జూలైలో సీఏక్యూఎం వెలువరించిన నివేదిక రవాణారంగం, పారిశ్రామిక ఉద్గారాలు, విద్యుత్ ప్లాంట్‌లు, వ్యర్థాల్ని తగలబెట్టడం, నిర్మాణరంగ పనుల వల్ల వెలువడే ధూళి వగైరాలు ప్రధానంగా కాలుష్యానికి కారణమవుతున్నాయని గుర్తించింది. కానీ వాటిని అరికట్టడానికి లేదా వాటి తీవ్రత తగ్గించటానికి జరిగిన కృషేమీ లేదు. ఈ విషయంలో తీసుకోవాల్సిన చర్యలేమిటో సూచించాలంటూ గత నెల 17న సీఏక్యూఎంను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇప్పుడు మళ్లీ మరోసారి చెప్పాల్సివచ్చింది.

సీఏక్యూఎం ఒక్కటే దీన్ని సాధించటం సాధ్యంకాదు. అన్ని విభాగాలూ కలిస్తేనే సమస్యపై పోరాడటానికి వీలవుతుంది. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని సీఏక్యూఎం పర్యవేక్షణలో ట్రాఫిక్ పోలీస్, రవాణా విభాగం, మున్సిపాలిటీలు, కాలుష్య నియంత్రణ సంస్థలు సమన్వయంతో పనిచేసేలా నిర్దిష్టమైన విధానం రూపొందించాలి. పకడ్బందీ కార్యాచరణ ఉండాలి. పొరుగునున్న చైనా నిర్దిష్టమైన కాలపరిమితి పెట్టుకుని లక్ష్యాన్ని సాధించగలిగినప్పుడు... మనకన్నా వెనకబడిన దేశాలు సైతం చేసి చూపిస్తున్నప్పుడు మనం ఎందుకు విఫలమవుతున్నామని ప్రశ్నించుకోవాలి. ఎక్కడ లోటుపాట్లున్నాయో సమీక్షించుకుని సరిచేసుకోవాలి.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసునామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, పుష్య మాసం, **తిథి:** బ.షష్ఠి ఉ.10.31 వరకు, తదుపరి సప్తమి, **నక్షత్రం:** ఉత్తర సా.5.16 వరకు, తదుపరి హస్త, **వర్జ్యం:** రా.2.08 నుండి 3.49 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.8.49నుండి 9.34 వరకు తదుపరి ప.12.30 నుండి 1.14 వరకు, **అమృత ఘడియలు:** ఉ.9.47 నుండి 11.22 వరకు.

సూర్యోదయం : 6.37
సూర్యాస్తమయం: 5.37
రాహుకాలం : ఉ.10.30 నుండి 12.00 వరకు
యమగండం : ప.3.00 నుండి 4.30 వరకు

సోషల్ టాక్

ఓపిక



కష్టతరమైన పొరుగువారితో వ్యవహరించటానికి సంకల్పం, సహనం రెండూ ఉండాలి. దశాబ్దాల చరిత్ర ఉన్న సమస్యలకు మీరు సత్వర పరిష్కారాలను ఆశించలేరు. చీకాకు పెట్టే ఇరుగింటి వారితో ఉన్నట్లే చైనాతో మనం ఓపిగ్గా, పట్టుదలతో ఉండాలి.

– ఎస్. జైశంకర్, కేంద్ర మంత్రి

మహిళ

మన గురించి ప్రజలు ఇచ్చే తీర్పుల గురించి మనం ఎంతగా ఆలోచిస్తామంటే, అది మన జీవితం అనే విషయాన్నే మర్చిపోతాం! సమాజానికి ఉండే అభిరుచులకు అనుగుణంగా జీవించటం వల్ల ఏ స్త్రీ కూడా సంతోషంగా ఉండలేదు.

– ఫరా ఖాన్, కొరియోగ్రాఫర్

భాష

ప్రతి భాషావేత్తా తన కెరీర్‌లో కనీసం ఒక చనిపోతున్న భాషపై పని చేసి, డాక్యుమెంట్ చేయాలి. ఒక భాష నశించినప్పుడు భాషతో పాటు భావాలు కూడా నశించిపోతాయి. ప్రకృతి, పర్యావరణం సహా అన్ని రకాల జ్ఞానం ఆనవాళ్లే లేకుండా అంతరించిపోతుంది.

– అన్వితా అబ్బి, భాషావేత్త

నింద

మీ పేలవమైన గాత్ర ప్రదర్శనకు మీరు తిన్న ఐస్‌క్రీమ్ మీద నింద వేయకండి. ఒక సంగీతకారుడికి సాధన తప్ప వేరే పని ఉండకూడదు. కానీ నేటి విద్యార్థులు, కంఠస్థం చేసి నేర్చుకున్న వెంటనే వేదికపై కనిపించాలని కోరుకుంటున్నారు!

– పండిట్ సత్యశీల్ దేశ్‌పాండే, శాస్త్రీయ సంగీతకారుడు

నటుడు



నటుడికి ఎందుకు అంత ప్రబలంగా అభద్రతా భావం ఉంటుంది? ఎందుకంటే, ఒక నటుడిపై సహపాత్రల ప్రభావం ఉంటుంది. చిత్రకారుడు, లేదా కవి అలా కాదు. కానీ, నటుడు ఫ్రేమ్, స్క్రిప్ట్, దర్శకత్వం వీటి మధ్య పని చేయవలసి ఉంటుంది.

– అక్షయ్ ఖన్నా, బాలీవుడ్ నటుడు

నడక



నడక నాకు వ్యాయామంగానే కాదు, ఆలోచించటానికి కూడా సహాయపడుతుంది. రోజూ నేను 10–12 కి.మీ. నడుస్తాను. నూతన ఆవిష్కరణలకు సైతం నడకలో ఉన్నప్పుడే నాకు ఐడియాలు వస్తాయి. నడక మన ఆలోచనలకూ వ్యాయామం ఇస్తుంది.

– ఆర్తీ సుబ్రమణియన్, టీసీఎస్ సీఈవో

రాయలసీమ ఆశాదీపం

అభిప్రాయం



మాకిరెడ్డి పురుషోత్తమ రెడ్డి

రాయలసీమ ప్రాంతం దశాబ్దాలుగా సాగు, తాగునీటి కోసం ఎదురుచూస్తున్న తరుణంలో, రాయలసీమ ఎత్తిపోతల పథకం ఒక ఆశాదీపం అయ్యింది. అయితే ఇటీవల తెలంగాణ శాసనసభలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో సంప్రదింపులు జరిపి ఈ పథకాన్ని నిలిపివేయించానని ప్రకటించడం, సీమ ప్రాజెక్టులను అక్రమమైనవిగా అభివర్ణించడం తీవ్ర చర్చలకు దారితీసింది. ఈ నేపథ్యంలో, రాయలసీమ నీటి హక్కుల వెనుక ఉన్న భౌగోళిక, సాంకేతిక వాస్తవాలను నిశితంగా విశ్లేషించాల్సిన అవసరం ఉంది.

కేటాయింపులుండీ వాడుకోలేక...

రాయలసీమ దాహార్తిని తీర్చే క్రమంలో గాలేరు–నగరి, హంద్రీ–నీవా, హెచ్ఎల్సీ, ఎల్ఎల్సీ, ఎస్సార్‌బీసీ, గుండ్రేవుల, గండికోట, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వంటి నిర్మాణాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ ప్రాజెక్టులకు కృష్ణా, తుంగభద్ర నదుల నుంచి దాదాపు 144.7 టీఎంసీల నికర జలాల కేటాయింపులు చట్టబద్ధంగా ఉన్నాయి. అయితే, క్షేత్రస్థాయిలో పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. ప్రస్తుతం సీమలో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాల సామర్థ్యం 100 టీఎంసీల కంటే తక్కువగానే ఉంది. సరైన కాల్వల వ్యవస్థ లేకపోవడం వల్ల ఏటా కేవలం 50 నుంచి 60 టీఎంసీల నీటిని మాత్రమే వినియోగించుకోగలుగుతున్నారు. అంటే, తమకు దక్కాల్సిన వాటాలో సగం కూడా వాడుకోలేకపోతున్న ఈ ప్రాంతంపై 'జల దోపిడీ' చేస్తున్నారనే నిందలు వేయడం అత్యంత విచారకరం.

రాయలసీమ ప్రాజెక్టులకు జీవనాధారమైన పోతిరెడ్డిపాడు, మల్యాల, ముచ్చుమర్రి వంటి మలుపులకు శ్రీశైలం రిజర్వాయర్ ప్రధాన వనరు. గతంలో శ్రీశైలం నీటి నిల్వ సామర్థ్యం 315 టీఎంసీలుగా ఉండేది. కానీ తీవ్రమైన పూడిక పేరుకుపోవడం వల్ల అది ప్రస్తుతం 200 టీఎంసీల లోపుకు పడిపోయింది. దీనికి అదనంగా, తెలుగు రాష్ట్రాల్లో నిబంధనలకు విరుద్ధంగా కేవలం విద్యుత్ ఉత్పత్తి కోసం నీటిని ఖాళీ చేయడం వల్ల జలాశయం మట్టం వేగంగా తగ్గిపోతోంది. ఒకప్పుడు నెలల తరబడి వచ్చే కృష్ణా, తుంగభద్రల ప్రవాహాలు ఇప్పుడు కేవలం కొన్ని వారాలకే పరిమితమవుతున్నాయి. పోతిరెడ్డిపాడు నుంచి నీటిని మళ్లించాలంటే శ్రీశైలంలో కనీసం 854 అడుగుల మట్టం ఉండాలి. పూడిక, విద్యుత్ అవసరాల కారణంగా ఈ మట్టం నిర్వహించడం అసాధ్యంగా మారుతోంది, ఫలితంగా వరద జలాల మీద ఆధారపడిన గాలేరు–నగరి, హంద్రీ–నీవా వంటి ప్రాజెక్టులకు గండం ఏర్పడుతోంది.

◆ రాయలసీమ ఎత్తిపోతల పథకం కేవలం ఒక ఇంజినీరింగ్ నిర్మాణం కాదు, అది సీమ రైతాంగం ఆత్మగౌరవ ప్రతీక. ఈ పథకం కార్యరూపం దాల్చితేనే వెనుకబడిన ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంది.

పథకం ఆవశ్యకత

వరద సమయంలో కృష్ణా నది నుంచి సుమారు 700–800 టీఎంసీల నీరు ప్రకాశం బ్యారేజీ మీదుగా సముద్రంలోకి వృథాగా వెళ్తోంది. శ్రీశైలం నుంచి నీటిని తీసుకోవడానికి ఉన్న పరిమితులను అధిగమించేందుకు, కేవలం వారం పది రోజులు మాత్రమే లభించే వరద సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలనే లక్ష్యంతో గత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ పథకానికి రూపకల్పన చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా రోజుకు 3 టీఎంసీల చొప్పున నీటిని తరలించడం సాధ్యమవుతుంది.

ముచ్చుమర్రి వంటి ఎత్తిపోతల కేంద్రాలకు అనేక సాంకేతిక పరిమితులు ఉన్నాయి. ముచ్చుమర్రి నుంచి నాలుగు రోజులు నిరంతరాయంగా నీటిని తోడితే కానీ ఒక టీఎంసీ నీరు రాదు. 40 టీఎంసీల లక్ష్యంతో నిర్మించిన హంద్రీ–నీవాకు ఇది ఏమాత్రం సరిపోదు. అలాగే మల్యాల నుంచి నీటిని తీసుకోవాలంటే కనీసం 842 అడుగుల మట్టం అవసరం. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారంగానే 800 అడుగుల మట్టం నుంచే నీటిని తీసుకునేలా 'రాయలసీమ ఎత్తిపోతల పథకా'న్ని రూపొందించారు.

తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే 800 అడుగుల కంటే తక్కువ మట్టం నుంచి నీటిని లిఫ్ట్ చేసే పథకాలను నిర్మించుకుంది. అటువంటప్పుడు, ఆంధ్రప్రదేశ్ తన చట్టబద్ధమైన వాటాను వినియోగించుకోవడానికి 800 అడుగుల వద్ద ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేసుకోవడం ఏమాత్రం అక్రమం కాదు. కృష్ణా నదిలో వరద ప్రవాహం ఉండి, నీరు సముద్రంలో కలిసే సమయంలో ఆ నీటిని తీసుకోవడం వల్ల ఎవరికీ నష్టం ఉండదు. అది ఏపీ ప్రాథమిక హక్కు కూడా!

శాశ్వత పరిష్కారం

రాయలసీమ ఎత్తిపోతల పథకం పూర్తయితే అది గాలేరు నగరి, హంద్రీ–నీవా ప్రాజెక్టులకు వెన్నెముకగా మారుతుంది. పోతిరెడ్డిపాడు ద్వారా ఎస్సార్‌బీసీకి 19 టీఎంసీలు, తెలుగుగంగకు 15 టీఎంసీల కేటాయింపులు ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో గండికోట, చిత్రావతి రిజర్వాయర్ల ముంపు సమస్యలను పరిష్కరించి, అక్కడ 35 టీఎంసీల నీటిని నిల్వ చేసే వెసులుబాటు కల్పించారు. ఈ ఎత్తిపోతల పథకాన్ని అనంతపురం జిల్లాలోని హంద్రీ–నీవాతో అనుసంధానం చేస్తే, చిత్తూరు జిల్లాలోని మదనపల్లి డివిజన్ నుంచి కుప్పం వరకు గాలేరు–నగరి నీటిని సరఫరా చేసే అద్భుత అవకాశం కలుగుతుంది. ఇది రాయలసీమ కరవు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారంగా మారుతుంది.

ఈ పథకానికి అనుమతులు సాధించడం అసాధ్యమైన పని కాదు. సీడబ్ల్యూసీ నియమించిన కమిటీలు ఒక కీలకమైన సిఫార్సు చేశాయి: డ్యామ్ భద్రతకు ముప్పు ఉన్నప్పుడు లేదా పూడిక వల్ల నిల్వ సామర్థ్యం తగ్గినప్పుడు, ఆ లోటును భర్తీ చేయడానికి ఎగువన నీటి నిల్వ ఏర్పాట్లు చేసుకోవచ్చు. శ్రీశైలం సామర్థ్యం 315 టీఎంసీల నుంచి 200 టీఎంసీలకు తగ్గిపోయిన వాస్తవాన్ని ప్రభుత్వం సమర్థంగా వాదించాలి. శ్రీశైలం భద్రతను, తగ్గిపోయిన నిల్వ సామర్థ్యాన్ని సాధికారిక సంస్థల ముందు నిరూపించగలిగితే, రాయలసీమ ఎత్తిపోతల పథకంతో పాటు సిద్ధేశ్వరం అలుగు వంటి ప్రాజెక్టులకు అనుమతులు సాధించడం సులభమవుతుంది.

తెలంగాణ ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఉన్నాయి. ఏపీ ప్రభుత్వ పెద్దలు అప్రమత్తంగా వ్యవహరించాలి. గత ప్రభుత్వం అనుమతులు లేకుండా పనులు చేసిందనే నెపంతో ప్రాజెక్టు అవసరాన్ని తక్కువ చేసి మాట్లాడటం తెలంగాణ వాదనకు ఆయుధంగా మారుతుంది. రాజకీయ విభేదాలను పక్కన పెట్టి, ఈ పథకానికి మిగిలి ఉన్న అనుమతులను తీసుకురావడానికి, పెండింగ్‌లో ఉన్న కొద్దిపాటి పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలి. శ్రీశైలం ఎగువ భాగం నుంచి నీటిని తీసుకోవడం సీమ ప్రజల ప్రాథమిక హక్కు అని జాతీయ వేదికలపై గట్టిగా వినిపించాలి.

'రాయలసీమ ఎత్తిపోతల పథకం' కేవలం ఒక ఇంజినీరింగ్ నిర్మాణం కాదు, అది సీమ రైతాంగం ఆత్మగౌరవ ప్రతీక. ఈ పథకం కార్యరూపం దాల్చితేనే వెనుకబడిన ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంది.

వ్యాసకర్త రాయలసీమ మేధావుల ఫోరం సమన్వయకర్త

ఆరావళి సేవల విలువెంత?

విశ్లేషణ

దేవీందర్ శర్మ

'డోంట్ లుక్ అప్' అనే 2021 నాటి వ్యంగ్యాత్మక ఇంగ్లీషు సినిమాలో, భూమి వైపు దూసుకొస్తున్న ఒక తోక చుక్క గురించి ఇద్దరు అమెరికన్ ఖగోళ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తారు. కానీ ఆ విశ్వాంతరాళ పదార్థంలో ట్రిలియన్ల డాలర్ల కొద్దీ విలువైన రేర్‌-ఎర్త్ మూలకాలున్నాయని ఒక కోటీశ్వరుడైన ఓ సీఈఓ ప్రలోభపెట్టడంతో, అమెరికా అధ్యక్షుడు ఆ హెచ్చరికను ఖాతరు చెయ్యరు. చివరకు, ఆ తోకచుక్క భూమిని ఢీకొని పెద్ద వినాశనాన్ని సృష్టిస్తుంది. ఉత్తరాదికి హరిత ఊపిరితిత్తులుగా భావిస్తున్న, పర్యావరణపరంగా సున్నితమైన ఆరావళి పర్వత పంక్తులకు మితిమీరిన అభివృద్ధి కలాపాలతో వాటిల్లగల నష్టం గురించి సినిమా తీస్తే, దానికి 'డోంట్ లుక్ అప్, లుక్ డౌన్' అని పేరు పెట్టవలసి వస్తుందేమో!

సున్నపు రాయి తవ్వకాలపై వార్తాకథనం రాసేందుకు కొన్నేళ్ళ క్రితం నేను హిమాచల్ ప్రదేశ్ లోని బిలాస్‌పూర్ జిల్లాకు వెళ్ళాను. సులభంగా దెబ్బతినేట్లు కనిపిస్తున్న హిమాలయ పర్వత ప్రాంతంలో గోబింద్ సాగర్ జలాశయాన్ని పట్టించుకోకుండా క్వారీయింగ్ సాగుతోంది. సున్నపురాయి ఉన్న కొండను ఒక సిమెంటు కంపెనీ పొరలు పొరలుగా తొలిచేస్తోంది. 'కొండను నేలతో సమం చేసేస్తే జీవావరణానికి నష్టం వాటిల్లుతుందని తెలియదా?' అని ఆ కంపెనీ జనరల్ మేనేజర్‌ను అడిగాను. 'కొండే లేనప్పుడు ఏ రకమైన జీవావరణ నష్టం గురించి మీరు మాట్లాడుతున్నారు?' అని ఆయన ఎదురు ప్రశ్నించారు. ఆ రకమైన ఆలోచనా ధోరణి చాలా మందిలో ఉంది.

ఆహార భద్రతకు ముప్పు

ఆరావళి పర్వత శ్రేణులు గుజరాత్, రాజస్థాన్, హరియాణా, ఢిల్లీ రాష్ట్రాలలోని 37 జిల్లాలలో 1.44 లక్షల చదరపు కిలోమీటర్ల పొడవున విస్తరించి ఉన్నాయి. ఇవి సీసం, జింకు, వెండి, రాగి వంటి ఖనిజ నిక్షేపాలకు, చలువ రాయికి ప్రసిద్ధికెక్కాయి. లిథియం, మాలిబ్డినం, నయోబియం వంటి ముఖ్య మూలకాలు, నికెల్ ఖనిజం ఈ కొండ ప్రాంతాల్లో పుష్కలంగా ఉన్నాయి. ఈ ఖనిజ నిక్షేపాలు దేశ ఆర్థికాభివృద్ధికి అత్యవసరమని చెబుతున్నారు. అదే నిజమైతే, ఆరావళులను కొల్లగొట్టవద్దంటూ నిరసన ప్రదర్శనలు ఎందుకు తలెత్తుతాయి? ఆరావళి పర్వతాలకు ఉమ్మడిగా ఇచ్చిన నిర్వచనాన్ని ఆమోదిస్తూ తానిచ్చిన ఆదేశాలను తాత్కాలికంగా పక్కనపెట్టాలని సుప్రీం కోర్టు తానే మళ్ళీ నిర్ణయించడం కొంత ఊరటనిచ్చేదిగానే ఉంది.

వంద కోట్ల సంవత్సరాలకు పైగా వయసున్న ఆరావళులు దేశ వాయవ్య ప్రాంతం ఎడారిగా మారకుండా పచ్చని గోడగా ఉపయోగపడుతూ వస్తున్నాయి. జల వనరులు నీటిని సంతరించుకోవడంలో ఇవి ముఖ్య పాత్ర వహిస్తూ – ఢిల్లీ, హరియాణా, ఉత్తర ప్రదేశ్‌లలోకి ఎడారి విస్తరించకుండా నిరోధిస్తూ వస్తున్నాయి.

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) భారతదేశపు ఎడారీకరణ, భూక్షయంపై 2021లో ఒక అట్లాస్ రూపొందించింది. హరియాణాలో 3.64 లక్షల హెక్టార్లు, పంజాబ్‌లో 1.68 లక్షల హెక్టార్లు, ఉత్తర ప్రదేశ్‌లో 1.54 లక్షల హెక్టార్ల నేల తన సారాన్ని కోల్పోయి బంజరు భూమిగా మారుతోంది. ఆరావళులకు ఇపుడున్న నిర్వచనాన్ని మారిస్తే వ్యవసాయ భూములు కూడా చౌడు నేలలుగా తయారవుతాయి. ఆరావళులకు ప్రతిపాదించిన నూతన ప్రమాణంపై చర్చ గనుల తవ్వకాలు, పర్యావరణంపైనే ఎక్కువగా దృష్టి పెడుతోంది. దీర్ఘకాలంలో ఆహార భద్రతకు వాటిల్లగల ముప్పును చర్చించడం లేదు.

వ్యూహాత్మక ఖనిజాలకు మాత్రమే ఆరావళులు ప్రాకృతిక నిక్షేపాలు కావు, అవి పర్యావరణ వ్యవస్థ సేవలను కూడా అపారంగా అందిస్తున్నాయి. ఈ జీవావరణ, పర్యావరణ సేవల ఆర్థిక విలువను లెక్కగట్టలేము. అవి ఎంత విలువైనవో తేలితే, ఈ కొండలను యథాతథంగా కాపాడుకోవాల్సిన ఆర్థిక అవసరం గురించి ప్రజలకు తెలిసి వస్తుంది. మతపరంగా ప్రాధాన్యమున్న కైలాస పర్వతానికీ, దాల్ సరస్సుకూ 'ఎకనామిక్స్ ఆఫ్ ఎకోసిస్టం సర్వీసెస్ ఆఫ్ బయోడైవర్సిటీ' (టీఈఈబీ) నిబంధనల ప్రకారం ఆర్థిక విలువను నిర్దేశించినపుడు, ప్రపంచంలోనే అత్యంత ప్రాచీనమైన పర్వత పంక్తులకు అదే రకమైన వ్యయ–ప్రయోజన విశ్లేషణను ఎందుకు నిర్వహించకూడదు?

వ్యాసకర్త ఆహార, వ్యవసాయ రంగ నిపుణులు
ఈ–మెయిల్: hunger55@gmail.com

సావిత్రీబాయి సహచరి

ఇన్ బాక్స్

మన దేశంలో ఆడపిల్ల చరిత్ర, వర్తమానం, భవిష్యత్‌ను అక్షరాలతో వెలిగించిన జ్ఞానజ్యోతి సావిత్రీబాయి పూలే. ఆ జ్ఞానజ్యోతికి తోడైన మరో మహిళ ఫాతిమా షేక్. వీళ్లిద్దరూ 19వ శతాబ్దంలో మహారాష్ట్రలో మహిళల విద్యావ్యాప్తికి కృషి చేసిన తొలి మహిళా గురువులు. సావిత్రీబాయి భారతీయ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్రలో నిలిచారు. ఆమె విద్యా ఉద్యమంలో పాల్గొని ఆ కుటుంబానికి తోడుగా నిలిచిన దేశ తొలి ముస్లిం మహిళా టీచర్ ఫాతిమా షేక్.

ఫాతిమా షేక్ 1831 జనవరి 9న పుణేలో జన్మించారు. సావిత్రీబాయి తన భర్త జ్యోతిరావ్ పూలే ప్రోత్సాహంతో ఇంట్లోనే విద్యావంతురాలయ్యారు. ఫాతిమా తన సోదరుడు ఉస్మాన్ షేక్ సహకారంతో విద్యనభ్యసించారు. సావిత్రీబాయితో పాటు ఫాతిమా అహ్మద్ నగర్‌లోని సింధియా ఫర్రార్ అమెరికన్ మిషనరీలో ఉపాధ్యాయ శిక్షణ పొందారు. ఫాతిమా సోదరుడు ఉస్మాన్ షేక్ ఇంట్లోనే పూలే దంపతులు 1848లో మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారు. అందులో ఫాతిమా బోధించారు. 1851లో ముంబయిలో రెండు పాఠశాలల స్థాపనలో పాల్గొన్నారు. వీరిద్దరూ ఆడపిల్లలకు విద్యనందించి వారి సాధికారతకు కృషి చేసిన తొలి ఫెమినిస్టులు.

ఫాతిమా షేక్

ఫాతిమా షేక్ సహకారం లేకుండా పూలే దంపతుల స్త్రీ, దళిత విద్యా ఉద్యమం పరిపూర్ణం కాదు. ముస్లిం మహిళగా కుల, మత భేదాలు వీడి సమానత్వ ఆలోచనలకు అండగా నిలబడి, భారతీయ స్త్రీవాదానికి ఆమె పునాది వేశారు. స్త్రీలను చైతన్యపరచడానికి సావిత్రీబాయి 1852లో 'మహిళా సేవా మండల్' స్థాపించారు. లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడారు. 1873లో భర్తతో కలిసి సత్యశోధక సమాజాన్ని ప్రారంభించారు. ఈ సంస్థ బాల్య వివాహాలకు, సతీ సహగమనానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని నడిపింది. వితంతు పునర్వివాహాల కోసం కృషి చేసింది. వితంతు స్త్రీల శిరోముండనాన్ని ఆపించింది. కరవు బారిన పడి అనాథలైన పిల్లలను అక్కున చేర్చుకుంది. వీరినే పిల్లలుగా భావించి పూలే దంపతులు సంతానాన్ని వద్దనుకున్నారు. యశ్వంత్ రావు అనే అనాథ బాలుడిని దత్తపుత్రుడిగా పెంచుకున్నారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పూలే దంపతులు బాలికల పాఠశాలలు ప్రారంభించడంతో జ్యోతిరావ్ తన సొంతింటి నుంచే బయటకు రావాల్సి వచ్చింది. ఆ పరిస్థితుల్లో వారికి ఉస్మాన్ ఆశ్రయమిచ్చారు. పూలే దంపతుల సంస్కరణలను ఆధిపత్య కులాలు వ్యతిరేకించినప్పటికీ వారికి ఫాతిమా కుటుంబం సహకరించింది. ఫాతిమా షేక్‌ను కేవలం సావిత్రి నీడగా చూడటం సరికాదు. ఆమెతో పాటు నడిచిన సహచరిగా, సహోదరిగా గుర్తుంచుకోవాలి.

– శ్యామల । సామాజిక విశ్లేషకులు (నేడు ఫాతిమా షేక్ జయంతి)

చదువుకు సాయం పెరుగుతోంది!

డేటా పాయింట్

దేశంలోని వాణిజ్య బ్యాంకులు (ఆర్ఆర్‌బీలు మినహా ఎస్‌సీబీలు) ఇచ్చిన విద్యా రుణాలు గత 5 ఏళ్లలో దాదాపు రెట్టింపయ్యాయి.



సంవత్సరాల వారీగా మొత్తం రుణం (రూ. కోట్లలో)

2020-21	18,342
2021-22	17,715
2022-23	25,731
2023-24	37,317
2024-25	33,850

ఆధారం: కేంద్ర ఆర్థిక శాఖ

పాండిత్యం – భక్తి

జ్యోతిర్మయం

రూప నారాయణ అనే పండితుడుండేవాడు. అతడు వేద వేదాంగాలను అధ్యయనం చేయటమేకాక తన జ్ఞాపకశక్తితో, వాక్చాతుర్యంతో ఎందరెందరితోనో వాదించి, ఓడించి, వారు ఓడిపోయినట్టు విజయపత్రంపై సంతకం పెట్టించుకునేవాడు. కొందరు అతనితో 'అయ్యా! ఈ సాదాసీదా పండితులను ఓడిస్తే నీవు విజేతవు అని అంగీకరించం. బృందావనంలో ఉన్న రూప గోస్వామిని, సనాతన గోస్వామిని ఓడిస్తే అప్పుడు నీవు నిజంగా విజేతవు అని ఒప్పుకొంటాం' అన్నారు. అహంకారంతో కళ్ళు మూసుకుపోయిన పండితుడు వెంటనే బృందావనానికి వెళ్ళి రూప గోస్వామిని, సనాతన గోస్వామిని కలిసి వాదించటానికి సవాలు విసిరాడు. వారు ఎంతో నమ్రత గలవారు. పాండిత్యం కన్నా భగవద్భక్తి విలువైనదనీ, వాదన నిష్ప్రయోజనమనీ వారికి తెలుసు. వారు రూప నారాయణతో 'మీతో వాదించే పాండిత్యం గానీ, శక్తి సామర్థ్యాలు గానీ మాకు లేవు స్వామీ! ఆ పత్రం ఇవ్వండి మీరు విజేతలని అంగీకరిస్తున్నట్టు సంతకం చేసిస్తాం' అని సంతకం చేశారు. అనంతరం ప్రశాంతంగా కృష్ణ నామాన్ని స్మరిస్తూ కూర్చున్నారు. రూపనారాయణ అహంకారం ఇంకా పెరిగింది.

ఎవరో అన్నారు 'ఇది చాలదు, మీరు జీవగోస్వామిని కూడా ఓడిస్తే ఒప్పుకుంటాం' అని! అతని వద్దకు వెళ్ళి విషయాన్ని వివరించి వాదానికి సిద్ధం కమ్మన్నాడు. జీవగోస్వామికి కూడా వాదన ఇష్టం లేదు. కానీ ఆ పండితుని అదృష్టం ఏమోగానీ వాదించటానికి సిద్ధపడ్డాడు. వాదన ఏడు రోజులు సాగింది. రూప నారాయణ ప్రతిపాదించిన ప్రతి విషయాన్నీ ఖండించాడు జీవ గోస్వామి. రూప నారాయణకు ఊపిరాడనంత పనైంది. తలదించుకొని ఓటమిని అంగీకరించి వెళ్లిపోయాడు. మధురలో ఒక గుహలో నివసిస్తూ రాత్రింబవళ్లు 'హరే కృష్ణ, హరే కృష్ణ, కృష్ణ కృష్ణ హరే హరే' అంటూ నామస్మరణ చేస్తూ శేష జీవితాన్ని గడిపాడు (ఐకాన్స్ ఆఫ్ గ్రేస్ – నిత్యానంద చరణ దాస్). విజయమే కాదు... ఒక్కోసారి ఓటమి కూడా మంచే చేస్తుంది. పాండిత్యం కన్నా భక్తి మిన్న అని ఆయన గ్రహించాడు.

– రాచమడుగు శ్రీనివాసులు

కోర్టు ఆదేశాలంటే నవ్వులాటగా ఉందా..?

వైఎస్సార్‌సీపీ కార్యాలయ భవనం విషయంలో మచిలీపట్నం మునిసిపల్ కమిషనర్‌పై హైకోర్టు మండిపాటు

చట్టం కంటే ఎక్కువని అధికారులు భావిస్తున్నారు

అలాంటి వారిని ఎక్కడ నిలబెట్టాలో మాకు బాగా తెలుసు

ఒక అధికారిని కటకటాల్లోకి పంపితే అందరూ దార్లోకి వస్తారు

లిఖితపూర్వక అఫిడవిట్ దాఖలు చేయండి

మునిసిపల్ కమిషనర్‌కు హైకోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్‌సీపీ) మచిలీపట్నం టౌన్, ఈడేపల్లిలో నిబంధనలకు అనుగుణంగా నిర్మించిన పార్టీ కార్యాలయ భవనం విషయంలో మునిసిపల్ కమిషనర్ వ్యవహరిస్తున్న తీరుపై హైకోర్టు గురువారం తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయ భవన నిర్మాణంలో లోపాలు ఉన్నాయంటూ ఇప్పటికే పలు నోటీసులు జారీ చేసిన మచిలీపట్నం మునిసిపల్ కమిషనర్, కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా మళ్లీ పదే పదే నోటీసులు జారీ చేయడంపై మండిపడింది. 'ఇంపాక్ట్ ఫీజు వసూలు చేసి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసీ) జారీ చేయాలన్న మా ఆదేశాలకు విరుద్ధంగా, అలాగే సీజే నేతృత్వంలోని ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధంగా మళ్లీ ఎలా నోటీసులు ఇస్తారు? మచిలీపట్నం మునిసిపల్ కమిషనర్ చర్యలు కోర్టు ధిక్కారం కిందకు వస్తాయి. సుమోటోగా కోర్టు ధిక్కార చర్యలు చేపడుతాం. మా ఆదేశాల మేరకు ఎందుకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వలేదో, ఎందుకు పదే పదే నోటీసులు ఇస్తున్నారో కమిషనర్ వివరణ ఇవ్వాలి. దీనిపై అఫిడవిట్ దాఖలు చేయాలి. కోర్టు ఆదేశాలను ఎందుకు ఉల్లంఘించారో స్పష్టంగా చెప్పాలి. కోర్టు ఆదేశాలంటే నవ్వులాట అనుకుంటున్నారా? కోర్టు పవర్ ఏంటో రాష్ట్రంలోని అధికారులందరికీ చూపిస్తాం. చట్టం కంటే ఎక్కువని అధికారులు భావిస్తున్నారు. ఇలాంటి వారిని ఎక్కడ నిలబెట్టాలో తమకు బాగా తెలుసు. ఒక అధికారిని కటకటాల వెనక్కి పంపితే అధికారులందరూ దార్లోకి వస్తారు'' అని హెచ్చరించింది. వాదనల సమయంలో కమిషనర్ తరపు న్యాయవాది ఆయన చర్యలను సమర్థిస్తుండగా న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ 'కోర్టు ఆదేశాలను అమలు చేయలేదంటే కమిషనర్‌కు ఇంగ్లీష్ రాదని అనుకోవాలా? లేక అర్థం కాలేదని అనుకోవాలా?' అంటూ మండిపడ్డారు. తానిచ్చిన ఉత్తర్వులతో పాటు సీజే ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలు కూడా చాలా స్పష్టంగా ఉన్నాయని న్యాయమూర్తి గుర్తు చేశారు. కమిషనర్ జారీ చేసిన నోటీసులను రద్దు చేస్తూ తదుపరి విచారణను ఫిబ్రవరి 9కి వాయిదా వేశారు. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ నూనెపల్లి హరినాథ్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ ఇవ్వాలని కోర్టు ఆదేశిస్తే.. ఇవ్వడం సాధ్యం కాదన్నారు..

తమ పార్టీ కార్యాలయ భవనానికి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వాలన్న సింగిల్ జడ్జి ఆదేశాలకు, అలాగే తాము సమర్పించిన డాక్యుమెంట్ల ఆధారంగా ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీపై నిర్ణయం తీసుకోవాలన్న సీజే ధర్మాసనం ఉత్తర్వులకు విరుద్ధంగా మచిలీపట్నం మునిసిపల్ కమిషనర్ తిరిగి తమకు నోటీసులు జారీ చేశారంటూ వైఎస్సార్‌సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని హైకోర్టులో ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ చేయడానికి నిరాకరిస్తూ జారీ చేసిన ఎండార్స్‌మెంట్‌ను కూడా ఆయన సవాలు చేశారు. నాని తరఫున న్యాయవాది యర్రంరెడ్డి నాగిరెడ్డి వాదనలు వినిపిస్తూ పార్టీ కార్యాలయ భవన నిర్మాణంపై అధికారులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే పలుమార్లు వివరణలు ఇచ్చినా కూడా పట్టించుకోకుండా పదే పదే నోటీసులు ఇస్తున్నారన్నారు. భవన నిర్మాణం రెండేళ్ల క్రితమే పూర్తయినప్పటికీ, నిర్మాణ పనులను ఆపాలంటూ నోటీసు ఇచ్చారని తెలిపారు.

యూరియా కోసం పాట్లు

యూరియా బస్తాల కోసం రైతులు గంటల తరబడి నిరీక్షించడం తప్పడం లేదు. అన్నమయ్య జిల్లా చౌడేపల్లిలోని పుడమి ఎరువుల దుకాణంతోపాటు, రైతు సేవా కేంద్రాల్లో అధికారులు గురువారం యూరియా పంపిణీ ప్రారంభించారు. పట్టాదారు పాసుపుస్తకం ఉన్న రైతు ఆధార్ జిరాక్స్ కాపీలతో వచ్చి బయోమెట్రిక్ వేయాలని నిబంధన పెట్టడంతో అవ్వా, తాతలకు తిప్పలు తప్పలేదు. పుడమి వద్ద రోడ్డు పక్కనే గల పెట్రోల్ బంకు వద్ద టోకెన్లు జారీ చేశారు. అక్కడ సరైన నీడలేకపోవడం, వాహనాల తాకిడికి దుమ్ము లేవడం, ఎండ వేడికి రైతులు ఇబ్బందులు పడ్డారు. కొందరైతే క్యూలైన్లలో నిలబడలేక అధికారుల వద్ద తమ గోడును చెప్పినా వారు పట్టించుకోలేదు. రైతుసేవా కేంద్రాల వద్ద పర్యవేక్షణ లేకపోవడంతో గుంపులు గుంపులుగా వెళ్లి పలుకుబడి ఉన్నవారు యూరియా బస్తా సొంతం చేసుకున్నారు. కొందరు సాయంత్రం వరకు నిరీక్షించాల్సి వచ్చింది. – చౌడేపల్లె

తమిళ జాలర్ల అక్రమ వేటను ఆపలేరా?

అక్రమంగా వేట సాగిస్తున్న తమిళనాడు స్పీడ్ బోటు

వాకాడు: తమిళనాడు జాలర్లు స్పీడ్ బోట్లతో సముద్రంపై హద్దులు దాటి ఉమ్మడి జిల్లాల పరిధిలోకి చొచ్చుకొచ్చి అక్రమ వేట ద్వారా విలువైన మత్స్య సంపదను దోచుకుపోతున్నారు. గురువారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నుంచి తిరుపతి జిల్లా తడ వరకు ఉన్న 12 తీర ప్రాంత మండలాల్లో దాదాపు 52 స్పీడ్ బోట్లు పరిధి దాటి వేట సాగించాయని స్థానిక మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. తాము అడ్డుకునేందుకు యత్నించగా, వారు రాళ్ల దాడికి దిగడంతో తప్పించుకొని ఒడ్డుకు చేరుకున్నట్లు వాపోయారు. ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోవట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

క్లుప్తంగా...

అగ్నిప్రమాదంలో వ్యక్తి సజీవదహనం

పూర్తిగా కాలిపోయిన ఇల్లు (ఇన్‌సెట్)లో గోపి(ఫైల్)

దుగ్గిరాల: గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం ఈమని గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో ఓ వ్యక్తి సజీవదహనమయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గండికోట గోపి(45) వ్యవసాయ కూలి. ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో బుధవారం రాత్రి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. బయటకు వెళ్లే ప్రయత్నం చేసినా, పొగ కమ్ముకోవడంతో దారి కనిపించక మంటలకు సజీవదహనమయ్యాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. వారు గ్రామంలోనే బంధువుల ఇంట్లో ఉంటున్నారు. మంటలు అదుపు చేయడానికి చుట్టుపక్కల వారు ప్రయత్నించారు. అప్పటికే గోపీ సజీవ దహనమయ్యాడు. బాధితుడి భార్య ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

మద్యానికి డబ్బివ్వలేదని అమ్మమ్మ హత్య

వైఎస్సార్ కడప జిల్లాలో దారుణం

కత్తి పోటుతో తీవ్రంగా గాయపడిన రాఘవమ్మ

ఒంటిమిట్ట: మద్యానికి డబ్బు ఇవ్వలేదని ఓ మనువడు తన అమ్మమ్మనే పొడిచిన దారుణ ఘటన వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్టలో గురువారం వెలుగు చూసింది. స్థానికుల వివరాల మేరకు.. ఒంటిమిట్ట మండలం నరసన్నగారిపల్లికి చెందిన రాఘవమ్మ(75) కూతురు శ్రీదేవి బతుకుదెరువు కోసం కువైట్‌కు వెళ్లింది. శ్రీదేవి కొడుకు నంద(20) అమ్మమ్మ దగ్గరే ఉంటున్నాడు. అయితే నంద జులాయిగా తిరుగుతూ మద్యానికి బానిసయ్యాడు. తరచూ మద్యానికి డబ్బు ఇవ్వాలని ఆమెను వేధించేవాడు. ఈ క్రమంలో గురువారం పొలం పనులు చేసుకుంటున్న రాఘవమ్మ దగ్గరకు వెళ్లిన నంద మద్యానికి డబ్బులు ఇవ్వాలని అడగ్గా.. ఆమె లేదని చెప్పడంతో కోపంతో కత్తితో కడుపులో పొడిచి పరారయ్యాడు. పేగులు బయటకు రావడంతో రాఘవమ్మ పరిస్థితి విషమంగా మారింది. స్థానికులు 108 సహాయంతో ఆమెను హుటాహుటిన కడప రిమ్స్‌కు తరలించారు. ఈ విషయం స్థానిక పోలీసులకు సమాచారం రావడంతో ఒంటిమిట్ట పోలీసులు కడప రిమ్స్‌కు చేరుకున్నారు.

గూడ్స్ రైలు నుంచి విడిపోయిన వ్యాగన్లు

రాయదుర్గం రైల్వేస్టేషన్ వద్ద ఘటన

రాయదుర్గం టౌన్: అనంతపురం జిల్లా రాయదుర్గం రైల్వేస్టేషన్‌కు ఓ గూడ్స్ రైలు చేరుకుంటున్న సమయంలో 6వ నంబర్ వ్యాగన్ కప్లింగ్ హుక్ లింక్ అకస్మాత్తుగా తెగిపోవడంతో వ్యాగన్లు విడిపోయాయి. ఈ ఘటన గురువారం ఉ.5.50కు జరిగింది. కర్ణాటకలోని చిక్‌జాజూర్ నుంచి మైన్స్ మట్టి లోడుతో తోరణగల్లు జిందాల్ ఫ్యాక్టరీకి గూడ్స్ రైలు వెళ్తోంది. రాయదుర్గం రైల్వేస్టేషన్ సమీపంలోని కణేకల్లు రోడ్డు వద్ద రైల్వే గేటు దాటుతున్న సమయంలో గూడ్స్ రైలు ఆరో నంబర్ వ్యాగన్ కప్లింగ్ హుక్ లింక్ తెగిపోయింది. దీంతో ఇంజిన్‌తో పాటు ఆరు వ్యాగన్లు స్టేషన్ వైపునకు వెళ్లగా.. మరో 45 వ్యాగన్లు దాదాపు 200 మీటర్ల వెనక్కు వెళ్లి ఎయిర్‌బ్రేక్‌లు పడడంతో నిలిచిపోయాయి. అయితే, ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో రైల్వే అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక రైల్వే అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మరమ్మతులు చేపట్టారు. దాదాపు రెండు గంటల తర్వాత రైలును తిరిగి పంపించారు.

డేటాచోర్ 'నారాయణ'

నారాయణ విద్యాసంస్థల అక్రమాలపై భగ్గుమన్న ప్రైవేట్ స్కూళ్ల కరస్పాండెంట్లు

ఎంఈఓ కార్యాలయం ఎదుట నిరసన

ఎంఈఓ-2 చెంచులక్ష్మమ్మకు వినతిపత్రమిస్తున్న ప్రైవేటు స్కూళ్ల యజమానులు

కోవూరు: విద్యను వ్యాపారంగా మార్చిన కార్పొరేట్ శక్తులు ఇప్పుడు ఏకంగా ఇతర పాఠశాలల మనుగడనే ప్రశ్నార్థకం చేస్తున్నాయి. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలంలో నారాయణ ఉన్నత పాఠశాల తీరుపై స్థానిక ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు సమరశంఖం పూరించాయి. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, అనైతిక పద్ధతులతో సమాచారాన్ని తీసుకుని విద్యార్థులను లాక్కుంటున్న నారాయణ యాజమాన్యంపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ కోవూరు ఎంఈఓ-2 చెంచులక్ష్మమ్మకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. కార్పొరేట్ సంస్థలు తమ ఆర్థిక బలంతో చిన్న పాఠశాలలను తొక్కేయాలని చూడటం దుర్మార్గమన్నారు. విద్యాశాఖలోని కొందరు అధికారుల అండదండలతోనే ఈ డేటా లీకై ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై లోతైన విచారణ జరిపి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

డేటా దొంగతనం.. తెరవెనుక ఏం జరుగుతోంది..?

ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రతి పాఠశాల తన విద్యార్థుల వివరాలు, బడ్జెట్ గణాంకాలను విద్యాశాఖకు సమర్పిస్తుంది. అత్యంత రహస్యంగా ఉండాల్సిన ఈ డేటా నారాయణ యాజమాన్యం చేతికి ఎలా చేరిందనేదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారిందని ప్రైవేటు స్కూళ్ల యజమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని ఇతర గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఫోన్ నంబర్లు, చిరునామాలను సేకరించిన నారాయణ సిబ్బంది, ఆ డేటా ఆధారంగా క్షేత్రస్థాయిలో పావులు కదుపుతున్నారని చెప్పారు. రానున్న విద్యా సంవత్సరంలో ఇలాంటి అక్రమాలు జరగకుండా ఉండాలంటే ఇప్పుడే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

వాయిదాల్లో దుర్గగుడి విద్యుత్ బిల్లు

విద్యుత్ శాఖకు వెల్లడించిన దేవదాయ శాఖ

సోలార్ ప్లాంట్ వద్ద రెండు 500 కేవీ నెట్ మీటర్ల ఏర్పాటు

సాక్షి, అమరావతి: విజయవాడ దుర్గగుడి విద్యుత్ బకాయిలను వాయిదాల పద్ధతిలో చెల్లిస్తామని విద్యుత్ శాఖకు దేవదాయ శాఖ స్పష్టం చేసింది. సచివాలయంలో గురువారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. దుర్గగుడిపై విద్యుత్ సరఫరా నిలిపివేతతో పాటు సోలార్ ప్లాంట్ నుంచి ఉత్పత్తి అయిన విద్యుత్‌ను గ్రిడ్‌కు కనెక్ట్ చేసే అంశాన్ని మంత్రులు సమీక్షించారు. దుర్గగుడికి చెందిన ఒక మెగావాట్ సోలార్ ప్లాంట్‌కు రెండు 500 కిలోవాట్ల సామర్థ్యం గల రెండు నెట్ మీటర్ల ఏర్పాటు చేసేందుకు విద్యుత్ శాఖ అధికారులు అంగీకరించారు. సమావేశంలో సీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి, దేవదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, దుర్గగుడి ఈవో శీనానాయక్, రెండు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాగా దాదాపు రూ.3 కోట్ల విద్యుత్ బిల్లు బకాయిలను చెల్లించలేదంటూ దుర్గగుడికి ఇటీవల విద్యుత్ శాఖ సరఫరా నిలిపివేసిన విషయం విదితమే. ఈ చర్యకు బాధ్యుడిని చేస్తూ ఓ ఏడీఈ స్థాయి ఉద్యోగిని సీపీడీసీఎల్ అధికారులు బదిలీ చేశారు. ఈ నేపథ్యంలోనే తాజాగా మంత్రుల భేటీ జరిగింది. ఇక్కడితో ఈ సమస్య సమసిపోయిందని ప్రకటించిన ప్రభుత్వం... అమ్మవారి గుడిని చీకటిమయం చేసిన ఉన్నతాధికారులపై ఇంత వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

పీఎఫ్, ఈఎస్‌ఐ పాత బకాయిలు చెల్లించక్కర్లేదు

'స్ప్రీ'ను సద్వినియోగం చేసుకోండి

యాజమాన్యాలకు ప్రభుత్వం సూచన

సాక్షి, అమరావతి: కార్మికులు, ఉద్యోగులకు భద్రత కల్పించేందుకు ప్రవేశపెట్టిన ఉద్యోగులు, యజమానుల నమోదు పథకం(స్ప్రీ) గడువును కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 30 వరకు పొడిగించింది. పది మంది కంటే ఎక్కువ ఉద్యోగులు ఉన్నా ఇప్పటివరకు ఈఎస్‌ఐ, పీఎఫ్ అమలు చేయని సంస్థలకు.. ఎలాంటి పెనాల్టీలు, పాత బకాయిలు చెల్లించే అవసరం లేకుండా ఇందులో చేరేందుకు అవకాశం కల్పించింది. దీనిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా కార్మికుల ప్రయోజనాలను పరిరక్షించాలని ప్రభుత్వం కోరింది. కాగా, యాజమాన్యాలు పాత బకాయిలు చెల్లించే అవసరం లేకుండా ఈఎస్‌ఐలో చేరేందుకు జనవరి 31 వరకు గడువు ఇచ్చింది. అలాగే పీఎఫ్‌కు సంబంధించి కేవలం యాజమాన్య వాటా చెల్లిస్తే సరిపోతుందని పేర్కొంది. ఈఎస్‌ఐసీ లేదా శ్రమ్ సువిధ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించింది.

ఎంఎస్‌ఎంఈ పార్కులు పూర్తిచేయండి

కలెక్టర్లకు సీఎస్ ఆదేశం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున 175 ఎంఎస్‌ఎంఈ పార్కులను మూడు దశల్లో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ వెల్లడించారు. ఈ పార్కుల ఏర్పాటు ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలని కలెక్టర్లను ఆదేశించారు. మొదటిదశలో 55 ఏర్పాటుచేయాల్సి ఉండగా ఇప్పటికే 16 ప్రారంభమయ్యాయని.. మరో 39 పార్కులకు శంకుస్థాపన జరిగిందన్నారు. ఎంఎస్‌ఎంఈ పార్కుల గ్రౌండింగ్ ప్రగతి, 2025 పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో ఎంఎస్‌ఎంఈ పార్కుల ఏర్పాటు జరుగుతోందని.. ఆ ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయాలని కలెక్టర్లను ఆదేశించారు. మూడోదశ కింద ఈ నెలాఖరులోగా 75 ఎంఎస్‌ఎంఈ పార్కులను ఏర్పాటుచేయాల్సి ఉండగా ఆరు పార్కులకు అవసరమైన భూమిని ఏపీఐఐసీకి అప్పగించామని.. మిగతా వాటికి భూమి గుర్తింపు జరుగుతోందని.. ఈ ప్రక్రియను కూడా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సు–2025లో వివిధ సంస్థలు, కంపెనీలతో చేసుకున్న అవగాహన ఒప్పందాలకు సంబంధించిన ప్రాజెక్టులను గ్రౌండింగ్ చేసేందుకు శరవేగంగా చర్యలు తీసుకోవాలని కూడా సీఎస్ విజయానంద్ కలెక్టర్లను ఆదేశించారు.

సీమ పౌరుషం వ్యాఖ్యలకు కట్టుబడే ఉన్నా

ఇక్కడి ప్రజాప్రతినిధులంతా మాటల్లో కాదు.. చేతల్లో పౌరుషం చూపాలి

సీమ నుంచి దూరమైన ఎయిమ్స్, హైకోర్టులను వెనక్కి తేవాలి

వ్యక్తిగతంగా వ్యాఖ్యలు చేస్తే మీపై పదింతలు విమర్శలు చేయగలను

సభ్యత ఉంది కాబట్టే మంచిగా మాట్లాడుతున్నా

జేసీ ప్రభాకర్‌రెడ్డికి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి కౌంటర్

ధర్మవరం: గతంలో తాను చేసిన సీమ పౌరుషం వ్యాఖ్యలకు కట్టుబడే ఉన్నానని, సీమకు జరుగుతున్న అన్యాయంపై పార్టీలకతీతంగా ప్రజా ప్రతినిధులు ఒక్కటై నిలదీయాల్సిన అవసరం ఉందని శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అన్నారు. ధర్మవరంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాడిపత్రి మున్సిపల్ చైర్మన్, టీడీపీ నేత జేసీ ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలపై సీరియస్‌గా స్పందించారు. రాయలసీమలో భావితరాల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసేలా సీఎం చంద్రబాబు అనుసరిస్తున్న విధానాలు దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయన్నారు. వేలాది ఎకరాలకు సాగునీరు అందించే రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెబితే మన రాష్ట్ర సీఎం ఆపేయడం ఎంత దారుణమన్నారు. కేతిరెడ్డి ఇంకా ఏమన్నారంటే.. కరువు జిల్లా అయిన అనంతకు రావాల్సిన ఎయిమ్స్‌ను గుంటూరుకు తరలిస్తే ఎందుకు మౌనంగా ఉన్నారు? కడపలో ఏర్పాటుచేయాల్సిన స్టీల్‌ప్లాంట్ పనులు ఎందుకు ముందుకు సాగడంలేదు? కర్నూలు నుంచి హైకోర్టును ఎందుకు తరలించారు? ఇంత అన్యాయం జరుగుతుంటే సీమలోని ప్రజాప్రతినిధులు మౌనం వహించడం శోచనీయం. సీమకు జరిగిన అన్యాయం పొరుగు రాష్ట్రమైన తెలంగాణలోగానీ.. లేదంటే కోస్తాంధ్రలోగానీ జరిగి ఉంటే ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి ఎంత పెద్దఎత్తున వ్యతిరేకత వచ్చేదో ఆలోచించుకోవాలి. ప్రస్తుతం సీమలోని ప్రజాప్రతినిధుల్లో అత్యధికులు టీడీపీ వారే ఉన్నారు. వారంతా ఎందుకు మౌనంగా ఉన్నారు? ఒకవైపు సీఎం చంద్రబాబునాయుడేమో సీమ ఎత్తిపోతల నుంచి వచ్చేది 20 టీఎంసీలే.. దీనికెందుకు రాద్ధాంతం చేస్తున్నారంటారు. ఆయన కుమారుడు లోకేశ్ ఏమో ఒక్క టీఎంసీ నీళ్ల కోసం యుద్ధాలు జరిగాయని స్టేట్‌మెంట్ ఇస్తారు. ఇలా పాలకులు పొంతనలేని సమాధానాలు చెబుతూ సీమ భవిష్యత్తుతో ఆటలాడుతున్నారు.

నీవు ఒకటంటే నేను పది అనగలను

జేసీ ప్రభాకర్‌రెడ్డీ.. నీకు చేతనైతే అనంతపురం నుంచి తరలిన ఎయిమ్స్ రావాలని చంద్రబాబును ప్రశ్నించు. కడప స్టీల్‌ప్లాంట్, కర్నూలులో హైకోర్టు ఏర్పాటుచేయాలని, రాయలసీమ ఎత్తిపోతల పనులు కొనసాగించాలని మీ సీఎంను ప్రశ్నించు. అంతేగానీ.. నేను ఫ్యామిలీతో టూర్‌కు వెళ్తే విమర్శిస్తావా? నేనేమైనా నీలాగా, నీ కొడుకులాగా రికార్డింగ్ డ్యాన్స్‌లు వేశానా?. నీవు వ్యక్తిగత విమర్శలకు దిగి ఒకటంటే నేను పది అనగలను. కానీ, సభ్యత, సంస్కారం ఉంది కాబట్టి వదిలేస్తున్నా. నిలకడలేని నీలాంటి వ్యక్తులకు సమాధానం చెప్పడం కూడా వృథానే. జేసీ ప్రభాకర్‌రెడ్డి సోదరుడు దివాకర్‌రెడ్డి యాక్టివ్ పాలిటిక్స్‌లో ఉండి ఉంటే సీమకు జరుగుతున్న అన్యాయంపై తక్షణం స్పందించేవారు. మనందరి మౌనం సీమకు శాపంగా మారకూడదనే స్పందించాను. ఇప్పటికైనా అందరూ భేషజాలు మరచి.. పార్టీలకతీతంగా సీమకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించాలి.

దళిత సర్పంచ్ దంపతులపై టీడీపీ దాడి

అమలాపురం రూరల్: అమలాపురం మండలం కామనగరువు పంచాయతీలోని కొంత భాగాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయాలన్న ప్రతిపాదనపై ఆ పంచాయతీ వద్ద గురువారం నిర్వహించిన గ్రామసభ ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామ సభలో దళిత సర్పంచ్ నక్కా అరుణకుమారి, భర్త చంద్రశేఖర్‌పై టీడీపీ కార్యకర్తలు దాడి చేశారు. వివరాల్లోకి వెళ్తే.. కామనగరువు సర్పంచ్ నక్కా అరుణకుమారి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో కామగరువులో కొంతభాగాన్ని అమలాపురం మున్సిపాలిటీలో కలపాలన్న ప్రతిపాదనను మెజార్టీ వార్డు సభ్యులు వ్యతిరేకించారు. ఎంపీటీసీ సభ్యురాలు గుత్తుల అనిత మాట్లాడుతూ,, గ్రామంలో కొంత ప్రాంతం అభివృద్ధి చెందిందని, అబ్బిరెడ్డి కాలనీ, పితానివారిపాలెం ప్రాంతాలు ప్రగతికి నోచుకోలేదని అన్నారు. దీనిపై మాజీ సర్పంచ్ రాజులపూడి భీముడు అడ్డు తగిలారు. గ్రామంలో అంతా అభివృద్ధి జరిగిందని, రూ.6 లక్షల అభివృద్ధి పనులు ఇస్తే ఎవరికో అమ్ముకుంటున్నారన్నారు. దీనిపై ఎంపీటీసీ భర్త గుత్తుల ప్రసాద్ ప్రశ్నించేలోపే భీముడి వర్గీయులు రెచ్చిపోయారు. కుర్చీలు పైకెత్తి దాడికి పాల్పడ్డారు. దీంతో ప్రసాద్ వర్గీయులు, టీడీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. ఈ దాడిలో సర్పంచ్ నక్కా అరుణకుమారి తలకు స్వల్ప గాయం కాగా, ఆమె భర్త చంద్రశేఖర్ తలకు బలమైన గాయాలయ్యాయి. గాయపడిన సర్పంచ్ దంపతులను ఆస్పత్రికి తరలించారు. ఘర్షణ నేపథ్యంలో రాజులపూడి చినస్వామి, మానే గౌరీశంకర్‌తో పాటు కొంతమందిపై కేసులు నమోదు చేసినట్టు ఎస్‌ఐ శేఖర్‌బాబు తెలిపారు.

నలుగురి ప్రాణం తీసిన అతివేగం

బారికేడ్లను తప్పించే క్రమంలో చెట్టును ఢీకొట్టిన కారు

అక్కడికక్కడే నలుగురు యువకుల దుర్మరణం

తీవ్ర గాయాలపాలైన మరో యువతి

స్నేహితుడి పుట్టిన రోజు సందర్భంగా హోటల్‌లో పార్టీ

ఇళ్లకు తిరిగి వెళుతుండగా.. మీర్జాగూడ గేటు వద్ద దుర్ఘటన

ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ఎకో స్పోర్ట్ కారు

శంకర్‌పల్లి/మణికొండ: అతివేగం.. అజాగ్రత్త.. నలుగురు యువకులను బలి తీసుకుంది. రోడ్డుపై ఉన్న బారికేడ్లను తప్పించే క్రమంలో అదుపు తప్పిన కారు చెట్టును ఢీకొట్టింది. రంగారెడ్డి జిల్లా మోకిల ఠాణా పరిధిలోని మీర్జాగూడ గేటు వద్ద బుధవారం అర్ధరాత్రి దాటాక ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. సీఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం.. శంకర్‌పల్లి మండలం దొంతాన్‌పల్లిలోని ఇక్ఫాయ్ డీమ్డ్ యూనివర్సిటీలో బీబీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్న కార్గాయాల సుమిత్, శ్రీ నిఖిల్, సుంకరి నక్షత్ర, సాయిఆకాశ్ స్నేహితులు. వీరంతా కోకాపేట, నార్సింగి, మోకిల ప్రాంతాల్లోని అపార్ట్‌మెంట్, హాస్టల్‌లలో నివాసం ఉంటున్నారు. సుమిత్ నిత్యం జిమ్‌కు వెళ్లేవాడు. ఈ క్రమంలోనే ఇక్ఫాయ్‌లో బీబీఏ సెకండ్ ఇయర్ చదువుతున్న దేవాల సూర్యతేజ, ఎంజీఐటీలో బీటెక్ సెకండ్ ఇయర్ చదివే బల్మూరి రోహిత్ పరిచయమయ్యారు. బుధవారం సుమిత్ పుట్టిన రోజు కాగా, అందరూ నార్సింగిలోని ఓ హోటల్‌లో కలిశారు. కొద్దిసేపు షటిల్ ఆడారు. అనంతరం భోజనాలు చేశారు. అప్పటికే రాత్రి ఒంటిగంట దాటింది. దీంతో సాయి ఆకాశ్‌ను మోకిలలో దింపి.. మిగిలిన ఐదుగురూ కారులో నార్సింగికి పయనమయ్యారు. మీర్జాగూడ గేటు వద్ద రోడ్డుపై ఉన్న బారికేడ్లను తప్పించబోయి పక్కనున్న చెట్టును బలంగా ఢీకొట్టారు. దీంతో డ్రైవింగ్ చేస్తున్న సుమిత్ (20)తోపాటు శ్రీ నిఖిల్(20), రోహిత్(18), సూర్యతేజ(20) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలపాలైన నక్షత్రను హుటాహుటిన నగరంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కారు వేగానికి అందులోని బెలూన్లు సైతం పగిలిపోయినట్టు తెలిసింది.

- సంగారెడ్డిలోని రాజంపేటకు చెందిన కార్గాయాల వినయ్–విజయలక్ష్మి దంపతులకు కూతురు, కొడుకు సుమిత్ ఉన్నారు. వ్యాపార నిమిత్తం కోకాపేటలో ఉంటున్నారు.
- కోకాపేటకు చెందిన బల్మూరి విద్యాసాగర్ రావుకు ఇద్దరు కొడుకులు. పెద్ద కుమారుడు రేవంత్ అమెరికాలో చదువుతుండగా.. రెండో కొడుకు రోహిత్.
- విశాఖపట్నంలోని సీతమ్మధారకు చెందిన రవీంద్ర –రమాదేవి దంపతులకు ఇద్దరు కూతుళ్లు. పెద్ద కూతురు కోకాపేటలో నివాసం ఉంటుండగా, అక్క వద్దనే నక్షత్ర ఉంటోంది. రోడ్డు ప్రమాదానికి గురైన కారు నక్షత్ర తల్లి రమాదేవి పేరున ఉంది.

మృతులు సూర్య తేజ, శ్రీ నిఖిల్(ఫైల్)


రోహిత్, సుమిత్ (ఫైల్)

జిల్లా కోర్టులకు బాంబు బెదిరింపులు

ఆత్మాహుతి దాడులకు పాల్పడతామని హెచ్చరిక

ఏపీ పోలీసులను అప్రమత్తం చేసిన ఎన్‌ఐఏ

జడ్జి అరుణ సారిక కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

చిత్తూరు అర్బన్: ఏపీలోని పలు జిల్లా కోర్టులను పేల్చేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. గురువారం చిత్తూరు, అనంతపురం, ఏలూరు, విశాఖ జిల్లా కోర్టులను మానవ బాంబులతో పేల్చుతామని, ఆర్డీఎక్స్ పేలుడు పదార్థాలు వాడుతున్నట్లు కోర్టులకు మెయిల్స్ వచ్చాయి. బుధవారం రాత్రి వచ్చిన మెయిళ్లను న్యాయమూర్తులు గురువారం కోర్టులకు హాజరయ్యాక గమనించి, వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో అన్ని చోట్ల బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో ఉదయం నుంచి సాయంత్రం వరకు తనిఖీలు చేపట్టారు. తమిళనాడులోని ఓ రాజకీయ పార్టీ ద్వారా అవమానానికి గురైన తాము లిబరేషన్ టైగర్స్ ఆఫ్ టైగర్స్ ఈలం (ఎల్‌టీటీఈ) నుంచి విడిపోయి, కశ్మీర్ ఐఎస్‌ఐ ఉగ్రవాదులతో కలిసి ఈ పేలుడుకు ప్రణాళిక రూపొందించినట్లు, మధ్యాహ్నం 1.15 గంటలకు ఆత్మాహుతి దాడులు చేయనున్నట్లు మెయిల్స్‌లో పేర్కొన్నారు. దీంతో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఏ) సైతం రాష్ట్ర పోలీసులను అప్రమత్తం చేసింది. సాయంత్రం వరకు కొనసాగించిన గాలింపుల్లో ఎక్కడా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. ఈ మెయిల్స్ ఆకతాయిలు పంపారా? లేక ఎక్కడి నుంచి వచ్చాయి? అనే కోణాల్లో పోలీసులు విచారణ చేపట్టారు.

భోగాపురం ఎయిర్‌పోర్టుకు మా హయాంలోనే అన్ని అనుమతులు వచ్చాయి. రోడ్లు, నీళ్లు, కరెంటు లాంటి మౌలిక వసతులకు అదనపు నిధులను మా ప్రభుత్వంలోనే కేటాయించి ఖర్చు చేశాం. 2023 మే 3వ తేదీన ముఖ్యమంత్రి హోదాలో నేను భోగాపురం విమానాశ్రయానికి శంకుస్థాపన చేశా. 2026లో తొలి విమానం ఇక్కడి నుంచి టేకాఫ్ అవుతుందని ఆ రోజు మీటింగ్‌లో నేను చెప్పిందే ఇవాళ నిజమవుతోంది. ఈ రోజు విమానాశ్రయం విషయంలో క్రెడిట్ తీసుకోవాలని తాపత్రయపడుతున్న వ్యక్తులు.. కనీసం ఎయిర్‌పోర్టు కనెక్టివిటీ రోడ్డు కూడా పూర్తి చేయలేకపోయారు. విమానాశ్రయం అందుబాటులోకి వచ్చే నాటికి రోడ్డు పూర్తి చేయాలనే కనీస ధ్యాస కూడా వీరికి లేదు...

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విమానాశ్రయానికి 2,200 ఎకరాలు, ఏరో సిటీకి మరో 500 ఎకరాలు కలిపి మొత్తం 2,700 ఎకరాల్లో ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాం. రైతుల్లో విశ్వాసాన్ని పెంచి కోర్టు కేసులు మొత్తం వేగంగా పరిష్కరించాం. విజయవంతంగా భూసేకరణ పూర్తి చేసి మూడు గ్రామాల్లో 400 కుటుంబాలను తరలించాం. వారికి ప్రత్యేకంగా పునరావాస కాలనీలు నిర్మించి ఇచ్చాం. భూ సేకరణ కోసమే దాదాపు రూ.960 కోట్లు ఖర్చు చేశాం. భోగాపురం భూ సేకరణ మొత్తం మా హయాంలో జరిగింది.

భోగాపురం విమానాశ్రయాన్ని నిర్మించడమే కాదు.. దానికి కనెక్టివిటీ రోడ్డు విషయంలోనూ అప్పుడే మేం దృష్టి సారించాం. విశాఖ సిటీ నుంచి 55 కిలోమీటర్ల మేర 77 మీటర్ల వెడల్పుతో 6 లేన్ల రోడ్డుకు మాస్టర్ ప్లాన్ రూపొందించాం. కేంద్ర మంత్రి గడ్కరీతో దీన్ని అప్పటికప్పుడు మంజూరు చేయించాం. ఆ సమావేశంలోనే గడ్కరీ దీనిని 'వైఎస్ జగన్ డ్రీమ్ ప్రాజెక్ట్..' అని ప్రకటించారు.

– వైఎస్ జగన్

భూ దోపిడీ.. క్రెడిట్ చోరీ..

'భోగాపురాన్ని' తన ఖాతాలో వేసుకునేందుకు కళ్లార్పకుండా చంద్రబాబు అబద్ధాలు: వైఎస్ జగన్ నిప్పులు

- గతంలో కేంద్రంలో భాగస్వామిగా ఉండి కూడా కనీసం అనుమతులు తేవడంలోనూ విఫలం
- బాబు చిత్తశుద్ధిపై అనుమానంతో కోర్టుల్లో 130 కేసులు దాఖలు..
- 2019–24 మధ్య వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాకే ప్రాజెక్టు ముందుకు
- రైతుల్లో విశ్వాసాన్ని కల్పించి కోర్టు కేసులన్నీ పరిష్కరించాం
- విమానాశ్రయం ప్రాజెక్టును 2,700 ఎకరాలకు మార్చి విజయవంతంగా భూ సేకరణ చేశాం
- మూడు గ్రామాల్లో 400 కుటుంబాలను తరలించి పునరావాస కాలనీలను నిర్మించాం
- ఒక్క భూ సేకరణకే ఏకంగా రూ.960 కోట్లు వెచ్చించాం
- కేంద్ర, రక్షణ, పర్యావరణ సంస్థల నుంచి అనుమతులన్నీ తీసుకొచ్చి ప్రాజెక్టును చేపట్టాం
- 2023 మే3వ తేదీన ముఖ్యమంత్రి హోదాలో విమానాశ్రయానికి శంకుస్థాపన కూడా చేశా
- 2026లో తొలి విమానం ఇక్కడ నుంచి టేకాఫ్ అవుతుందని చెప్పా.. ఇప్పుడు అదే జరుగుతోంది
- విమానాశ్రయంతోపాటు 55 కిలోమీటర్ల మేర 6 లేన్ల కనెక్టివిటీ రోడ్డు ఆలోచన కూడా చేశాం
- కేంద్ర మంత్రి గడ్కరీని ఒప్పించి మరీ ఆ రోడ్డు పనులకు నిధులు తీసుకొచ్చాం
- చంద్రబాబు ఈ రెండేళ్లలో కనీసం కనెక్టివిటీ రోడ్డును కూడా పూర్తి చేయలేకపోయారు

విశాఖ నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టుకు 55 కిలోమీటర్ల మేర 77 మీటర్ల వెడల్పుతో ఆరు లేన్ల రోడ్డును మంజూరు చేస్తున్నట్టు ప్రకటిస్తూ 'ఇది వైఎస్ జగన్ డ్రీమ్ ప్రాజెక్టు' అని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ స్వయంగా వెల్లడించిన వీడియోను ప్రదర్శిస్తున్న దృశ్యం

సాక్షి, అమరావతి: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పేరుతో భారీగా భూ దోపిడీకి పథకం వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పుడు ఎయిర్‌పోర్టు నిర్మాణంలో క్రెడిట్ చోరీకి పడరాని పాట్లు పడుతున్నారని మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు చేసిందేమీ లేకపోగా.. ఎవరో చేసిన పనిని తన ఖాతాలో వేసుకోవడానికి కళ్లార్పకుండా అబద్ధాలు చెబుతూ, నిస్సంకోచంగా క్రెడిట్ చోరీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. 2014–19 మధ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భోగాపురం విమానాశ్రయానికి ఏకంగా 15 వేల ఎకరాల భూమి కావాలన్న చంద్రబాబు తీరును చూసి ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారన్నారు. ఆ తర్వాత చంద్రబాబు 5 వేల ఎకరాలు అని చెప్పారన్నారు. దీంతో ప్రజలు ఆయన చిత్తశుద్ధిపై అనుమానంతో భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రాజెక్టుపై న్యాయస్థానాల్లో ఏకంగా 130 కేసులు దాఖలు చేశారని చెప్పారు. దీంతో ప్రాజెక్టు నిలిచిపోయిందన్నారు. నాడు చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నప్పటికీ ఎయిర్‌పోర్టుకు కనీస అనుమతులు తేవడంలో దారుణంగా విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల్లో విశ్వాసాన్ని నింపి, కోర్టు కేసులను పరిష్కరించి 2,700 ఎకరాల భూసేకరణ చేసి ఎయిర్‌పోర్టు నిర్మాణ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లామని గుర్తు చేశారు. గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే..

భూ సేకరణకు రూ.960 కోట్లు ఖర్చు చేశాం..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విమానాశ్రయానికి 2,200 ఎకరాలు, ఏరో సిటీకి మరో 500 ఎకరాలు కలిపి మొత్తం 2,700 ఎకరాల్లో ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాం. అంతర్జాతీయంగా చూసినా 2,500 ఎకరాల్లో బ్రహ్మాండమైన విమానాశ్రయం ఏర్పాటవుతుంది. మేం ప్రభుత్వంపై రైతుల్లో విశ్వాసాన్ని పెంచి కోర్టు కేసులు మొత్తం వేగంగా పరిష్కరించాం. సమయాన్ని వెచ్చించి.. శ్రమించి విజయవంతంగా భూసేకరణ పూర్తి చేసి మూడు గ్రామాల్లో 400 కుటుంబాలను తరలించాం. వారికి ప్రత్యేకంగా పునరావాస కాలనీలు నిర్మించి ఇచ్చాం. భూ సేకరణ కోసమే దాదాపు రూ.960 కోట్లు ఖర్చు చేశాం. భోగాపురం భూ సేకరణ మొత్తం మా హయాంలో జరిగింది.

కనీసం కనెక్టివిటీ రోడ్డూ పూర్తి చేయలేదు..

భోగాపురం విమానాశ్రయాన్ని నిర్మించడమే కాదు.. దానికి కనెక్టివిటీ రోడ్డు విషయంలోనూ అప్పుడే మేం దృష్టి సారించాం. విశాఖ సిటీ నుంచి 55 కిలోమీటర్ల మేర 77 మీటర్ల వెడల్పుతో 6 లేన్ల రోడ్డుకు మాస్టర్ ప్లాన్ రూపొందించాం. కేంద్ర మంత్రి గడ్కరీతో దీన్ని అప్పటికప్పుడు మంజూరు చేయించాం. ఆ సమావేశంలోనే గడ్కరీ దీనిని 'వైఎస్ జగన్ డ్రీమ్ ప్రాజెక్ట్..' అని ప్రకటించారు (ఆ వీడియోను ప్రదర్శించారు). కానీ, ఈ రోజు విమానాశ్రయం విషయంలో క్రెడిట్ తీసుకోవాలని తాపత్రయపడుతున్న వ్యక్తులు కనీసం ఎయిర్‌పోర్టు కనెక్టివిటీ రోడ్డును కూడా పూర్తి చేయలేకపోయారు. రెండు సంవత్సరాలు సమయం తీసుకున్నా చంద్రబాబు రోడ్డు పనులను చేయకుండా గాలికొదిలేశారు. విమానాశ్రయం అందుబాటులోకి వచ్చే నాటికి రోడ్డు పూర్తి చేయాలనే కనీస ధ్యాస కూడా వీరికి లేదు. త్వరలో భోగాపురం నుంచి విమానాలు టేకాఫ్ అవుతాయి. కానీ ఇప్పుడు పరిస్థితి చూస్తే సరైన రోడ్లు లేవు. చంద్రబాబు, పౌర విమానయానశాఖ మంత్రి మాత్రం తామే విమానాశ్రయాన్ని నిర్మించినట్లు బిల్డప్ ఇస్తారు. వీళ్లు కనీసం ఒక్క అనుమతి అయినా తీసుకొచ్చారా? భూ సేకరణ చేశారా? కనీసం ఇప్పుడు జరగాల్సిన పనులైనా చేయించారా? చంద్రబాబు మనస్తత్వం ఎలా ఉంటుందంటే.. తన కాంట్రిబ్యూషన్ ఏమీ లేకుండానే క్రెడిట్ కొట్టేస్తారు! ఎవరో పని చేస్తే.. ఆ క్రెడిట్ తీసుకోవడానికి కళ్లార్పకుండా అబద్ధాలు చెప్పి సంకోచం లేకుండా చోరీ చేసేస్తారు.

బాబు అనుమతులు కూడా తేలేకపోయారు..

నాడు చంద్రబాబు హయాంలో అశోక్ గజపతిరాజు కేంద్ర విమానయానశాఖ మంత్రిగా ఉన్నారు. అయినా కూడా.. భోగాపురం విమానాశ్రయ ప్రాజెక్టుకు కనీసం అనుమతులు, ఎన్వోసీలు తేలేకపోయారు. ఆ ప్రాజెక్టు అనుమతులు అన్నీ మేమే తీసుకొచ్చాం. విశాఖపట్నంలో డిఫెన్స్ ఎస్టాబ్లిష్‌మెంట్లు (రక్షణ శాఖ విభాగాలు) ఎక్కువగా ఉన్నందున ఎయిర్‌పోర్టుకు ప్రత్యేక అనుమతులు అవసరం. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత అనుమతుల కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చాం. నేను స్వయంగా ప్రధానిని కలిసి లేఖలు ఇచ్చా. అనేక సార్లు విజ్ఞప్తి చేశా. అందుకే.. మా హయాంలోనే ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, బీసీఏఎస్ (బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ), రక్షణ శాఖ, పౌర విమానయాన శాఖ, పర్యావరణ అనుమతులు, కేంద్ర ప్రభుత్వ ఎన్వోసీ, అన్ని బ్యాంకుల ఫైనాన్షియల్ క్లోజర్ పర్మిషన్లు వచ్చాయి. ఇవన్నీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఉండగానే జరిగాయి. రోడ్లు, నీళ్లు, కరెంటు లాంటి మౌలిక వసతులకు అవసరమైన అదనపు నిధులను మా ప్రభుత్వంలోనే కేటాయించి ఖర్చు చేశాం. కోవిడ్ లాంటి ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ ధృఢ సంకల్పంతో ముందుకెళ్లాం. ఆ తర్వాత 2023 మే 3వ తేదీన ముఖ్యమంత్రి హోదాలో నేను భోగాపురం విమానాశ్రయానికి శంకుస్థాపన కూడా చేశా. 2026లో తొలి విమానం ఇక్కడి నుంచి టేకాఫ్ అవుతుందని ఆ రోజు మీటింగ్‌లో నేను చెప్పిందే ఇవాళ నిజమవుతోంది.

మేము చేసిన రూ.3.31 లక్షల కోట్ల అప్పుల్లో రూ.2.73 లక్షల కోట్లు ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) కింద ప్రజలకు అందించిన ఘనత మాది. డీబీటీ కింద ఎవరికి ఇచ్చామో పేరు, ఆధార్, బ్యాంక్ ఖాతాతో సహా పూర్తి వివరాలు అందిస్తాం. మేం ఐదేళ్లలో రూ.3.31 లక్షల కోట్ల అప్పు చేస్తే, కేవలం రెండేళ్లు కూడా తిరక్కుండానే బాబు రూ.రూ.3,02,303 కోట్లు అప్పు చేశారు. అంటే మేం ఐదేళ్లలో చేసిన అప్పులో 90.87 శాతం ఇప్పటికే చేసేశారు. మరోవైపు వచ్చే మూడు నెలల కాలంలో మరో రూ.11 వేల కోట్లు అప్పు చేయడం కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ముందు ప్రతిపాదన పెట్టారు. అప్పులు తేవడంలో ఓ పద్ధతి పాడు లేకుండా పోయింది. రాజ్యాంగాన్ని కూడా ఉల్లంఘిస్తున్నారు.

రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడం లేదు. రాష్ట్ర ఖజానాకు రావాల్సిన ఆదాయం వీళ్ల జేబుల్లోకి పోతోంది. ఇసుక, మట్టి, సిలికా, క్వార్ట్జ్, లేటరైట్ ఇలా ప్రతిదీ కుంభకోణం అయిపోయింది. రాష్ట్రంలో గ్రామ గ్రామాన మద్యం మాఫియా కనిపిస్తోంది. కమీషన్ల కోసం అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు ఒప్పందాల (పీపీఏ) రూపంలో కుంభకోణాలు చేస్తున్నారు. ప్రతి ఊళ్లో రేషన్ మాఫియా, ఎక్కడ చూసినా పేకాట క్లబ్బులు దర్శనమిస్తున్నాయి. ఏ పనికి అయినా సరే కింది నుంచి పైదాక లంచం ముట్టజెప్పాల్సిన పరిస్థితి నెలకొంది.

– వైఎస్ జగన్

మాది సంక్షేమ క్యాలెండర్..
బాబుది అప్పుల క్యాలెండర్

చంద్రబాబు సర్కారుపై మాజీ సీఎం వైఎస్ జగన్ మండిపాటు

మేం సంక్షేమ క్యాలెండర్ విడుదల చేసి క్రమం తప్పకుండా అమలు చేశాం

- ఇప్పుడు బాబు అప్పులు చేయడానికి క్యాలెండర్ విడుదల చేస్తున్నారు
- ఐదేళ్లలో మేం చేసిన అప్పులు రూ.3.31 లక్షల కోట్లు
- అందులో సంక్షేమ పథకాల కింద డీబీటీ ద్వారా ప్రజలకు రూ.2.73 లక్షల కోట్లు జమ
- మేం ఐదేళ్లలో చేసిన అప్పుల్లో 90.87 శాతం రెండేళ్లు తిరక్కుండానే అప్పు చేసిన చంద్రబాబు సర్కార్
- రూ.3.02 లక్షల కోట్లు అప్పు చేసినా ప్రజలకు చేసిన మంచేమీ లేదు
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నీ రద్దు.. సూపర్ సిక్స్ ఊసే లేదు
- పైగా రిజిస్ట్రేషన్ చార్జీలు 50% పెంపు.. వాహనాల కొనుగోళ్లపై రోడ్ సెస్.. గ్రామాల్లో తాగునీటిపైనా చార్జీలు
- రూ.20,135 కోట్ల మేర విద్యుత్ చార్జీలు బాదుడే బాదుడు
- ఇసుక, మట్టి, సిలికా, క్వార్ట్జ్, లేటరైట్ ఇలా ప్రతీదీ కుంభకోణం
- ఎక్కడ చూసినా పేకాట క్లబ్బులు, ప్రతి ఊళ్లో రేషన్ మాఫియా, ప్రతి పనికీ లంచం

సాక్షి, అమరావతి: 'మా ప్రభుత్వంలో ప్రతి ఏటా సంక్షేమ క్యాలెండర్ విడుదల చేసి, దాన్ని క్రమం తప్పకుండా అమలు చేశాం. అదే ఇప్పుడున్న చంద్రబాబు అప్పులు తెచ్చుకోవడానికి క్యాలెండర్ విడుదల చేస్తున్నారు' అంటూ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దునుమాడారు. తమ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో రూ.3.32 లక్షల కోట్ల అప్పు చేస్తే.. రెండేళ్లు కూడా తిరక్కముందే రూ.3.02 లక్షల కోట్లు.. అంటే తాము ఐదేళ్లలో చేసిన అప్పులో 90.87 శాతం అప్పును చంద్రబాబు ప్రభుత్వం ఈ 18 నెలల్లోనే చేసేసిందంటూ కాగ్ నివేదికల్లో గణాంకాలను చూపుతూ కడిగిపారేశారు. ఇన్ని అప్పులు చేస్తున్న చంద్రబాబు ప్రజలకేమైనా మేలు చేశాడా? అంటే అదీ లేదన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ లేకుండా పోయాయని, వైఎస్సార్‌సీపీ హయాంలో అమలైన పథకాలన్నీ రద్దు చేసేశారని నిప్పులు చెరిగారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెన, ఆరోగ్యశ్రీ గాలికి పోయాయని ఎద్దేవా చేశారు. రైతులు, విద్యార్థులు, అక్కచెల్లెమ్మలు, ఉద్యోగులకు దిక్కులేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు దాదాపుగా రూ.30 వేల కోట్లు బకాయి పడిందని చెప్పారు. నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, పీఆర్సీ ఊసే లేదన్నారు. ఇక సరెండర్ లీవుల గురించి చెప్పాల్సిన పనే లేదన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారో ఆయన మాటల్లోనే..

రాష్ట్ర విభజన నాటి నుంచి 2024 మార్చి 31 వరకు అప్పుల వివరాలు ఇవీ..

Debt and Other Liabilities of the State Government (Rs Cr)

Particulars	As on State Bifurcation Date	As of 31st March, 2019	As of 31st March, 2024
Public Debt and Public Account (Direct Government Debt)	1,18,051	2,57,510	4,91,734
CAGR of Direct Government debt		[illegible]	[illegible]
Government guaranteed debt of public sector corporations (Contingent Liability)	14,028	55,508	1,54,797
CAGR of Government Guaranteed debt		[illegible]	[illegible]
Total State Government debt and State Government guaranteed debt	1,32,079	3,13,018	6,46,531
CAGR of Direct Debt & Other Contingent Liabilities		[illegible]	[illegible]
Non-guaranteed liability of State PSU (Power sector)	8,638	77,229	75,386
CAGR of Non-Guaranteed liabilities of State PSUs		[illegible]	[illegible]
Grand Total of liabilities including guaranteed and non-guaranteed liabilities	1,40,717	3,90,247	7,21,918
Liabilities increase during periods of different regimes		2,49,530	3,31,671
CAGR of Govt. debt and guaranteed and non-guaranteed liabilities of PSUs		[illegible]	[illegible]

Source – CAG, annual reports of PSUs, State Government Budget documents

Note - During the period of the YSRC Government, even if all forms of liabilities are taken into consideration, the increase is to be tune of Rs. 3,32,671 crores. As against that, the liabilities contracted to date by the TDP alliance Government is Rs. 3,02,303.7 crores (90.87 % of all borrowings made during the 5 – yr YSRCP Government).

విభజన నాటికి ఉన్న రాష్ట్ర అప్పు 1,40,717 కోట్లు కాగా, 2014 నుంచి 2019 మార్చి 31వ తేదీ వరకు ఐదేళ్లలో చంద్రబాబు ప్రభుత్వం రూ.2,49,530 కోట్లు అప్పులు చేసింది. ఆ ఐదేళ్లలో చేసిన అప్పులు 22.63 శాతం. అదే వైఎస్ జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అప్పు రూ.3,31,671 కోట్లు కాగా, అప్పు శాతం కేవలం 13.57 శాతమే.

ఆశ్చర్యం కలిగించేలా అప్పులు

- చంద్రబాబు పదే పదే తప్పులు చేస్తూ.. మరో వైపు దుష్ప్రచారం చేస్తుంటారు. వైఎస్సార్‌సీపీ హయాంలో రూ.10 లక్షల కోట్ల నుంచి రూ.14 లక్షల కోట్ల మేర అప్పులు చేసేశారని ఎన్నికలకు ముందు దుష్ప్రచారం చేశారు. ఇప్పుడు కూడా చంద్రబాబును ఎవరైనా గిల్లినా, సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ ఎందుకు ఇవ్వడం లేదని నిలదీసినా, ఉద్యోగులు సమ్మెల్లోకి వెళ్లినా మళ్లీ మనమే గుర్తుకొస్తాం. అసెంబ్లీలో ఒకటి చెబుతారు. ప్రభుత్వ రికార్డుల్లో ఒకటి చూపుతారు. బహిరంగ సభల్లో ఇంకో మాట మాట్లాడతారు.
- 2014లో బాబు గద్దెనెక్కే నాటికి ప్రభుత్వ అప్పులు, రాష్ట్ర ప్రభుత్వ హామీతో తీసుకున్న అప్పులు, హామీ లేని రుణాలు అన్నీ కలిపి రూ.1,40,717 కోట్లు ఉన్నాయి. ఈ అప్పులు చంద్రబాబు దిగిపోయే నాటికి రూ.3,90,247 కోట్లకు చేరాయి. ఈ లెక్కన ఆయన రూ.2,49,530 కోట్లు అప్పు చేశారు. అంటే.. చంద్రబాబు సర్కార్ హయాంలో రుణాల సగటు వార్షిక వృద్ధి రేటు(సీఏజీఆర్) 22.63 శాతం నమోదైంది. అదే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రూ.3,31,671 కోట్లు అప్పు చేశాం. ఈ లెక్కన గమనిస్తే అప్పుల్లో సీఏజీఆర్ 13.57 శాతం మాత్రమే ఉంది.

ప్రజలపై విపరీతంగా బాదుడు

- చంద్రబాబు ఓ వైపు అప్పులు చేస్తూనే, మరో వైపు ప్రజల మీద విపరీతంగా బాదేస్తున్నారు. ఎన్నికలకు ముందు ఐదేళ్లపాటు కరెంటు చార్జీలు పెంచనని చంద్రబాబు అన్నారు. కానీ, రెండేళ్లు కూడా గడవకుండానే ఏకంగా రూ.20,135 కోట్ల కరెంటు చార్జీలు బాదారు. ట్రూ అప్, ఇంకా రకరకాల చార్జీల పేరిట భారం మోపుతున్నారు. ఇంధనం, విద్యుత్ కొనుగోలు ఖర్చు సర్దుబాటు (ఫ్యూయల్, పవర్ పర్చేజ్ కాస్ట్ అడ్జస్ట్‌మెంట్ – ఎఫ్‌పీపీసీఏ) కింద 2024 నవంబర్ 29న రూ.9,412 కోట్లు, 2024 అక్టోబర్ 25న మరో రూ.6,072 కోట్లు, 2025 సెప్టెంబర్ 27న మరో రూ.1863 కోట్లు, ప్రొవిజనల్ ఎఫ్‌పీపీసీఏ చార్జెస్ కింద మరో రూ.2,787 కోట్లు వెరసి రూ.20,135 కోట్ల విద్యుత్ చార్జీలు బాదుడే బాదుడు.
- రిజిస్ట్రేషన్ చార్జీలు 50% పెంచారు. దీంతో భూములు కొనాలంటేనే షాక్ కొట్టే పరిస్థితి. గ్రామాల్లో ప్రజలు తాగే తాగునీటిపైనా చార్జీలు వసూలు చేస్తున్నారు. తాజాగా కొత్తగా వాహనాల కొనుగోళ్లపై రోడ్ సెస్ వేశారు. ఓ వైపు కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించింది. వాళ్లు తగ్గించిన పన్ను మొత్తాన్ని రహదారి సుంకం రూపంలో వీళ్లు మళ్లీ వేస్తున్నారు. అన్ని రకాల రోడ్లకూ టోల్ గేట్లు పెట్టి వసూలు చేయడం ఒక వడ్డన అయితే, రోడ్ సెస్ పేరిట వాహనాల మీద వడ్డిస్తున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం వీళ్ల జేబుల్లోకి పోతోంది.

బాబు ఫేక్ ప్రచారాలు.. పీక్ పబ్లిసిటీ..!

మా హయాంలోనే పారిశ్రామిక వృద్ధి

చంద్రబాబు గతంలో మాదిరిగానే ఈదఫా కూడా పెట్టుబడులపై పీక్ పబ్లిసిటీ చేసుకుంటున్నారు. కానీ చేసేవన్నీ స్కామ్‌లే! పేరుకు ఒకట్రెండు పెద్ద కంపెనీలకు ఉచితంగా, 99 పైసలకే భూములిస్తున్నట్లు ప్రకటించి ఆ ముసుగులో రూ.వేల కోట్ల విలువైన భూములను తన బినామీలకు కారుచౌకగా దోచిపెడుతున్నారు. పెద్ద కంపెనీల పేర్లతో పబ్లిసిటీ చేసుకుని మరో మార్గంలో ఎల్లయ్యలకో, పుల్లయ్యలకో, తన బినామీలకు అప్పనంగా కట్టబెడుతున్నారు...

వంటవారికి, డ్రైవర్లకు సూటూ బూటూ వేసి కూర్చోబెట్టడం.. ఎంవోయూలు రాయడం.. రూ.లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయంటూ ప్రకటించుకోవడం చంద్రబాబుకు అలవాటే. 2014-19 మధ్య కూడా ఇలాంటి కథలే విన్నాం. ఆర్టీఐ ద్వారా వెల్లడించిన సమాచారం చంద్రబాబు పారిశ్రామిక పబ్లిసిటీ గుట్టును బయటపెట్టింది. 2014-19 మధ్య భారీ పరిశ్రమల్లో రూ.50,708 కోట్లు పెట్టుబడులు క్షేత్రస్థాయిలో కనిపిస్తే 84,333 ఉద్యోగాలు కల్పించారు. అదే మా హయాంలో 2019-24 మధ్య చూస్తే.. దాదాపు రూ.70 వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయి. అది గతంలో కంటే 25 శాతం అధికం. దీంతోపాటు 90,230 ఉద్యోగాలు కల్పించాం. ఇక ఎంఎస్ఎంఈలు చూసినా మేం ఐదేళ్లలో 32,79,770 ఉద్యోగాలిచ్చాం. ఈ విషయం సాక్షాత్తూ చంద్రబాబు ప్రభుత్వం రిలీజ్ చేసిన సోషియో ఎకనామిక్ (సామాజిక ఆర్థిక) సర్వే రిపోర్ట్‌లోనే ఉంది.

ఇటీవల ఆర్బీఐ నివేదికను పరిశీలిస్తే వైఎస్సార్‌సీపీ హయాంలో తయారీ రంగం జీవీఏ (స్థూల ఉత్పత్తి విలువ) వృద్ధిలో దేశంలోనే ఏపీ 5వ స్థానంలో నిలిచింది. దక్షిణాది రాష్ట్రాల్లో నాడు నంబర్ వన్‌గా ఉంది. మా హయాంలో తయారీ రంగంలో ఏపీ వృద్ధి రేటు 11.12% ఉంటే, దేశ సగటు వృద్ధి రేటు కేవలం 6.87% మాత్రమే. మా ఐదేళ్ల పాలనలో పారిశ్రామిక రంగంలో వృద్ధి రేటును గమనిస్తే దేశంలో 8వ స్థానం, దక్షిణాదిలో మొదటి స్థానంలో నిలిచాం. దేశ సగటు 8.96% అయితే ఏపీలో 11.14% ఉంది. అయినా చంద్రబాబు పైశాచిక ఆనందంతో నిత్యం మాపై టన్నుల కొద్దీ బురద వేస్తూనే ఉన్నారు. - వైఎస్ జగన్

ఆర్బీఐ నివేదిక సాక్షిగా చంద్రబాబు దుష్ప్రచారం బద్ధలు: మాజీ సీఎం వైఎస్ జగన్

2014-19 మధ్య చంద్రబాబు సర్కారు గ్రౌండ్ చేసిన పెట్టుబడులు రూ.50 వేల కోట్లు

- మా హయాంలో సాకారమైన భారీ పెట్టుబడులు ఏకంగా రూ.70 వేల కోట్లు
- మా ప్రభుత్వం ఒక్క ఎంఎస్ఎంఈల్లోనే 32,79,770 ఉద్యోగాలిచ్చిందని సాక్షాత్తూ చంద్రబాబు సర్కారు సామాజిక ఆర్థిక సర్వేనే చెబుతోంది
- పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఎగ్గొడుతున్న చరిత్ర బాబుదే
- దాదాపు రూ.8 వేల కోట్లు ప్రోత్సాహకాలు పెండింగ్‌లో పెట్టారు
- కప్పం కట్టకుండా పరిశ్రమలు కొనసాగే పరిస్థితి రాష్ట్రంలో లేదు
- సజ్జన్ జిందాల్ మొదలుకొని పారిశ్రామిక వేత్తలందరూ పారిపోతున్నారు
- తెలంగాణ, గుజరాత్ ప్రభుత్వాలు భూముల వేలం ద్వారా ఖజానాకు రూ.కోట్లు గడిస్తున్నాయి
- చంద్రబాబు మాత్రం రియల్ ఎస్టేట్ కంపెనీలకు కారుచౌకగా భూములు దోచి పెడుతున్నారు
- లులు గుజరాత్‌లో రూ.519 కోట్లతో 16 ఎకరాలు కొనుగోలు చేస్తే..
- చంద్రబాబు విశాఖలో రూ.2 వేల కోట్ల భూమిని అప్పన్నంగా కట్టబెట్టారు

సాక్షి, అమరావతి: 'అదానీ డేటా సెంటర్.. గూగుల్.. భోగాపురం ఎయిర్‌పోర్ట్.. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక విషయాల్లో చంద్రబాబు క్రెడిట్ చోరీ తెలిసిందే. ఆయన ఇంకో అడుగు కూడా ముందుకేసి.. మా హయాంలో పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు వెళ్లిపోయారంటూ నిరంతరం బురదజల్లుతూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు..! దీనికి ఎల్లో మీడియా ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ 5, డజన్ల కొద్దీ అబద్ధాల ఫ్యాక్టరీలైన వాళ్ల సోషల్ మీడియా వంత పాడుతోంది..' అంటూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిప్పులు చెరిగారు. నిజాలు గడప దాటేలోపే.. చంద్రబాబు అబద్ధాలు ప్రపంచాన్ని చుట్టేసి వస్తాయని వ్యాఖ్యానించారు. చంద్రబాబు చేస్తున్న ఆ తప్పుడు ప్రచారాలను బద్ధలుకొడుతూ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) 2025 డిసెంబర్ 11న ఒక నివేదిక విడుదల చేసిందని గుర్తు చేశారు. గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. ఆర్బీఐ నివేదికను పరిశీలిస్తే.. 2019–24 మధ్య వైఎస్సార్ సీపీ హయాంలో తయారీ రంగం జీవీఏ (స్థూల ఉత్పత్తి విలువ) వృద్ధిలో దేశంలోనే ఏపీ 5వ స్థానంలో నిలిచిందని, దక్షిణాది రాష్ట్రాల్లో నాడు నంబర్ వన్‌గా ఉందని గుర్తు చేశారు. 'మా హయాంలో తయారీ రంగంలో ఏపీ వృద్ధి రేటు 11.12 శాతం ఉంటే, దేశ సగటు వృద్ధి రేటు కేవలం 6.87 శాతం మాత్రమే. అంతే కాదు.. మా ఐదేళ్ల పాలనలో రాష్ట్ర పారిశ్రామిక రంగంలో వృద్ధి రేటును గమనిస్తే దేశంలో 8వ స్థానంలో, దక్షిణాదిలో మళ్లీ మొదటి స్థానంలో నిలిచాం. దేశ సగటు 8.96 శాతం అయితే ఏపీలో 11.14 శాతం ఉంది. అయినాసరే చంద్రబాబు పైశాచిక ఆనందంతో నిత్యం మాపై టన్నుల కొద్దీ బురద వేస్తూనే ఉన్నారు. అసలు వాస్తవం ఏమిటంటే.. చంద్రబాబు హయాంలో పారిశ్రామిక వేత్తలు బెదిరి పారిపోతున్నారు..' అని పేర్కొన్నారు.

కప్పం కడితేనే పరిశ్రమల మనుగడ..

సజ్జన్ జిందాల్, అరబిందో, మైహోమ్స్ సిమెంట్స్, శ్రీసిమెంట్స్, రామ్‌కో సిమెంట్స్, దాల్మియా సిమెంట్స్, భారతీ సిమెంట్స్, యాబీ, షిర్డీసాయి.. వీళ్లందరూ చంద్రబాబు ఏలుబడిలో పరిశ్రమలను నడపలేక ఇబ్బందులు పడుతున్నారు. వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. రాష్ట్రంలో ఏ జిల్లాలో చూసినా.. కప్పం కట్టకపోతే పరిశ్రమలను నడిపే పరిస్థితి ఉందా? చంద్రబాబు ఈమధ్య మరో డ్రామా మొదలు పెట్టారు. కొత్త ఏడాది వేడుకలకు ఆయన, ఆయన కుమారుడు విదేశాలకు వెళ్లారు. ఎక్కడికి వెళ్లారో ప్రజలకు ఎలాగూ తెలియదు. పైపెచ్చు వీళ్ల పర్యటనను దాచిపెట్టే కార్యక్రమంలో భాగంగా ఎల్లో మీడియా కొత్త కొత్త సెన్సేషనల్ అబద్ధాలను క్రియేట్ చేస్తోంది. పారిశ్రామిక ప్రతిపాదనల్లో దేశంలో ఏపీ నంబర్ 1 అంటూ కొత్త వక్రీకరణ తీసుకొస్తోంది. అదంతా కేవలం పబ్లిసిటీ మాత్రమే. రియాలిటీ కాదు.

ఎంఎస్ఎంఈల్లో 32.79 లక్షల ఉద్యోగాలు కల్పించాం

వంటవారికి, డ్రైవర్లకు సూటూ బూటూ వేసి కూర్చోబెట్టడం.. ఎంవోయూలు రాయడం.. రూ.లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయంటూ ప్రకటించుకోవడం చంద్రబాబుకు అలవాటే. 2014–19 మధ్య కూడా ఇలాంటి కథలే విన్నాం. ఆర్టీఐ ద్వారా వెల్లడించిన సమాచారం చంద్రబాబు పారిశ్రామిక పబ్లిసిటీ గుట్టును బయటపెట్టింది. 2014–19 మధ్య భారీ పరిశ్రమల్లో రూ.50,708 కోట్లు పెట్టుబడులు క్షేత్రస్థాయిలో కనిపిస్తే దాని ద్వారా 84,333 ఉద్యోగాలు కల్పించారు. అదే మా హయాంలో 2019–24 మధ్య చూస్తే.. దాదాపు రూ.70 వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయి. అది గతంలో కంటే 25 శాతం అధికం. దీంతో పాటు 90,230 ఉద్యోగాలు కల్పించాం. ఇక ఎంఎస్ఎంఈలు చూసినా మేం ఐదేళ్లలో 32,79,770 ఉద్యోగాలిచ్చాం. ఇది మేం చెబుతున్నది కాదు.. ఆ విషయం సాక్షాత్తూ చంద్రబాబు ప్రభుత్వం రిలీజ్ చేసిన సోషియో ఎకనామిక్ (సామాజిక ఆర్థిక) సర్వే రిపోర్ట్‌లోనే ఉంది. చంద్రబాబు ఇచ్చిన ఎంఎస్ఎంఈ ఉద్యోగాలు కేవలం దాదాపు 9.50 లక్షలు మాత్రమే. మరి ఇప్పుడు చెప్పండి.. ఎవరి హయాంలో విధ్వంసం జరిగింది? ఎవరి హయాంలో పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారు? ఎవరి హయాంలో పారిశ్రామిక వేత్తలకు ఊరట, భరోసా లభించింది?

కమీషన్లు ఇస్తేనే ప్రోత్సాహకాలు!

పారిశ్రామిక ప్రోత్సాహకాల్లో ఒక్క ఎంఎస్ఎంఈ విభాగంలోనే చంద్రబాబు దాదాపు రూ.2 వేల కోట్లకుపైగా పెండింగ్ పెట్టారు. ఆ ప్రోత్సాహకాలు ఇచ్చే నాథుడు లేడు. పట్టించుకునే నాథుడు కనిపించట్లేదు. మొత్తంగా చూస్తే దాదాపు రూ.8 వేల కోట్లకుపైగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు పెండింగ్‌లో ఉన్నాయి. అవి ఇవ్వాలంటే.. రెండు బకెట్లు పెట్టారట! ఒక బకెట్‌లో.. 30 శాతం ఎవరు కమీషన్ ఇస్తే వారి పేరు పెడతారట! రెండో బకెట్‌లో న్యూట్రల్‌గా (తటస్థం) కనిపించడానికి కేవలం 20 శాతం మాత్రం పెడతారట! కొంతమందిని ఎంపిక చేసి 20 శాతం సొమ్ము ఇస్తారట! ఇలా ప్రోత్సాహకాల్లోనూ దోపిడీ చేస్తుంటే ఇంకేం పరిశ్రమలు వస్తాయి? చంద్రబాబు గతంలో మాదిరిగానే ఈదఫా కూడా పెట్టుబడులపై పీక్ పబ్లిసిటీ చేసుకుంటున్నారు. కానీ చేసేవన్నీ స్కామ్‌లే! పేరుకు ఒకట్రెండు పెద్ద కంపెనీలకు ఉచితంగా, 99 పైసలకే భూములిస్తున్నట్లు ప్రకటించి ఆ ముసుగులో రూ.వేల కోట్ల విలువైన భూములను తన బినామీలకు కారుచౌకగా దోచిపెడుతున్నారు. పెద్ద కంపెనీల పేర్లతో పబ్లిసిటీ చేసుకుని మరో మార్గంలో ఎల్లయ్యలకో, పుల్లయ్యలకో, తన బినామీలకు అప్పనంగా కట్టబెడుతున్నారు.

రియల్ ఎస్టేట్ కంపెనీలకు కారుచౌకగా భూములు!

సత్వా గ్రూపు, కపిల్ గ్రూపు, ఏఎన్ఎస్ఆర్ గ్రూపు.. తదితర రియల్ ఎస్టేట్ కంపెనీలకు చంద్రబాబు ప్రభుత్వం ఎటువంటి వేలం లేకుండానే భూములు ఇచ్చేస్తోంది. పొరుగున తెలంగాణలో చూస్తే ప్రభుత్వం నిర్వహించిన వేలంలో ఎకరా భూమి రూ.170 కోట్లు పలికింది. గుజరాత్‌లోనూ ఇలానే ప్రభుత్వం వేలంలో భూమిని కేటాయిస్తూ ఖజానాకు నిధులు సమకూర్చుకుంటోంది. మన రాష్ట్రంలో మాత్రం రియల్ ఎస్టేట్ కంపెనీలకు భూములు దోచిపెడుతున్నారు. ఎకరా రూ.50 కోట్లు విలువైన భూములను కేవలం రూ.1.50 కోట్లకే ఇచ్చేశారు. సత్వాకు 30 ఎకరాలు, కపిల్ చిట్ ఫండ్స్‌కు 10 ఎకరాలు, ఏఎన్ఎస్ఆర్‌కు 10 ఎకరాలు.. రహేజాకు అయితే మరీ 99 పైసలకే కట్టబెట్టేశారు. ఒకవైపు ఎలాంటి వేలం లేకుండానే భూములు కారుచౌకగా ఇవ్వడమే కాకుండా.. మరో వైపు ల్యాండ్ యూజ్ (భూమి వినియోగం) 40–50 శాతం మిక్స్‌డ్ యూజ్ చేసుకునేందుకు స్వేచ్ఛ ఇచ్చారు. మరోవైపున వీళ్లు బిల్డింగులు కడితే.. ఎస్ఎఫ్‌టీకి రూ.2 వేలు తిరిగి ప్రభుత్వమే వెనక్కి డబ్బులిచ్చేలా భారీ స్కామ్‌కు తెరదీశారు. ఇది నిజంగా బొనాంజా కాదా? రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుడికి ఎవరైనా ఈ మాదిరిగా ఇస్తారా?

Ahmedabad's biggest land deal sets stamp duty record of 31cr

AHMEDABAD NEWS

లులు సంస్థ అహ్మదాబాద్‌లో ఇంటర్‌నేషనల్ మాల్ కోసం రూ.519.141 కోట్లు పెట్టి భూమి కొని రూ.31 కోట్లు స్టాంప్ డ్యూటీ చెల్లించినట్లు వచ్చిన కథనం

విశాఖలో లూలుకు రూ.2 వేల కోట్ల భూమి

విశాఖపట్నంలో దాదాపు రూ.2 వేల కోట్ల విలువైన 14 ఎకరాల భూమిని 99 ఏళ్లకు లూలు గ్రూప్‌నకు లీజుకిచ్చారు. ఎలాంటి టెండరూ లేదు.. ఎలాంటి వేలం లేదు. కేవలం కంపెనీ రాసిన లెటర్ ఆధారంగా ఈ భూములు వాళ్ల మాల్ కట్టుకోవడానికి ఇచ్చేశారు. ఇదే లూలు గ్రూపు అహ్మదాబాద్‌లో 16 ఎకరాల భూమిని రూ.519 కోట్లకు వేలంలో కొనుగోలు చేసి మాల్ కడుతోంది. ఆంధ్రాలో మాత్రం ఉచితంగా, వేలం లేకుండా చంద్రబాబు ఇచ్చేస్తున్నారు. అహ్మదాబాద్‌లో లూలుకు కేటాయించిన భూమి వేలంలో రూ.519 కోట్లు ధర పలకడంతో పాటు రికార్డు స్థాయిలో రూ.31 కోట్లు స్టాంపు డ్యూటీ కింద వచ్చిందంటూ ఆ రాష్ట్రం క్రెడిట్ తీసుకుంటోంది. (ఆంగ్ల పత్రిక కథనాన్ని చూపించారు)

2019-24 మధ్య ఉత్పత్తి జీవీఏలో సౌత్‌లో ఫస్ట్ ఏపీ..



2019-24 మధ్య 6.87 శాతం వాటాతో ఉత్పత్తి రంగం జీవీఏలో దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో, దేశంలో ఐదో స్థానంలో ఉందని ఆర్‌బీఐ వెల్లడించిన కాపీ ఇది..

2019-24 మధ్య పారిశ్రామిక రంగ జీవీఏలోనూ సౌత్‌లో ఏపీ టాప్..



2019-24 మధ్య పారిశ్రామిక రంగం జీవీఏలో దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో, దేశంలో 8వ స్థానంలో ఉందని ఆర్‌బీఐ వెల్లడించిన కాపీ ఇది..

ఇదీ ఉద్యోగాల లెక్క..



Particulars	No's
Employment generated owing to large industries commenced during 2019-24	90,230
Employment generated owing to grounded MSMEs	32,79,770
Employment generated owing to Large & MSME units	33,70,000
Employment generated in Government sector during 2019-24	6,31,310
Total employment generated	40,01,310

2014 నుంచి 2019 మధ్య, 2019-2024 మధ్య కల్పించిన ఉద్యోగాల లెక్కలు ఇవీ

తొలి దశకే దిక్కు లేదు.. మళ్లీ రెండో దశా?

రాజధాని భూ సమీకరణపై సీఎం చంద్రబాబుకు వైఎస్ జగన్ సూటి ప్రశ్న

- రైతులకు ఇప్పటికీ అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇవ్వనే లేదు
- మౌలిక వసతుల కల్పనకు ఎకరానికి రూ.2 కోట్లు అవుతుందని చెప్పారు
- అంటే, లక్ష ఎకరాల రాజధానికి రూ.2 లక్షల కోట్లు ఖర్చు అవుతుంది
- నిర్మాణ పనుల్లో అంచనాలు భారీగా పెంచేస్తున్నారు
- అధిక ధరలకు కాంట్రాక్టర్లకు అప్పగించి, భారీగా కమీషన్లు దండుకుంటున్నారు
- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఈ దశాబ్దంలో అతిపెద్ద స్కామ్
- ప్రభుత్వ భూమి, ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ సిబ్బంది, జీతాలిచ్చేది ప్రభుత్వం.. కానీ, లాభాలేమో ప్రైవేటు వ్యక్తులకా? అని నిలదీసిన వైఎస్ జగన్

రాజధాని ఓ పెద్ద స్కామ్

సాక్షి, అమరావతి: రాజధాని అమరావతి నిర్మాణం పేరుతో తొలి దశలో భూసమీకరణ కింద తీసుకున్న 50 వేల ఎకరాల్లో ఇప్పటికీ అభివృద్ధి పనులు చేయకుండా... రెండో దశలో 50 వేల ఎకరాలను ఎందుకు సమీకరిస్తున్నారని చంద్రబాబు ప్రభుత్వాన్ని వైఎస్ జగన్ సూటిగా ప్రశ్నించారు. అమరావతి నిర్మాణం ఓ స్కామ్ అన్నారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా అడిగిన పలు ప్రశ్నలకు ఆయన జవాబిచ్చారు. రాజధాని తొలి దశలో భూములిచ్చిన రైతులకు ఇప్పటికీ అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇవ్వకుండానే రెండో దశ భూ సమీకరణ చేస్తుండడంపై మీ స్పందన ఏమిటని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు వైఎస్ జగన్ సమాధానమిచ్చారు. ''చంద్రబాబు, ఆయన బినామీలు భూములు కాజేసిన తర్వాతే రాజధాని ప్రాంతాన్ని ప్రకటించారు. అనంతరం తొలి దశలో 50 వేల ఎకరాలు సమీకరించారు. ఆ భూముల్లో రాజధాని నిర్మించాలంటే తాగునీరు, రహదారులు, విద్యుత్ సౌకర్యం, మురుగునీటి వ్యవస్థ వంటి కనీస మౌలిక సదుపాయాల కల్పనకే ఎకరానికి రూ.2 కోట్లు అవసరమని గతంలో కేంద్ర ప్రభుత్వానికి టీడీపీ ప్రభుత్వం సమగ్ర ప్రాజెక్టు నివేదిక ఇచ్చింది. రెండో విడతలో 50 వేల ఎకరాలు తీసుకుంటే, వాటిలో సదుపాయాలకు ఎకరానికి రూ.2 కోట్లు చొప్పున మరో రూ.లక్ష కోట్లు వ్యయం చేయాల్సి ఉంటుంది. అంటే, రాజధాని నిర్మాణానికి రూ.2 లక్షల కోట్లు ఖర్చు అవుతుంది. కానీ, ఇప్పటికీ తొలి దశలో భూములిచ్చిన రైతులకు ఏ హామీలను అమలు చేయలేదు. దీంతో వారు ఇబ్బందులు పడుతున్నారు'' అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ''రాజ్యాంగంలో రాజధాని అనే పదమే లేదు, ముఖ్యమంత్రి, మంత్రులు ఎక్కడ కూర్చొని కార్యకలాపాలు నిర్వహిస్తే అదే రాజధాని. చంద్రబాబు రివర్ బేసిన్‌లో రాజధాని కడుతున్నారు. దీనిపై సుప్రీం కోర్టు దృష్టిపెట్టాలి. కేవలం చంద్రబాబు, ఆయన బినామీలు కాజేసిన భూముల ధరలు పెంచుకోవడానికే రివర్ బేసిన్‌లో రాజధాని నిర్మిస్తున్నారు'' అని మండిపడ్డారు.

రాజధాని ఓ పెద్ద స్కామ్

రాజధాని నిర్మాణ పనుల్లో అంచనా వ్యయాలు భారీగా పెంచేసి, అధిక ధరలకు కాంట్రాక్టర్లకు అప్పగించి, భారీగా కమీషన్లు తీసుకుంటున్నారని, రాజధాని ఓ పెద్ద స్కామ్ అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు, ఆయన బినామీలు కాజేసిన భూముల ధరలు పెంచుకోవడానికే పల్లపు ప్రాంతాన్ని రాజధానిగా ఎంపిక చేశారని పునరుద్ఘాటించారు. విజయవాడ–గుంటూరు మధ్య జాతీయ రహదారికి సమీపంలో రాజధాని నిర్మించి ఉంటే ఈపాటికే మహానగరంగా అభివృద్ధి చెందేదని వివరించారు. మీ హయాంలో అప్పులు చేస్తే రాష్ట్రం శ్రీలంక అవుతుందంటూ దుష్ప్రచారం చేశారు. ఇప్పుడు మీకంటే చంద్రబాబు ఎక్కువ అప్పులు చేస్తోంది. మరి ఇప్పుడు రాష్ట్రం ఏమౌతుంది అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా మీరే చెప్పండని వైఎస్ జగన్ అన్నారు. దక్షిణ సుడాన్, సోమాలియానో అవుతుందని అన్నారు.

ఈ దశాబ్దంలోనే అతి పెద్ద స్కామ్

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఈ దశాబ్దంలోనే అతి పెద్ద స్కామ్ అని వైఎస్ జగన్ అన్నారు. ''మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ టెండర్లు రాకపోవడం సంతోషకరం. ప్రైవేటీకరణపై న్యాయ పోరాటం చేస్తున్నాం. నిన్ననే (జనవరి 7న) హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేశాం. దాన్ని కోర్టు ఆమోదించింది. ప్రభుత్వానికి నోటీసులిచ్చింది'' అని మీడియా అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. ''కట్టినవి, దాదాపు పూర్తయ్యే దశలో ఉన్నవి, సగం పూర్తయినవి... ఉచితంగా ఇవ్వడమే కాక, రెండేళ్ల పాటు నడిపేందుకు సంబంధించిన జీతాలు సంవత్సరానికి రూ.60 కోట్లు, రెండేళ్లకు రూ.120 కోట్లు ఒక్కో కాలేజీకి చంద్రబాబు ఇస్తాడంట. ప్రభుత్వ భూమి, ప్రభుత్వ ఆస్తి, ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ సిబ్బంది.. జీతాలు ఇచ్చేది ప్రభుత్వం.. కానీ, లాభాలేమో ప్రైవేటు వ్యక్తులకంట. ఇది స్కామ్ కాకపోతే ఏంటి? ఇలాంటి స్కాముల్లో నిజంగా ఎవరైనా భాగస్వాములవుతారా?'' అని ప్రశ్నించారు. ''తొలుత కిమ్స్ వాళ్ల టెండర్ వేశారని చెప్పి డబ్బా కొట్టుకున్నారు. కిమ్స్ వాళ్లు అదేమీ లేదు. ఆ స్కాముల్లో మాకు సంబంధం లేదని వెనక్కి తప్పుకొన్నారు. వీళ్లకు ఏం చేయాలనో దిక్కు తెలీలేదు. ఎల్లయ్యతోనో, పుల్లయ్యతోనో, వంట మనుషులతోనో టెండర్లు వేయిస్తున్నారు. వాళ్లకైనా సరే నేను ఇస్తానంటున్నాడు చంద్రబాబు'' అంటూ వైఎస్ జగన్ మండిపడ్డారు. ''ఛత్తీస్‌గఢ్‌లో కూడా బీజేపీ ప్రభుత్వమే కదా ఉంది... అక్కడ 13 కొత్త గవర్నమెంట్ మెడికల్ కాలేజీలను మొన్ననే ప్రారంభించారు. కొత్త మెడికల్ కాలేజీలు ఎవరైనా పెట్టాలనుకుంటే దరఖాస్తులు పెట్టుకుంటే ఇస్తారు. అదొక పద్ధతి. భూములు కొనుక్కో, భవనాలు కట్టుకో, అన్ని రకాలుగా చేసుకో, ప్రభుత్వం నీకు సహకరిస్తుంది. ఇదొక పద్ధతి. కానీ, ఈ మాదిరిగా స్కాములు చేస్తూ, ఇప్పటికే ప్రభుత్వం కట్టిన భవనాలను ప్రైవేటువాళ్లకు ఊరికే ఇచ్చేయడం, సిబ్బంది జీతాలు కూడా ప్రభుత్వమే ఇవ్వడం వంటివి ఎవడూ చేయడు. ఏ ప్రభుత్వమూ చేయదు' అంటూ వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

అమెరికా దాడిలో 100 మంది మృతి

మదురోను కాపాడబోయి అంగరక్షకులూ చనిపోయారు • వెల్లడించిన వెనెజువెలా అంతర్గత మంత్రిత్వ శాఖ

కరాకస్: గత శనివారం శత్రు దుర్భేద్యమైన సైనిక స్థావరంపై విచక్షణారహితంగా బాంబులేసి అధ్యక్షభవనంలో చొరబడి అధ్యక్షుడు నికొలస్ మదురో దంపతులను ఎత్తుకెళ్లిన అమెరికా బలగాలు జరిపిన దాడిలో ఏకంగా 100 మంది ప్రాణాలు కోల్పోయారని వెనెజువెలా అంతర్గత మంత్రిత్వ శాఖ బుధవారం ప్రకటించింది. కొత్త అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ సారథ్యంలోని వెనెజువెలా ప్రభుత్వం ఈ మరణాల సంఖ్యను అధికారికంగా వెల్లడించడం ఇదే తొలిసారి. తమ అధ్యక్షుడిని అమెరికా సైన్యం చేతికి చిక్కకుండా రక్షించుకునే క్రమంలో మదురో అంగరక్షకుల్లో చాలా మంది వీరమరణం పొందారని వెనెజువెలా అధికారులు ప్రకటించారు. ''అమెరికా మెరుపుదాడి వేళ మా సైన్యం, అమెరికా సైనికుల మధ్య జరిగిన కాల్పులు, ఘర్షణాత్మక వాతావరణంలో మదురో కాలికి గాయమైంది. మదురో భార్య సిలియా ఫ్లోరెస్ తలకు బలమైన గాయమైంది'' అని అంతర్గత మంత్రి డియోస్డాడో క్యాబెల్లో చెప్పారు. వెనెజువెలా ఆర్మీ ఇప్పటికే 23 మంది మృతుల పేర్లను తమ వెబ్‌సైట్‌లో ప్రచురించడం తెల్సిందే. వెనెజువెలా సైనిక, పౌర అవసరాలు తీర్చేందుకు ఆ దేశానికి పంపించిన తమ సైనికులు 32 మంది చనిపోయారని క్యూబా ఇప్పటికే ప్రకటించింది. మరణించిన తమ సైనికుల అంత్యక్రియలను వెనెజువెలా సైన్యం బుధవారం కరాకస్ నగరంలో అధికారిక లాంఛనాలతో నిర్వహించింది. నేషనల్ గార్డ్ సభ్యులు, మృతుల కుటుంబసభ్యులు, బంధువులు, వందలాది మంది స్థానికులు దారిపొడవునా మృతులకు ఘననివాళులర్పించారు. మృతులను స్మరిస్తూ అధ్యక్షురాలు డెల్సీ ఏడు రోజులపాటు సంతాప దినాలుగా ప్రకటించారు. ''వెనెజువెలా ఏనాటికీ శత్రుదేశం ఎదుట తలవంచదు. ఘన చరిత్ర, వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న ఈ దేశమూ ఆ పనిచేయదు'' అని మంత్రి క్యాబెల్లో వ్యాఖ్యానించారు.

అక్రమ వలసదారుల అరెస్ట్ పర్వం ఉద్రిక్తం

కారు నడుపుతున్న మహిళను కాల్చిచంపిన ఇమిగ్రేషన్, కస్టమ్స్ అధికారి • మహిళ మృతితో పెల్లుబుకిన ఆగ్రహావేశాలు

తూటాకు బలైన నికోల్

మినియాపొలిస్: అక్రమ వలస దారులను గుర్తించి బహిష్కరించేందుకు ట్రంప్ సారథ్యంలోని అమెరికా ప్రభుత్వం చేపట్టిన అరెస్ట్‌ల పర్వంలో మరో దారుణం చోటుచేసుకుంది. కొలర్యాడో రాష్ట్రంలో జన్మించి మినియాపొలిస్ రాష్ట్రంలో స్థిరపడిన 37 ఏళ్ల మహిళ రీనీ నికోల్ మెక్లిన్ గుడ్‌ను యూఎస్ ఇమిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కాల్చి చంపాడు. బుధవారం డౌన్‌టౌన్ మినియాపొలిస్ దక్షిణ ప్రాంతంలో ఈ కాల్పుల ఘటన జరిగింది. అధికారుల బాడీక్యామ్‌లో రికార్డయిన ఫుటేజీ ప్రకారం ఇమిగ్రేషన్ అధికారులు కారు నడుపుతున్న మెక్లిన్‌ను మార్గమధ్యంలో ఆపి ప్రశ్నించారు. అయితే వాళ్లను పట్టించుకోకుండా ఆమె తన కారును ముందుకు పోనిచ్చారు. అదే సమయంలో మరో అధికారి కారుకు ఎదురుగా రోడ్డుపై నిలబడ్డాడు. కారు ముందుకు దూసుకెళ్లడంతో రెప్పపాటులో అతను గన్‌తో రెండు రౌండ్ల కాల్పులు జరిపాడు. కారు అద్దాన్ని బద్దలు కొట్టుకుంటూ రెండు బుల్లెట్లు మెక్లిన్ శరీరంలోకి దూసుకెళ్లాయి. దాంతో ఆమె ప్రాణాలు కోల్పోయింది. ఆరేళ్ల క్రితం శ్వేతజాతి పోలీస్ అధికారి ఒకరు నల్లజాతీయుడైన జార్జ్ ఫ్లాయిడ్‌ను తన కాలితో నేలకేసి అదిమిపట్టి ఊపిరాడకుండా చేసి చంపడం తెల్సిందే. సంచలనం సృష్టించిన ఆ ఘటనాస్థలికి కేవలం కిలోమీటర్ దూరంలోనే బుధవారం ఈ కాల్పుల ఘటన జరిగింది. మెక్లిన్ మరణవార్త తెల్సి వేలాది మంది స్థానికులు రోడ్ల మీదకు వచ్చి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్రం నుంచి కేంద్రబలగాలు వెనుదిరగాలని నినదించారు. ఆత్మరక్షణ కోసమే అధికారి కాల్పులు జరిపాడని ట్రంప్ ప్రభుత్వం సమర్థించుకుంది.

ఎన్నికల వ్యూహపత్రాల ఫైళ్లలో కొన్నింటిని ఈడీ బారినపడకుండా తీసుకెళ్తూ విలేకరులతో మాట్లాడుతున్న మమతా బెనర్జీ

మమత ఎన్నికల వ్యూహకర్తపై

ఈడీ దాడులు

త్వరలో పశ్చిమబెంగాల్‌లో ఎన్నికల వేళ టీఎంసీ ఐటీ విభాగ చీఫ్‌పై ఈడీ దృష్టి

- ప్రతీక్ జైన్ ఇల్లు, కార్యాలయాల్లో ఆకస్మిక సోదాలు
- తమ ఎన్నికల వ్యూహపత్రాలను ఈడీ కాజేసిందని ఆరోపించిన మమత
- సోదాల విషయం తెల్సి వెంటనే వచ్చి కొన్ని ఫైళ్లు పట్టుకెళ్లిన సీఎం
- కోల్‌కతాలో కొనసాగిన హైడ్రామా

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు అత్యంత కీలకమైన ఎన్నికల వ్యూహాలు అందించే ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ(ఐప్యాక్) సంస్థపై, ఐప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఆకస్మిక దాడులు చేసింది. కోల్‌కతాలోని ఆయన నివాసంతోపాటు ఐప్యాక్ కార్యాలయాలు, సంబంధిత ప్రాంతాల్లో ఈడీ అధికారులు బుధవారం ఉదయం ఏకకాలంలో దాడులు చేశారు. రాబోయే పశ్చిమబెంగాల్ శాసనసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని టీఎంసీ పార్టీ సిద్ధంచేసుకున్న ఎన్నికల వ్యూహప్రతివ్యూహాలు, పార్టీ అభ్యర్థుల జాబితా, ఎన్నికల వాగ్దానాలు, ఎజెండా, పార్టీ కార్యాచరణ, ఇతర రహస్య అంశాలకు సంబంధించిన కీలక పత్రాలను స్వాధీనంచేసుకున్నట్లు వార్తలొచ్చాయి. సాల్ట్ లేక్ ప్రాంతంలోని ఐప్యాక్ ఆఫీస్, లౌదన్ స్ట్రీట్‌లోని జైన్ ఇల్లుసహా 10 ప్రాంతాల్లో గురువారం ఉదయం 6 గంటల నుంచే సోదాలు మొదలైనట్లు తెలుస్తోంది. టీఎంసీ కార్యకర్తలు కార్యాలయాల్లోకి రాకుండా అడ్డుకునేందుకు ఈడీకి తోడుగా పారామిలటరీ బలగాలు రంగంలోకి దిగాయి. విషయం తెల్సుకున్న వందలాది మంది టీఎంసీ పార్టీ కార్యకర్తలు, నేతలు వెనువెంటనే జైన్ ఇల్లు, ఐప్యాక్ కార్యాలయాల వద్దకు చేరుకుని ఈడీకి వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. ఒక రాజకీయ వ్యూహరచనల సంస్థ కార్యాలయంలో చట్టవ్యతిరేకంగా సోదాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈడీ తనిఖీలకు ఎలాంటి చట్టబద్ధత లేదని స్పష్టంచేశారు.

రంగంలోకి దూకిన సీఎం మమత

ప్రధాని మోదీపై విమర్శల వాగ్బాణాలు సంధించే తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తనకు రాజకీయ ఎన్నికల వ్యూహాలు, సలహాలు అందించే ఐప్యాక్ సంస్థను ఈడీ సోదాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వేళ ఆగమేఘాలమీద రంగంలోకి దూకారు. సెక్టార్5లోని ఐప్యాక్ కార్యాలయానికి వచ్చి కొన్ని కీలక పత్రాలు, ఫైళ్లను ఆమె కాపాడారు. వాటిని ఆమె చేతపట్టుకుని అక్కడి నుంచి వెనుతిరిగారు. అంతకుముందే రాష్ట్ర డీజీపీ రాజీవ్ కుమార్, విధాన్‌పూర్ పోలీస్ కమిష నరేట్ పోలీస్ ఉన్నతాధికారులు, కోల్‌కతా పోలీస్ కమిషనర్ మనోజ్‌వర్మ, పలువురు మంత్రులు, విధాన్‌పూర్ నగర మేయర్ కృష్ణచక్రవర్తి, టీఎంసీ నేతలు అక్కడికి చేరుకున్నారు. మమత నేరుగా 11వ అంతస్తుకు వెళ్లి అక్కడి నుంచి కొన్ని ఫైళ్లను తీసుకొచ్చారు. ఓవైపు ఈడీ అధికారులు, పారామిలటరీ బలగాలు మరోవైపు సీఎం మమత, రాష్ట్ర మంత్రులు, డీజీపీ, పోలీస్ కమిషనర్లతో జైన్ నివాసం ఒకదశలో రణరంగాన్ని తలపించింది.

ఈడీకి వ్యతిరేకంగా నేడు ర్యాలీ

ఈడీ అక్రమ సోదాలను నిరసిస్తూ శుక్రవారం కోల్‌కతాలో నిరసన ర్యాలీ చేపట్టబోతున్నట్లు మమత ప్రకటించారు. ''ఎస్ఐఆర్ పేరిట ఓట్లు తీసేస్తున్నా, నాపై తప్పుడు కేసులు బనాయిస్తున్నా, ఆఫీసుల్లో పార్టీ వ్యూహపత్రాలను పట్టుకుపోతున్నా చూస్తూ ఊరుకోవాలా? నిరసన ప్రదర్శనలు చేయకూడదా?. అందుకే శుక్రవారం కోల్‌కతాలోని జాదవ్‌పూర్ 8బీ బస్టాప్ నుంచి హజ్రా క్రాసింగ్ దాకా ఐదు కిలోమీటర్ల మేర ర్యాలీ చేపడతా. వేలాదిగా జనం తరలివచ్చి ఈడీ వైఖరిని రోడ్లపై ఎండగట్టండి'' అని మమత పిలుపునిచ్చారు.

రాజకీయ వ్యూహాలను కొట్టేయడమే ఈడీ పనా?

సీఎం మమత

సోదాల అంశంపై సీఎం మమత మీడియాతో మాట్లాడుతూ ఈడీ దాడులను తూర్పారబట్టారు. ''మా పార్టీ ఐటీ విభాగ సారథి జైన్ ఇంట్లో ఈడీ చట్టవిరుద్ధంగా సోదాలు చేసింది. అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీ, ఐప్యాక్ సిద్ధంచేసిన వ్యూహాలు, ఎజెండా, పార్టీ అభ్యర్థుల జాబితా, ఇతర రహస్య వివరాలతో కూడిన డాక్యుమెంట్లు, హార్డ్‌డిస్క్‌లను జప్తుచేసేందుకు దుస్సాహసం చేశారు. వాటిలో కొన్నింటిని ఎలాగోలా నేను స్వయంగా వెళ్లి వెంటపట్టుకొచ్చా. రాజకీయ పార్టీకి సంబంధించిన విస్తృత సమాచారాన్ని తస్కరించడమే ఈడీ పనా?. రాజకీయ కక్షసాధింపు కోసమే ఈడీతో బీజేపీ సర్కార్ ఈ సోదాలు, దాడులు చేయిస్తోంది. వైరి పార్టీల రహస్యాలు కొట్టేస్తున్న ఈడీకి దర్యాప్తు సంస్థగా కొనసాగే అర్హతే లేదు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇలా రాజ్యాంగబద్ధ సంస్థలను విపక్ష పార్టీల మీద దుర్వినియోగపరుస్తున్నారు. ఎన్నికలకు ముందే దర్యాప్తు సంస్థలను పంపించి వేధిస్తుంటే దేశాన్ని కాపాడేదెవరు?. ఇకనైనా ప్రధాని మోదీ జోక్యంచేసుకుని హోం మంత్రి అమిత్ షా ఆగడాలకు అడ్డుకట్టవేయాలి. సాల్ట్ లేక్‌లోని సెక్టార్–5లోని ఐప్యాక్ ఆఫీస్‌లో ఉదయం ఆరు గంటలకే సిబ్బంది ఎవరూ లేనప్పుడు ఈడీ దాడులుచేసింది. మా డేటా, ఎన్నికల వ్యూహపత్రాలు, కంప్యూటర్లలోని సమాచారాన్ని తస్కరించారు. ఇది నిజంగా నేరమే. మా ఆఫీస్‌లోని మొత్తం డాక్యుమెంట్లను పట్టుకెళ్లబోయారు. బల్లాలన్నీ ఖాళీగా ఉన్నాయి. పోయిన పత్రాలను మళ్లీ సిద్ధం చేయాలంటే ఆలోపే ఎన్నికల ముహూర్తం, పోలింగ్ అయిపోతాయి. ఈడీ అధికారులు మా పత్రాలను కొట్టేశారు. మా ఎన్నికల వ్యూహాలను తెల్సుకున్నారు. అభ్యర్థుల జాబితా, హార్డ్‌డిస్క్‌లు, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్‌లు నొక్కేయడమే ఈడీ, అమిత్ షా పనా? టీఎంసీ అనేది నమోదిత రాజకీయ పార్టీ. ఆదాయ పన్ను చెల్లింపులు సమయానికి కట్టేస్తుంది. ఆ ఆదాయపన్ను వివరాలు కావాలంటే ఐటీ శాఖ నుంచి తీసుకోవచ్చు కదా?. ఇదే ఈడీగనక కోల్‌కతాలోని బీజేపీ ఆఫీస్‌లో సోదాలు చేస్తే బీజేపీ అగ్రనేతలు ఊరుకుంటారా?'' అని మమత అన్నారు.

ఆధారాలు ఉన్నందుకే దాడి చేశామన్న ఈడీ

ఐప్యాక్ కార్యాలయాలపై సోదాల విషయంలో తర్వాత ఈడీ వివరణ ఇచ్చింది. ''2020 నవంబర్‌లో పశ్చిమబెంగాల్‌లో కునుస్తోరియా, కజోరా, అసన్‌సోల్ ప్రాంతాల్లో బొగ్గు అక్రమ రవాణా కుంభకోణంలో స్థానిక బొగ్గు ఆపరేటర్ అనూప్ మాఝీ అలియాస్ లాలా ప్రధాన నిందితునిగా ఉన్నాడు. అతనికి సంబంధించిన వ్యక్తులు హవాలా మార్గంలో సొమ్మును తరలించారు. ఈ లావా దేవీలతో ఐప్యాక్ చీఫ్ ప్రతీక్‌జైన్‌కు సంబంధం ఉంది. దీనికి సంబంధించిన సాక్ష్యాధారాలను సంపాదించాం. జైన్ కార్యాలయాల్లో సోదాలు చేశాం'' అని ఈడీ పేర్కొంది.

ట్రంప్ ఉపసంహరణ తంత్రం

- 66 అంతర్జాతీయ సంస్థల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటన
- వాటి అవసరం ఇకపై లేదని, నిధులివ్వబోమని వెల్లడి
- అమెరికా ప్రయోజనాలకు విరుద్ధంగా పని చేస్తున్నాయని ఆక్షేపణ
- ఇండియా, ఫ్రాన్స్ సారథ్యంలోని సౌర కూటమి నుంచి అమెరికా వెనక్కి

వాషింగ్టన్: తమ అగ్రరాజ్య ఆధిపత్యాన్ని ధిక్కరిస్తున్న దేశాలపైకి సైన్యాన్ని నడిపిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో షాక్ ఇచ్చారు. 66 అంతర్జాతీయ సంస్థల నుంచి అమెరికా తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు బుధవారం సంబంధిత మెమోరాండంపై సంతకం చేశారు. ఆయా సంస్థల అవసరం ఇకపై లేదని, అవి అమెరికా ప్రయోజనాలకు విరుద్ధంగా పని చేస్తున్నాయని ట్రంప్ తేల్చిచెప్పారు. ఇందులో ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థలు, పలు ఇతర సంస్థలతోపాటు భారత్, ఫ్రాన్స్ సారథ్యంలోని ఇంటర్నేషనల్ సోలార్ అలయెన్స్ ఉంది. వాటితో అమెరికాకు ఎలాంటి సంబంధం ఉండబోదని ట్రంప్ స్పష్టంచేశారు. తమ జాతీయ ప్రయోజనాలు, భద్రత, ఆర్థిక ప్రగతి, సార్వభౌమత్వానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న సంస్థల్లో సభ్యత్వం కొనసాగించడం, భాగస్వామిగా పనిచేయడం, ఆర్థిక సాయం అందించడం అర్థంలేని పని అని అన్నారు. అమెరికా పట్ల దురుద్దేశాలతో వ్యవహరిస్తున్న సంస్థలకు తమ నిధులు ఎందుకివ్వాలని నిలదీశారు. అమెరికా సభ్యత్వం ఉపసంహరించుకున్న వాటిలో ఐరాస సంస్థలు 31, ఇతర సంస్థలు 35 ఉన్నాయి. అంతర్జాతీయ సంస్థల నుంచి ఉపసంహరణ ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని సంబంధిత ఎగ్జిక్యూటివ్ డిపార్టుమెంట్లు, ఏజెన్సీలను ట్రంప్ ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని చెప్పారు.

ట్రంప్‌ను తప్పపట్టొద్దు: రూబియో

మరికొన్ని అంతర్జాతీయ సంస్థల నుంచి అమెరికా తప్పుకొనే అవకాశాలు మెండుగా ఉన్నాయని, ట్రంప్ ఆ దిశగా ఆలోచన చేస్తున్నారని విదేశాంగ మంత్రి మార్కో రూబియో వెల్లడించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని ట్రంప్ అమలు చేస్తున్నారని, ఆయనను తప్పు పట్టాల్సిన పనిలేదని అన్నారు. అమెరికాను వ్యతిరేకించే శక్తులకు నిధులు ఇవ్వడం ఆపేస్తానంటూ ట్రంప్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. 'అమెరికా, అమెరికన్స్ ఫస్ట్' అనేదే తమ నినాదం, విధానమని ఉద్ఘాటించారు. అమెరికా ప్రజల రక్తం, స్వేదం, కష్టార్జితాన్ని మరెవరికో ధారపోయడం కొనసాగదని రూబియో పేర్కొన్నారు. ఇప్పటికే బిలియన్ డాలర్ల సొమ్ము విదేశాలకు తరలిపోయిందని, అమెరికా ప్రజలే నష్టపోయారని తెలిపారు. తమ దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ, దెబ్బకొట్టాలని చూస్తున్న సంస్థలకు నిధులిచ్చే ప్రసక్తే లేదని ఐక్యరాజ్యసమితిలో అమెరికా రాయబారి మైక్ వాల్జ్ స్పష్టంచేశారు.

సౌర కూటమికి ఎదురుదెబ్బ?

అంతర్జాతీయ సౌర కూటమి(ఐఎస్ఏ) నుంచి తప్పుకుంటున్నట్లు ట్రంప్ ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. సౌర విద్యుత్, సౌర ఇంధన వనరులను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రతికూల వాతావరణ మార్పులను, దుష్ప్రభావాలను అరికట్టాలన్న లక్ష్యంతో ఈ కూటమి ఏర్పాటైంది. భారత్, ఫ్రాన్స్ ఇందుకు సంయుక్తంగా చొరవ తీసుకున్నాయి. 2015లో పారిస్‌లో జరిగిన కాప్–21 సదస్సు సందర్భంగా కూటమిని ఏర్పాటు చేశారు. ప్రధాన కార్యాలయం భారత్‌లోనే ఉంది. ప్రస్తుతం 90కి పైగా దేశాలకు ఐఎస్ఏలో సభ్యత్వం కల్పించారు. 2030 నాటికి ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాలన్నది కూటమి లక్ష్యం. ముఖ్యమైన దేశం అమెరికా ఉపసంహరించుకోవడంతో ఐఎస్ఏ ఉద్దేశం నీరుగారుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఒక రకంగా ట్రంప్ నిర్ణయం సౌర కూటమికి ఎదురుదెబ్బ అని చెప్పొచ్చు.

ఏయే సంస్థల నుంచి..

ఇంటర్ గవర్నమెంటల్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ ఛేంజ్, సైన్స్ అండ్ టెక్నాలజీ సెంటర్(ఉక్రెయిన్), యూఎన్ డిపార్టుమెంట్ ఆఫ్ ఎకనామిక్ అండ్ సోషల్ అఫైర్స్, యూఎన్ ఎకనామిక్ అండ్ సోషల్ కౌన్సిల్, ఎకనామిక్ కమిషన్ ఫర్ ఆఫ్రికా, లాటిన్ అమెరికా, కరీబియన్, యూఎన్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్, యూఎన్ పాపులేషన్ ఫండ్ తదితర సంస్థల నుంచి తాము ఉపసంహరించుకుంటున్నట్లు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

భారత్‌లో వీసా జారీ నిలిపేసిన బంగ్లా

ఢాకా: భద్రతా కారణాల రీత్యా భారత్‌లోని న్యూఢిల్లీ సహా పలు కీలక దౌత్య కార్యాలయాల్లో వీసా జారీ ప్రక్రియను నిలిపివేయాలని ఆదేశాలిచ్చినట్లు బంగ్లాదేశ్‌లోని ఆపద్ధర్మ ప్రభుత్వం గురువారం ప్రకటించింది. విదేశీ వ్యవహారాల సలహాదారు తౌహీద్ హొస్సేన్ ఈ విషయం తెలిపారు. న్యూఢిల్లీతోపాటు కోల్‌కతా, అగర్తలాల్లోని కార్యాలయాల్లో వీసా విభాగాలు మూసి ఉంటాయన్నారు. అయితే, ఈ మూడు చోట్ల బిజినెస్, వర్క్ వీసా ప్రక్రియ మాత్రం కొనసాగుతుందన్నారు. అదేవిధంగా, ముంబై, చెన్నైలలో వీసా సేవలకు ఎటువంటి అంతరాయం ఉండదన్నారు. 2024 జూలై–ఆగస్టులో బంగ్లాదేశ్‌లో విద్యార్థుల నిరసనలు తీవ్రరూపం దాల్చి ప్రధాని షేక్ హసీనా పాలన అంతమైనప్పటి నుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు బాగా దెబ్బతిన్నాయి. దీంతో, భారత ప్రభుత్వం 2024 ఆగస్టు నుంచి బంగ్లా పౌరులకు వీసా జారీపై ఆంక్షలు విధించింది.

మహిళకు అబార్షన్ కోరుకునే హక్కుంది

గర్భాన్ని కొనసాగించాలనడం వేధించడమే • ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: గర్భాన్ని కొనసాగించాలని మహిళను బలవంతం చేయడం, ఆమె శారీరక సమగ్రతకు భంగం కలిగించడమే కాదు, మానసికంగా వేధించడం కిందికి వస్తుందని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. 14 వారాల గర్భాన్ని అబార్షన్ చేయించుకుందంటూ ఓ మహిళపై భర్త పెట్టిన కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. వైవాహిక సంబంధంలో ఒడిదుడుకులు ఎదురైన సందర్భాల్లో అబార్షన్ కోరుకునే హక్కు మహిళకు ఉందని స్పష్టం చేసింది. ఐపీసీ సెక్షన్ 312 ప్రకారం ఆమె నేరం చేసినట్లు కాదని జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ జనవరి 6వ తేదీన వెలువరించిన తీర్పులో పేర్కొన్నారు. 'మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ(ఎంటీపీ) చట్టం ప్రకారం ఒక మహిళ తన గర్భాన్ని తొలగించుకోవడానికి భర్త అనుమతి/ సమ్మతి పొందాల్సిన అవసరం లేదు. ఈ విషయంలో మహిళకు పూర్తి స్వతంత్రం ఉంటుంది' అని తెలిపారు. వైధవ్యం, విడాకులు వంటి వాటితో వైవాహిక స్థితి మారినా గర్భ విచ్ఛిత్తి చేయించుకోవచ్చని ఎంటీపీలోని 3–బీ(సీ) చెబుతోందన్నారు. వివాహబంధంలో ఉన్నంత మాత్రాన మహిళ తన శరీరంపై ఉన్న హక్కును కోల్పోదని పేర్కొన్నారు. ఇదే ఈ చట్టం అసలు ఉద్దేశమన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి తీవ్రహాని కలిగే అవకాశం ఉన్న సందర్భాల్లో గర్భస్రావం చేయించుకునే హక్కు ఉంటుందన్నారు. ఇష్టం లేని గర్భం మహిళను మానసికంగా కుంగదీస్తుందని, అది ఆమె జీవించే హక్కును ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు. అబార్షన్ సమయంలో తామిద్దరం కలిసే ఉన్నామని, ఎలాంటి మనస్పర్థలు లేనందున ఎంటీపీ చట్టం వర్తించదంటూ భర్త చేసిన వాదనను న్యాయమూర్తి కొట్టి వేశారు. ఆస్పత్రి ఔట్ పేషెంట్ రికార్డులో మహిళ పేర్కొన్న సమాచారాన్ని అత్యంత కీలకమైన సాక్ష్యంగా పరిగణిస్తున్నట్లు ప్రకటించారు. ఒక మహిళ తన గర్భాన్ని విచ్ఛిన్నం చేసుకోవాలని తీసుకున్న నిర్ణయం వెనుక ఎంతో మానసిక సంఘర్షణ ఉంటుందో చెప్పేందుకు ఈ రికార్డే ఉదాహరణ అని జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ తెలిపారు. 'ఆ రికార్డులో ఆ మహిళ తన వివాహ బంధంలో ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడిని స్పష్టంగా పేర్కొంది. ఆమె అప్పటికే భర్త నుంచి విడిపోవాలని గట్టి నిర్ణయం తీసుకున్నట్లు అందులో ఉంది. ఈ గందరగోళ పరిస్థితుల్లో ఇష్టం లేని గర్భాన్ని కొనసాగించడం ఆమెను మరింత కుంగదీస్తుంది' అని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. ఒక మహిళ తన భర్తతో విడిపోవాలని అనుకుంటున్నప్పుడు, గర్భం కొనసాగించమని ఆమెను బలవంతం చేయడం మానసికంగా తీవ్రంగా వేధించడమే అవుతుందన్నారు. 'ఆమె అబార్షన్ చేసుకునే సమయానికే విడిపోవాలని నిర్ణయించుకుంది కాబట్టి, ఆ గర్భం ఆమె భవిష్యత్తుకు, మానసిక ప్రశాంతతకు ఆటంకంగా మారుతుంది. అందుకే ఆమె నిర్ణయం చట్టబద్ధమైందే. ఏ విధంగానూ నేరం కాదు' అని తీర్పులో స్పష్టం చేశారు. ఐపీసీలోని 312 కింద మెజిస్ట్రీరియల్ కోర్టు ఆదేశాలను సెషన్స్ కోర్టు సమర్థిస్తూ ఇచ్చిన తీర్పును బాధితురాలు సవాల్ చేయగా పైవిధంగా జస్టిస్ బన్సల్ తీర్పు వెలువరించారు.

భయం వాసన పసిగడతాయి...

- కుక్కల ప్రవర్తనపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్యలు
- కనిపించిన ప్రతి కుక్కనూ పట్టుకెళ్లమని చెప్పలేదని స్పష్టీకరణ
- స్వానుభవంతోనే చెబుతున్నామన్న న్యాయమూర్తులు
- ఎలుకల నివారణకు పిల్లులను పెంచడమే పరిష్కారమని వెల్లడి

సాక్షి, న్యూఢిల్లీ: వీధి కుక్కలను చూసి భయపడి పరుగులు తీస్తున్నారా? అయితే అవి మిమ్మల్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. మనిషిలోని భయాన్ని పసిగట్టే వింత శక్తి శునకాలకు ఉందని, అవతలి వ్యక్తి జంకుతున్నాడని తెలియగానే అవి దాడికి తెగబడతాయని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళన రేకెత్తిస్తున్న వీధి కుక్కల దాడులు, వాటి నియంత్రణ చర్యలపై సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించిన కేసును జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి. అంజారియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం గురువారం విచారించింది. కుక్కల మనస్తత్వం గురించి న్యాయమూర్తులు తమ సొంత అనుభవాలను జోడించి మరీ విశ్లేషించారు. ఈ సందర్భంగా శునకాల ప్రవర్తన గురించి న్యాయమూర్తులు చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. మనిషి తనను చూసి భయపడుతున్నాడన్న విషయాన్ని కుక్కలు ఇట్టే పసిగడతాయని, ఆ వాసన తెలియగానే అవి దూకుడుగా మారి దాడికి దిగుతాయని ధర్మాసనం అభిప్రాయపడింది. అదేసమయంలో, వీధిలో కనిపించిన ప్రతి కుక్కనూ పట్టుకెళ్లి బోనులో పెట్టాలని తాము చెప్పలేదని స్పష్టం చేసింది.

మేడమ్.. మా అనుభవంతో చెబుతున్నాం

విచారణ సమయంలో.. కుక్కలు భయాన్ని పసిగడతాయని ధర్మాసనం వ్యాఖ్యానించినప్పుడు, కోర్టు హాలులో ఉన్న ఓ మహిళా న్యాయవాది వ్యతిరేకిస్తున్నట్లుగా తల అడ్డంగా ఊపారు. దీనిని గమనించిన న్యాయమూర్తులు వెంటనే స్పందిస్తూ.. 'మేడమ్.. అలా తల ఊపకండి. మేం మా వ్యక్తిగత అనుభవంతో ఈ విషయం చెబుతున్నాం. కుక్కలకు ఆ సెన్స్ ఉంటుంది. మీరు భయపడుతున్నారని తెలిస్తే.. మీ సొంత పెంపుడు కుక్క అయినా సరే మీపై దాడి చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది' అని న్యాయమూర్తులు స్పష్టం చేశారు.

ఎలుకల కోసం పిల్లులే బెటర్!

విచారణలో సీనియర్ న్యాయవాది సి.యు. సింగ్ వాదనలు వినిపిస్తూ.. కుక్కలను పరిసరాల నుంచి హఠాత్తుగా తొలగిస్తే పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని, ఎలుకల జనాభా విపరీతంగా పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో సూరత్ ప్లేగు ఉదంతాన్ని ఆయన గుర్తు చేశారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. 'తేలికగా చెబుతున్నామని అనుకోవద్దు కానీ.. కుక్కలు, పిల్లులు సహజ శత్రువులు. ఎలుకలను చంపడంలో కుక్కల కంటే పిల్లులే సమర్థవంతంగా పనిచేస్తాయి. కాబట్టి మనం కుక్కల కంటే పిల్లులను ఎక్కువగా ప్రోత్సహించాలి' అని న్యాయమూర్తులు నవ్వుతూ వ్యాఖ్యానించారు.

66 కేంద్రాలే దిక్కు.. మౌలిక వసతుల లేమి

దేశంలో జంతు జనన నియంత్రణ (ఏబీసీ) నిబంధనల అమలు అధ్వానంగా ఉందని సీనియర్ న్యాయవాది వేణుగోపాల్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు. 'దేశం మొత్తం మీద కేవలం 66 గుర్తింపు పొందిన ఏబీసీ సెంటర్లు ఉన్నాయి. కుక్కల జనాభాను నియంత్రించాలంటే ఈ సంఖ్యను భారీగా పెంచాలి. ఉన్న కేంద్రాల్లోనూ సరైన సిబ్బంది లేరు. చాలా రాష్ట్రాల్లో అనర్హులైన వ్యక్తులతో స్టెరిలైజేషన్ (కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు) చేయిస్తున్నారు' అని ఆయన తెలిపారు. కుక్కలను బంధించి ఉంచే షెల్టర్లలో సామర్థ్యం లేదని, కిక్కిరిసిన బోన్లలో కుక్కలను ఉంచడం వల్ల అంటువ్యాధులు ప్రబలుతున్నాయని సీనియర్ న్యాయవాది ధవ్ మెహతా, 'పెటా' తరపు న్యాయవాది శ్యామ్ దివాన్ వాదించారు. చిన్న బోనులో ఎక్కువ సేపు జంతువును బంధించడం 'క్రూరత్వం' కిందకే వస్తుందని తెలిపారు. కుక్కను ఏ ప్రాంతం నుంచి పట్టుకున్నారో స్టెరిలైజేషన్ తర్వాత తిరిగి అదే ప్రాంతంలో వదిలేయాలన్న నిబంధనకు శాస్త్రీయ కారణాలున్నాయని శ్యామ్ దివాన్ తెలిపారు. వేరే చోట వదిలితే అక్కడి కుక్కలు వీటిని చంపేస్తాయని, లేదా కొత్త కుక్కల రాకతో ఆ ప్రాంతంలో ఎలుకల సమస్య వస్తుందని వివరించారు.

ఆధార్ కొత్త మస్కట్ 'ఉదయ్'

న్యూఢిల్లీ: భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ(యూఐడీఏఐ) ఆధార్ కొత్త మస్కట్‌ను ప్రారంభించింది. దీనికి యూడీఏఐ(ఉదయ్) అని పేరుపెట్టారు. ఆధార్ సేవలపై ప్రజలకు మరింత లోతుగా అవగాహన కల్పించడం, సేవలను వారికి చేరువ చేయడమే లక్ష్యంగా కొత్త మస్కట్‌ను ఆవిష్కరించినట్లు యూఐడీఏఐ గురువారం ఒక ప్రకటనలో తెలియజేసింది. మస్కట్ కోసం పోటీ నిర్వహించారు. ప్రజల నుంచి ఆన్‌లైన్‌లో ఎంట్రీలను స్వీకరించారు. మొత్తం 875 ఎంట్రీలు వచ్చాయి. విద్యార్థులు, వృత్తి నిపుణులు, డిజైనర్లు ఈ పోటీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలో కేరళలోని త్రిసూర్‌కు చెందిన అరుణ్ గోకుల్ విజేతగా నిలిచారు. ఆయన రూపొందించిన మస్కట్‌ను ఎంపిక చేశారు. అలాగే పేరును సూచించే పోటీలో మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌కు చెందిన రియా జైన్ నెగ్గారు. ఈ కొత్త మస్కట్ విశేషంగా ఆకట్టుకుంటోంది. యూఐడీఏఐ చైర్మన్ నీలకాంత్ మిశ్రా ఈ మస్కట్‌ను లాంఛనంగా ఆవిష్కరించారు. 'ఉదయ్'ను రూపొందించిన అరుణ్ గోకుల్, పేరు పెట్టిన రియా గోకుల్‌ను సత్కరించారు. యూఐడీఏఐ ప్రస్థానంలో మస్కట్ ఆవిష్కరణ ఒక ముందడుగు అని నీలకాంత్ మిశ్రా పేర్కొన్నారు. మస్కట్ నేమ్ కాంపిటీషన్‌లో హైదరాబాద్‌కు చెందిన మహారాజ్ శరణ్ చెల్లపిళ్ల మూడో స్థానంలో నిలిచారు.

What happens when an acid or base is mixed with water?

2. ACIDS, BASES AND SALTS

1 MARK QUESTIONS

1. **What type of reaction takes place in stomach when an antacid tablet is consumed.**
A. Neutralisation reaction takes place in stomach When an antacid tablet is consumed.

2. **What are olfactory indicators? Give an example.**
A. The substance whose odour changes in acidic or basic medium are called olfactory indicators.
Ex: onions, vanilla essence, Clove oil etc.

3. **What is acid Rain?**
A. When the pH of rain water is less than 5.6, it is called acid rain.

4. **Name two main constituents of baking powder?**
A. Sodium hydrogen carbonate and tartaric acid.

5. **Why is a few drops of sulphuric acid added to water before electrolysis**
A. Adding Sulphuric acid makes water a better conductor of electricity.

6. **Which Gas is released on the reaction of zinc granules with dilute sulphuric acid.**
A. Hydrogen or H_2

7. **What is a neutralization reaction?**
A. The reaction of an acid with a base to give a salt and water is known as a neutralization reaction.

8. **Bases which are Soluble in water are Called___**
A. Alkalis.

9. **The Nature of magnesium hydroxide is____**
A. Mild base.

10. **Which one of the following types of medicines is used for treating indigestion?**
a) antibiotic b) analgesic
c) Antacid d) Antiseptic
A. (c)

11. **The process of mixing an acid or base with waters is called _____**
A. Dilution

12. **What are alkalis?**
A. Bases which are soluble in water are called alkalis.

13. **What is the name of aqueous sodium chloride?**
A. Brine solution

14. **Write the common name of sodium hydrogen carbonate?**
A. Baking Soda ($NaHCO_3$)

15. **Which salt is used in the manufacture of borax?**
A. Washing soda (Na_2CO_3)

16. **Give example for salt possesses water of crystalization?**
A. Gypsum ($CaSO_4.2H_2O$)

17. **What is the chemical formula for plaster of Paris?**
A. $CaSO_4.½H_2O$

18. **Which gas evolves when acids are react with metals?**
A. Hydrogen gas

19. **The reaction in which acid reacts with base forming salt and water is called as:**
A. Neutralisation.

20. **Who introduced pH ?**
A. Sorensen

2 MARKS QUESTIONS

1. **Why does an aqueous solution of an acid conduct electricity**
A. I. Acids produce ions in aqueous solution. These ions carry that current.
II. Thus aqueous solution of an acid conducts electricity.

2. **Why does dry HC*l* gas not change the colour of the dry litmus paper.**
A. I. Acids dissociate to give H^+ ions only in the aqueous medium.
II. Dry HC*l* does not dissociate to give H^+ ions. Hence it does not change the colour of the dry litmus paper.

3. **What is a neutralisation reaction? Give an example.**
A. **Neutralisation reaction:** The reaction of an acid with a base to give a salt and water is known as a neutralization reaction.
Base + Acid → Salt + Water

Ex: $NaOH_{(aq)} + HCl_{(aq)} \rightarrow NaCl_{(aq)} + H_2O$

4. **What happens when an acid or base is mixed with water?**
A. The process of dissolving an acid or a base in water is an exothermic process. Mixing an acid or base with water result in decrease in the concentration of ions H_3O^+/OH^- per unit volume. Such a process is called dilution and the acid or the base is said to be diluted.

5. **Why should curd and sour Substances not be kept in brass and copper vessel.**
A. I. Curd and sour substances are acidic in nature.
II. If we kept these substances in brass and copper Vessels they react with these metals and form harmful substances.
III. These toxic substances can cause food poisoning or other damage to health
IV. Hence curd and sour substances should not be kept in brass and copper Vessels.

6. **Why does tooth decay start when the pH of mouth is lower than 5.5?**
A. Tooth decay starts when the pH of acid formed in the mouth falls below 5.5. This is because then the acid becomes strong enough to attack the enamel of our teeth and corrode it. This sets in tooth decay. Though tooth enamel is made of calcium phosphate, but it starts getting corroded when the pH in the mouth is lower than 5.5.

7. **What are Olfactory indicators?**
A. Olfactory indicators are substances which have different odour in acid and base solutions.
Ex: Vanilla essence has characteristic pleasant smell in acid solution and no smell in alkali solution.

8. **What are antacids?**
A. Antacids are mild alkalides. These are used for getting relief from acidity and indigestion and sometimes even headache. When taken orally, it reacts with hydrochloric acid present in the stomach and reduces its strength by consuming some of it.
Ex : Milk of Magnesia

9. **What is plaster of paris? Give its chemical formula?**
A. The substance which doctors use as plaster for supporting fractured bones in the right position. Its chemical formula is: $CaSO_4.½H_2O$

10. **What is the use of plaster of paris?**
A. Plaster of paris is used in hospitals for fractures, making toys, materials for decoration and for making surfaces smooth.

4 MARKS QUESTIONS

1. **Give two important uses of bleaching powder and plaster of Paris.**
i) For bleaching cotton and Linen in the textile industry, for bleaching wood pulp in paper factories and for bleaching washed cloths in laundry.
ii) As an oxidising agent in many chemical industries
iii) To make drinking water free from germs.
Uses of plaster of paris:
Plaster of paris is used for making toys materials for decoration and for making surfaces smooth.

2. **Give two important uses of Washing Soda and Baking Soda.**
A: **Uses of Washing Soda:**
i) As Cleansing agent.
ii) Removing permanent hardness of water.
iii) Used in glass, Soap and Paper Industries.
Uses of baking Soda:
i) For making baking powder.
ii) As ingredient of antacid.

3. **Draw a neat diagram showing acid solution in water conducts electricity.**



4. **Write word equations and then balanced equations for the reaction taking place when**
a) dilute sulphuric acid reacts with zinc granules
b) dilute hydrochloric acid reacts with magne sium ribbon
c) dilute sulphuric acid reacts with aluminium powder
d) dilute hydrochloric acid reacts with iron filing
A: a) Zinc + dilute sulphuric acid ⟶ Zinc sulphate + Hydrogen
$Zn(s) + H_2SO_4(aq) \longrightarrow ZnSO_4(aq) + H_2(g)$
b) Magnesium ribbon + dil. Hydrochloric acid ⟶ Magnesium chloride + Hydrogen
$Mg(s) + 2HCl(aq) \longrightarrow$
$MgCl_2(aq) + H_2(g)c$
c) Aluminium powder + dil.sulphuric acid ⟶ Aluminium sulphate + Hydrogen

$$2Al(s)+3H_2SO_4(aq)\longrightarrow Al_2(SO_4)_3(aq)+3H_2(g)$$

d) Iron fillings + Dilute hydrochloric and ⟶ Ferric chloride + Hydrogen

$$2Fe(s)+6HCl(aq)\longrightarrow 2FeCl_3(aq)+3H_2(g)$$

5. **Why does distilled water not conduct electricity, whereas rainwater does?**

A. Distilled water does not conduct electricity because it does not contain any ionic compound (like acids, bases or salts) dissolved in it.

Rainwater, while falling to the earth through the atmosphere, dissolves an acidic gas carbon dioxide from the air and forms carbonic acid (H_2CO_3). Carbonic acid provides hydrogen ions, $H^+(aq)$ and carbonate ions, $H^+(aq)$ and carbonate ions, $CO(aq)_3^2$ to rainwater. Hence, due to the presence of carbonic acid which provides ions to rainwater, the rainwater conducts electricity.

6. **Why do acids not show acidic behaviour in the absence of water?**

A. The acidic behaviour of acids is due to the presence of hydrogen ions $[H^+(aq)ions]$, in them. The acid produces hydrogen ions only in the presence of water. So in the absence of water, an acid will not form hydrogen ions and hence will not show its acidic behaviour.

8 MARKS QUESTIONS

1. **Write the uses of following salts.**
(a) Bleaching Powder (b) Baking Soda
(c) Washing Soda

A. **(a) Uses of Bleaching Powder:**

i) For bleaching cotton and linen in the textile Industry. For bleaching wood pulp in paper factories and for bleaching washed clothes in laundry.

ii) as an oxidising agent in many chemical industries.

iii) To make drinking water free from germs, uses of plaster of paris.

(b) Uses of Baking Soda:

i) for making baking powder, which is a mixture of baking soda (sodium hydrogen carbonates) and a mild edible acid such as tartaric acid. Such as tartaric acid when baking powder is heated or mixed in water Carbondioxide produced during the reaction can cause bread or cake to rise making them softy and spongy.

ii) Sodium hydrogen carbonate is also non ingredient in antacids being alkaline it neutralises excess acid and in the stomach and provide itself.

iii) It is also used in soda and fire extinguishes.

(c) Uses of Washing Soda:

i) Sodium carbonate (washing soda) is used in glass soap and paper industry.

ii) It is used in the manufacture of sodium compound such as borax.

iii) Sodium carbonate can be used as a cleaning agent for domestic purposes.

iv) It is used for removing permanent hardness of water.

2. **Write the importance of pH in daily life?**

A: **The importance of pH in daily life**

1) Survival of Aquatic life:

a) pH plays a critical role in the survival of aquatic life.

b) When acid rains with pH below 5.6 flow into rivers it lowers the pH at the river water.

c) This change in pH can make it difficult for aquatic organisms to survive.

2) pH of the soil in your back yard:

Plants require a specific pH range for their healthy-growth. To find out the pH required for healthy growth of a plant.

3) pH in our digestive system:

It is very interesting to note that our stomach produces hydrochloric acid. It helps in the digestion of food without harming the stomach. During indigestion the stomach produces too much acid and this causes pain and irritation to get rid of this pain people use bases called antacids. These antacids neutralise the excess acid. Milk of magnesia is often used for this purpose.

4) pH changes as the cause of tooth decay.

Tooth decay starts when the pH of the mouth is lower than 5.5. Tooth enamel made up of Calcium hydroxyapatite is the hardest substance in the body. It does not dissolve in water but corroded when the pH in the mouth is below 5.5. Bacteria present in the mouth produce acids by degradation of sugar and food particles remaining in the mouth after eating, using tooth pastes which are generally basic for cleaning the teeth can neutralise the excess acid and prevent to tooth decay.

3. **Conduct an activity to show that crystalline salts contain water of crystallisation.**

Aim: To show that crystalline salts contain the water of crystallisation. To remove the water of Crystallisation.

Materials required: Boiling tube, Copper Sulphate crystals, Burner, A pair of tonges and water.



Procedure:

i) Take a few crystals of copper.

ii) Take a few crystals of copper sulphate in a dry boiling tube.

iii) Observe the colour heat the boiling tube with burner.

iv) Observe its Colour of crystals after heating.

v) Add 2-3 drops of water on the sample of the Copper Sulphate obtained after heating.

Observations:

i) Hydrated copper sulphate is blue in colour.

ii) After healing we observe some water droplets on the inner walls of the boilers boiling tube and copper sulphate crystals turn white.

iii) after adding two three drops of water blue colour reapears.

Conclusion: From this we concluded that some crystals like copper sulphate ($CuSO_4 5H_2O$) contain the water molecules as water of crystallisation.

4. **Write an activity to show the reaction of Acids with metals. (OR)**
Write an activity which proves certain Acids produce hydrogen gas when they react with metals.

A. **Aim :** To prove that Acids reacts with some active metals and liberates hydrogen gas.

Material required: Zinc granules, Dilute sulphuric acid, Test tube, Stand, Delivery tube, One holed rubber cork, Candle and Soap solution.



Procedure :

1) Place a few pieces of granulated zinc metal in a test tube.

2) Add 5 ml of sulphuric acid and warm the contents of the test tube.

3) We will observe the formation of gas bubbles on the surface of zinc granules

4) Pass the gas being formed through the soap solution taken in a trough by means of a delivery tube.

5) Gas filled bubbles are formed in the soap solution which rise into the air.

6) Bring a burning candle near a gas filled soap bubble.

7) The gas present in soap bubble burn with a pop sound, and puts of burning candle.

8) We know that only hydrogen gas burns making a pop sound.

9) The reaction that takes place can be written as follows.

$$Zn(s)+H_2So_4\longrightarrow ZnSo_4+H_2(g)$$

Conclusion : From the above activity, we can conclude that, base react with some active metals and liberate hydrogen gas.

AV Sudhakar
School Assistant (PS),
ZPPHS Chennarayunipalem,
Bogole (M), SPSR Nellore

Daily Quiz 9

సమాధానాలు రాయడానికి ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

1. **What is the pH range of blood?**
   a) 7.05 to 7.15 b) 7.15 to 7.25
   c) 7.25 to 7.35 d) 7.35 to 7.45

2. **A solution turns red litmus blue, its pH is likely to be**
   a) 1 b) 4
   c) 5 d) 10

3. **A solution reacts with crushed -egg shells to give a gas that turns lime water milky. The solution contains.**
   a) NaC*l* b) HC*l*
   c) LiC*l* d) KC*l*

4. **10 m*l* of a solution of NaOH is found to be completely neutralized by 8ml of given solution of HCl. If we take 20 ml of the same solution of NaOH, the amount of HCl solution (the same solution as before) required to neutralize it will be**
   a) 4 m*l* b) 8 m*l*
   c) 12 m*l* d) 16 m*l*

5. **Which one of the following types of medicines is used for treating indigestion**
   a) Antibiotic b) Analgesic
   c) Antacid d) Antiseptic

క్లుప్తంగా...

కేంద్ర సర్వీసులోకి పీఎస్ గిరిషా

సాక్షి, అమరావతి: ఏపీ వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ(ఏపీఎంఎస్ఐడీసీ) ఎండీ పి.ఎస్.గిరిషా కేంద్ర సర్వీసులోకి వెళ్లారు. డెప్యుటేషన్‌పై కేంద్ర జౌళి శాఖకు చెందిన సెంట్రల్ సిల్క్ బోర్డ్ డైరెక్టర్(ఫైనాన్స్)గా నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆయనను రిలీవ్ చేస్తూ సీఎస్ కె.విజయానంద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీఎంఎస్ఐడీసీ ఎండీ పోస్టుకు ఇన్‌చార్జి నియామకం కోసం చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ కార్యదర్శిని ఆదేశించారు.

సీమకు అన్యాయం చేయవద్దు బాబూ

సాక్షి, అమరావతి: రాయలసీమకు అన్యాయం చేయవద్దని సీఎం చంద్రబాబును ఏపీ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగులకుంట నరేష్ కుమార్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. రాయలసీమ ప్రాంతానికి వరప్రదాయిని అయిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును(ఆర్ఎల్ఐఎస్) చంద్రబాబు ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. సీమ ప్రజల దాహార్తిని తీర్చే ప్రాజెక్టును రాజకీయ స్వార్థం కోసం తాకట్టు పెట్టారని స్పష్టంగా తెలుస్తోందన్నారు. తాను కోరడం వల్లే చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఆపేశారని తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా ఆ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమన్నారు.

పోలవరం నిర్వాసితుల పట్ల బాబు ప్రభుత్వం నిర్లక్ష్యం

ఎటపాక: పోలవరం నిర్వాసితుల పట్ల చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ మండిపడ్డారు. పోలవరం జిల్లా ఎటపాక మండలం గన్నవరంలో గురువారం జరిగిన సీపీఐ శతవార్షిక వేడుక సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీఎం చంద్రబాబు పోలవరం నిర్వాసితులకు న్యాయం చేసే ఆలోచన చేయట్లేదని విమర్శించారు. ముంపు నిర్వాసితులకు పరిహారం ఇస్తామని కేంద్రం స్పష్టంగా చెప్పినా టీడీపీ ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. చంద్రబాబు తీరుతో వేలాది నిర్వాసిత కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాయలసీమ జీవనాడికి మరణశాసనం లిఖించొద్దు

పరిశీలిస్తున్న సీపీఐ, రైతు సంఘాల నాయకులు

సాక్షి, అమరావతి/కడప (సెవెన్ రోడ్స్): నంద్యాల జిల్లా పాములపాడు మండలంలోని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సమీపాన ఆగిపోయిన రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్యతో కలిసి ఆ పార్టీ జిల్లా నాయకులు, రైతు సంఘాల నేతల బృందం గురువారం పరిశీలించింది. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా దిండి, పాలమూరు–రంగారెడ్డి పథకాలను చేపట్టి శ్రీశైలం నీటిని తరలిస్తోందన్నారు. శ్రీశైలంలో 854 అడుగుల నీటిమట్టం ఉన్నప్పుడు 7 వేల క్యూసెక్కులు మాత్రమే పోతిరెడ్డిపాడు నుంచి తీసుకునే వీలుంటుందని చెప్పారు. శ్రీశైలంలో 880 అడుగుల నీటి మట్టం ఉంటే తప్ప సీమ ప్రాజెక్టులకు సాగు నీరు అందే వీలుండదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ ప్రాంత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని శ్రీశైలం ఫోర్ షోర్‌లో 800 అడుగుల నుంచే రోజుకు మూడు టీఎంసీల నీటిని తీసుకునేందుకు వీలుగా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును చేపట్టారన్నారు. రూ.3,825 కోట్లతో ఈ పనులు ప్రతిపాదించగా.. ఇన్‌లెట్ కెనాల్, పంపుహౌస్, ఇతర నిర్మాణాలు అధిక శాతం పూర్తయ్యాయన్నారు. ఇందుకోసం రూ.950 కోట్లు ఖర్చు చేశారని, ఈలోపు రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి రావడంతో రాయలసీమకు జీవనాడి అయిన ఈ పథకాన్ని పూర్తిగా నిలిపివేశారన్నారు.

సీమ ద్రోహిగా మిగిలిపోతారా.. రాజీనామా చేస్తారా

తన విజ్ఞప్తి మేరకే ఏపీ సీఎం చంద్రబాబు రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలుపుదల చేసినట్టు అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటనపై చంద్రబాబు స్పందించకపోతే సీమ ద్రోహిగా మిగిలిపోతారని ఈశ్వరయ్య అన్నారు. ఈ విషయంలో రాయలసీమ ప్రజలకు క్షమాపణ చెప్పి చంద్రబాబు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సీమ ఎత్తిపోతలపై విషం చిమ్మిన నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఆ పదవిలో కొనసాగే నైతిక అర్హత లేదన్నారు. కార్యక్రమంలో కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ దేవగుడి చంద్రమౌళేశ్వర్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సీపీఐ నాయకులు శ్రీరాములు, గంగా సురేష్, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి, టి.రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులపై వేధింపులు ఆపండి

- సిబ్బంది పనితీరుపై సమాచార సేకరణ సమంజసం కాదు
- గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్

సాక్షి, అమరావతి : ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులను వేధించడం ఆపాలని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు ఎండీ జానీ పాషా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల అంకమ్మరావు గురువారం ఒక ప్రకటనలో కోరారు. 'ఉద్యోగులు లంచాలు అడుగుతున్నారా? ఉద్యోగులు అందుబాటులో ఉంటున్నారా?'.. అనే అంశాలపై సమాచారం సేకరించి, ఆ రిపోర్టుల ఆధారంగా ఉద్యోగులను వేధించడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. ఇలాంటి పర్యవేక్షణ కేవలం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులపైనే ఎందుకు జరుగుతోందని, తాము ఏమైనా సవతి తల్లి బిడ్డలమా అంటూ వారు ప్రశ్నించారు. కాల్స్ ద్వారా సేకరిస్తున్న సమాచారంలో శాస్త్రీయత ఎంతవరకు ఉందో అధికారులు స్పష్టంగా చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఇక తమకు న్యాయబద్ధంగా రావలసిన నోషనల్ ఇంక్రిమెంట్లు, ఒకే కేడర్‌లో ఆరేళ్లపాటు పనిచేసిన ఉద్యోగులకు ఆటోమేటిక్ అడ్వాన్స్ స్కీం ద్వారా లభించాల్సిన స్పెషల్ ఇంక్రిమెంట్ తక్షణం విడుదల చేయాలని.. పట్టభద్రులైన ఉద్యోగులకు జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్‌తో హోదా మార్పుచేయాలని.. పదోన్నతులు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇక సర్వేల నిమిత్తం ఫీల్డ్ విధులకు పంపిస్తూ, ఉద్యోగులను అనుమానించడం తగదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఐవీఆర్ఎస్ కాల్స్‌ను నిలిపివేసేలా అధికారులను ఆదేశించి, ఉద్యోగులపై నమ్మకం ఉంచి, మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని వారు కోరారు.

విద్యారంగాన్ని నీరుగారుస్తున్న చంద్రబాబు ప్రభుత్వం

గుంటూరు ఎడ్యుకేషన్: ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన చంద్రబాబు ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రపంచ బ్యాంకు చేతుల్లో పెట్టిందని.. మరోవైపు విద్యార్థులకు పాఠాలు చెప్పనీయకుండా అర్థం లేని యాప్‌లతో మెడపై కత్తి పెడుతోందని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు విమర్శించారు. గురువారం గుంటూరు బ్రాడీపేటలోని యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కూటమి పాలనలో ఆరు లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్లకు దూరమయ్యారని చెప్పారు. ప్రభుత్వ స్కూళ్లపై తల్లిదండ్రులకు కూడా నమ్మకం లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లు విద్యార్థుల కోసం కాకుండా ప్రపంచబ్యాంకు ఆదేశాల మేరకు పని చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని నీరుగార్చే విధంగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై ఈనెల 10, 11వ తేదీల్లో గుంటూరులోని ఏసీ కళాశాలలో నిర్వహిస్తున్న యూటీఎఫ్ 51వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో చర్చిస్తామని చెప్పారు. 12వ పీఆర్సీ ఊసే లేకుండా, డీఏ బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల కక్ష పూరిత వైఖరితో వ్యవహరిస్తోందన్నారు. ఐఆర్‌తో పాటు రూ.30 వేల కోట్ల బకాయిల చెల్లింపుపై ప్రభుత్వం మాట్లాడకపోవడం దారుణమని చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించేందుకు విద్యాశాఖ మంత్రి లోకేశ్‌కు తీరిక లేదన్నారు. సమావేశంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్‌రావు, కళాధర్, ప్రచురణల విభాగ చైర్మన్ హనుమంతరావు, ఆదిలక్ష్మి, ఎండీ షకీలాబేగం తదితరులు పాల్గొన్నారు.

ఈ ప్రభుత్వానికి ప్రజలే పాడె కడతారు

వ్యవసాయ కార్మిక, రైతు, కౌలు రైతు సంఘాలు

సాక్షి, అమరావతి: రైతు నాయకులపై పీడీ యాక్ట్ ప్రయోగించే ఈ ప్రభుత్వానికి ప్రజలే పాడె కడతారని వ్యవసాయ కార్మిక, రైతు, కౌలు రైతుల సంఘాల నేతలు ధ్వజమెత్తారు. గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలో గురువారం వ్యవసాయ కార్మిక, కౌలు రైతుల సంఘాల సంయుక్త సమావేశం జరిగింది. ఆ సంఘాల నేతలు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.అప్పలరాజుపై పెట్టిన పీడీ యాక్ట్ ఎత్తివేయాలని, లేకపోతే చంద్రబాబు ప్రభుత్వాన్ని రైతు, రైతు కూలీలే సాగనంపుతారని హెచ్చరించారు. పీడీ యాక్ట్ పెట్టడం ద్వారా ప్రజా ఉద్యమాలు అణిచివేయాలని చూస్తున్నారని, ఎంతో కాలం వీరి ఆటలు సాగవన్నారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి. వి.వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘ నేత దడాల సుబ్బారావు, కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సిండికేట్ దోపిడీకి పచ్చజెండా

2014-19 మధ్య ఖజానాకు గండికొట్టినట్లుగానే మళ్లీ అదే స్కెచ్

- అప్పట్లో బార్లపై ప్రివిలేజ్ ఫీజు రద్దు.. ఇప్పుడు ఏఆర్ఈటీ తొలగింపు
- తద్వారా సిండికేట్‌కు ఏటా రూ.500 కోట్ల అదనపు లాభం
- మద్యం ధరలకూ రెక్కలు
- దీంతో మద్యం ప్రియులపై ఏటా రూ.3 వేల కోట్ల బాదుడు
- టీడీపీ కూటమి బ్యాచ్ దోపిడీకి కొమ్ముకాయడమే లక్ష్యంగా సర్కారు అడుగులు
- కేబినెట్ సమావేశం వేదికగా చంద్రబాబు ప్రభుత్వ తాజా మద్యం కుంభకోణం

సాక్షి, అమరావతి :రాష్ట్రంలోని బార్లు, మద్యం షాపులను ఇప్పటికే తమ తాబేదర్లకు ఇష్టారాజ్యంగా కేటాయించుకున్న చంద్రబాబు ప్రభుత్వం దానికి కొనసాగింపుగా మరో అంకానికి తెరలేపింది. వారికి మరింత లబ్ధిచేకూర్చేలా అడ్డగోలు నిర్ణయాలకు శ్రీకారం చుట్టింది. 2014–19 మధ్య మద్యం దుకాణాలు, బార్లపై ప్రివిలేజ్ ఫీజును యథేచ్ఛగా రద్దుచేసి ఖజానాకు గండికొట్టినట్లుగానే ఇప్పుడు బార్లపై 'అదనపు రిటైల్ ఎక్సైజ్ పన్ను (ఏఆర్ఈటీ)ని చంద్రబాబు సర్కారు తాజాగా తొలగిస్తూ వారికి బంపర్ ఆఫర్ ఇస్తూ నాటి మద్యం కుంభకోణానికి అవలంబించిన విధానాన్నే తిరిగి లిఖిస్తోంది. అలాగే, టీడీపీ మద్యం సిండికేట్ దోపిడీకి కొమ్ముకాయడమే లక్ష్యంగా మద్యం ప్రియులకు షాక్ ఇస్తూ వాటి ధరలను బాటిల్‌పై రూ.10 చొప్పున పెంచింది. ఇలా.. మద్యం సిండికేట్‌కి ఏటా రూ.500 కోట్ల వరకు అడ్డగోలుగా ప్రయోజనం కలిగిస్తూ.. మరోవైపు ధరల దరువుతో మద్యం ప్రియులపై ఏటా రూ.3 వేల కోట్ల మోత మోగిస్తోంది. మంత్రి మండలి సమావేశం వేదికగా చంద్రబాబు ప్రభుత్వ తాజా మద్యం కుంభకోణం కథాకమామిషు ఇది.

రూ.2 వేల కోట్ల సిండికేట్ దోపిడీకి పచ్చజెండా..

ప్రభుత్వ ఖజానాకు గండికొడుతూ ఎల్లో సిండికేట్ అడ్డగోలు లాభాలు సాధించేందుకు చంద్రబాబు సర్కారు మార్గం సుగమం చేసింది. బార్లకు సరఫరా చేసే మద్యంపై ప్రస్తుతమున్న 15 శాతం ఏఆర్ఈటీని రద్దుచేసింది. దీంతో.. ప్రభుత్వ ఖజానా ఆదాయానికి ఏటా రూ.340 కోట్లు గండిపడుతుందని ప్రభుత్వమే అధికారికంగా వెల్లడించింది. కానీ, వాస్తవానికి రూ.500 కోట్ల వరకు గండిపడుతుందని ఎక్సైజ్ శాఖ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ఆ ప్రకారం రానున్న నాలుగేళ్లలో రూ.2 వేల కోట్లు మేర ప్రభుత్వం నష్టపోనుంది. అంటే.. టీడీపీ సిండికేట్ గల్లా పెట్టే మరో రూ.2 వేల కోట్లతో కళకళలాడనుంది.

అప్పట్లో ప్రివిలేజ్ ఫీజు రద్దు దందా..

2014–19లో కూడా అప్పటి టీడీపీ ప్రభుత్వం ఇదే రీతిలో మద్యం దుకాణాలు, బార్లపై ప్రివిలేజ్ ఫీజును నిబంధనలకు విరుద్ధంగా రద్దుచేసి టీడీపీ మద్యం సిండికేట్ దోపిడీకి కొమ్ముకాసింది. ఆర్థిక శాఖ అనుమతిగానీ కేబినెట్ ఆమోదంగానీ లేకుండానే 2015లో మద్యం దుకాణాలు, బార్లపై ప్రివిలేజ్ ఫీజును రద్దుచేస్తూ 216, 217 పేరుతో రెండు చీకటి జీఓలు జారీచేసింది. తద్వారా 2015 నుంచి 2019 వరకు ఏడాదికి రూ.1,300 కోట్ల చొప్పున నాలుగేళ్లలో రూ.5,200 కోట్లు ప్రభుత్వ ఖజానాకు గండికొట్టింది. తద్వారా టీడీపీ ప్రభుత్వ పెద్దలు భారీగా కమీషన్లు కొల్లగొట్టారు. ఆ తర్వాత ఈ కుంభకోణాన్ని సీఐడీ ఆధారాలతో సహా నిగ్గు తేల్చింది. ప్రధాన నిందితులుగా అప్పటి సీఎం చంద్రబాబు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రతోపాటు పలువురిపై ఐపీసీ, సెక్షన్లు–166, 167, 409, 120 (బి) రెడ్‌విత్ 34, అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్లు–13(1), (డి), రెడ్‌విత్ 13 (2) కింద సీఐడీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఆ కేసులో చంద్రబాబు బెయిల్‌పై దాదాపు మూడేళ్లు బయట ఉన్నారు. ఆ కేసును ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం ఇటీవల అడ్డగోలుగా క్లోజ్ చేయడం గమనార్హం. ఇక 2024లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం కుట్రపూరితంగా ఆ కేసును అటకెక్కించింది. చంద్రబాబు అవినీతిపై ఫిర్యాదు చేసిన అప్పటి బెవరేజస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డిని వేధించి బెంబేలెత్తించింది. ఆయనపై కేసులు నమోదుచేసి లొంగదీసుకుంది.మరోవైపు.. ఈ కేసులో ఆధారాల్లేవని సీఐడీ న్యాయస్థానానికి నివేదించింది. ప్రభుత్వ వేధింపులతో వాసుదేవరెడ్డి అందుకు వంతపాడారు. దాంతో ఆ కేసును మూసివేశారు. ప్రసుతం అదే రీతిలో ఏఆర్ఈటీని రద్దుచేసి మరోసారి మద్యం సిండికేట్ దోపిడీకి చంద్రబాబు ప్రభుత్వం రెడ్‌కార్పెట్ వేసింది.

మద్యం ప్రియులకు ధరల షాక్..

ఇదిలా ఉంటే.. రాష్ట్రంలో మద్యం ధరలు పెంచి ప్రభుత్వం మద్యం ప్రియులకు షాక్ ఇచ్చింది. రూ.99 మద్యం తప్ప మిగిలిన అన్ని రకాల మద్యంపై ధరల మోత మోగించింది. సీసాపై రూ.10 చొప్పున పెంచింది. తద్వారా మద్యం ప్రియులపై ఏడాదికి రూ.1,391 కోట్ల అదనపు భారం పడుతుందని ప్రభుత్వమే అధికారికంగా వెల్లడించింది. కానీ, ఈ బాదుడు రూ.3 వేల కోట్ల వరకు ఉంటుందని ఎక్సైజ్ శాఖ వర్గాలు వెల్లడిస్తున్నాయి. రాష్ట్రంలో నెలకు సగటున రూ.3 వేల కోట్ల విలువైన మద్యం విక్రయిస్తున్నారు. వాటిలో బీరు విక్రయాలు రూ.వెయ్యి కోట్లు కాగా.. మద్యం విక్రయాలు రూ.2 వేల కోట్లు. మద్యం విక్రయాల్లో రూ.99 మద్యం సీసాల వాటా 30 శాతం ఉంది. మిగిలిన 70 శాతం విక్రయాలు అంటే రూ.1,200 కోట్ల మేర మద్యం విక్రయాలపై ధరల పెరుగుదల ప్రభావం పడనుంది. ఆ ప్రకారం నెలకు రూ.250 కోట్ల వరకు మద్యం ప్రియులకు షాక్ తగలనుంది. అంటే.. ఏడాదికి రూ.3 వేల కోట్ల భారం పడనుందన్నది సుస్పష్టం.

మందుబాబులకు సర్కారు షాక్

మద్యం బాటిల్‌పై రూ.10 చొప్పున పెంపు | తద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.1,391 కోట్లు

- కానీ, బార్లపై రూ.340 కోట్ల అదనపు రిటైల్ ఎక్సైజ్ పన్ను రద్దు
- షాప్‌ల మార్జిన్ కమీషన్ 14 నుంచి 15 శాతానికి పెంపు
- తద్వారా వ్యాపారులకు రూ.532 కోట్లు ప్రయోజనం
- ఈ మేరకు ఖజానాకు గండి.. రూ.10 పెంపుతో వచ్చే రాబడి రూ.519 కోట్లకే పరిమితం
- జల్‌జీవన్ మిషన్ కార్పొరేషన్ రూ.5 వేల కోట్ల అప్పునకు గ్యారెంటీ
- కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించిన మంత్రి పార్థసారథి

సాక్షి, అమరావతి: మందుబాబులకు రాష్ట్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఇదే సమయంలో బార్లు, మద్యం దుకాణదారులకు భారీగా లబ్ధి చేకూరుస్తూ, రాష్ట్ర ఖజానాకు పెద్ద గండికొట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం... మద్యం సీసాపై (బీరు, వైన్ మినహా) రూ.10 చొప్పున పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దుకాణదారుల మార్జిన్ కమీషన్‌ను 14 శాతం నుంచి 15 శాతం చేసింది. బార్లపై ప్రస్తుతం ఉన్న అదనపు రిటైల్ ఎక్సైజ్ పన్నును తొలగించింది. ఈ మేరకు మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సమాచార శాఖ మంత్రి కె.పార్థసారథి మీడియాకు వెల్లడించారు. మద్యం సీసాపై రూ.10 చొప్పున పెంచడం ద్వారా ప్రభుత్వానికి రూ.1,391 కోట్ల ఆదాయం వస్తుందని తెలిపారు. బార్ల వ్యాపారానికి ఇబ్బందిగా ఉన్న నేపథ్యంలో వారికి ప్రోత్సాహంగా అదనపు రిటైల్ ఎక్సైజ్ పన్ను రద్దు చేశామని చెప్పారు. దీంతో బార్ల యజమానులకు రూ.340 కోట్ల ప్రయోజనం చేకూరుతుందన్నారు. మద్యం బాటిల్‌పై ఎంఆర్‌పీ రూ.10 చొప్పున, దుకాణదారులకు విక్రయాల మార్జిన్ మనీ కమీషన్ ఒక శాతం పెంచడం వల్ల రూ.195 కోట్లు లబ్ధి కలుగుతుందని పేర్కొన్నారు. ఇక 14 శాతం నుంచి మార్జిన్ కమీషన్‌ను 15 శాతం చేయడం ద్వారా రూ.337 కోట్లు ప్రయోజనం చేకూరుతుందని మంత్రి చెప్పారు. అంటే, సీసాపై రూ.10 పెంపుతో వచ్చే రూ.1,391 కోట్ల ఆదాయంలో ఈ మూడు మినహాయించగా రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే రాబడి రూ.519 కోట్లకు పరిమితం కానుంది.

మంత్రివర్గ సమావేశంలో మాట్లాడుతున్న సీఎం

మరికొన్ని నిర్ణయాలు...

- రూ.10 లక్షల వరకు నామినేషన్‌పై సాగునీటి పనులు
- సాగునీటి రంగంలో నామినేషన్‌పై ఇచ్చే పనుల పరిమితి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు
- ఏపీ విద్యుత్ నియంత్రణ కమిషన్ ఆమోదించిన ట్రూ అప్ చార్జీలు డిస్కమ్‌లకు 6 వాయిదాల్లో తిరిగి చెల్లింపు.
- మునిసిపల్ కార్పొరేషన్ పరిధి చుట్టూ 5 కి.మీ.లలో నిర్దేశిత పర్యాటక కేంద్రాలలో స్థానంతో సంబంధం లేకుండా 3 స్టార్, అంతకంటే ఎక్కువ హోటళ్లలో, ప్రస్తుత పరిమితులకు అదనంగా మైక్రో బ్రూవరీలకు అనుమతి.
- నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ నుంచి రూ.5 వేల కోట్ల జల్ జీవన్ మిషన్ కార్పొరేషన్ అప్పునకు ప్రభుత్వ గ్యారెంటీ. గతంలో జల్ జీవన్ మిషన్‌కు అప్పు పరిధి రూ.10 వేల కోట్లు కాగా, దానిని రూ.12 వేల కోట్లకు పెంచుతూ ఆమోదం.
- ఏపీ లాజిస్టిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ రూ.250 కోట్ల మూలధన వ్యయంతో సమగ్ర లాజిస్టిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ హోల్డింగ్ కంపెనీగా ఏర్పాటు.
- నామినేషన్ ఆధారంగా నాన్ క్యాప్టివ్ వాణిజ్య కార్యకలాపాల కోసం మంజూరు చేసిన లీజుల విషయంలో, సంస్థ అంచనా వనరుల విలువలో ఐదు శాతం ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వం నిర్ణయించిన వాయిదాలలో కచ్చితంగా చెల్లించాలి. అదనంగా, లీజు మంజూరు చేసే ముందు సంస్థ మూడేళ్ల సీనరేజీ రుసుమును తొలుతే చెల్లించాలి. దీనికోసం మైనర్ మినరల్ కన్సెషన్ రూల్స్–1966ను సవరించడానికి ఆమోదం.
- ఏపీ షెడ్యూల్డ్ కులాల కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ భవిష్యత్ డిమాండ్‌ను తీర్చడానికి, లబ్ధిదారులకు ఆర్థిక సహాయ పథకాలు అమలు చేయడానికి ఏపీ స్టేట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి రూ.1,500 కోట్ల రుణ మంజూరు.
- ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు విజయవాడ ఎస్‌బీఐ నుంచి రూ.2 వేల కోట్ల టర్మ్ రుణానికి ఆమోదం.

మంత్రులు సరిగా పనిచేయడం లేదు

- ఎన్నిసార్లు తీసుకున్నా జనం వినతులు తగ్గడం లేదు
- మంత్రుల తీరువల్లే ఈ దుస్థితి
- సీఎం చంద్రబాబు

సాక్షి, అమరావతి: ఎన్నిసార్లు తీసుకున్నా ప్రజల నుంచి వచ్చే విజ్ఞాపనలు తగ్గడం లేదని సీఎం చంద్రబాబు మంత్రులతో అన్నట్టు తెలిసింది. గురువారం మంత్రివర్గ సమావేశం ముగిసిన తర్వాత మంత్రులతో ఆయన వివిధ అంశాలపై ప్రత్యేకంగా మాట్లాడారు. పార్టీ కార్యాలయానికి తరచూ తానే వెళ్లాల్సి వస్తోందని, మంత్రులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని అన్నట్టు సమాచారం. తరచూ తాను పార్టీ కార్యాలయానికి వెళ్లి ప్రజల నుంచి వచ్చే విజ్ఞాపనలు తీసుకుంటున్నా.. ఎప్పటికప్పుడు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదన్నారు. నెలకు రెండు, మూడుసార్లు తాను పార్టీ కార్యాలయానికి వెళ్లినా ఉపయోగం ఉండడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో మంత్రులు చొరవ చూపడం లేదని, అందుకే ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. నియోజకవర్గాలు, జిల్లాల స్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కారమైతే ప్రజలు టీడీపీ కార్యాలయానికి, తన వద్దకు రావాల్సిన అవసరం ఉండదని చెప్పారు. ఆ రెండు దశల్లో ఎవరూ పట్టించుకోకపోవడంతో సమస్యలన్నీ తన వద్దకే వస్తున్నాయని చెప్పారు. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తల పేర్ల జాబితాను ఇవ్వాలని ఎన్నిసార్లు కోరినా.. ఇప్పటికీ జిల్లాల నుంచి పూర్తి వివరాలు అందలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు ఇంత నిర్లక్ష్యంగా ఉండటం సరికాదన్నారు. పార్టీ నిర్మాణం, పార్లమెంటరీ నియోజకవర్గస్థాయి కమిటీల ఏర్పాటులోనూ మంత్రుల నుంచి ఆశించిన సహకారం అందలేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. పార్లమెంటరీ కమిటీలను కూడా తానే పూర్తి చేశానని తెలిపారు.

డ్వాక్రా సంఘ సభ్యులకు నమూనా చెక్ అందజేస్తున్న సీఎం చంద్రబాబు

డ్వాక్రా సంఘాలు చరిత్ర సృష్టించాయి

గుంటూరు రూరల్: డ్వాక్రా, మెప్మా స్వయం సహాయక సంఘాలు చరిత్ర సృష్టించాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరులో సేల్ ఆఫ్ రూరల్ ఆర్టిజన్స్ సొసైటీ (సరస్) మేళాను గురువారం ఆయన ప్రారంభించారు. ఇక్కడ డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి, స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య నుంచి స్వయం సహాయక సంఘాలకు రుణంగా రూ.1,375 కోట్లను, సెర్ప్ నుంచి రూ.2,171 కోట్లను చెక్కుల రూపంలో అందజేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన కోసమే డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశామన్నారు. వీరంతా రూ.26 వేల కోట్ల నిధిని ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తమీం అన్సారియా, ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, నసీర్ అహ్మద్ పాల్గొన్నారు.

ఉద్దేశపూర్వకంగా నాన్ బెయిలబుల్ సెక్షన్లు పెట్టొద్దు

- వైఎస్సార్‌సీపీ కార్యకర్త అరెస్ట్‌పై తిరుపతి పోలీసులకు కోర్టు షాక్
- సంబంధం లేని సెక్షన్లు పెట్టారంటూ రిమాండ్ విధింపునకు తిరస్కృతి
- ఇలాంటివి పునరావృతం కాకూడదని సీఐకి మందలింపు

సాక్షి టాస్క్‌ఫోర్స్: వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను తప్పుడు కేసులతో వేధించడమే లక్ష్యంగా పెట్టుకున్న తిరుపతి పోలీసులకు కోర్టులో గట్టి షాక్ తగిలింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా డిసెంబర్ 21వ తేదీన తిరుపతి నగరంలోని కట్టకిందపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త నల్లందుల బాలు ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 'కోడిని కోసి హడావుడి చేశారు' అంటూ ఓ ట్యాక్సీ డ్రైవర్ జనవరి 6వ తేదీన ఇచ్చిన ఫిర్యాదును తీసుకున్న తిరుపతి ఈస్ట్ పోలీసులు బాలుపై 21/2026 క్రైం నంబర్ కింద 196(1), 351(2) రెడ్ విత్ 3(5) బీఎన్ఎస్ సెక్షన్ల కింద నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేశారు. బాలుని బుధవారం ఉదయం అరెస్టుచేసి గురువారం సాయంత్రం తిరుపతి కోర్టులో హాజరుపరిచారు. బాలుపై ఇచ్చిన ఫిర్యాదుతో పాటు పోలీసులు పెట్టిన బీఎన్ఎస్ సెక్షన్లు, రిమాండ్ రిపోర్టును పూర్తిగా చదివిన న్యాయాధికారి.. సంబంధం లేని సెక్షన్లతో ఉద్దేశపూర్వకంగా కేసు నమోదుచేసినట్టుగా గుర్తించి రిమాండ్ విధింపునకు తిరస్కరించారు. ఇలాంటి కేసుల్లో ఉద్దేశ్యపూర్వకంగా నాన్ బెయిలబుల్ సెక్షన్లు పెట్టవద్దని పోలీసులను సున్నితంగా హెచ్చరించారు. డిసెంబర్ 21వ తేదీన ఘటన జరిగిందంటూ జనవరి 6వ తేదీన ఇచ్చిన ఫిర్యాదును తీసుకోవడం ఏమిటని సీఐని ప్రశ్నించారు. ఇలాంటివి పునరావృతం కాకూడదని మందలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై బాలు విడుదలకు ఆదేశాలు ఇచ్చారు.

బాలుకు పార్టీ నేతలతో కలసి ధైర్యం చెబుతున్న హర్షిత్‌రెడ్డి

ధైర్యం చెప్పిన చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

కాగా అక్రమ కేసులో ఇరుక్కొని కోర్టు వరకు వెళ్లిన బాలును రాష్ట్ర వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి కలసి ధైర్యం చెప్పారు. ఆలస్యమైనా న్యాయం గెలుస్తుందన్న విశ్వాసాన్ని బాలు ఉదంతం బలపరుస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ధవళేశ్వరం బ్యారేజీలో పూడికతీతకు మళ్లీ టెండర్లు

సాక్షి, అమరావతి: ధవళేశ్వరం(సర్ ఆర్థర్ కాటన్) బ్యారేజీ జలవిస్తరణ ప్రాంతంలో పూడిక తీతకు మళ్లీ టెండర్లు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో పూడిక తీత పనులను రెండు ప్యాకేజీల కింద అప్పగిస్తూ కాంట్రాక్టర్లతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని అధికారులను ఆదేశించింది. ఈ మేరకు జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ధవళేశ్వరం బ్యారేజీ జలవిస్తరణ ప్రాంతంలో ఎడమ వైపున(అఖండ గోదావరి ఎడమగట్టు) 3 కి.మీ. నుంచి 12.5 కి.మీ. వరకూ పూడికతీత పనులు రూ.144.43 కోట్లు.. కుడి వైపున(అఖండ గోదావరి కుడిగట్టు) 3 కి.మీ. నుంచి 12.5 కి.మీ. వరకూ పూడిక తీత పనులను రూ.128.32 కోట్లకు వెరసి మొత్తం రూ.272.75 కోట్లకు రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు గతంలో అప్పగిస్తూ ఒప్పందం చేసుకుంది. 18 నెలల్లో పూడిక తీత పనులు చేయాలని పేర్కొంది. కానీ ఒప్పందం గడువు పూర్తయినా ఆ సంస్థ పనులు ప్రారంభించలేదని, ఆ ఒప్పందాన్ని రద్దు చేసి, ఆ పనులకు మళ్లీ టెండర్లు పిలవడానికి అనుమతి ఇవ్వాలంటూ నవంబర్ 23న గోదావరి డెల్టా సీఈ పంపిన ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది.

వసతులు లేని ఈ బతుకులెందుకని..!

'మా గ్రామాలకు కనీస సదుపాయాలు లేవు. విద్యుత్ సౌకర్యం లేక పాముల భయం వెంటాడుతోంది. పిల్లలు చదువుకు దూరమవుతున్నారు. మా గ్రామాలను చూసి ఆదుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి విన్నవించాం. మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను కలవాలని ఉచిత సలహా ఇచ్చారు. ఏళ్లు గడుస్తున్నా మా కష్టాలు తొలగించేవారే కరువయ్యారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ స్పందించాలి. మా గిరిజన గ్రామాలకు సదుపాయాలు కల్పించాలి. లేదంటే మా అందరికీ చావే శరణ్యం' అంటూ విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం గోపాలరాయుడుపేట పంచాయతీ పరిధిలోని కృపావలస, రమణ వలస, దీవెనవలస, సియోను వలస, చిన్నాకినవలస గిరిజన గ్రామాల ప్రజలు వేడుకున్నారు. వీరంతా కర్రలతో పందిరి నిర్మించి.. ఆ పందిరికి ఉరితాళ్లు అమర్చి.. తమ మెడలకు బిగించుకుని సామూహికంగా ఇలా నిరసన తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఆదివాసీ తెగ సంఘ నాయకుడు తుమ్మిక అప్పలరాజు దొర సర్కారుకు విజ్ఞప్తి చేశారు.

– బొబ్బిలి (విజయనగరం జిల్లా)

ఈసారి 500%

రష్యా నుంచి చమురు కొంటే సుంకాల మోత

భారత్, చైనాలను కట్టడి చేయడమే లక్ష్యంగా అమెరికా చర్యలు

వాషింగ్టన్: ఉక్రెయిన్–రష్యా యుద్ధాన్ని త్వరగా ముగించాలన్న పట్టుదలతో ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో టారిఫ్ బాంబును సిద్ధం చేశారు. అమెరికా హెచ్చరికలను సైతం లెక్కచేయకుండా రష్యా నుంచి చౌక ధరకు చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై ఏకంగా 500 శాతం టారిఫ్‌లు విధించడానికి ఉద్దేశించిన బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. రష్యా నుంచి చమురు ఎవరూ కొనకుండా ఆంక్షలు విధించబోతున్నారు. ఆంక్షలను ఉల్లంఘించే దేశాలపై సుంకాల మోత మోగనుంది. ఈ మేరకు రూపొందించిన బిల్లుపై అమెరికా కాంగ్రెస్‌లో త్వరలోనే ఓటింగ్ జరగనుంది. అక్కడ ఆమోదం పొందితే భారత్, చైనా ఉత్పత్తులపై 500 శాతం సుంకాలు విధించే అధికారం ట్రంప్‌కు లభిస్తుంది. రిపబ్లికన్ పార్టీ సెనేటర్ లిండ్సే గ్రాహం ఈ విషయం వెల్లడించారు. సోషల్ మీడియాలో పోస్టుచేశారు. ఆయన బుధవారం వైట్‌హౌస్‌లో ట్రంప్‌తో సమావేశమయ్యారు. అధ్యక్షుడితో చాలా ఫలవంతమైన చర్చ జరిగిందని, బిల్లును ఆమోదించారని స్పష్టంచేశారు. ''శాంతి కోసం ఉక్రెయిన్ ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది. కొన్ని మెట్లు దిగిరావడానికి కూడా సిద్ధపడుతోంది. రష్యా అధినేత పుతిన్ శాంతికి కట్టుబడి ఉన్నామని చెబుతూనే ఉక్రెయిన్‌లో రక్తపుటేర్లు పారిస్తున్నారు. అమాయకులను పొట్టన పెట్టుకుంటున్నారు. రష్యా యుద్ధ యంత్రానికి ఇంధనం సమకూరుస్తున్న దేశాలను శిక్షించక తప్పదు. రష్యా నుంచి ఇబ్బడిముబ్బడిగా చమురు కొనుగోలు చేస్తూ ఉక్రెయిన్‌లో మారణహోమానికి పరోక్షంగా సహకరిస్తున్న దేశాలపై భారీగా సుంకాలు విధించే అధికారం ట్రంప్‌కు దక్కబోతోంది. భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలు రష్యా నుంచి ఇప్పటికీ చమురు కొంటూనే ఉన్నాయి. ఈ కొనుగోళ్లు ఆగాలంటే సుంకాల కొరడా ప్రయోగించాల్సిందే''అని లిండ్సే గ్రాహం తేల్చిచెప్పారు. సుంకాల బిల్లుకు కాంగ్రెస్‌లో తప్పనిసరిగా ఆమోదం లభిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. వచ్చేవారమే బిల్లు ఆమోదం పొందుతుందని ఆశిస్తున్నట్లు వెల్లడించారు.

ఇతరులకు విక్రయించినా వాత తప్పదు

భారతదేశ ఉత్పత్తులపై ట్రంప్ ప్రభుత్వం ఇప్పటికే 50 శాతం సుంకాలు వసూలు చేస్తోంది. ఇందులో 25 శాతం సుంకాలను రష్యా నుంచి చమురు కొంటున్నందుకు ప్రతీకారంగా విధించారు. తాజాగా రూపొందించిన 'శాంక్షనింగ్ రష్యా యాక్ట్ ఆఫ్–2025' బిల్లు కూడా ఆమోదం పొందితే సెకండరీ టారిఫ్‌లు, ఆంక్షలు అమల్లోకి వచ్చి మొత్తం సుంకాలు ఏకంగా 550 శాతానికి చేరుతాయనడంలో సందేహం లేదు. రష్యా నుంచి చమురు కొనడమే కాకుండా దాన్ని ఇతరులకు విక్రయించుకొనే దేశాలపై 500 శాతం సుంకాలు విధించాలన్న ప్రతిపాదనను బిల్లులో చేర్చారు. భారత్‌లోని చమురు సంస్థలు రష్యా నుంచి ముడి చమురు దిగుమతి చేసుకుంటూ.. శుద్ధి చేసి యూరప్ దేశాలకు విక్రయిస్తున్న సంగతి తెలిసిందే. రష్యా చమురుతో భారత కంపెనీలు భారీగా లాభపడుతున్నాయని అమెరికా ఆరోపిస్తోంది. మరోవైపు కీలకమైన వాణిజ్య ఒప్పందంపై భారత్, అమెరికా మధ్య చురుగ్గా చర్చలు కొనసాగుతున్న సమయంలోనే కొత్త ఆంక్షలను ట్రంప్ సర్కార్ తెరపైకి తీసుకురావడం గమనార్హం.

'పుతిన్ కస్టమర్ల'పై ఒత్తిడి పెంచాల్సిందే

రష్యా నుంచి చమురు కొనుగోళ్లు తగ్గించుకుంటామని భారత్ తమకు హామీ ఇచ్చిందని లిండ్సే గ్రాహం ఇటీవలే చెప్పారు. అమెరికాలోని భారత రాయబారి వినయ్ క్వాత్రా నుంచి ఈ హామీ లభించిందని అన్నారు. టారిఫ్‌ల నుంచి ఇండియాకు ఉపశమనం కల్పించేలా ట్రంప్‌ను ఒప్పించాలంటూ తనను కోరారని తెలిపారు. గ్రాహం ఆదివారం ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో ట్రంప్‌తో కలిసి ప్రయాణించారు. టారిఫ్ బిల్లు గురించి చర్చించారు. ఉక్రెయిన్–రష్యా యుద్ధం ఆగాలంటే 'పుతిన్ కస్టమర్ల'పై ఒత్తిడి పెంచాల్సిందేనని తేల్చిచెప్పారు. అందుకు ట్రంప్ తలూపారు. మొదట భారత్, చైనా వంటి దేశాలు దారికొస్తే చివరకు రష్యా కూడా దిగిరాక తప్పదని ట్రంప్ అభిప్రాయపడ్డారు.

మరిన్ని కష్టాలు తప్పవా?

మరో 500 శాతం టారిఫ్‌లు అమల్లోకి వస్తే భారత్ పరిస్థితి ఏమటన్నదానిపై చర్చ జరుగుతోంది. అమెరికా ఇప్పటికే వసూలు చేస్తున్న 50 శాతం టారిఫ్‌ల వల్ల భారత్ ఇబ్బందులు ఎదుర్కొంటోంది. భారత్, అమెరికాల మధ్య గతంలో ఎన్నడూలేనంతగా సంబంధాలు దెబ్బతిన్నాయి. మొత్తం టారిఫ్‌లు 550 శాతానికి చేరితే భారత ఉత్పత్తులకు అమెరికాలో ధరలు పెరిగి, గిరాకీ పడిపోయే ప్రమాదం ఉంది. ఫలితంగా భారత్ నుంచి ఎగుమతులు తగ్గిపోతాయి. అంతిమంగా భారత ఉత్పత్తి సంస్థలు నష్టపోతాయి. దాంతో ఆ సంస్థలను మూసివేయడమో, అందులో పనిచేసే కార్మికులను తగ్గించడమో జరుగుతుంది. అమెరికాకు కాకుండా ఇతర దేశాలకు ఎగుమతులు పెంచుకోవాల్సి ఉంటుంది. అంటే కొత్త మార్కెట్లను అన్వేషించాలి.

వినయ్ క్వాత్రా గత నెలలో అమెరికా సెనేటర్లతో భేటీ అయ్యారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్ల తీరుపై మాట్లాడారు. భారత్–అమెరికా సంబంధాలు మరింత బలోపేతం కావడానికి మద్దతివ్వాలని సెనేటర్లను కోరారు.

భారత్‌కు అతిపెద్ద ఎగుమతిదారు రష్యా

భారత్ తమ ముడి చమురు అవసరాలను తీర్చుకోవడానికి ప్రధానంగా దిగుమతులపైనే ఆధారపడుతోంది. 88 శాతం ముడి చమురును విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. 2021 కంటే ముందు ఇందులో రష్యా ముడి చమురు వాటా కేవలం 0.2 శాత ఉండేది. ప్రస్తుతం అది 40 శాతానికి చేరడం గమనార్హం. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై దండయాత్ర ప్రారంభించిన తర్వాత రష్యాపై పశ్చిమ దేశాలు కఠిన ఆంక్షలు విధించాయి. చమురు దిగుమతులను నిలిపివేశాయి. దాంతో రష్యా ప్రభుత్వం తమ ముడి చమురును చౌక ధరకు భారత్, చైనాలకు విక్రయించడం ప్రారంభించింది. అమెరికా పదేపదే హెచ్చరిస్తున్నప్పటికీ అవి పట్టించుకోవడం లేదు. తమ అవసరాల కోసమే రష్యా చమురు కొనుగోలు చేసి, వాడుకుంటున్నామని, ఇందులో మరో దురుద్దేశం లేదని చెబుతున్నాయి. భారత్‌కు చమురు ఎగుమతి చేస్తున్న అతిపెద్ద దేశంగా రష్యా అవతరించింది. గత నెలలో రోజుకు 1.2 మిలియన్ బ్యారెళ్ల చొప్పున భారత్ దిగుమతి చేసుకుంది.

బ్లో అవుట్ బావి ఇక సమాధి!

- భవిష్యత్తులోనూ మోరి–5 వెల్ వల్ల ముప్పు తప్పదని ఓఎన్జీసీ వర్గాల అంచనా
- మూసివేయడమే మంచిదని నిర్ణయం

బ్లో అవుట్ వెల్ వద్ద దగ్ధమైన రిగ్ శిథిలాలను తొలగిస్తున్న క్రేన్‌లు

మలికిపురం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలో బ్లో అవుట్ సంభవించిన మోరి–5 ఆయిల్ అండ్ గ్యాస్ బావిని శాశ్వతంగా మూసి వేయనున్నారు. గ్యాస్, చమురు నిక్షేపాలు అపారంగా ఉన్న ఈ బావికి తొలుత వెల్ క్యాపింగ్ చేయాలని భావించారు. అయితే భవిష్యత్తులోనూ ఈ బావి వల్ల ఇబ్బందులు వస్తాయని భావించిన ఓఎన్జీసీ వర్గాలు... క్యాపింగ్ కాదని, వెల్ కిల్లింగ్ చేయాలని నిర్ణయించాయి. సుమారు 12 ఏళ్ల క్రితం తరచూ గ్యాస్ కిక్‌లు(బ్లో అవుట్ సంకేతాలు)తో భయపెట్టిన ఈ బావిని అప్పట్లో మూసివేశారు. అయితే, మారిన పరిస్థితుల నేపథ్యంలో తాజాగా కాంట్రాక్ట్‌కు తీసుకున్న సంస్థ ఈ నెల 5వ తేదీ ఉదయం డ్రిల్లింగ్ కోసం వెల్‌లో బాంబింగ్ చేసింది. బాంబింగ్ తీవ్రత వల్ల తలెత్తిన సాంకేతిక కారణాలతో బ్లో అవుట్ సంభవించింది. అంతకుముందు డ్రిల్లింగ్ చేసిన సమయంలో తలెత్తిన ఇబ్బందులను పరిశీలించకుండానే ఇక్కడ డ్రిల్లింగ్ ప్రారంభించినట్లు అధికారులు భావిస్తున్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఈ బావి నివాసాలకు దగ్గరగా ఉండడం, రిస్క్ ఎక్కువగా ఉండడంతో ఇక్కడ ప్రయోగాలు చేయకూడదని, దీనిని శాశ్వతంగా మూసివేయడమే మంచిదని ఓఎన్జీసీ వర్గాలు నిర్ణయించాయి. బ్లో అవుట్ మంటలు తగ్గుముఖం పట్టడంతో వెల్ వద్దకు వెళ్లే విధంగా అధికారులు గురువారం చర్యలు ప్రారంభించారు. సైట్ పరిధిలో మంటల ధాటికి దగ్ధమైన రిగ్ శిథిలాల తొలగింపును ముమ్మరం చేశారు. బ్లో అవుట్ వెల్ మౌత్ వద్దకు వెళ్లేందుకు ఇంకా కొంత సమయం పడుతుంది. కాగా, ఇరుసుమండలో డ్రిల్లింగ్ చేసిన డీప్ సంస్థ నిర్లక్ష్యం వల్లే బ్లో అవుట్ జరిగిందని ఆ గ్రామానికి పక్కనే ఉన్న లక్కవరం ప్రజలు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. డ్రిల్లింగ్ చేసిన డీప్ సంస్థ పనితీరుపై విచారణ చేయాలని కోరారు.

'లిఫ్ట్'పై డైవర్షన్!

'రాయలసీమ ఎత్తిపోతల' నిలిపివేతపై వైఎస్ జగన్ నిలదీయడంతో దిక్కుతోచని బాబు సర్కార్

- దాన్నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి మరో డ్రామా
- రాజధానిపై వైఎస్ జగన్ మాటలను వక్రీకరిస్తూ మంత్రులు, ఎల్లో మీడియా దుష్ప్రచారం
- రివర్ బెడ్‌కు.. రివర్ బేసిన్‌కూ తేడా తెలియకుండా అజ్ఞానంతో కారుకూతలు
- రాజధాని రైతుల ఆవేదనపై ప్రభుత్వాన్ని నిలదీస్తే.. ఇంత ఉలికిపాటు ఎందుకంటున్న మేధావులు, రైతులు

సాక్షి, అమరావతి: చీకటి ఒప్పందాలతో రాయలసీమ ఎత్తిపోతల పనులను నిలిపివేసిన సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రయోజనాలను నీరుగార్చడాన్ని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలదీయడంతో ఆత్మరక్షణలో పడ్డ టీడీపీ కూటమి సర్కారు ఎల్లో మీడియాతో కలిసి మరోసారి డైవర్షన్ డ్రామాకు తెర తీసింది. రాజధానిలో రెండో విడత భూసమీకరణపై గురువారం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు వైఎస్ జగన్ సమాధానం ఇస్తూ.. తొలి విడత భూములిచ్చిన రైతుల ఆక్రందనను ప్రస్తావించడంతో ఉలిక్కిపడిన చంద్రబాబు సర్కారు విషప్రచారానికి దిగింది. రివర్ బేసిన్ (నదీ పరివాహక ప్రాంతం)లో రాజధాని నిర్మిస్తున్నారని వైఎస్ జగన్ అంటే.. రివర్ బెడ్ (నదీ గర్భం)లో నిర్మిస్తున్నారని అన్నట్లుగా వక్రీకరిస్తూ, దూషణలకు దిగుతూ దుష్ప్రచారం చేస్తోంది. బేసిన్‌కు.. బెడ్‌కూ తేడా తెలియని మంత్రులు ఎల్లో మీడియాతో కలసి, రాయలసీమ ఎత్తిపోతల పనులు నిలిపివేసిన విషయాన్ని ప్రజల దృష్టి నుంచి మళ్లించేందుకు ఆపసోపాలు పడుతున్నారు.

ఖండించకపోగా... ఎదురు దాడి, దుష్ప్రచారం

ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబుతో ఏకాంతంగా సమావేశమై రాయలసీమ ఎత్తిపోతలను ఆపివేయించా..! పనులు ఆగాయో లేదో కావాలంటే చెక్ చేసుకోవచ్చంటూ తెలంగాణ అసెంబ్లీలో ఆ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. సీఎం చంద్రబాబుగానీ జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడుగానీ రేవంత్ వ్యాఖ్యలను ఖండిస్తారనుకుంటే అది చేయలేదు. పైగా వారిద్దరి మాటలు వింటే.. ఆ ఎత్తిపోతల అవసరం లేదనడం చూస్తే.. రేవంత్‌రెడ్డితో చంద్రబాబుకు ఉన్న రహస్య ఒప్పందానికి అధికారికంగా ఆమోదముద్ర వేసినట్లేనని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. చంద్రబాబు తన స్వార్థం కోసం ఎంతకైనా దిగజారుతారు.. ఎవరికైనా వెన్నుపోటు పొడుస్తారన్నది మరోసారి నిరూపితమైందన్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి రాజకీయంగా ప్రయోజనం చేకూర్చడానికే రాయలసీమ ఎత్తిపోతల పనులు ఆపేశారన్నది తేటతెల్లమవడంతో చంద్రబాబు సర్కార్‌పై ప్రజలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో దాన్నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే రాజధానిపై వైఎస్ జగన్ మాటలను వక్రీకరిస్తూ మంత్రులు, ఎల్లో మీడియా డైవర్షన్ డ్రామాకు తెరతీశాయి.

నిర్మాణ వ్యయానికి అంతెక్కడ..?

విభజన తర్వాత అధికారం చేపట్టి, అమరావతిని రాజధానిగా ప్రకటించి.. 2014–19 మధ్య ఐదేళ్లలో అదే రాజధాని నిర్మాణం కోసం రూ.5,500 కోట్లు చంద్రబాబు సర్కార్ ఖర్చు చేసింది. కానీ.. ఒక్కటంటే ఒక్క శాశ్వత నిర్మాణం చేయలేదు. రాజధాని సెల్ఫ్ ఫైనాన్స్ సిటీ అని.. ఆ ఆర్థిక భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడదని సీఎం చంద్రబాబు చెబుతూ వచ్చారు. కానీ.. ఇప్పుడు 19 నెలల్లోనే రూ.47 వేల కోట్ల రుణం రాజధాని కోసం తెచ్చారు. తొలి విడత తీసుకున్న 50 వేల ఎకరాల్లో మౌలిక సదుపాయాల కల్పనకే ఎకరానికి రూ.2 కోట్ల చొప్పున రూ.లక్ష కోట్లు అవసరమని కేంద్రానికి చంద్రబాబు సర్కార్ డీపీఆర్ సమర్పించింది. రెండో విడతగా తీసుకుంటున్న భూముల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మరో రూ.లక్ష కోట్లు అవసరం. అంటే.. మొత్తమ్మీద రాజధాని నిర్మాణానికి ఏకంగా రూ.2 లక్షల కోట్లు అవసరం. ఇప్పటికే రూ.60 వేల కోట్లతో చేపట్టిన పనులను కాంట్రాక్టర్లకు అప్పగించారు. కానీ, పనుల్లో ఎక్కడా పురోగతి లేదు. రాజధాని పేరుతో అప్పులు తేవడం, పనుల అంచనా వ్యయాలు పెంచడం, కాంట్రాక్టర్‌లకు అప్పగించడం, మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు చెల్లించడం, కమీషన్లు వసూలు చేసుకోవడం మినహా నిర్మాణ పనుల్లో ఎలాంటి పురోగతి కన్పించడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. రాజధానిలో వర్షం కురిస్తే ఆ నీరు కృష్ణాలోకి వెళ్లడం లేదనే నెపంతో ఇప్పటికే రూ.222 కోట్లతో ఉండవల్లి వద్ద కొండవీటివాగు వరద ఎత్తిపోతల నిర్మించారు. తాజాగా రూ.523 కోట్లతో ఉండవల్లి వద్ద రెండో ఎత్తిపోతలను చేపట్టారు. వరదను నియంత్రించడానికి మూడు రిజర్వాయర్లు నిర్మిస్తున్నారు.. ఇదే అంశాన్ని ప్రస్తావిస్తే మంత్రులు, ఎల్లో మీడియా గగ్గోలు పెడుతున్నారు. ప్రజలకు నిజంగానే మేలు చేయాలన్న సంకల్పం, చిత్తశుద్ధి ఉంటే రాజధాని నిర్మాణం ఎప్పుడో జరిగిపోయి ఉండేది. కానీ అలా జరగలేదు కదా? వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఎందుకంత ఉలుకు? ఏ రాజకీయ నాయకుడైనా ప్రజల విశాల ప్రయోజనాలకు కట్టుబడి ఉండాలి. అలాగే రాజధాని ప్రాంత రైతులకు న్యాయం జరగాలి. అదే విషయాన్ని వైఎస్ జగన్ చెప్పారు. రాజధాని రైతులకు అన్యాయం జరుగుతోందనే కదా వైఎస్ జగన్ చెప్పింది! ఇకనైనా రాజధాని రైతులకు న్యాయం చేయడంపై దృష్టి పెట్టండి.. రాజధాని నిర్మాణం పేరుతో ప్రజలపై ఇంకా భారం మోపడం ఆపాలని సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎల్లో మీడియాకు మేధావులు, రైతులు హితవు పలుకుతున్నారు.

ఏడేళ్లలో ఏం చేశావ్ బాబూ..?

రాజధాని నిర్మాణం కోసం టీడీపీ హయాంలో తొలి విడతగా 53 వేల ఎకరాలు సమీకరించారు. 2014–19 మధ్య ఐదేళ్లు.. ఇప్పుడు రెండేళ్లు వెరసి దాదాపు ఏడేళ్లు చంద్రబాబు అధికారంలో ఉన్నారు. కానీ..ఇప్పటికీ రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇవ్వలేదు. ఆ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఒక కొలిక్కి రాకముందే రెండో విడత భూసమీకరణను ప్రభుత్వం ప్రారంభించడంపై రాజధాని రైతులు మండిపడుతున్నారు. తొలి విడత భూములు ఇచ్చిన రైతులకు ప్లాట్లను వాగులు, వంకలు, చెరువుల్లో ఇవ్వడం.. ఇప్పుడు రహదారుల నిర్మాణం పేరుతో నివాసం ఉంటున్న ఇళ్లను సైతం చంద్రబాబు ప్రభుత్వం గుంజుకోవడంపై రైతులు మానసికంగా కుంగిపోతున్నారు. ఇదే అంశంపై ఇటీవల రాజధాని ప్రాంతంలో చంద్రబాబు ప్రభుత్వాన్ని నిలదీసిన రామారావు అనే రైతు గుండె పగిలి మరణించారు. రెండో విడత భూసమీకరణ కోసం వడ్డమానులో నిర్వహించిన గ్రామసభలో ప్రభుత్వాన్ని రైతులు నిలదీశారు. తొలి విడతలో రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు ఇప్పటికీ అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇవ్వలేదు.. ఇప్పుడు రెండో విడతలో భూములివ్వాలంటే, మూడేళ్లలోగా అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇస్తామని ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వాలంటూ రైతులు డిమాండ్ చేశారు. రైతుల ఆవేదననే వైఎస్ జగన్ ప్రస్తావించారు.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సాక్షి గుంటూరు

శుక్రవారం । 9 । జనవరి । 2026



సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం గురువారం 558.00 అడుగులకు చేరింది. శ్రీశైలం నుంచి జలాశయానికి 32,259 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.

పులిచింతల ప్రాజెక్టు సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ నుంచి నీరు రావడంలేదు. దిగువకు 3900 క్యూసెక్కులు వదులుతున్నారు. ప్రస్తుత నీటి నిల్వ 39.5993 టీఎంసీలు.

నిమ్మకాయల ధరలు

తెనాలి: తెనాలి మార్కెట్‌యార్డుకు గురువారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.1100, గరిష్ట ధర రూ.2800, మోడల్ ధర రూ.1900 వరకు పలికింది.

ఆరోగ్య కార్డుల్లో డిజిడల్!

గుంటూరు జీజీహెచ్‌లో కేంద్ర ప్రభుత్వ పథకం అమలుపై నిర్లక్ష్యం

వ్యాధితో బాధపడుతూ చికిత్స కోసం వచ్చిన రోగిని ఏ డాక్టర్ పరీక్షించారు, ఏ పరీక్షలు చేశారు, ఏ మందులు ఇచ్చారు, వార్డులో చేరితే ఎలాంటి సేవలు అందాయి. భోజనం ఎంత బాగా పెట్టారు... ఇలా ప్రతి విషయం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కేంద్రం పథకాన్ని ప్రవేశపెట్టింది. దాని పేరే ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్. ఇందులో భాగంగా ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (అబా) ప్రక్రియ గుంటూరు జీజీహెచ్‌లో పేరుకు కూడా అమలు చేయడం లేదు. రోగుల వివరాలు ఆన్‌లైన్ కావడం లేదు.

- డిజిటల్ హెల్త్ ఐడీ కార్డులో సమాచారం శూన్యం
- కేవలం ఓపీ చీటీకే పరిమితం అవుతున్న వైద్యులు
- హెల్త్ సెక్రటరీ ఆదేశించినా మారని అధికారుల తీరు
- ఆలస్యం కారణంగా రోగులకు ఓపీలో తప్పని కష్టాలు
- అబా కోసం వచ్చిన నిధులు, కంప్యూటర్లు మాయం

జీజీహెచ్‌లో ఓపీ చీటీ కోసం వేచి చూస్తున్న రోగులు

గుంటూరు మెడికల్: ఆధార్ కార్డు నంబర్ మాదిరిగానే అబా నెంబర్‌ను ఆన్‌లైన్‌లో ఎంటర్ చేయగానే రోగి చికిత్సకు సంబంధించిన పూర్తి సమాచారం వస్తుంది. తద్వారా దేశంలో ఏ ఆస్పత్రికి వెళ్లినా హెల్త్ ఫైల్ అంతా ఈ కార్డు నెంబర్‌తో వైద్యులకు తెలిపి, తగిన చికిత్స పొందవచ్చు. రోగికి పూర్తి సమాచారం అబా హెల్త్ కార్డు ద్వారా చికిత్స అందించే ఇతర వైద్యులకు సైతం తెలుస్తుంది. వైద్యులు కూడా ఎక్కువ సమయం తీసుకోకుండా, పలుమార్లు పరీక్షలు చేయకుండా రోగికి సత్వర చికిత్స అందించి ప్రాణాలు కాపాడవచ్చు. ఒకసారి అనారోగ్యం వచ్చి చికిత్స చేయించుకున్న తరువాత తగ్గిన తర్వాత మళ్లీ సమస్య వస్తే అబా హెల్త్ కార్డు నెంబర్‌తో తక్షణమే వైద్య సేవలు ప్రారంభించవచ్చు. ఇలా రోగి చికిత్సలో ఎంతో కీలక పాత్ర పోషించే ఈ కార్డులను గుంటూరు జీజీహెచ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవటం లేదు. కేవలం ఓపీలో పేరు నమోదు కోసం అబా హెల్త్ కార్డు ఓపెన్ చేసి ఇక ఎలాంటి సమాచారం అందులో నమోదు చేయడం లేదు.

ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఆదేశించినా..

ఈ మిషన్ పనితీరుపై గత ఏడాది నవంబర్ 30న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి సౌరభ్‌గౌర్ గుంటూరు జీజీహెచ్‌లో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కోసం

ఓపీ చీటీ కోసం ఏర్పాటు చేసిన స్కానర్

రోగులు పడుతున్న కష్టాలను ప్రత్యక్షంగా చూశారు. కేవలం ఓపీ చీటీ తీసుకోవటం కోసమే అరగంటకు పైగా ఒక్కో రోగి సమయం వెచ్చిస్తున్నారు. ఈ విషయాన్ని పరిశీలించి ఓపీ చీటీ తీసుకునే సమయం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేటికీ రోగులను అవే బాధలు వెంటాడుతున్నాయి. స్వయంగా ఓపీ చీటీని సాధారణ రోగిలా తీసుకుని వార్డులో వైద్యుల వద్దకు సౌరభ్‌గౌర్ వెళ్లి వైద్యులు సదరు వివరాలు ఆన్‌లైన్ హెల్త్ కార్డులో నమోదు చేయటం లేదని గుర్తించారు. కేవలం ఓపీ చీటీ మాత్రమే ఎన్‌రోల్ చేయటాన్ని తప్పుబట్టారు. ఆన్‌లైన్ హెల్త్ కార్డులో వివరాలన్నీ నమోదు చేయాలని గుంటూరు జీజీహెచ్ అధికారులకు ఆదేశించినా బేఖాతర్ చేస్తున్నారు.

నిధులు ఏమయ్యాయి?

డిజిటల్ హెల్త్ ఐడీ కార్డుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తుంది. గుంటూరు జీజీహెచ్‌కు 2023లో రూ.84 లక్షలు మంజూరు చేసింది. కార్డులు ఎక్కువ సంఖ్యలో చేసినందుకు ఈ నిధులు ఇచ్చింది. దేశ వ్యాప్తంగా అబా హెల్త్ ఐడీ కార్డులు ఎక్కువ చేసిన యూపీలోని ప్రయాగ్‌రాజ్ స్వరూప్‌రాణి జవహర్‌లాల్‌నెహ్రూ హాస్పటల్‌కు ప్రథమ స్థానం రాగా, గుంటూరు జీజీహెచ్‌కు దేశంలో రెండో స్థానం లభించింది. ఆధార్‌ను అనుసంధానం చేస్తూ అబా హెల్త్ కార్డులు ఇస్తున్నారు. నాడు విడుదల చేసిన నిధులతో కొన్ని కంప్యూటర్లు కొనుగోలు చేశామని ఆస్పత్రి అధికారులు లెక్కల్లో చూపించారు. ఆ కంప్యూటర్లు ఎక్కడ ఉన్నాయో ఎవరికీ తెలియదు. నేటి వరకు లెక్క లేదు. హెల్త్ సెక్రటరీ ఆదేశాలతో డిజిటల్ హెల్త్ ఐడీలు చేసేందుకు కంప్యూటర్లు లేవని కుంటిసాకులు చెబుతూ ఆస్పత్రి అధికారులు కాలం నెట్టుకొస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాన్ని, రోగులకు ఎంతో ఉపయోగపడే కార్యక్రమాన్ని నీరుగారుస్తున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి జీజీహెచ్‌లో హెల్త్ ఐడీ కార్డులు పూర్తిస్థాయి వివరాలతో నమోదు అయ్యేలా, ఓపీ చీటీల వద్ద జాప్యం లేకుండా త్వరగా చూడాలని పలువురు కోరుతున్నారు.

‘చారిత్రక కొండవీడు ఫెస్ట్-2026’ కు ఏర్పాట్లు

- ఫిబ్రవరి 7, 8 తేదీల్లో నిర్వహణ
- అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన

యడ్లపాడు: చారిత్రక వారసత్వానికి నెలవైన కొండవీడు కోటపై ఫిబ్రవరి 7, 8 తేదీల్లో నిర్వహించనున్న ‘కొండవీడు ఫెస్ట్-2026’ ఏర్పాట్లపై కసరత్తు ప్రారంభమైంది. గురువారం వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు కొండవీడుకోటను సందర్శించి, ఉత్సవాల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రాథమిక పరిశీలన జరిపారు. ఉత్సవాలకు వచ్చే వారు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడిపేలా చేపట్టాల్సిన ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ తీరుపై చర్చించారు. రవాణా సౌకర్యాలు, వేదికల ఏర్పాటు, పర్యాటకుల భద్రత వంటి అంశాలపై అధికారులు చర్చించారు. గత ఉత్సవాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి మెరుగైన వసతులు కల్పించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. సేకరించిన వివరాలను జిల్లా కలెక్టర్‌కు నివేదించనున్నట్లు అధికారులు వివరించారు. త్వరలోనే జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే సమక్షంలో అన్ని శాఖల అధికారులతో కలిసి తుది పరిశీలన ఉంటుందని వెల్లడించారు. ఈ సందర్భంలో ఆర్డీవో మధులత, డీఎంహెచ్‌వో డాక్టర్ రవి, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీధర్, ఆర్టీసీ ఆర్ఎం అజిత కుమారి, టూరిజం మేనేజర్ గంగిరెడ్డి నాయుడమ్మ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమణమ్మ, తహసీల్దార్ విజయశ్రీ, ఎంపీడీవో హేమలతాదేవి, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

వైభవంగా ఉరుసు మహోత్సవాలు

నగరంపాలెం: స్థానిక జీటీరోడ్డులో శ్రీహాజరత్ కాలే మస్తాన్ షా ఆవులియా 134వ ఉరుసు మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం బాబా సమాధి ప్రత్యేకంగా అలకరించారు. తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భారీ ఎత్తున అన్నదానం నిర్వహించారు. రాత్రికి గ్యార్మీ షరీఫ్ (ఖురాన్ పఠనం) చేపట్టారు. కార్యక్రమాలను ధర్మకర్త రావి రామ్మోహరావు పర్యవేక్షించారు.

ముగిసిన శ్రీత్యాగరాజస్వామి ఆరాధన మహోత్సవాలు

నగరంపాలెం: స్థానిక లక్ష్మీపురం శ్రీ త్యాగరాజ కళావేదికపై నిర్వహిస్తోన్న శ్రీత్యాగరాజస్వామి 179వ ఆరాధన సంగీత మహోత్సవాలు గురువారం ముగిశాయి. శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో జరగ్గా, తొలుత శ్రీ త్యాగరాజస్వామికి శ్రీకాంత్ బృందంచే నాదస్వరం, ఉంఛవత్తి, పంచామృతాభిషేకార్చన, విశేష అలంకరణతో ప్రారంభించారు. శ్రీత్యాగరాజ స్వామిని పల్లకీలో కళాకారులు, సంగీతజ్ఞులు, ఔత్సాహికులు శ్రీత్యాగరాజ పంచరత్న కీర్తనల గానంతో తిరు వీధులలో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం స్థానిక, స్థానికేతర కళాకారులతో పంచరత్న సేవ విశేష హారతి, అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం నాట్యాచార్య డాక్టర్ కాజా వెంకట సుబ్రహ్మణ్యం శిష్య బృందం చే ప్రహ్లాద భక్తి విజయం నృత్య రూపకం ప్రదర్శించారు. దేవదాయశాఖ గౌరవ సలహాదారులు బ్రహ్మశ్రీ చుండూరి సీతారామాంజనేయప్రసాద్, ఆధ్యాత్మికవేత్త శ్రీమాన్ వేదాంతం రాజగోపాల చక్రవర్తి హాజరై, త్యాగరాజ స్వామి విశిష్టతను వివరించారు. చిన్నారులను ప్రశంసించారు. సంఘం కార్యదర్శి వల్లూరి కృష్ణకిషోర్, ఉపాధ్యక్షులు ఎస్.గిరిజాశంకర్, కోశాధికారి రవీంద్రనాథ్, సలహాదారు నేతి విశ్వేశ్వరరావు పాల్గొనగా, అతిధులను, కళాకారులను సత్కరించారు.

శిశువుల అక్రమ విక్రయాల్లో 30కి చేరిన అరెస్టులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): శిశువుల అక్రమ విక్రయాల కేసుల్లో ఇప్పటి వరకూ 30 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు నగర డిప్యూటీ కమిషనర్ కృష్ణకాంత్ పటేల్ తెలిపారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో శిశువుల కిడ్నాప్ అమ్మకం కేసులకు సంబంధించి పోక్సో యాక్ట్, మానవ అక్రమ రవాణా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అహ్మదాబాద్, గుజరాత్, ఢిల్లీ, ముంబయి వంటి ప్రాంతాల్లో టీములు ఈ రాకెట్‌మూలాలను దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అక్కడ ఫెర్టిలిటి సెంటర్స్ ప్రమేయం ఎంతవరకు ఉంది.. నిజంగా పిల్లల కిడ్నాప్ చేశారా లేదంటే తల్లిదండ్రులు స్వచ్ఛందంగా పిల్లలను ఈ రకమైన అమ్మకానికి పెడుతున్నారా అనే అంశాలను విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

నో ప్లాస్టిక్ జోన్ గా పక్షి సంరక్షణ కేంద్రం



పెదకాకాని: నో ప్లాస్టిక్ జోన్‌గా ఉప్పలపాడు పక్షుల కేంద్రాన్ని తీర్చిదిద్దేందుకు సహకరించాలని కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజినీర్ ఎం.డి.నజీనా బేగం అన్నారు. ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా (నో ప్లాస్టిక్ జోన్)గా మార్చే ఉద్దేశంతో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో గురువారం ఉప్పలపాడు పక్షుల కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పక్షి సంరక్షణ కేంద్రంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ వినియోగాన్ని నిషేధించి, పూర్తిగా ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా ప్రకటించేందుకు డీఎఫ్ఓకు సూచనలు జారీ చేశారు. పక్షి సంరక్షణ కేంద్రాన్ని సందర్శించే వారికి ఎలాంటి ప్లాస్టిక్ వస్తువులను లోపలికి తీసుకురావద్దని అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే హానికర ప్రభావాలను వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి కె శ్రీనివాసరావు, పర్యాటకులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

‘సరస్’లో ఆకలి కేకలు

అన్నం లేకపోవటంతో వేచి చూస్తున్న సిబ్బంది

నేలపై కూర్చొని భోజనాలు చేయాల్సిందే..

గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని పలువురు ఆవేదన

గుంటూరు: నగరంలో గత రెండు రోజులుగా జరుగుతున్న సరస్ అఖిల భారత డ్వాక్రాబజార్‌లో భోజనాలకు ఇబ్బందులు పడుతున్నామని స్టాల్స్‌లోని సిబ్బంది, ప్రాంగణంలో పనులు చేస్తున్న వారు వాపోతున్నారు. సిబ్బందికి సరిపడా భోజనాలను వండాలని కోరుతున్నారు. ప్రాంగణంలో సుమారు 300కు పైగా స్టాల్స్, వాటిలో ప్రతి షాప్‌కు కనీసం ఒకరిద్దరు, అదేవిధంగా పర్యవేక్షణకుగానూ మరో 300 మంది అధికారులు, సిబ్బంది నిరంతరం పనిచేస్తున్నారు. ప్రాంగణం పరిశుభ్రత నిర్వహణకు మరో 300 మంది ఉన్నారు. నగర మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందిలో కూడా 400 మందిని అధికారులు కేటాయిస్తున్నారు. ఈ క్రమంలో పూటకు కనీసం 700 నుంచి వెయ్యి మందికి భోజన వసతి కల్పించాల్సి ఉంది. ఉదయం, సాయంత్రం సమయాల్లో వసతులు ఎలా ఉన్నా, మధ్యాహ్నం సమయంలో గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని అధికారులు, సిబ్బంది వాపోతున్నారు. రూ.కోట్ల ప్రజాధనాన్ని వెచ్చించి నిర్వహిస్తున్న కార్యక్రమంలో వసతులు కల్పించటంలో యంత్రాంగం విఫలమైందని సిబ్బంది చర్చించుకుంటున్నారు. మధ్యాహ్నం సమయంలో యంత్రాంగం ఒకటి రెండు స్టాళ్లను ఏర్పాటు చేస్తుండటం, టోకెన్‌లను సక్రమంగా పంపకపోవటం, ఒకొక్కసారి భోజనం అయిపోయి గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని అంటున్నారు. కూర ఉంటే భోజనం లేక, భోజనం ఉంటే కూర సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. దాదాపు మరో పది రోజులపాటు నిర్వహించాల్సిన ఈ కార్యక్రమంలో భోజనాలు సక్రమంగా ఏర్పాటు చేయకపోవటంతో ముమ్మందు ఇబ్బందేనని పేర్కొన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి ప్రారంభించిన కార్యక్రమంలోనే ఏర్పాట్లు ఇలా ఉంటే ఎలా అని సిబ్బంది పెదవివిరుస్తున్నారు.

క్యూలైన్‌లో పడిగాపులు

మొక్కజొన్నకు కత్తెర పోటు

- మొక్కజొన్న పంటలో అధికంగా కత్తెర పురుగు ఉధృతి
- అలసత్వం వహిస్తే దిగుబడులపై ప్రభావం చూపే అవకాశం

వంగిపురం-తిమ్మాపురం మధ్య సాగు చేసిన మొక్కజొన్న పంట

ప్రత్తిపాడు: మొక్కజొన్న రైతులను కత్తెర పురుగు కలవరపెడుతుంది. పంటను కత్తెర పురుగు విస్తృతంగా ఆశించడంతో రైతులు అల్లాడిపోతున్నారు. పత్తిలో గులాబిరంగు పురుగు, మిర్చిలో నల్ల తామర పురుగు దెబ్బకు భయపడి.. ఈ ఏడాది రబీలో రైతులు మొక్కజొన్న వైపు ఆసక్తి చూపారు. అయితే ఊహించని విధంగా పంటపై కత్తెర పురుగు దాడి చేస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పురుగు ఆకులను కొరకడంతో పాటు మొవ్వను కూడా నాశనం చేస్తుంది. రైతులు అలసత్వం వహిస్తే 50 నుంచి 75 శాతానికి దిగుబడులపై పురుగు ప్రభావం పడే అవకాశాలున్నాయని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. ఈ రబీలో ఇప్పటికి గుంటూరు డివిజన్‌లో 2,838 హెక్టార్లలో మొక్కజొన్న సాగు చేశారు.

యాజమాన్య పద్ధతులతో..

రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా కొంత మేర పురుగు ఉధృతిని నివారించుకోవచ్చు. లోతు దుక్కులు దున్నుకుంటే పురుగు కోథస్థ దశలు నాశనం అవుతాయి. పైరు చుట్టూ నాలుగు వరుసలు నేపియర్ గడ్డిని ఎర పంటగా వేసుకోవాలి. ఎకరానికి 4-5 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలి. గుడ్ల సముదాయాలను గుర్తించి ఏరివేసి నాశనం చేయాలి. ఇప్పటి వరకు విత్తుకోని రైతులు విత్తనశుద్ధి చేసుకుని సయాంత్రలోలిపోల్, థయోమిథాక్సోమ్‌ను కిలో విత్తనాలకు ఐదు మి.లీ కలిపి నీడలో ఆరబెట్టి విత్తుకోవాలి.

రసాయన పద్ధతులు..

- తొలిదశ గొంగళి పురుగులను నివారించేందుకు ఎకరాకు 500 మి.లీ క్లోరిపైరిఫాస్ లేదా 400 మి.లీ క్వినాల్‌ఫాస్ మందులను పిచికారీ చేసుకోవాలి
- గొంగళి పురుగుల ఉధృతి అధికంగా ఉంటే ఎమోమెక్టిన్ బెంజోయేట్ 5 ఎస్.డి 80 గ్రాములు లేదా స్పైనోశాడ్ 45 శాతం ఎస్.సి. 60 మి.లీ ఎకరాకు సుడులు లేదా మొవ్వ లోపలి ఆకులు పూర్తిగా తడిచేలా పిచికారీ చేయాలి. అవసరాన్ని బట్టి రెండు, మూడు సార్లు పిచికారీ చేయాలి.

కత్తెర పురుగు ప్రభావంతో దెబ్బతిన్న పైరు

విషపు ఎరల ద్వారానూ..

పురుగు ఉధృతిని విషపు ఎరల ద్వారా కూడా నియంత్రించవచ్చు. 10 కిలోల తవుడును రెండు కిలోల బెల్లంతో రెండు లీటర్ల నీరు కలిపి రాత్రంతా పులియబెట్టి, రెండవ రోజు పులియబెట్టిన మిశ్రమంలో 100 గ్రాముల థయోడికార్బ్ మందును జోడించి సాయంత్రం వేళల్లో మొవ్వలో పడేట్లు పిచికారీ చేయాలి.

> **రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలి**
>
> మొక్కజొన్న పంటను సాగు చేసే రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలి. కత్తెర పురుగు ఉధృతి అధికంగా ఉంది. యాజమాన్య పద్ధతులతో పురుగును నివారించకుంటే దిగుబడులపై తీవ్ర ప్రభావం పడుతుంది. రైతులు అప్రమత్తంగా ఉండాలి. సాగు చేసిన పదిహేను రోజుల నుంచే గమనిస్తూ ఉండాలి.
>
> – ఎస్.మోహన్‌రావు, ఏడీఏ, గుంటూరు.

హత్య కేసులో రౌడీషీటర్‌కు యావజ్జీవం

గుంటూరు లీగల్: హత్య కేసులో రౌడీషీటర్‌కు యావజ్జీవ కారాగార శిక్ష, రూ. 500 జరిమానా విధిస్తూ గుంటూరు 2వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి వై. నాగరాజ గురువారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. గుంటూరు లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలో శివరాత్రి శ్రీనివాసరావు అనే వ్యక్తి వేధింపులకు గురి చేస్తున్నాడని వివాహిత లాలాపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న నిందితుడు 2014 డిసెంబరు 23న ఆగ్రహంతో బాధితురాలిని చంపాలని ఆమె ఇంటికి వచ్చి కత్తితో దాడికి పాల్పడ్డాడు. బాధితురాలిని రక్షించేందుకు వచ్చిన ఆమె తల్లిని కిరాతకంగా కత్తితో పొడిచి హత్య చేశాడు. ఈ ఘటనపై అప్పటి లాలాపేట సీఐ కె. వినయ్ కుమార్ కేసు నమోదు చేసి, సాక్ష్యాధారాలు సేకరించి న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు. తుది విచారణ తర్వాత ఇప్పుడు తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ తరపున పీపీ డెప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ బర్కత్ అలీఖాన్ వాదనలు వినిపించారు. కోర్టు వ్యవహారాలను సీఐ నరసింహారావు ఆధ్వర్యంలో కానిస్టేబుల్ ప్రసాద్ పర్యవేక్షించారు. నిందితుడికి శిక్ష పడేలా చర్యలు చేపట్టిన అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు.

తల్లడిల్లుతున్న ఉల్లి రైతు

- చంద్రబాబు సర్కారు నిర్లక్ష్యంతో నష్టాలు
- మార్కెట్‌లో తగిన ధర లేక కన్నీళ్లు

తాడేపల్లి రూరల్: చంద్రబాబు సర్కారు హయాంలో ఉల్లి రైతులు నష్టాలతో తల్లడిల్లుతున్నారు. గత రెండు సంవత్సరాల నుంచి గిట్టుబాటు ధరలు లేక అన్ని పంటల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా ఉల్లి రైతులు పెట్టిన పెట్టుబడులు రాక కన్నీరు పెడుతున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో వాణిజ్య పంటలు పండే పొలాల్లో కౌలు మొత్తం ఆకాశాన్ని అంటుతోంది. రూ. 50 వేల నుంచి రూ. లక్ష వరకు కౌలు మొత్తం తీసుకుంటున్నారు. ఇలాంటి సమయంలో పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక రైతులు ఆర్థికంగా నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. నియోజకవర్గంలో పెనుమాక, ఉండవల్లి, యర్రబాలెం, నవులూరు ప్రాంతాల్లో సుమారు వెయ్యి ఎకరాల్లో ఉల్లి సాగు చేశారు. ఈ సంవత్సరంలో అధిక వర్షాల వల్ల, కొండవీటి వాగు వరదల వల్ల పంట దెబ్బతింది. రైతులు నారు వేసే సమయంలో కిలో ధర రూ. 50 నుంచి రూ. 60 ఉండగా, ప్రస్తుతం మార్కెట్‌లో రూ. 30 ఉంది. ఈ

పెనుమాకలో పండించిన ఉల్లిపాయలు

ప్రాంతంలో ఉల్లి దిగుబడి రాగానే దళారులు ఆ ధరను తగ్గించి కేజీ రూ.15కి కొంటున్నారు. టన్ను రూ. 15 వేలు మాత్రమే. దిగుబడి తగ్గడంతో రైతులకు పెట్టుబడి కూడా రాక రూ. 20 వేల నుంచి రూ. 30 వేల వరకు ఎకరాకు నష్టపోతున్నారు. కౌలు అదనంగా చెల్లించాల్సిందే. పెనుమాక, ఉండవల్లిలో ఎకరానికి రూ. 50 వేల నుంచి రూ. లక్ష వరకు కౌలు తీసుకుంటున్నారు. ఉల్లి సాగు ప్రారంభించిన దగ్గర నుంచి రూ. 1.20 లక్షలు అవుతుందని రైతులు చెబుతున్నారు. పెనుమాకలో శ్రీనివాసరావు అనే రైతు ఉల్లి పీకి కోత కోయగా 4.5 టన్నులు అయ్యింది. టన్ను రూ. 15 వేలకు అమ్మగా.. సుమారు రూ.75 వేలు వచ్చాయి. రూ.50 వేల వరకు నష్టం వచ్చిందని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

భారీగా ఖర్చులు

ఉల్లి రైతులు కనీసం రూ.50 వేలు కౌలుకు చెల్లిస్తున్నారు. దుక్కి దున్నడానికి, బోదులు వేయడానికి రూ.10 వేలు, ఉల్లినారు కొనుగోలుకు రూ.40 వేలు, నాట్లు వేయడానికి రూ.18 వేలు, ఎరువులకు రూ.18 వేలు, పురుగు మందులకు రూ.10 వేలు, కలుపునకు రూ.12 వేలు, ఉల్లి పీకడానికి, మోయడానికి రూ.16 వేలు ఖర్చు పెడుతున్నట్లు రైతులు తెలిపారు. బయట మార్కెట్‌లో రూ.30కి కిలో విక్రయిస్తుండగా , రైతుల వద్ద రూ. 15కు కొనుగోలు చేస్తున్నారు. దీంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

క్లుప్తంగా

అవుట్ సోర్సింగ్ నియామకాల్లో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం

నెహ్రూనగర్: రాయలసీమ థర్మల్ ప్లాంట్‌లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను పరిష్కారించాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ల అరుణ్‌కుమార్ కోరారు. ఈ మేరకు గురువారం సచివాలయంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ థర్మల్ ప్లాంట్‌లో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అవుట్ సోర్సింగ్ నియామకాల్లో అన్యాయం జరుగుతుందని వివరించారు. థర్మల్ ప్లాంట్‌లో పనిచేసే ఓ ముఖ్య అధికారి బీసీ వ్యక్తులను ఎస్సీ, ఎస్టీలుగా చిత్రీకరించి వారి పేర్లు జాబితాలో చేర్చారన్నారు. దీనిపై స్పందించి ఆ అధికారి పెట్టిన ఫైల్‌ను రిజెక్ట్ చేసి నిజమైన ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేయాలని కోరారు.

కోడిపందెం రాయుళ్ల అరెస్టు

తాడికొండ: తుళ్లూరు మండలం పెదపరిమి గ్రామంలో కోడిపందేల స్థావరాలపై టాస్క్ ఫోర్స్ బృందం మెరుపు దాడులు నిర్వహించింది. మధ్యాహ్నం సుమారు 2.30 గంటల సమయంలో పెదపరిమి శివారులోని పత్తి పొలాల్లో ఆర్గనైజింగ్ కోడిపందేలు జరుగుతున్నాయని టాస్క్‌ఫోర్స్ సిబ్బందికి వచ్చిన సమాచారం మేరకు ఎస్‌బీ సీఐ -1కు ఆదేశాల మేరకు తుళ్లూరు పోలీసుస్టేషన్ ఎస్సై కలగయ్య, సిబ్బందితో కలిసి టాస్క్‌ఫోర్స్ పోలీసులు కోడిపందేల స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఏడుగురు పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి ఒక కోడి, రూ.1,22,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. తొమ్మిది సెల్‌ఫోన్లు, ఆరు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు.

12 ఎకరాల సేకరణకు నోటిఫికేషన్

తాడికొండ: రాజధాని అమరావతిలో సీడ్ యాక్సిస్ రహదారి నిర్మాణానికిగాను 12.5758 ఎకరాల భూమి సేకరించేందుకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా గురువారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఉండవల్లిలో 10.5018 ఎకరాలు, పెనుమాకలో 0.6500 ఎకరాలు, మండడం–1లో 0.7000 ఎకరాలు, రాయపూడి–1లో 0.4710 ఎకరాలు, రాయపూడి–2 – 0.2530 ఎకరాల సేకరించనున్నారు. సంబంధిత రైతులు, భూ యజమానులు అమరావతి సీడ్ యాక్సిస్ రహదారి నిర్మాణం నిమిత్తం ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చేందుకు సిద్ధమైతే తమ గ్రామంలోని కాంపిటెంట్ అథారిటీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

ఉద్యాన, పట్టు పరిశ్రమలతో రైతులకు సుస్థిర ఆదాయం

- ఏపీ వ్యవసాయ కమిషనరేట్, ఉద్యాన, పట్టు పరిశ్రమ డైరెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు
- విజ్ఞాన్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

జ్యోతి ప్రజ్వలన చేసి సంక్రాంతి సంబరాలు ప్రారంభించిన డాక్టర్ కె.శ్రీనివాసులు

చేబ్రోలు: సంప్రదాయ పంటలతోపాటు ఉద్యాన పట్టు పరిశ్రమల సాగును చేపట్టడం ద్వారానే రైతులకు ఏడాది పొడవునా సుస్థిర ఆదాయం లభిస్తుందని ఏపీ వ్యవసాయ కమిషనరేట్, ఉద్యాన, పట్టు పరిశ్రమ డైరెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు (ఐఏఎస్) అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫుడ్ టెక్నాలజీ విభాగం, రైతు నేస్తం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రైతుశ్రేయస్సే కేంద్రంగా సంక్రాంతి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఏపీ వ్యవసాయ కమిషనరేట్, ఉద్యాన, పట్టు పరిశ్రమ డైరెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు తక్కువ నీటితో ఎక్కువ ఆదాయాన్ని ఇచ్చే మామిడి, జామ, అరటి వంటి పండ్ల తోటల సాగుపై దృష్టి సారించాలని కోరారు. రైతు ఆదాయం రెండింతలు చేయడం లక్ష్యంగా స్కిల్ డెవలప్‌మెంట్, రైతు క్లబ్బులు, రైతు సమాఖ్యల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తున్నామన్నారు. ఏపీ అటవీ శాఖ ప్రభుత్వ సలహాదారు ఎం.మల్లికార్జునరావు మాట్లాడుతూ సామాజిక అడవుల పెంపకంతో రైతులకు అదనపు ఆదాయం చేకూరుతుందన్నారు. విజ్ఞాన్ యూనివర్సిటీ వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ విద్యార్థులే ఈ దేశ భవిష్యత్ ఆస్తి, జ్ఞానం, నైపుణ్యం, నైతిక విలువలతో ముందుకు వచ్చిన యువత భారత్‌ను మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. విజ్ఞాన్ యూనివర్సిటీ చాన్స్‌లర్ డాక్టర్ పావులూరి సుబ్బారావు మాట్లాడుతూ భారతీయ ఆర్థిక వ్యవస్థకు మూలాధారమైన వ్యవసాయ రంగం, ఆధునిక సాంకేతికతతో జోడించబడినప్పుడే రైతు ఇంట నిజమైన సంక్రాంతి వస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సంప్రదాయ హరిదాసు, కొలాటాలు, గంగిరెద్దుల ఆటలు, సాంస్కతిక నత్యాలతో సంక్రాంతి పండుగ సందడిని విద్యార్థులు, పాల్గొన్న అతిథులు ఆనందంగా ఆస్వాదించారు. రైతులకు ప్రత్యేక సన్మానాలు నిర్వహించి, పంటల ప్రదర్శనలు, వరి, సిరిధాన్యాలు, అపరాలు, నూనెగింజలు, పత్తి, వాణిజ్య పంటలు, మిరప, ఆయిల్ ఫామ్, కూరగాయలు, పండ్లు, అగ్రో ఫారెస్ట్రీ, పశుపోషణ కోళ్ల పెంపకం, మత్స్యోత్పత్తి వంటి 12 పంటలపైన వ్యవసాయ సాంకేతిక అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. సుమారు 250 మంది రైతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ డాక్టర్ కె.ధనుంజయరావు, ఐసీఏఆర్ డైరెక్టర్, ఉపకులపతి డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావు, వైస్ చాన్స్‌లర్ పి. నాగభూషణ్, వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వర రావు, ఐసీఏఆర్–ఐఐఎంఆర్ డైరెక్టర్ డా.తార సత్యవతి, ఐసీఏఆర్–ఎన్ఐఆర్‌సీఏ(రాజమండ్రి) డైరెక్టర్ డాక్టర్ ఎం. శేషమాధవ్ ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, రైతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశ విజ్ఞాన సంప్రదాయాన్ని ప్రపంచానికి చాటిన నాగార్జునుడు

మాట్లాడుతున్న వర్సిటీ వీసీ ఆచార్య కె.గంగాధరరావు

ఏఎన్‌యూ(పెదకాకాని): ప్రాచీన భారత విజ్ఞాన చరిత్రలో ఆచార్య నాగార్జునుడికి విశిష్ట స్థానం ఉందని వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు అన్నారు. వర్సిటీ రసాయనశాస్త్ర విభాగం, సెంటర్ ఫర్ ఆంధ్ర ప్రదేశ్ స్టడీస్ సంయుక్త ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జునుడి ఆల్కెమికల్ వారసత్వం–సంప్రదాయం, ఆధునిక దృక్పథాలు అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు గురువారం ముగిసింది. ముగింపు సభకు జాతీయ సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ దిట్టకవి రామచంద్రన్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వర్సిటీ ఇన్‌చార్జి వీసీ ఆచార్య కంచర్ల గంగాధరరావు మాట్లాడుతూ మెటలర్జీ, కెమికల్ ఇంజినీరింగ్, ఫార్మాస్యూటికల్స్ వంటి రంగాలలో ఆయన ఆలోచనలు ప్రేరణగా మారాయన్నారు. ఆయుర్వేదం, సిద్ద వైద్యం వంటి రంగాలపై ఆయన ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు. సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ రామచంద్రన్ మాట్లాడుతూ తమిళనాడు, కేరళ, తెలంగాణ, న్యూఢిల్లీ, కర్ణాటక వంటి పలు రాష్ట్రాల నుంచి సుమారు 300 మందికి పైగా ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొని, పరిశోధన పత్రం సమర్పించారని తెలిపారు. జబల్పూర్, మంగళాయతన్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కేఆర్ఎస్ సాంబశివరావు మాట్లాడుతూ ప్రయోగాత్మక దృక్పథం, పరిశీలన పద్ధతులు, శాస్త్రీయ తత్వం నాగార్జునుడి రచనలలో స్పష్టంగా కనిపిస్తాయన్నారు. చాణిక్య ఎడ్యుకేషన్ హబ్ ప్రతినిధి డాక్టర్ ఇంకుర్తి వెంకట్ మాట్లాడుతూ శాస్త్రీయ పరిశోధనలో కృత్రిమ మేధస్సు దోహదపడుతుందన్నారు. అనంతరం పరిశోధన పత్రాలు సమర్పించిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం, వర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి రోశయ్య, ఓఎస్‌డి ఆచార్య ఆర్‌విఎస్ఎస్ఎన్ రవికుమార్, పాలకమండలి సభ్యులు సీహెచ్ ఏపీ రామేశ్వరరావు, నూట అధ్యక్షుడు ప్రొఫెసర్ బ్రహ్మాజీ, ప్రొఫెసర్ సుబ్బారావు, ప్రొఫెసర్ రమేష్ రాజు, జాతీయ సదస్సు కో కన్వీనర్ ప్రొఫెసర్ పి.సుధాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బిహెచ్.మల్లికార్జునరావు, జనరల్ సెక్రటరీ బి.సత్యనారాయణ, ట్రెజరర్ డాక్టర్ పి.భరత్ తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌యూలో ఐకాన్ ప్యాక్-2026 ప్రారంభం

జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభిస్తున్న అతిథులు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ వడ్డేశ్వరం కేఎల్ యూనివర్శిటీ కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న అంతర్జాతీయ శుద్ధ, అనువర్తిత రసాయన శాస్త్ర సదస్సు (ఐకాన్ ప్యాన్ 2026) గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఐటీ మద్రాస్‌కు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ జి.రంగారావు, ప్రముఖ పదార్థ శాస్త్రవేత్త డాక్టర్ శ్వేత అగర్వాల్‌లు విచ్చేశారు. వారు మాట్లాడుతూ.. విద్యార్థులు శుభ్రమైన శక్తి సాంకేతికతలు, క్యాటలిసిస్, శక్తి నిల్వ వ్యవస్థలు, పర్యావరణ పునరుద్ధణలో పదార్థ రసాయన శాస్త్రం కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ అనువర్తనాలకు సంబంధించిన ఆధునిక కార్యాచరణ పదార్థాలలో జరిగిన తాజా ఆవిష్కరణలను వివరించారు. సదస్సు కన్వీనర్ నిరంజన్ పాత్ర ఐకాన్ ప్యాక్ 2026 యొక్క దృష్టి, లక్ష్యాలను వివరించారు. ఈ సదస్సు ద్వారా పరిశోధకులు, అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులు ఒకే వేదికపై కలిసి అభిప్రాయాలను పంచుకుని, ఆధునిక పరిశోధనలను ప్రదర్శించి, సహకారాన్ని పెంపొందించుకునే అంతర్జాతీయ వేదికగా నిలుస్తుందని తెలిపారు. కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సదస్సులో కీ నోట్ ప్రసంగాలు, ఆహ్వానిత ఉపన్యాసాలు, మౌఖిక, పోస్టర్ ప్రదర్శనలు నిర్వహించబడుతాయని పేర్కొన్నారు.వర్శిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ జి.పార్ధసారధి వర్మ, ప్రో వీసీలు ఏవీఎస్ ప్రసాద్, ఎన్.వెంకటరామ్, కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌చార్జి డీన్ కేఆర్ఎస్ ప్రసాద్, డీన్ ఎంహెచ్ఎస్ ఎం.కిషోర్‌బాబు, వివిధ సంస్థలకు చెందిన ప్రముఖ అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెజ్లింగ్ జిల్లా స్థాయి అండర్-15,17 జట్ల ఎంపిక

తాడికొండ: తాడికొండ ఏపీఆర్ఎస్ స్కూల్ ఆవరణలో గురువారం అండర్–15, 17 బాలురు, బాలికల రెజ్లింగ్ పోటీలు, జిల్లా ఎంపికలు నిర్వహించారు. అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో అండర్–15 బాలికల విభాగంలో గుంటూరు ప్రభుత్వ హైస్కూల్‌కు చెందిన ఎం.రోహిణి, ఎల్.శ్రీలక్ష్మి, జి.శ్రీవాణి, కె.నెహెమియా, వి.భారతి, జెడ్పీహెచ్ఎస్ వడ్డేశ్వరంకు చెందిన కె.ప్రియదుర్గ, లిఖిత, బాలుర విభాగంలో ఏపీ రెసిడెన్షియల్‌కు చెందిన కె.చెన్నకేశవ, ఎస్.కార్తీక్, బి.శ్రీనివాసయాదవ్, పి.వెంకటత్రిపురారెడ్డి, జి.సాయిసంజయ్‌కుమార్, టి.జోసఫ్‌రాజు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల తాడికొండకు చెందిన టి.నాగశుభాష్ ఎంపికయ్యారు. అండర్–17 బాలికల విభాగంలో ఎల్.మహి, ఎన్.భువనేశ్వరీబాయి, ఎస్.శ్యామల, ఎం.నాగవిఘ్నేశ్వరి, బాలుర విభాగంలో ఎస్.కార్తీక్, వి.వెంకటేశ్వర్లు, డి.జశ్వంత్, పి.ఏడుకొండలు, వి.వెంకటయోగేశ్వరరావు, పి.కార్తీక్, ఎస్.గోపిచంద్, జి.చరణ్‌తేజ, ఎస్.కె.నాగుల్‌మీరా, జి.శ్రీనివాస్, వి.మణికంఠ, ఎం.హేమంత్ వెంకటేష్, సీహెచ్.ప్రేమ్‌కుమార్, వై.ఇసాక్‌రాజు, యు.సాయిచరణ్‌కుమార్, ఎం.రాజ్‌కుమార్, బి.లక్ష్మణ్, నాగజశ్వంత్‌లు ఎంపికైనట్లు తాడికొండ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డి.మధుసూదనరావు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు త్వరలో చిత్తూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

స్కౌట్ శిక్షణతో సేవాభావం పెంపు

తాడికొండ: భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో, పీఎంశ్రీ పాఠశాలల్లో మహిళ ఉపాధ్యాయులకు గైడ్ కెప్టెన్, ఏడు రోజుల బేసిక్, అడ్వాన్స్ కోర్స్ శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించినట్లు జిల్లా సెక్రటరీ ఎం.ఏడుకొండలు తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షణకు హాజరైన వందమంది మహిళ ఉపాధ్యాయులను ఉద్దేశించి విద్యాశాఖ అధికారి డాక్టర్ సలీం బాషా మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల్లో స్కౌట్ ద్వారా సేవా భావాన్ని దేశభక్తిని క్రమశిక్షణ పెంపొందించాలన్నారు. విద్యార్థుల్లో తగ్గుతున్న నైతిక విలువలను పెంపొందించడానికి స్కౌట్ ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. సంక్రాంతి సెలవుల అనంతరం జనవరి 20 నుంచి పీఎంశ్రీ పాఠశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ బాల బాలికలకు ఐదు రోజుల ద్వితీయ సోపానం శిక్షణ కార్యక్రమం డివిజన్లవారీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రధానోపాధ్యాయులు, స్కౌట్ ఉపాధ్యాయులు విద్యార్థులను సంసిద్ధం చేసి పంపించాలని సూచించారు. కార్యక్రమంలో 66మంది బేసిక్ 34 మంది అడ్వాన్స్ కోర్సుకు హాజరయ్యారని కోర్సు లీడర్ ఎస్ఓటీ ఉమాదేవి తెలియజేశారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ కామాక్షి, రిసోర్స్ పర్సన్స్ మహాదేవమ్మ, శకుంతల, గిరిజాకుమారి, వర కమలాదేవి, ఎస్ఓసీ శ్రీనివాసరావు, స్కౌట్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యక్తి మృతికి కారణమైన లారీ డ్రైవర్‌కు రెండేళ్ల జైలు

గుంటూరు లీగల్: నిర్లక్ష్యంగా లారీ నడిపి వ్యక్తి మృతికి కారణమైన డ్రైవర్‌కు రెండు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ గుంటూరు ఆరో అదనపు జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి మహమ్మద్ గౌస్ తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం పెదకాకాని పోలీస్ స్టేషన్‌లో కంచర్ల వెంకట భారతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. గుంటూరు నుంచి విజయవాడ వెళ్లే నేషనల్ హైవేపై 2020 జనవరి 17న జరిగిన ప్రమాదంలో అశోక్ లేలాండ్ లారీ ఢీకొని కంచర్ల మహేష్ బాబు మృతిచెందగా, కంచర్ల వెంకట భారతీలకు తీవ్రగాయాలయ్యాయి. ఈమేరకు ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ షేక్ బాషాకు రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి మహమ్మద్ గౌస్ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.మురళీకష్ణ వాదనలు వినిపించారు. ఈ కేసు దర్యాప్తు అధికారి ఎస్ఐ జె.అనురాధ, సాక్షులను సకాలంలో ప్రవేశపెట్టి సహకరించిన కోర్టు కానిస్టేబుల్ ఒ.ప్రేమ్ కుమార్, పర్యవేక్షించి కోర్టుకు సహకరించిన పెదకాకాని సీఐ నారాయణస్వామికి సంబంధిత అధికారులు అభినందనలు తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫిసి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. శ్రావణ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 81217 65159
ఆస్తి తనిఖీ కొరకు : 83328 35007

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత: శ్రీ పగినాల వెంకటేశ్వర్లు, తండ్రి: ఏడుకొండలు, ఇంటి నెం.26-42-95/11, యస్ యఫ్.302, పివిఆర్ రెసిడెన్సి, ఏటి అగ్రహారం, గుంటూరు-522001 వారు డిమాండ్ నోటీసు తేది.11-10-2021 ప్రకారం తేది.30-09-2021 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.29,73,810/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై మూడు వేల ఎనిమిది వందల పది రూపాయలు మాత్రమే)+ తేది.01.10.2021 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రికోర్స్ లేకుండా" పద్ధతిపై తేది: 28-01-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూలు ఆస్తి వివరములు

శ్రీ పగినాల వెంకటేశ్వర్లు, తండ్రి: ఏడుకొండలు గారికి చెందిన ఆస్తి: షెడ్యూల్–ఏ: గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్ డిస్ట్రిక్ట్, పూర్వం గోరంట్ల గ్రామ పంచాయితీ, ప్రస్తుతం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గోరంట్ల గ్రామం, సర్వే నెం.471లోని ప్లాట్ నెం.267ఎ మరియు 267బి (దక్షిణం వైపు)తో గల 708.5 చ॥గ॥ల స్థలం. షెడ్యూల్–ఎ (స్థలమునకు) హద్దులు: తూర్పు: 40 అ॥ల రోడ్డు-99'0", దక్షిణం: సర్కారు డొంక-70'0", పడమర: ఇతరుల ఆస్తి-91'0", ఉత్తరం: ప్లాట్ నెం.267బి (భాగం)-64'3".
షెడ్యూల్–బి: పైన తెలిపిన ఆస్తిలో ఫార్చ్యూన్ హోమ్స్ మొదటి అంతస్తు నందు 1160 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో (కామన్ ఏరియాలు మరియు ఒక కార్ పార్కింగ్‌తో సహా) ఫ్లాట్ నెం.201. (డాక్యుమెంట్ నెం.4919/2018, తేది.08-11-2018 ప్రకారం). షెడ్యూల్–బి (ఫ్లాట్‌నకు) హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై మరియు ఈ ఫ్లాట్‌కు మరియు ఫ్లాట్ నెం.202కు మధ్య గల లిఫ్ట్, ఉత్తరం: కామన్ కారిడార్.

రిజర్వు ధర : రూ.23,00,000/- | ధరావత్తు : రూ.2,30,000/- | బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 28-01-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం : తేది:09-01-2026 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ–వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇఎండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 – 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సార్థమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

తేది: 08-01-2026, ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రికవరీ ఆఫీసర్ కార్యాలయం-I
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
ఆర్థిక సేవల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం
31-31-21, నారాయణ భవనం, సాయిబాబా స్ట్రీట్, దాబా గార్డెన్స్, విశాఖపట్నం-530 020.
ఫోన్ నం. 0891-2957044, ఇ-మెయిల్ : ro1.drt_vskp@outlook.com

అమ్మకం ప్రకటన - సహిత - ఇ-వేలం అమ్మకం ప్రకటన
(ఆదాయ పన్ను చట్టం, 1961 లోని రెండవ షెడ్యూలులోని రూల్ 52 (2) చూడండి)
OA No. 607 of 2022 లో R.P. No. 471 of 2024

పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ శాస్త్ర సెంటర్, గవర్నర్‌పేట బ్రాంచ్, విజయవాడ, కృష్ణా జిల్లా వర్సెస్ మెసర్స్ శ్రీ సూర్య కాటన్ ట్రేడర్స్ మరియు ఇతరుల మధ్య O.A. No.607/2022 లో రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టు బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్, 1993లో సెక్షన్ 19లోని సబ్‌సెక్షన్ (22) క్రింద గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే 08-08-2024 తేదీగల రికవరీ సర్టిఫికెట్ జారీచేయబడింది మరియు అమలు కోసం పంపబడింది.
2. రికవరీ సర్టిఫికెట్‌లో నిర్దిష్టపరిచిన రూ.3,71,04,297/- (మూడు కోట్ల డెబ్బై ఒక్క లక్షల నాలుగు వేల రెండు వందల తొంభై ఏడు రూపాయలు మాత్రమే)తో పాటు వడ్డీ, వ్యయాలు మొ॥వాటిని దిగువ తెలిపిన సర్టిఫికెట్ డెటార్ల నుండి రాబట్టుకునేందుకు R.P. No.471/2024 లో ప్రొసీడింగ్స్‌ను దిగువ సంతకందారు చేపట్టారు.
(CD 1) మెసర్స్ శ్రీ సూర్య కాటన్ ట్రేడర్స్, ప్రాతినిధ్యంవహించువారు దాని ప్రొప్రైటర్. శ్రీ జి. వేణుగోపాల్ రెడ్డి, 416 & 417, షాప్ నం.22, 2వ అంతస్తు, ఫ్యాన్సీ డిస్ట్రిబ్యూషన్స్ ప్లాజా, నంగిడిగుంట, గుంటూరు జిల్లా-522003.
(CD 2) శ్రీ గుండ్రెడ్డి వేణుగోపాల్‌రెడ్డి తండ్రి శ్రీ శివ నాగ రెడ్డి, ఏకైక ప్రొప్రైటర్, డి.నం.4-23-42, ముతులరెడ్డి నగర్, అమరావతి రోడ్డు, గుంటూరు జిల్లా-522007.
(CD 3) శ్రీ శివ నాగ రెడ్డి తండ్రి సుబ్బా రెడ్డి, డి.నం.4-23-42, ముతులరెడ్డి నగర్, అమరావతి రోడ్డు, గుంటూరు జిల్లా-522007.
3. 31-10-2025 నాటికి మొత్తం రూ.4,02,19,415.87 పైసలు (31-10-2025 వరకు వడ్డీ లెక్కించబడింది) ప్లస్ భవిష్య వడ్డీ, వ్యయాలు మరియు రాబట్టుకొనేవరకు రికవరీ ప్రొసీడింగ్స్‌లో అయిన/ కాబోయే వ్యయాలు మరియు ఖర్చులు బకాయిగా ఉంటాయి.
4. సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా "online e-Auction Sale"ను అనుసరించడం ద్వారా రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు ఇందులో దిగువ తెలిపిన సర్టిఫికెట్ డెటార్స్ యొక్క షెడ్యూల్డ్ ఆస్తుల అమ్మకం కోసం దిగువ సంతకందారు ఆదేశించారు. వేలం తేదీలు, బిడ్ ఫారం దాఖలుకు చివరి తేదీ, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంపుదల మొత్తం మరియు వేలం సమయం వివరాలు ప్రతీ ఐటం/ ఆస్తి షెడ్యూలుకు ఎదురుగా దిగువ తెలియజేయబడినవి.

బిడ్ల కోసం చివరి తేది: 11-02-2026 (సా.4.00 గం.)
వేలం తేది: 13-02-2026

షెడ్యూల్/ ఐటం నం.	ఆస్తి విస్తీర్ణం	రిజర్వు ధర (రూ.లలో)	బయానా డిపాజిట్ (రూ.లలో)	బిడ్ పెంపుదల మొత్తం	వేలం సమయం*
ఐటం నం.లు: 1 మరియు 2 యొక్క షెడ్యూల్ ఆస్తి	553 చ.గజాలు మరియు 872 చ.గజాల విస్తీర్ణం గల ఖాళీ భూమి. మొత్తం విస్తీర్ణం 1425 చ.గజాలు.	రూ. 1,98,78,000/-	రూ. 19,87,800/-	రూ. 1,00,000/-	ఉ.11.00 గం. నుండి మ.12.00 గం.

* వేలం సమయం:- వేలం ముగింపునకు ముందు ఒకవేళ బిడ్ వేస్తే, ప్రతీదానికి 5 నిమిషాల ఆటో ఎక్స్‌టెన్షన్ క్లాజ్‌తో అంటే ఇ-వేలం ముగింపు సమయం ప్రతీసారి 5 నిమిషాలు పొడిగించబడుతుంది.
5. అమ్మకం వద్ద, సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా "online e-auction"లో పాల్గొనాలని ప్రజలను కోరడమైనది. వేలానికి సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నోటీస్ తేదీ నుండి 30 రోజులలోగా క్రింది సంతకందారుకు వాటిని దాఖలు చేయవలెను. సర్వీస్ ప్రొవైడర్ చిరునామా వివరాలు: మెసర్స్ C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి: శ్రీ ధరణికృష్ణ, సంప్రదించు నం: 9948182222, ఇ-మెయిల్ ఐడి: andhra@c1india.com
6. ఇ-వేలం అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com చూడవలసిందిగా కాగోరు పాటదార్లు/ బిడ్డర్లకు సూచించడమైనది మరియు తమ బిడ్ ఫారాలు దాఖలు చేసేందుకు మరియు ఇ-వేలం అమ్మకం కార్యకలాపాలలో పాల్గొనుటకు ఇ-వేలంకు సంబంధించిన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్, సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ మొదలగు వాటి కోసం కూడా సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలెను.
7. కాగోరు పాల్గొనువారు బయానా మొత్తాన్ని డిపాజిట్ చేయుటకు మొత్తమును అకౌంట్ నం.8332003171160, Name of the Account: Punjab National Bank non-customer account, Bank & Branch: Punjab National Bank, Asset Recovery Monitoring Branch, Visakhapatnam, IFSC Code: PUNB0833300 కు జమఅయ్యేలా RTGS/NEFT/ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ ద్వారా డిపాజిట్ చేయాలి మరియు అవసరమైన వివరాలు అంటే బయానా డిపాజిట్ రుజువు, పాన్ కార్డ్, చిరునామా మరియు ఐడి రుజువుతో పై పట్టికలో తెలిపిన చివరి తేదీన లేదా ఆలోగా ఆన్‌లైన్ బిడ్ ఫారాలు దాఖలు చేయాలి మరియు పై డాక్యుమెంట్ల స్వయం ధృవీకృత కాపీలతోపాటు తగువిధంగా పూర్తిచేసిన బిడ్ ఫారం హార్డ్ కాపీని కూడా రిజిస్టర్డ్ పోస్ట్/ స్పీడ్ పోస్ట్/ కొరియర్ ద్వారా దిగువ సంతకందారుకు 12-02-2026న లేదా ఆలోగా సా.4.00 గం.లోగా చేరేలా పంపాలి. పోస్టల్ జాప్యాలు అంగీకరించబడవు.
8. కాగోరు పాల్గొనువారు విచారణలు, షెడ్యూల్డ్ ఆస్తుల తనిఖీ, టైటిల్ డీడ్స్ కాపీలు మరియు ఇటీవలి తాకట్టు రుణభారాల పత్రాలు తగినంత జాగ్రత్తగా చదువుకొని, వేలం అమ్మకం క్రింద ఉన్న ఆస్తి టైటిల్ గురించి తమంతటతామే సంతృప్తి చెందేందుకు శ్రీ వి. అనిల్ కుమార్, చీఫ్ మేనేజర్ (సంప్రదించు నం.9831200669), ఇ-మెయిల్ ఐడి: cs8333@pnb.co.in వారిని సంప్రదించవలసిందిగా కూడా సూచించడమైనది. దిగువసంతకందారుచే అమ్మకం ధృవీకరించబడిన గెలుపొందిన బిడ్డరు పేరున ఆస్తిని మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్యాంక్ యొక్క బ్రాంచ్ హెడ్ అందజేస్తారు.

ఆస్తుల స్పెసిఫికేషన్
షెడ్యూల్ ఆస్తులు 'B'

ఐటం నం.1: (ఆస్తి డాక్యుమెంట్ నం.లు 4994/2014 తేది:10-10-2014 మరియు 7329/2015 తేది:16-10-2015 గల సమోదిత సేల్ డీడ్‌చే కవర్ చేయబడి ఉండి మూడవ ప్రతివాది అనగా శ్రీ శివ నాగ రెడ్డికి చెందినది)
గుంటూరు జిల్లా, SRO-తాడికొండ, గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, తాడికొండ మండలం, నిడుముక్కల గ్రామం, అమరావతి రోడ్డు, తాడికొండ క్రాస్ రోడ్డు దగ్గర, ప్లాట్ నం.1 వద్ద గల డోర్ నం.79/1H లో గల ఎ.2.71 సెంట్లలో ఎ.1.36 సెంట్ల విస్తీర్ణం, 553 చ.గజాలు లేదా 462.36 చ.మీటర్ల విస్తీర్ణం గల ఖాళీ భూమి యావత్తు. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.2 సైట్, పశ్చిమం: ఇతరుల ఆస్తి, ఉత్తరం: బుడ్డి భాస్కరరావు ఆస్తి, దక్షిణం: గుంటూరు నుండి అమరావతి రోడ్డు.
ఐటం నం.2: (ఆస్తి డాక్యుమెంట్ నం.లు 4994/2014 తేది:10-10-2014 మరియు 7329/2015 తేది:16-10-2015 గల సమోదిత సేల్ డీడ్‌చే కవర్ చేయబడి ఉండి మూడవ ప్రతివాది అనగా శ్రీ శివ నాగ రెడ్డికి చెందినది)
గుంటూరు జిల్లా, SRO-తాడికొండ, గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, తాడికొండ మండలం, నిడుముక్కల గ్రామం, అమరావతి రోడ్డు, తాడికొండ క్రాస్ రోడ్డు దగ్గర, ప్లాట్ నం.2 వద్ద గల డోర్ నం.79/1H లో గల ఎ.2.71 సెంట్లలో ఎ.1.36 సెంట్ల విస్తీర్ణం, 872 చ.గజాలు లేదా 729.28 చ.మీటర్ల విస్తీర్ణం గల ఖాళీ భూమి యావత్తు. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.3 నుండి 8 సైట్లు, పశ్చిమం: ప్లాట్ నం.9, ఉత్తరం: బుడ్డి భాస్కరరావు ఆస్తి, దక్షిణం: గుంటూరు నుండి అమరావతి రోడ్డు.
(నాచే స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ సీల్‌తో విశాఖపట్నంలో 22 డిసెంబర్, 2025న ఇవ్వబడినది).

సం/- (అవసరాల అనిల్) రికవరీ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

అమరావతిని ప్రజల రాజధాని అంటే బాగుండేది

కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతా మోహన్

లక్ష్మీపురం: చంద్రబాబు తెలుగు మహాసభల్లో అమరావతి దేవతల రాజధాని అని అనడం విడ్డూరంగా ఉందని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు చింతా మోహన్ అన్నారు. గుంటూరులో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తున్న నాకు మనుషులు, వాళ్ల కష్టాలు కనబడుతున్నాయే తప్ప, ఎక్కడ దేవతలు కనబడడం లేదన్నారు. ఎక్కడైనా రాజధాని నిర్మాణానికి వెయ్యి ఎకరాలు చాలని, అమరావతి రాజధాని నిర్మాణానికి లక్ష ఎకరాలు అవసరం లేదన్నారు. రాష్ట్రంలో 80 శాతం మంది ప్రజలు అమరావతి రాజధానిని కోరుకోవడం లేదన్నారు. రాజధాని ప్రాంతంలో రైతులు సంతోషంగా లేరన్నారు. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం దుర్మార్గమని విమర్శించారు. దివంగత సీపీఎం నేత హరికిషన్ సింగ్ సూర్జిత్ హృదయంలో నుంచి ఉపాధి హామీ చట్టం పుట్టిందని, దేశ స్వాతంత్ర్యం కోసం, అంటరానితనానికి వ్యతిరేకంగా మహాత్మాగాంధీ ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. దేశంలో జ్యుడీషియల్ వ్యవస్థ బలహీన పడుతోందని చెప్పారు. కోర్టులలో ఆర్థికపరమైన అంశాలు, టెండర్లు, కాంట్రాక్టులు వంటి తగాదాలపై మాత్రమే కేసులు జరుగుతున్నాయని తెలిపారు. సామాజిక న్యాయంపై ఏమాత్రం విచారణ జరగడం లేదని చెప్పారు. సమావేశంలో దళిత నాయకుడు అన్నవరపు కిషోర్ పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలను సందర్శించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు

గుంటూరు మెడికల్: జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జటోతు హుస్సేన్ నాయక్ గురువారం గుంటూరు మెడికల్ కళాశాలను సందర్శించారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి.సుందరాచారి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యునికి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. కళాశాల సిబ్బందిని పరిచయం చేశారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ యశ్వి రమణతో మాట్లాడి ఆసుపత్రిలో ఏఏ సౌకర్యాలు వున్నాయి, ఇంకా ఏమైనా సౌకర్యాలు అవసరం అని అడిగి తెలుసుకున్నారు. జీజీహెచ్‌లో ట్రాన్స్‌ప్లాంట్ థియేటర్, స్టాఫ్‌ని నియమించాలని సూపరింటెండెంట్ కమిషన్ సభ్యుని దృష్టికి తీసుకువచ్చారు. మెడికల్ కాలేజీ, పీహెచ్‌సీలు, స్కూళ్లు, హాస్టల్ సందర్శించి అవసరమైన సౌకర్యాలను తెలుసుకుని ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని కమిషన్ సభ్యులు తెలిపారు. అనంతరం మెడికల్ కళాశాల విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఎస్టీ కమిషన్ – సమస్యలు, రోస్టర్ పాయింట్ సమస్యలు, స్కూల్స్, కాలేజీలలో ఏమైనా సమస్యలు వుంటే ఎస్టీ కమిషన్‌కు తెలియజేయాలన్నారు. షెడ్యూల్ జాతులకు న్యాయం జరుగకపోతే ఇరు పార్టీలను పిలిచి సమస్యను పరిష్కరిస్తామన్నారు. కోర్టులలో సత్వర న్యాయం జరగడం లేదని, కమిషన్‌ను ఆశ్రయిస్తున్నారన్నారు. సమాజం కోసం కమిషన్ పని చేస్తుందని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు, ఎస్టీ సంఘ నాయకుల నుంచి వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ మాధవి, డాక్టర్ శ్రీధర్, కళాశాల ఉద్యోగులు, విద్యార్థులు, ఎస్టీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■6 నెలల్లో any డిగ్రీ, PG, డిప్లొమా, B.tech, BAMS, BHMS, D. ఫార్మసీ, B. ఫార్మసీ, LLB, U.G.C యూనివర్శిటీస్ నుండి పూర్తిచేయండి. ✆ 99895 30727

REAL ESTATE
■గుంటూరులో గాని గుంటూరు పరిసర ప్రాంతాలలో మీ స్థలము, పొలము, అపార్ట్‌మెంట్‌కి హైరెంజ్ అపార్ట్‌మెంట్స్ గాని విల్లాస్ ప్రాజెక్ట్ గాని, ఓపెన్ ప్లాట్స్, వెంచర్స్ గానీ డెవలప్ మెంట్‌కి అనువైనది అని మీరు అనుకుంటే మమ్మల్ని సంప్రదించండి. ఓనర్స్ మాత్రమే. Madhu infrasructure pvt limited gachibowli, hyderabad. parkvilte.in. cell: 9121286882

SERVICES
జనరేటర్ కావలెను
■జనరేటర్స్ కావలెను. 82.5kv కెపాసిటీ గల Kirloskar, Cummins, Ashok Leyland కంపెనీ మాత్రమే కావలెను. వెంటనే సంప్రదించండి: 9248711160, 9248733306

GOLD FINANCE
■బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071
■బంగారం కొనబడును. బ్యాంకులో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి తీసుకుంటాం. ✆ 8333833368

■Best Money Gold బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థల్లో తాకట్టులో ఉన్న మీ బంగారాన్ని విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. Nlr Dt. 9150011538, 9750497504

WANTED
■గుంటూరు మంగళగిరిరోడ్ లోని ప్రముఖ ఎక్స్‌పోర్ట్ కంపెనీ వారి గుంటూరు, చిన కొండ్రుపాడు, చిలకలూరిపేట పరిసర ప్రాంతాలలోని బ్రాంచెస్ నందు పనిచేయుటకు MS ఆఫీస్‌లో నాలెడ్జ్ ఉన్న కంప్యూటర్ ఆపరేటర్స్, అకౌంట్స్ డేటా ఎంట్రీ ఆపరేటర్స్, వెహికల్ ఇన్‌చార్జ్, IT Admin / IT మేనేజర్, HR డేటా ఎంట్రీఆపరేటర్స్ కావలెను. అర్హత, అనుభవం బట్టి జీతం ఇవ్వబడును. ఆసక్తి గల అభ్యర్థులు మీ పూర్తి బయోడేటాను 15 రోజులలో psshr.recruit@gmail.com మెయిల్‌కు పంపగలరు.
■Wanted B or D Pharmacy Candidates to work in a pharmacy Guntur City, pci registration mandatory. 6300975241
■గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాసు ఇన్‌ఛార్జిస్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జిస్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము: 14,000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. అర్హతలు: ఇంటర్ నుండి పి.జి వరకు వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9100069089
■Reuirements as Graphic Designer Sales, Teachers, Hardware Networking, Site Engineers, Telecallers. Q: Any Graduate. loc: AP & TG. 7799261057

■MNC, LTD కంపెనీల్లో కం॥ఆపరేటర్స్, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, సూ॥వైజర్స్, అకౌంటెంట్స్, ఆఫీస్ ఎగ్జిక్యూటివ్స్, హెల్పర్స్, జీ: 10-25వేలు. ఫోన్: 79939 76590
■Job Vacancy. Full Time, Work from home. Age : 18 - 35, Work type : Tele Caller, Team Leader 10th to Any Degree. Salary : 13,000 to 25,000, ✆7093287029
■ప్రముఖ సంస్థలో Warehouse Manager, Accountant గా పనిచేయుటకు Stock (in-out), అకౌంట్స్ మెయింటెనెన్స్ చేయగల XL, Tally లలో 2 సం॥ అనుభవం గల B.Com/ MBA అభ్యర్థులు కావలెను. ఫోన్ : 78887 32377
■ప్రముఖ Pest Control సంస్థలో పనిచేయుటకు అనుభవం ఉన్న టెక్నీషియన్ కావలెను. Ph: 9848733026

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే | ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ పేజీలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167663
7075167541

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

లారీ డ్రైవర్ల నిర్లక్ష్యం

పంట పొలాల్లో విద్యుత్ స్తంభాలను ఢీకొన్న వైనం

లారీ ఢీకొనడంతో పక్కకు ఒరిగిన విద్యుత్ స్తంభం

డ్రైవర్ల నిర్లక్ష్యం కారణంగా నేలకు ఒరిగిన విద్యుత్ స్తంభం

తాడేపల్లి రూరల్: రాజధానిలో రోజూ తిరిగే లారీ డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైవర్ల నిర్లక్ష్యంతో పంట పొలాల్లోని విద్యుత్ స్తంభాలు నేలవాలుతున్నాయి. లారీలతో స్తంభాలను ఢీకొనడంతో అవి పడిపోతున్నాయి. దీంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గురువారం పెనుమాక గ్రామంలో ఓ లారీ చేసిన బీభత్సం వల్ల ఆరు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. అప్రమత్తమైన రైతులు విద్యుత్ సబ్‌స్టేషన్‌కు ఫోన్ చేసి విద్యుత్ సరఫరా నిలిపివేయాలని తెలియజేశారు. లారీ డ్రైవర్ తెల్లవారుజామున మట్టిని అన్‌లోడ్ చేసి తిరిగి వెళుతున్న క్రమంలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద గల డొంకరోడ్డులో టిప్పర్ బాడీ లేపి వెళ్లడంతో స్తంభాలు పడిపోయాయి. అక్కడి నుంచి లారీతో డ్రైవర్ పరారవ్వడంతో రైతులు ఆ లారీని గుర్తించి విద్యుత్‌శాఖ అధికారులకు తెలియజేశారు.

లారీలతో రోజూ సమస్యే..

పెనుమాకలో చెరువు తవ్వకాలు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ వచ్చి విద్యుత్‌శాఖ అధికారులతో, రైతులతో మాట్లాడి హామీ ఇచ్చి ఆ లారీని తీసుకువెళ్లారు. రోజూ ఏదో ఒక చోట టిప్పర్ లారీలు లారీ బాడీని పైకి ఎత్తి వెళ్లడం వల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని రైతులు వాపోతున్నారు. లారీ డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేసి మద్యం తాగి వాహనం నడపవద్దని సూచించాలంటూ రైతులు కోరుతున్నారు. చెరువు తవ్వకాల పక్కనే పూలింగ్‌కు ఇవ్వని పొలాలు ఉన్నాయని, రైతులు గడ్డిమోపు ద్విచక్రవాహనంతో తీసుకువస్తున్నా టిప్పర్ డ్రైవర్లు ఆగి వెళ్లడం లేదని.. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు తెలిపారు. ఈ మధ్యకాలంలో టిప్పర్ వేగంగా రావడంతో ద్విచక్రవాహనంపై వస్తున్న ఓ రైతుకు గాయమై తీవ్ర ఇబ్బంది పడుతున్నాడని, ఆ రైతు పరిస్థితి చాలా దారుణంగా ఉందని రైతులు తెలియజేశారు. అభివృద్ధి పనులకు మేము అడ్డం కాదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదంటూ రైతులు హెచ్చరించారు.

పాఠశాలలో పనిచేయని ఆర్వో ప్లాంట్!

సురక్షిత మంచినీరు అందక విద్యార్థుల ఇక్కట్లు

పనిచేయని ఆర్వో ప్లాంట్

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధి కళ్లం అంజిరెడ్డి జిల్లా పరిషత్ పాఠశాలలోని ఆర్వో ప్లాంట్ మొరాయించిన విషయం గురువారం విద్యార్థుల ద్వారా ఆలస్యంగా వెలుగు చూసింది. సేకరించిన వివరాల ప్రకారం.. గత ప్రభుత్వ హయాంలో పాఠశాలల్లో విద్యార్థులు సురక్షితమైన మంచి నీటిని తాగేందుకు నాడు–నేడు పనుల కింద ప్రతి పాఠశాలలో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేశారు. అప్పట్లో ఆ ప్లాంట్ల మెయింటెనెన్స్‌ను ప్రభుత్వం ఆహ్లాద ఇంజినీరింగ్ కంపెనీకి ఇచ్చింది. కాగా కళ్లం అంజిరెడ్డి ఉన్నత పాఠశాలలోని ఆర్వో ప్లాంట్ గత రెండు నెలల నుంచి పనిచేయడం లేదు. సదరు కాంట్రాక్టర్ మరమ్మతులు చేయడానికి రాకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 800 మంది విద్యార్థులు పాఠశాలలో ఉన్నారు. ఆర్వో ప్లాంట్ పనిచేయకపోవడంతో విద్యార్థులు చుట్టుపక్కల గల బోరు పంపుల్లోని నీటిని, రోడ్డు పక్కన ఉండే మున్సిపల్ ట్యాపుల్లో నీటిని తాగుతున్నారు. ఉపాధ్యాయులు ఆర్వో ప్లాంట్ పనిచేయడం లేదని కాంట్రాక్టర్‌కు, ఉన్నతాధికారులకు తెలియజేశారు.

కార్మికుల కష్టాన్ని దోచుకోవడం అన్యాయం

దీక్షా శిబిరం వద్ద కార్మికులతో మాట్లాడుతున్న నాయకులు

తాడేపల్లి రూరల్: ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల కష్టాన్ని యాజమాన్యం దోచుకోవడం అన్యాయమని యూనియన్ నాయకులు కె.స్టీవెన్ అన్నారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా స్టీవెన్ మాట్లాడుతూ.. దాదాపు 30 ఏళ్ల క్రితం సిమెంట్ ఫ్యాక్టరీకి యాజమాన్యం అక్రమంగా లాకౌట్ ప్రకటించిందని, ఆ నాటి కార్మికులు తమకు రావాల్సిన బకాయిల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. కార్మికులు దీక్షలు ప్రారంభించి 401 రోజులు అయ్యాయని.. నేటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని విమర్శించారు. మంత్రి నారా లోకేష్ కార్మికుల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. దీక్షల్లో మహిళలు శారద, సువర్ణకుమారి, శారమ్మ, రమాదేవి, కూర్చున్నారు. కార్యక్రమంలో నాయకులు సుభాని, టి.నాగేశ్వరరావు, డి.నాగేశ్వరరావు, అంకయ్య, ఆశీర్వాదం, యహోషువా, హగ్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాజధానిలో నాబార్డు బృందం పర్యటన

తాడికొండ: రాజధానిలో గురువారం జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు నాబార్డు డీజీఎం అబువు రాజన్ పర్యటించారు. రాజధానిలో అభివృద్ధికి నాబార్డు సంస్థ గతంలో రూ.7,387.70 కోట్ల ఆర్థిక సహకారం ప్రకటించిన నేపథ్యంలో ఈ నిధులు కొంత మేర రాష్ట్ర ప్రభుత్వానికి విడుదలయ్యాయి. ఏపీ సీఆర్డీయే, ఏడీసీఎల్ ఆధ్వర్యంలో రాజధానిలో తొమ్మిది ప్రాజెక్టులకు పనులు చేపట్టినందున ఆయా పనులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారని సీఆర్డీయే అధికారులు తెలిపారు. పలువురు అధికారులు ఆయనకు ప్రాజెక్టులను వివరించారు.

తుళ్లూరులో డీఈవో సలీం బాషా పర్యటన

మధ్యాహ్న భోజనం తనిఖీ చేస్తున్న డీఈవో సలీం బాషా

తాడికొండ: తుళ్లూరు మండలంలో జిల్లా విద్యాశాఖ అధికారి సలీం బాషా గురువారం పర్యటించారు. మండల పరిధిలోని మండల పరిషత్, జిల్లాపరిషత్ హెచ్ఈ మోడల్ స్కూళ్లను, రాయపూడిలోని జెడ్పీ హైస్కూల్, ఎంపీపీ ఉర్దూ, ఎంపీపీ మెయిన్ మోడల్ పాఠశాలలను ఆయన పరిశీలించారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ గురించి వాకబ్ చేసి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణ సాధించడానికి అవసరమైన తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనం తనిఖీ చేసి నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారులు అజయ్‌కుమార్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ డైరెక్టర్‌కు సత్కారం

తెనాలి: స్థానిక యాక్టివ్ లైఫ్ రిహాబిలిటేషన్ హాస్పిటల్‌లో బుధవారం రాత్రి ది తెనాలి ఫిజియోథెరపీ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్ బాధ్యతలను స్వీకరించిన బండారు రవికాంత్‌ను ఈ సమావేశంలో సత్కరించారు. తెనాలి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించటం, జనసేన పార్టీలో చేసిన కృషికి తగిన గౌరవం లభించిందని సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కిమ్స్ హాస్పటల్ డాక్టర్ అనిల్‌కుమార్, అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కంభం వెంకటకుమా ర్, కార్యదర్శి డాక్టర్ కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

భిక్షాటన రహిత సమాజమే ధ్యేయం

మాట్లాడుతున్న ఫౌండేషన్ డైరెక్టర్ వంశీరెడ్డి

మంగళగిరి టౌన్: భిక్షాటన రహిత సమాజాన్ని సృష్టించడమే భారత్ కేర్స్ లైఫ్‌లైన్ ఫౌండేషన్ ధ్యేయమని ఫౌండేషన్ డైరెక్టర్ వంశీరెడ్డి పేర్కొన్నారు. మంగళగిరి పట్టణంలో పలు ప్రాంతాల్లో ఫౌండేషన్ సభ్యులు భిక్షాటన చేసే వారిని గుర్తించి గురువారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీరెడ్డి మాట్లాడుతూ.. భిక్షాటన నిషేధ చట్టం అమలులో భాగంగా భారత్ కేర్స్ లైఫ్‌లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మంగళగిరిలో ఈనెల 6 నుంచి 10వ తేదీ వరకు సర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే స్థానిక లక్ష్మీ నరసింహస్వామి ఆలయం ఎదుట భిక్షాటన చేస్తున్న వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చామని, గండాలయపేటలో సర్వేచేశామని, అక్కడ నివసిస్తున్న ఎంతో మంది పేదలకు ఆధార్, రేషన్ కార్డులు లేవని పేర్కొన్నారు. సేకరించిన పూర్తి వివరాలను కలెక్టర్‌కు నివేదిస్తామన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ కె.ఆదాం, ఎగ్జిక్యూటివ్‌లు పృథ్వీరాజ్, ఉమర్, సుభాష్, అవినాష్, హర్ష, గోపి తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో హుండీ లెక్కింపు

వార్షిక ఆదాయం రూ.10,15,395లు

మంగళగిరి టౌన్: మంగళగిరి పట్టణంలో వేంచేసియున్న శ్రీ గంగా భ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం భక్తులు సమర్పించిన కానుకల హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. 2024 డిసెంబరు 30వ తేదీ నుంచి 2026 జనవరి 8వ తేదీ వరకు భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించినట్లు ఆలయ ఈవో గోపి తెలిపారు. రూ.10,15,395లు ఆదాయం వచ్చిందని.. గుంటూరు డివిజన్ దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఈవో సునీల్ కుమార్, నూతక్కి గ్రూప్ దేవస్థానాల ఈవో విజయలక్ష్మి పర్యవేక్షించినట్లు గోపి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కోటేశ్వరరావు, సభ్యులు, ఆలయ సిబ్బంది, పలువురు అధికారులు పాల్గొన్నారు.

అప్పలరాజుపై పీడీయాక్ట్ ఉపసంహరించాలి

నిరసన కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు

తాడేపల్లి రూరల్: అనకాపల్లి రైతు సంఘం నాయకులు అప్పలరాజుపై పెట్టిన పీడీ యాక్ట్‌ను ఉపసంహరించుకోవాలని ఏపీ వ్యవసాయ కార్మిక, కౌలు రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. తాడేపల్లి రూరల్ పరిధి వడ్డేశ్వరంలో నిరసన కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యాంగానికి విరుద్ధంగా పాలన సాగిస్తోందని విమర్శించారు. ప్రజా సమస్యలపై పోరాడే అప్పలరాజుపై పీడీ యాక్ట్ పెట్టడం దుర్మార్గమని మండిపడ్డారు. ఈనెల 12వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘాల నాయకులు వి.వెంకటేశ్వర్లు, మాగంటి హరిబాబు, సుబ్బారావు, శివనాగరాణి, రాధాకృష్ణ, అప్పారావు, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

మానవ వనరుల అభివృద్ధికి ముందడుగు

తాడికొండ: రాజధాని అమరావతిలోని ఐనవోలు, మందడంలో మానవ వనరులు, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేయాలనే శిక్షణ కార్యక్రమానికి ఏపీసీఆర్డీయే, ఏపీ మానవ వనరుల అభివృద్ధి సంస్థల మధ్య గురువారం ఒప్పందం జరిగింది. తుళ్లూరు మండలం మందడం సబ్ జిరిస్ట్రారు కార్యాలయంలో జరిగిన ఒప్పందం ప్రకారం మానవ వనరుల అభివృద్ధి సంస్థ కింద అమరావతిలో 10 ఎకరాల భూమిని ఏపీ సీఆర్డీయే కేటాయించింది. మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జి.శ్రీనివాసులు మాట్లాడుతూ.. అమరావతిలో కార్యాలయ ఏర్పాటు ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాభివృద్ధి, వికాసం సాధ్యమవుతోందన్నారు. ఈ సందర్భంగా ఒప్పంద పత్రాలను ఏపీసీఆర్డీయే జాయింట్ డైరెక్టర్ వి.డేవిడ్‌రాజు, సబ్‌రిజిస్ట్రార్ సీహెచ్ రాంబాబు, ఏపీహెచ్ఆర్డీఏ అధికారులకు అందజేశారు.

మంగళగిరిలో ఆక్వా పల్స్ ఆవిష్కరణ

ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

మంగళగిరి టౌన్: ఆక్వా రైతులకు ఆధునిక సాంకేతిక పరిష్కారాలు అందించాలనే ఉద్దేశంతో అడ్వాన్స్‌డ్ సెన్సార్స్, ఏఐ స్టార్టప్ సంస్థ రూపొందించిన 'ఆక్వా పల్స్' ఉత్పత్తులను గురువారం మంగళగిరిలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్(ఆర్‌టీఐహెచ్)లో ఆవిష్కరించారు. సంస్థ వ్యవస్థాపకులు, సీఈవో చంద్ర ఆదిత్య ముఖ్యఅతిథిగా హాజరై ఉత్పత్తులను విడుదల చేశారు. చంద్ర ఆదిత్య మాట్లాడుతూ.. ఏఐ, ఐవోటీ ఆధారిత ఆక్వా పల్స్ పరికరం ద్వారా నీటి నాణ్యత, చేపల ఆరోగ్యం, వృద్ధి వంటి కీలక అంశాలను నిరంతరం పర్యవేక్షించవచ్చని తెలిపారు. ఈ పరికరం సుమారు 16 ముఖ్యమైన పారామితులను కొలిచే సామర్థ్యం కలిగి ఉండడంతో ఆక్వా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని నష్టాలను తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ మత్స్యశాఖ కమిషనర్ రామ శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. రైతులు వినియోగించే సాంకేతికత ఆర్థికంగా అందుబాటులో ఉండడం అత్యంత అవసరమని అన్నారు. రైతులకు భారం కాకుండా లాభం చేకూర్చే టెక్నాలజీలకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ సహ చైర్మన్ ఆనం వెంకటరమణరెడ్డి మాట్లాడుతూ.. ఆక్వారంగ అభివృద్ధికి దోహదపడే సాంకేతిక ఆవిష్కరణలు స్వాగతించదగినవి అన్నారు. ప్రస్తుత ఆక్వా కల్చర్ రంగంలో ఉన్న సాంకేతిక అడ్డంకులను అధిగమించేందుకు ఏఐ, ఐవోటీ పరికరం ఎంతగానో దోహదపడుతుందన్నారు. అనంతరం చేపల ఆరోగ్యం, వృద్ధి, వ్యాధుల నియంత్రణకు సంబంధించిన శాస్త్రీయ అంశాలపై మత్స్యశాఖ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పి.రామమోహనరావు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ లాల్ మొహమ్మద్, పరిశ్రమల నిపుణులు, ఆక్వా రైతులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

కళాశాలలో ప్రారంభమైన యువజనోత్సవాలు



మంగళగిరి టౌన్: పట్టణంలోని వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని గురువారం యువజనోత్సవాలు ప్రారంభమయ్యాయి. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దామర్ల వెంకట నరసింహం మాట్లాడుతూ.. యువజనోత్సవాలు రెండు రోజుల పాటు జరుగనున్నాయని, మొదటి రోజు సీకే జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు జరిగాయన్నారు. రెండో రోజు శుక్రవారం కూడా ముగ్గుల పోటీలు జరుతాయని ఈ పోటీలలో విద్యార్థులు పాల్గొన్న యువజనోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ ప్రెసిడెంట్ చంద్రమోహన్, ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తెనాలి పట్టణాభివృద్ధికి చర్యలు

మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక

తెనాలిఅర్బన్: పట్టణ అభివృద్ధికి చర్యలు తీసు కుంటున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పేర్కొన్నారు. 29వ వార్డు కుమార్ కాలనీలోని నూతనంగా నిర్మించనున్న సీసీ కాల్వల నిర్మాణ పనులకు ఆమె గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని అనేక వార్డుల్లో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మున్సిపల్ ఇంజనీర్ టి.శ్రీకాంత్ మాట్లాడుతూ రూ.11.70 లక్షలతో సీసీ కాల్వ ల నిర్మాణ పనులు చేస్తున్నట్లు చెప్పారు. ఎక్క డ నాణ్యత లోపం లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో డీఈ శ్రీనివాసులు, ఏఈ కళ్యాణ్, వైఎస్సార్‌సీపీ నాయకులు తాడిబోయిన రమేష్,పాల్గొన్నారు.

భార్య హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు

తెనాలిరూరల్: భార్య హత్య కేసులో భర్తకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలం ఆముదాలపల్లికి చెందిన నర్రా రమాదేవిని ఆమె భర్త నాగరాజు అలియాస్ దిబ్బడు 2022 డిసెంబరు 3న హత్య చేశాడు. కేసు గురువారం విచారణకు రావడంతో సాక్ష్యాధారాలను పరిశీలించిన 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి డి.శ్రీనివాసులు నిందితుడు నాగరాజుకు యావజ్జీవ కారాగార శిక్ష, రూ. 2 వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో రెండు నెలల జైలు శిక్ష అనుభవించాలన్నారు.

క్లుప్తంగా

12న ఉచిత కంటి వైద్య శిబిరం

ఫిరంగిపురం: మండల కేంద్రంలోని ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లో సోమవారం శంకర కంటి ఆసుపత్రి(పెదకాకాని), చిగురు ఆంధ్ర ఫౌండేషన్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వి.శివసుబ్రహ్మణ్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. అవసరమైన వారికి మందులు అందజేస్తారని చెప్పారు. శిబిరానికి వచ్చేవారు ఆధార్, ఓటర్, ఆరోగ్యసేవ కార్డు, కుటుంబ సభ్యుల ఫోన్ నంబరు తమ వెంట తెచ్చుకోవాలని వివరించారు.

జీవ ఎరువులతో విత్తన శుద్ధి

ఫిరంగిపురం: జీవ ఎరువులతో విత్తన శుద్ధి తప్పనిసరి అని వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్నారు. మండలంలోని పలు గ్రామాల రైతులతో వ్యవసాయ సిబ్బంది విజ్ఞాన యాత్రా ఘంటసాల వ్యవసాయ పరిశోధన స్థానానికి గురువారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మినుము వంగడాలు, కోళ్ల పెంపకం, మేకల పెంపకం, వివిధ పంటలు పండించే నూతన విధానాలపై వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు రేవతి, ఎం.వెంకట లక్ష్మి, సుధారాణి, జి.నవీన్, ఏవో వాసంతిలు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అందుకోవచ్చు

తాడేపల్లి రూరల్: క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నత శిఖరాలు అందుకోవచ్చని తాడేపల్లి తహసీల్దార్ సీతారామయ్య విద్యార్థులకు సూచించారు. గురువారం తాడేపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సీతారామయ్య 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రసాద్, అబ్రహం, అప్పారావు, శ్రీకాంత్, వీరాంజనేయులు, రమణారెడ్డి, యోగానంద, ఆర్.శ్రీనివాసరావు, అన్సర్ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్‌లోని పెనుమాక వందేమాతరం జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, న్యూట్రిన్ ఫుడ్‌ను గురువారం స్థానిక టీడీపీ నాయకులు అందజేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 10వ తరగతి విద్యార్థులకు విద్యాజ్యోతి స్టడీమెటీరియల్, 136 మంది విద్యార్థులకు న్యూట్రిన్ ఫుడ్ అందజేశామని తెలిపారు. విద్యార్థులు స్టడీమెటీరియల్‌ను వినియోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకుల కొల్లి శేషు, వీరేంద్రనాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపు తెనాలిలో భక్తి సినీ సంగీత విభావరి

తెనాలిటౌన్: పట్టణ బోసురోడ్డులోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థాన ప్రాంగణంలో అభ్యుదయ కళాసమితి, వివిధ సంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన భక్తి సినీ సంగీత విభావరి పెరుగుతుందని నిర్వాహకులు శివనాగమల్లేశ్వరరావు తెలిపారు. స్థానిక గాంధీనగర్‌లోని ఇస్కఫ్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. శనివారం సాయంత్రం 5.30 గంటలకు సంగీత విభావరి ప్రారంభమవుతుందని చెప్పారు.



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సత్తెనపల్లి బ్రాంచ్ (00915), సత్తెనపల్లి, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522403

స్వాధీనత ప్రకటన

(APPENDIX-IV) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002
రూల్ 8(1) ననుసరించి (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సత్తెనపల్లి బ్రాంచ్, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి తేది.22.10.2025 నాటికి ABL A/c No.37915262455 కు రూ.11,01,295/- (అక్షరాల పదకొండు లక్షల ఒక వెయ్యి రెండు వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే) మరియు KCC A/c No.43182958624 కు రూ.3,33,309/- (అక్షరాల మూడు లక్షల ముప్పై మూడు వేల మూడు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే) మొత్తం రెండు లోన్‌లు కలిపి బకాయి రూ.14,34,604/- (అక్షరాల పద్నాలుగు లక్షల ముప్పై నాలుగు వేల ఆరు వందల నాలుగు రూపాయలు మాత్రమే) కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీతో ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత : శ్రీ వల్లెపోలు ప్రభుదాస్, తండ్రి : రాఘవయ్య, డోర్ నెం.2-92, ఎర్రగుంట్లపాడు గ్రామం, ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా-522403. హామీదారు : శ్రీమతి వల్లెపోలు ధన లక్ష్మి, భర్త : ప్రభుదాస్, డోర్ నెం. 2-92, ఎర్రగుంట్లపాడు గ్రామం, ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా-522403 వారిని కోరుతూ తేది.22.10.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారు సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 నందలి రూల్ 8 & 9 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది 03.01.2026 న లాంఛనాత్మకంగా స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీత/హామీదారు & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా తేది.22.10.2025 నాటికి రూ.14,34,604/- (అక్షరాల పద్నాలుగు లక్షల ముప్పై నాలుగు వేల ఆరు వందల నాలుగు రూపాయలు మాత్రమే) తరువాతి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సత్తెనపల్లి బ్రాంచ్, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి సబ్-జిల్లా, ఫిరంగిపురం మండలం, ఎర్రగుంట్లపాడు గ్రామం, వేణుగోపాలస్వామి గుడి దగ్గర, డి నెం.104-1 నందు విస్తీర్ణం 313 చ॥గజలు లేదా 262.92 చ॥మీ॥లులోని ఖాళీ స్థలంతో పాటు ఆర్‌సీసీ రూఫ్ రెసిడెన్షియల్ భవనం నిర్మాణంతో కలదు. రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.803/2007, తేది.08.02.2007 ప్రకారం శ్రీమతి వల్లెపోలు ధనలక్ష్మి, భర్త : ప్రభుదాస్ గారికి చెందినది. హద్దులు : తూర్పు : కుంభ జగన్నాథం గారి ఆస్తి - 53'.0", దక్షిణం : పాలపర్తి వెంకటస్వామి గారి ఆస్తి - 53'.0", పడమర : తోట సుబ్బారావు గారి ఆస్తి - 53'.0", ఉత్తరం : రోడ్డు - 53'.0".

తేది : 03.01.2026 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : సత్తెనపల్లి — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టాక్ మార్కెట్లు

(తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సూచీ	మార్పు	ముగింపు
సెన్సెక్స్ ▽	780	84,181
నిఫ్టీ ▽	264	25,877

విదేశీ సూచీలు

సూచీ	విలువ		మార్పు
నాస్‌డాక్	23,469	▽	114
డోజోన్స్	49,341	△	345
ఎఫ్‌టీఎస్‌ఈ 100	10,038	▽	10
డాక్స్	25,198	△	76
షాంఘై	4,083	▽	3
నికాయ్	51,117	▽	845

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	89.40	90.42
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	119.60	122.56
€	యూరో	ఎస్‌బీఐ	103.60	106.43
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	56.69	58.08
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	57.91	61.80
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	67.77	71.50
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	23.11	24.62
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	23.62	24.88
¥	చైనా యువాన్	థామస్‌కుక్	12.02	13.84

అప్‌గ్రాడ్–అన్‌అకాడెమీ డీల్ రద్దు

వేల్యుయేషన్‌పై అభ్యంతరాలతో క్యాన్సిల్

న్యూఢిల్లీ: అన్‌అకాడెమీ కొనుగోలుకు సంబంధించిన డీల్‌ను ఎడ్‌టెక్ సంస్థ అప్‌గ్రాడ్ రద్దు చేసుకుంది. వేల్యుయేషన్‌పై అభ్యంతరాలతో పాటు వ్యాపారపరంగా వివిధ సవాళ్లు కూడా ఇందుకు కారణమని సంబంధిత వర్గాలు తెలిపాయి. 'కొనుగోలు చర్చలు ప్రారంభమైనప్పుడు వ్యవస్థాపకులు కంపెనీ వేల్యుయేషన్‌ని 290 మిలియన్ డాలర్లుగా (సుమారు రూ. 2,650 కోట్లు) లెక్కగట్టారు. అయితే 280 మిలియన్ డాలర్లకు కొన్నా కూడా అన్‌అకాడెమీ వ్యాపారపరంగా చాలా సవాళ్లున్నాయని అప్‌గ్రాడ్ గుర్తించింది. అందుకే డీల్‌ను రద్దు చేసుకుంది' అని వివరించాయి. పైస్థాయిలో కీలక సిబ్బంది నిష్క్రమణలు కూడా హెచ్చరిక సంకేతాలుగా మారినట్లు పేర్కొన్నాయి. పోటీ తీవ్రమవుతుండటం వల్ల అన్‌అకాడెమీ వ్యాపారం తగ్గుతోందని గుర్తించిన అప్‌గ్రాడ్, కొనుగోలు విషయంలో మనసు మార్చుకున్నట్లు తెలిపాయి. మరోవైపు, వేల్యుయేషన్‌పై భిన్నాభిప్రాయాల కారణంగా డీల్ విషయంలో ముందుకెళ్లడం లేదని అప్‌గ్రాడ్ సహ వ్యవస్థాపకుడు రోనీ స్క్రూవాలా తెలిపారు. 2021లో అన్‌అకాడెమీ వేల్యుయేషన్ ఏకంగా 3.4 బిలియన్ డాలర్ల స్థాయిని తాకింది. ప్రస్తుతం అందులో 90 శాతానికి పడిపోయింది.

రూ. 8 లక్షల కోట్ల సంపద ఆవిరి

సెన్సెక్స్ 780 పాయింట్ల పతనం

26,000 దిగువకు నిఫ్టీ • వెంటాడిన వాణిజ్య ఉద్రిక్తత
బ్లూచిప్ షేర్లలో అమ్మకాలు • నాలుగోరోజూ నష్టాలే

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్ నాలుగో రోజు నష్టపోయింది. అన్ని రంగాల షేర్లలో విక్రయాలు సెన్సెక్స్ 780 పాయింట్లు నష్టపోయి 84,181 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 264 పాయింట్లు కోల్పోయి 25,877 వద్ద నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు అందుకున్న సూచీలు ఉదయమే బలహీనంగా మొదలయ్యాయి. రోజంతా నష్టాల్లోనే ట్రేడయ్యాయి. ఒకదశలో సెన్సెక్స్ 851 పాయింట్లు క్షీణించి 84,110 వద్ద, నిఫ్టీ 282 పాయింట్లు కోల్పోయి 25,858 వద్ద ఇంట్రాడే కనిష్టాలు నమోదు చేశాయి.

నష్టాలు ఎందుకుంటే: రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌తో సహా పలు దేశాలపై సుంకాలను 500% పెంచే ద్వైపాక్షిక (బైపార్టిసన్) ఆంక్షల బిల్లుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదం తెలిపారు. ఇప్పటికే భారత్‌పై టారిఫ్‌ను 50 శాతానికి పెంచుతామంటూ హెచ్చరికలు జారీ చేసిన సంగతి తెలిసిందే. భౌగోళిక–రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయ ఈక్విటీ మార్కెట్లు నష్టాల బాట పట్టాయి. అధిక వెయిటేజీ కలిగిన షేర్లు రిలయన్స్ ఇండస్ట్రీస్(–2.25%), ఎల్‌అండ్‌టీ(–3.35%), టీసీఎస్(–3%), ఇన్ఫోసిస్(–1.50%) నష్టపోయి సూచీల పతనాన్ని ఖాయం చేశాయి.

- స్టాక్ మార్కెట్ భారీ పతనంతో ఒక్కరోజులో రూ.8 లక్షల కోట్ల సంపద హరించుకుపోయింది. దీంతో ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలోని కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.472 లక్షల కోట్లకు దిగివచ్చింది.
- బీఎస్‌ఈ ఇండెక్సుల్లో మెటల్ 3.34%, ఆయిల్ అండ్ గ్యాస్ 3.15%, విద్యుత్ 2.92%, ఇంధన 2.64% క్షీణించాయి. .
- క్యాపిటల్ గూడ్స్ షేర్లు 12% వరకూ క్షీణించాయి. బీహెచ్‌ఈఎల్ 10%, హిటాచీ ఎనర్జీ 6%, ఏబీబీ 5%, ఐనాక్స్ విండ్, సిమెన్స్, సుజ్లాన్ ఎనర్జీ, టిటాఘర్ రైల్, ఎల్‌అండ్‌టీ4–3% పతనయ్యాయి.

స్మార్ట్ స్కిల్స్..స్మార్ట్ హైరింగ్

జీసీసీల జాబ్ మంత్రం

- 2026లో 120 సెంటర్ల ఏర్పాటు
- 40,000కు పైగా ఉద్యోగాల కల్పన
- ఇన్నోవేషన్ హబ్‌లుగా కార్యకలాపాలు

సాక్షి, బిజినెస్‌డెస్క్

కొత్త ఏడాదిలో దేశీయంగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీ) ఉద్యోగుల నియామకాలకు సంబంధించి రాశి కన్నా వాసికే ప్రాధాన్యమివ్వనున్నాయి. పేరుకి పెద్ద సంఖ్యలో రిక్రూట్ చేసుకోవడం కాకుండా ప్రధానంగా కృత్రిమ మేధ (ఏఐ), క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ తదితర విభాగాల్లో నైపుణ్యాలున్న వారినే నియమించుకోవడంపై దృష్టి పెట్టనున్నాయి. సిబ్బంది సంఖ్యను ఊరికే పెంచుకోవడం కన్నా ఆయా విభాగాల్లో సామర్థ్యాలున్న వారినే మరింతగా తీసుకోవాలని భావిస్తున్నాయి. ఉద్యోగాల కల్పన తీరుతెన్నులను ఈ ధోరణులు ప్రభావితం చేస్తాయని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం భారత్‌లో 1,800 జీసీసీలు ఉండగా, వాటిలో సుమారు 1.04 కోట్ల మంది ఉద్యోగులు ఉన్నారు. ఇతర రంగాలతో పోలిస్తే వారి జీతభత్యాలు 25–30 శాతం అధికంగా ఉంటున్నాయి. కొత్త ఏడాదిలో 120 పైచిలుకు మధ్య స్థాయి జీసీసీలు ఏర్పాటవుతాయని టీమ్‌లీజ్ వర్గాలు తెలిపాయి. ఇవి కొత్తగా సుమారు 40,000 వరకు ఉద్యోగాలను కల్పించవచ్చని వివరించాయి. భారీ జీసీసీల్లో దాదాపు 90 శాతం సెంటర్లు ప్రస్తుతం ఇన్నోవేషన్ హబ్‌లుగా కార్యకలాపాలు సాగిస్తున్నాయని తెలిపాయి.

కొత్త ఏడాదిలో ఐటీ హైరింగ్ అప్..

కొత్త సంవత్సరంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో మొత్తం మీద హైరింగ్ 12–15 శాతం పెరగవచ్చని ఐటీ స్టాఫింగ్ సంస్థ క్వెస్ కార్ప్ అంచనా వేస్తోంది. జీసీసీల్లో ఏఐ ఇంజనీరింగ్, క్లౌడ్ ప్లాట్‌ఫాంలకి డిమాండ్ నెలకొనడం ఇందుకు కారణమని పేర్కొంది. మరోవైపు, కొత్తగా రాబోయే వాటితో పాటు ఇప్పుడున్న జీసీసీలు కూడా విస్తరణ చేపట్టనున్నాయని ఏఎన్ఎస్ఆర్ అంచనా వేసింది. నూతన సంవత్సరంలో 80–110 కొత్త జీసీసీలు రావొచ్చని, 2,00,000కు పైగా ఉద్యోగాలు కల్పించవచ్చని తెలిపింది. పరిశ్రమ ఏటా 12–15 శాతం వృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఆదాయాలు 75 బిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని పేర్కొంది. జీసీసీల్లో నియామకాలకు సంబంధించి వెళ్లిపోయిన ఉద్యోగుల స్థానాలను భర్తీ చేసుకోవడానికి చేపట్టే హైరింగ్ వాటా ఎక్కువగా ఉండొచ్చని నిపుణులు తెలిపారు. 2025లో నికరంగా 1,50,000 మందిని తీసుకోగా, 2026లో మరో 2,00,000 మందిని తీసుకోవచ్చని వివరించారు. అట్రిషన్ రేటు (ఉద్యోగుల వలసలు) 14–18 శాతం ఉంటోందని పేర్కొన్నారు. దీన్ని బట్టి చూస్తే జీసీసీల్లో స్థూల నియామకాలు 5,00,000 స్థాయికి చేరొచ్చని వివరించారు.

ద్వితీయ శ్రేణి నగరాలు కీలకం..

జీసీసీ విస్తరణ ప్రణాళికల్లో ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. ఈ ఏడాది ఐటీ నియామకాల్లో 13–15 శాతం వాటా వీటిది ఉంటుందని భావిస్తున్నారు. దీనితో కొత్త నిపుణులు లభించడంతో పాటు వ్యయాలు మరీ పెరగకుండా చూసుకోవడానికి కూడా కంపెనీలకు వెసులుబాటు లభిస్తుందని విశ్లేషకులు తెలిపారు. ఇప్పటికే 7 శాతం జీసీసీలు ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో సెంటర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆయా మార్కెట్లలో జాబ్ పోస్టింగ్స్ వార్షికంగా 20 శాతం మేర పెరిగినట్లు పేర్కొన్నారు. నిర్వహణ వ్యయాలు 20–30 శాతం తక్కువగా ఉండటంతో కొచ్చి, కోయంబత్తూర్, జైపూర్, ఇండోర్, మంగళూరు లాంటి నగరాలు ప్రత్యామ్నాయాలుగా ఎదుగుతున్నాయని వివరించారు.

'సాక్షి ప్లస్' ఈ-పేపర్‌లో ..
అప్రెంటిస్‌షిప్ పట్ల మహిళల్లో ఆసక్తి | భారత్ కోకింగ్ కోల్‌కు యాంకర్ నిధులు

కొండ దిగిన వెండి

రూ. 12,500 పతనం • పసిడి రూ. 900 డౌన్

న్యూఢిల్లీ: అంతర్జాతీయంగా బలహీన సంకేతాల నేపథ్యంలో ట్రేడర్లు లాభాల స్వీకరణకు దిగడంతో దేశీయంగా వెండి రేటు భారీగా పతనమైంది. ఆలిండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో కిలో వెండి ధర రూ. 12,500 క్షీణించి రూ. 2,43,500కి చేరింది. అటు 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం ధర కూడా పది గ్రాములకు రూ. 900 తగ్గి రూ. 1,40,500కి పరిమితమైంది. అంతర్జాతీయ మార్కెట్లలో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకి (31.1 గ్రాములు) 29.65 డాలర్లు క్షీణించి 4,426.91 డాలర్లకు తగ్గింది. వెండి రేటు కూడా (ఔన్సుకి) 2.51 డాలర్లు తగ్గి 75.67 డాలర్లకు దిగి వచ్చింది. మరోవైపు, దేశీయంగా ఫ్యూచర్స్ మార్కెట్లో పసిడి, వెండి ధరలు క్షీణించాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో 10 గ్రాముల పసిడి ఫిబ్రవరి కాంట్రాక్టు రూ. 896 తగ్గి రూ. 1,37,113 వద్ద ట్రేడయ్యింది. కిలో వెండి మార్చి కాంట్రాక్టు రూ. 7,365 మేర క్షీణించి (సుమారు 2.94 శాతం) రూ. 2,43,240 వద్ద ట్రేడయ్యింది. గత రెండు సెషన్లలో వెండి ధరలు రూ. 16,452 (దాదాపు 6.33 శాతం) మేర తగ్గాయి. అటు అంతర్జాతీయంగా కామెక్స్ ఫ్యూచర్స్ మార్కెట్లో ఔన్సు (31.1 గ్రాములు) పసిడి ఫిబ్రవరి కాంట్రాక్టు 29.70 డాలర్లు తగ్గి 4,432.80 డాలర్ల వద్ద ట్రేడయ్యింది. అటు వెండి మార్చి కాంట్రాక్టు రేటు సైతం 2.20 డాలర్లు క్షీణించి 75.41 డాలర్లకి తగ్గింది.

స్టార్టప్‌ల కోసం క్రెస్ట్ ఇన్‌క్యుబేషన్ సెంటర్

హైదరాబాద్: గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో స్టార్టప్‌లకు ఊతమిచ్చే దిశగా కాకతీయ శాండ్‌బాక్స్ కింద ప్రముఖ ఎంట్రప్రెన్యూర్ కన్వల్ రేఖీ 'క్రెస్ట్ సెంటర్'ని నిజామాబాద్‌లో ప్రారంభించారు. 2030కల్లా 500 పైచిలుకు స్టార్టప్‌లకు, 10,000 మంది విద్యార్థులు ఎంట్రప్రెన్యూర్లుగా ఎదిగేందుకు అవసరమైన తోడ్పాటు అందించనున్నట్లు వివరించారు. కన్వల్ రేఖీ రూరల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ అండ్ స్టార్టప్ సెంటర్ (క్రెస్ట్)లో కో–వర్కింగ్ స్పేస్‌లు, మేకర్స్ ల్యాబ్, ఎక్స్‌పో ఏరియాలు మొదలైనవి ఉంటాయి. రాష్ట్రం, జాతీయ స్థాయిలో సమ్మిళిత వృద్ధికి ఇలాంటి ప్రాంతీయ ఇన్నోవేషన్ హబ్‌లు గణనీయంగా తోడ్పడతాయని కాకతీయ శాండ్‌బాక్స్ వ్యవస్థాపకులు సియెరా అట్లాంటిక్ ఫౌండర్ రాజు రెడ్డి, రెడ్‌బస్ ఫౌండర్ ఫణీంద్ర సామ తెలిపారు.

సాక్షి స్పోర్ట్స్

సహజ ముందంజ

అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య డబ్ల్యూ75 టోర్నీలో భారత మహిళల టెన్నిస్ నంబర్‌వన్, తెలంగాణ ప్లేయర్ సహజ యామలపల్లి క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. థాయ్‌లాండ్‌లోని నొంతాబురి పట్టణంలో ఈ టోర్నీ జరుగుతోంది. గురువారం జరిగిన సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 378వ ర్యాంకర్ సహజ 6-3, 7-5తో థాయ్‌లాండ్‌కు చెందిన అన్చిసా చాంటాపై గెలుపొందింది. 1 గంట 54 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ మూడు ఏస్‌లు సంధించి, ఒక డబుల్ ఫాల్ట్ చేసింది. తన సర్వీస్‌ను మూడుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను ఐదుసార్లు బ్రేక్ చేసింది. తొలి సర్వీస్‌లో 23 పాయింట్లు గెలిచిన భారత యువతార, రెండో సర్వీస్‌లో 18 పాయింట్లు సొంతం చేసుకుంది. క్వార్టర్ ఫైనల్లో లీసా పిగాటో (ఇటలీ)తో సహజ తలపడుతుంది. ఇదే టోర్నీ డబుల్స్ విభాగం క్వార్టర్ ఫైనల్లో రుతుజా భోస్లే (భారత్)–వుమ వాంగ్ జెంగ్ (చైనా) జోడీ 6-3, 6-3తో క్యోకా ఒకమురా (జపాన్)–పీంగ్‌టార్న్ ప్లిపుయెచ్ (థాయ్‌లాండ్) జంటపై గెలిచింది.

తిలక్ వర్మకు శస్త్రచికిత్స

న్యూజిలాండ్‌తో తొలి మూడు టి20లకు దూరం

న్యూఢిల్లీ: భారత క్రికెటర్, హైదరాబాద్ బ్యాటర్ ఠాకూర్ తిలక్ వర్మ అనూహ్యంగా అనారోగ్యానికి గురయ్యాడు. పొత్తి కడుపునకు సంబంధించిన సమస్య కారణంగా అతను తీవ్ర నొప్పితో బాధపడ్డాడు. దాంతో అత్యవసరంగా తిలక్‌కు శస్త్ర చికిత్స నిర్వహించారు. విజయ్ హజారే ట్రోఫీ టోర్నీలో హైదరాబాద్ జట్టు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న తిలక్ వర్మ జట్టు సహచరులతో కలిసి రాజ్‌కోట్‌లోనే ఉన్నాడు. మంగళవారం బెంగాల్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను ఆడాడు. అయితే ఆ తర్వాతే మైదానం బయట సమస్య మొదలైంది. 'పొత్తి కడుపు సమస్యతో తిలక్‌కు ఇబ్బంది ఎదురైంది. దాంతో రాజ్‌కోట్‌లో బుధవారం తిలక్‌వర్మకు శస్త్రచికిత్స జరిగింది. గురువారం ఉదయం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తిలక్ శుక్రవారం హైదరాబాద్‌కు తిరిగి వెళతాడు, ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉంది. వేగంగా కోలుకుంటున్నాడు' అని బీసీసీఐ అధికారిక ప్రకటన జారీ చేసింది. తాజా పరిణామం కారణంగా న్యూజిలాండ్‌తో జరిగే ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో తిలక్ తొలి మూడు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అయితే చివరి రెండు మ్యాచ్‌ల విషయంపై కూడా బోర్డు ఇంకా స్పష్టతనివ్వలేదు. 'తిలక్ ప్రస్తుతం సమస్య నుంచి కోలుకొని సమస్య పూర్తిగా తగ్గిన తర్వాతే ట్రైనింగ్ మొదలు పెడతాడు. ఆపైనే అతని ప్రాక్టీస్ ఉంటుంది. అతని ఆరోగ్యం, కోలుకునే విషయంలో పురోగతిని బట్టి చివరి రెండు మ్యాచ్‌లలో ఆడే విషయంపై నిర్ణయం తీసుకుంటాం' అని బోర్డు ప్రకటించింది. గత కొంత కాలంగా భారత టి20 జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగిన తిలక్... ఫిబ్రవరి 7 నుంచి జరిగే వరల్డ్ కప్‌లో ఆడే భారత జట్టులో కూడా సభ్యుడిగా ఉన్నాడు.

ధనాధన్‌కు వేళాయె...

మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) ను ఇప్పటి వరకు మూడుసార్లు నిర్వహించారు. ముంబై రెండుసార్లు, బెంగళూరు ఒకసారి విజేతగా నిలిచాయి. అయితే గతానికి, 2026 సీజన్‌కు ప్రధాన తేడా ప్లేయర్ల 'గుర్తింపు'. టీమిండియా వన్డే వరల్డ్ కప్ విజేతగా నిలిచిన తర్వాత జరుగుతున్న తొలి డబ్ల్యూపీఎల్ ఇదే కావడంతో అన్ని వైపుల నుంచి సహజంగానే అదనపు ఆసక్తి పెరిగింది. టోర్నీ మొదలైనప్పుడు మహిళా క్రికెటర్ల గురించి ఒక పరిచయ కార్యక్రమంలాగా ప్రచారం సాగింది. కానీ ఇప్పుడు ఆ అవసరం లేదు! నాడు ఉచితంగా అభిమానులను అనుమతించగా, తక్కువే అయినా ఇప్పుడు డబ్ల్యూపీఎల్ మ్యాచ్‌లకు టికెట్ ఉండటం లీగ్ స్థాయి పెరిగిందనేందుకు సంకేతం. ఐపీఎల్ తరహాలోనే వేలం, ప్రతిభాన్వేషణ, ప్రత్యేకంగా టీమ్ స్పాన్సర్లతో లీగ్ ఇప్పుడు స్వతంత్రంగా నిలబడింది. ఈ నేపథ్యంలో లీగ్ నాలుగో సీజన్ వచ్చేసింది. ఐదు జట్ల మధ్య జరిగే సమరంలో తుది విజేత ఎవరో 22 మ్యాచ్‌ల తర్వాత తేలనుంది.

నేటి నుంచి మహిళల ప్రీమియర్ లీగ్ టి20 టోర్నీ

• ముంబై, వడోదరలలో మ్యాచ్‌లు • ఫిబ్రవరి 5న ఫైనల్ • తొలి పోరులో ముంబైతో బెంగళూరు 'ఢీ'
• రాత్రి గం. 7:30 నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లలో ప్రత్యక్ష ప్రసారం

ముంబై: హర్మన్‌ప్రీత్ బృందం ముచ్చటగా మూడోసారి టైటిల్ సాధిస్తుందా? భారత స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన తన టీమ్‌ను రెండోసారి విజేతగా నిలుపుతుందా? లేక కెప్టెన్‌గా కొత్త పాత్రలో మరో టాప్ ప్లేయర్ జెమీమా రోడ్రిగ్స్ తన జట్టుకు తొలిసారి టైటిల్ అందిస్తుందా? ఈ నేపథ్యంలో మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో మరోసారి ప్రపంచ మహిళా క్రికెటర్ల ప్రదర్శన చూసేందుకు సమయం ఆసన్నమైంది. నేడు ప్రారంభం కానున్న నాలుగో సీజన్ ఫిబ్రవరి 5న జరిగే ఫైనల్‌తో ముగుస్తుంది. టోర్నమెంట్‌ను ఈసారి రెండు మైదానాలకే పరిమితం చేశారు. ఫ్రాంచైజీలు ఐపీఎల్ తరహాలో సొంత, ప్రత్యర్థి వేదికలపై మ్యాచ్‌లు ఆడాలని ఆశించినా... ప్రధాన వేదికలన్నీ టి20 వరల్డ్ కప్, రంజీ ట్రోఫీల కోసం కేటాయించడంతో బీసీసీఐ దానికి అనుమతించలేదు. రెండు తొలి 11 మ్యాచ్‌లకు నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియం వేదిక కాగా, తర్వాతి 11 మ్యాచ్‌లు వడోదరలోని కొటాంబి స్టేడియంలో జరుగుతాయి. శుక్రవారం జరిగే తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ ముంబై ఇండియన్స్‌తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తలపడుతుంది. తొలి మూడు సీజన్ల పాటు డబ్ల్యూపీఎల్ ఫిబ్రవరి–మార్చిలలో జరిగినా... కొత్త ఎఫ్‌టీపీలో డబ్ల్యూపీఎల్, ఉమెన్ బిగ్‌బాష్, హండ్రెడ్ టోర్నీలకు ప్రత్యేకంగా తేదీలను కేటాయించారు. ఇకపై జనవరి–ఫిబ్రవరిలోనే ఈ లీగ్ జరుగుతుంది. డబ్ల్యూపీఎల్‌లో తొలిసారి 'డబుల్ హెడర్'లు ఉండబోతున్నాయి. జనవరి 10, 17 తేదీల్లో ఒకే రోజు రెండు మ్యాచ్‌లు ఉన్నాయి.

కొత్త కోచ్‌లతో...

లీగ్‌లో ఎప్పటిలాగే ఐదు జట్లు బరిలోకి దిగుతుండగా... హర్మన్, స్మృతి, జెమీమాతో పాటు మెగ్ లానింగ్, యాష్లీ గార్డ్‌నర్ మరో రెండు జట్లకు సారథులుగా వ్యవహరిస్తున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్‌కు జెమీమా రూపంలో కొత్త కెప్టెన్ వచ్చింది. గత సీజన్ వరకు ఢిల్లీకి సారథిగా ఉన్న మెగ్ లానింగ్ ఈ ఏడాది యూపీ వారియర్స్ కెప్టెన్‌గా బరిలోకి దిగుతోంది. లానింగ్ నాయకత్వంలోనే ఢిల్లీ క్యాపిటల్స్ మూడు సీజన్లలో కూడా ఫైనల్‌కు చేరింది. దురదృష్టవశాత్తూ మూడుసార్లు ఆ జట్టు రన్నరప్‌గానే నిలిచింది. ఈ సీజన్ కోసం మూడు జట్లు కొత్త కోచ్‌లను ఎంచుకున్నాయి. ముంబై కోచ్‌గా చార్లెట్ ఎడ్వర్డ్స్ స్థానంలో లిసా కీట్లీ, ఆర్‌సీబీ కోచ్‌గా ల్యూక్ విలియమ్స్ స్థానంలో మలోలన్ రంగరాజన్, యూపీ కోచ్‌గా జాన్ లూయిస్ స్థానంలో అభిషేక్ నాయర్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. వ్యక్తిగత కారణాలతో ఎలీస్ పెరీ, అనాబెల్ టోర్నీ నుంచి తప్పుకోగా... గుర్తింపు ఉన్న ప్లేయర్లలో అలీసా హీలీ, చమరి అటపట్టు, హీతర్ నైట్‌లను వేలంలో ఎవరూ ఎంచుకోలేదు.

ఎవరి సత్తా ఎంత?

లీగ్‌లో ఐదు జట్ల బలాబలాలను చూస్తే ముంబై ఇండియన్స్ ఎప్పటిలాగే పటిష్టంగా కనిపిస్తోంది. మూడో సారి టైటిల్ గెలవకుండా జట్టును నిలువరించడం అంత సులువు కాదు. హర్మన్‌ప్రీత్, హేలీ మాథ్యూస్, నాట్ సివర్, బ్రంట్, అమన్‌జోత్ కౌర్, అమేలియా కెర్‌లతో బలంగా ఉంది. తాజా సంచలనం కమలినిని కూడా టీమ్ ఎంచుకుంది. స్మృతి నాయకత్వంలో బెంగళూరు రెండో ట్రోఫీపై గురి పెట్టింది. అయితే టీమ్‌లో బెస్ట్ ప్లేయర్ ఎలీస్ పెరీ ఈ సీజన్‌కు దూరం కావడం జట్టుకు పెద్ద దెబ్బ. ఆమె లేని లోటును ఆర్‌సీబీ పూరించాల్సి ఉంది. స్మృతి ఎప్పటిలాగే ముందుండి నడిపించనుండగా... రిచా ఘోష్, పూజ వస్త్రకర్, రాధ యాదవ్, అరుంధతి రెడ్డి, శ్రేయాంక పాటిల్ మ్యాచ్‌ను మలుపు తిప్పగల సమర్థులు. ఇటీవల వరల్డ్ కప్‌లో చెలరేగిన దక్షిణాఫ్రికా బ్యాటర్ డి క్లెర్క్ ఇదే టీమ్‌లో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్ ప్రధానంగా టాపార్డర్‌పై ఆధారపడుతోంది. వరల్డ్ కప్‌లో దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్, షఫాలీ వర్మ, జెమీమా, మరిజాన్ కాప్ టాప్–4లో కీలకం. బౌలింగ్‌లో నల్లపురెడ్డి శ్రీచరణి, స్నేహ్ రాణావంటి స్పిన్నర్లు ఉన్నా జట్టు పేస్ బౌలింగ్ బలహీనంగా కనిపిస్తోంది. గత రెండు సీజన్లలో కలిపి 16 మ్యాచ్‌లలో 6 మ్యాచ్‌లో గెలిచి 2025లో చివరి స్థానంలో నిలిచిన యూపీ వారియర్స్ ఈసారి తమ అదృష్టం మారుతుందని భావిస్తోంది. వరల్డ్ కప్ స్టార్ దీప్తి శర్మపై మరోసారి పెద్ద భారం ఉండగా... మెగ్ లానింగ్ కెప్టెన్సీ, నాయర్ కోచింగ్‌ను జట్టు నమ్ముకుంది. ధాటిగా ఆడే కిరణ్ నవ్‌గిరే, వరల్డ్ కప్ సభ్యురాలు హర్లీన్ డియోల్, లిచ్‌ఫోల్డ్ ఇతర కీలక ప్లేయర్లు. పేసర్లు క్రాంతి గౌడ్, శిఖా పాండేలతో స్పిన్నర్ ఎకెల్‌స్టోన్‌లపై బౌలింగ్ భారం ఉంది. వేలంలో సోఫీ డివైన్, రేణుకా సింగ్, డానీ వ్యాట్‌లను తీసుకొని గుజరాత్ జెయింట్స్ తమ జట్టును కాస్త పటిష్టంగా మార్చుకుంది. గార్డ్‌నర్, బెత్ మూనీ, వేర్‌హామ్ టీమ్ ప్రధాన బలం. యువ ఆటగాళ్ళలో టిటాస్ సాధు, కాశ్వీ గౌతమ్, తనూజ కన్వర్ రాణించడం ముఖ్యం.

డబ్ల్యూపీఎల్ ట్రోఫీతో యాష్లీ గార్డ్‌నర్, జెమీమా, హర్మన్‌ప్రీత్, స్మృతి మంధాన, మెగ్ లానింగ్

5 ఈసారి డబ్ల్యూపీఎల్‌లో తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురు క్రికెటర్లు బరిలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి నల్లపురెడ్డి శ్రీచరణి (ఢిల్లీ), తెలంగాణ నుంచి అరుంధతి రెడ్డి (బెంగళూరు), గొంగడి త్రిష (యూపీ), మమత మదివాలా (ఢిల్లీ), నల్లా క్రాంతి రెడ్డి (ముంబై) పోటీపడనున్నారు.

క్వార్టర్స్‌లో సింధు

కౌలాలంపూర్: మలేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్–1000 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ పీవీ సింధు క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 18వ ర్యాంకర్ సింధు 21–8, 21–13తో ప్రపంచ 9వ ర్యాంకర్ టొమోకా మియజకి (జపాన్)పై గెలిచింది. కేవలం 33 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో సింధు ప్రత్యర్థికి ఏదశలోనూ పుంజుకునే అవకాశం ఇవ్వలేదు. నేడు జరిగే క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 3వ ర్యాంకర్ అకానె యామగుచి (జపాన్)తో సింధు తలపడుతుంది. ముఖాముఖి రికార్డులో సింధు 14–12తో ఆధిక్యంలో ఉంది.

లక్ష్య సేన్, ఆయుశ్ అవుట్

పురుషుల సింగిల్స్‌లో భారత క్రీడాకారుల పోరాటం ముగిసింది. ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో ప్రపంచ 13వ ర్యాంకర్ లక్ష్య సేన్ 20–22, 15–21తో ప్రపంచ 18వ ర్యాంకర్ లీ చెయుక్ యియు (హాంకాంగ్) చేతిలో... ప్రపంచ 32వ ర్యాంకర్ ఆయుశ్ శెట్టి 18–21, 21–18, 12–21తో ప్రపంచ నంబర్‌వన్ షి యుకి (చైనా) చేతిలో ఓడిపోయారు. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి (భారత్) జోడీ క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. ప్రిక్వార్టర్ ఫైనల్లో సాత్విక్–చిరాగ్ ద్వయం 21–18, 21–11తో జునైది ఆరిఫ్–రాయ్ కింగ్ యాప్ (మలేసియా) జంటను ఓడించింది. నేడు జరిగే క్వార్టర్ ఫైనల్లో ఫజర్ అల్ఫియాన్–షోహిబుల్ ఫిక్రీ (ఇండోనేసియా)లతో సాత్విక్–చిరాగ్ తలపడతారు.

విశ్వనాథన్ ఆనంద్‌కు అర్జున్ షాక్
సర్ఫరాజ్ ఫాస్టెస్ట్ ఫిఫ్టీ
సిడ్నీ టెస్టులో ఆసీస్ గెలుపు
మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

తీరప్రాంత రక్షణలో ఏపీ ఆదర్శం కావాలి

అటవీ శాఖ వర్క్ షాపులో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్

సాక్షి, అమరావతి: తీర ప్రాంత రక్షణ, జీవ వైవిధ్య సంరక్షణలో దేశానికి ఏపీ ఆదర్శంగా నిలవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో గురువారం విజయవాడలోని ఒక హోటల్లో నిర్వహించిన 'మడ అడవుల పెంపుదల – సుస్థిర ఆదాయం' జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 1052 కిలోమీటర్ల తీరప్రాంతానికి మడ అడవులు సహజ రక్షణ గోడలుగా పని చేస్తాయన్నారు. ముఖ్యంగా గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో మడ అడవులను విస్తృతంగా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. 2025లో తీరప్రాంతంలో సుమారు 700 హెక్టార్లలో మడ అడవులు పెంపొందించినట్లు తెలిపారు. ఎకో టూరిజం, స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. గ్రేట్ గ్రీన్ వాల్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో అటవీ పర్యావరణ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, పీసీసీఎఫ్ పీవీ చలపతిరావు, కాంపా జాతీయ ముఖ్య కార్య నిర్వాహక అధికారి ఆనంద్ మోహన్, రాష్ట్ర అటవీశాఖ సలహాదారు మల్లికార్జున రావు, ఎన్ఏఈబీ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ రమేష్ కుమార్ పాండే తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ ఆస్తులు నమోదు చేయండి

సాక్షి, అమరావతి: వక్ఫ్ ఆస్తుల రెండో సర్వే మొదలైన దృష్ట్యా రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తుల వివరాలను త్వరితగతిన ఉమీద్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ సూచించారు. రాష్ట్రంలోని 26 జిల్లాల వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్లతో గురువారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. త్వరలో ఏపీ వక్ఫ్ బోర్డు వెబ్‌సైట్ ప్రారంభిస్తామని తెలిపారు.

హరిత హోటళ్లు.. 'హరిత పున్నమిగా' మార్పు

సాక్షి, అమరావతి: పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) ఆధ్వర్యంలోని 'హరిత హోటళ్ల' పేరును ఇకపై 'హరిత పున్నమి'గా మార్పు చేసినట్టు ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ తెలిపారు. గురువారం ఏపీటీడీసీ 207వ బోర్డు సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 67 ఓఅండ్ఎం ప్రాపర్టీలకు ఈ కొత్త పేరుతో బోర్డులను ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే పర్యాటక రంగ అభివృద్ధి కోసం సుమారు రూ.19 వేల కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. రెగ్యులర్, కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ అర్హత మేరకు ప్రమోషన్లు కల్పించడంతో పాటు ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రతి ఆరేళ్లకు ఒకసారి రూ.2 వేల చొప్పున వేతనం పెంపు, ఉద్యోగులందరికీ ప్రమాద బీమాను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్టు ప్రకటించారు. సమావేశంలో బోర్డు డైరెక్టర్లు పాల్గొన్నారు.

కామధేను బ్రీడింగ్ సెంటర్‌లో మౌలిక వసతుల కల్పన

సాక్షి, అమరావతి: చింతలదీవిలోని జాతీయ కామధేను బ్రీడింగ్ సెంటర్‌లో రూ. లక్షలతో మంచినీటి సౌకర్యం, ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టేందుకు ఆమోదం లభించింది. ఈ మేరకు పశుసంవర్ధక శాఖ స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

క్లిక్ చేస్తే.. ఖాతా ఖాళీ...!

శుభాకాంక్షల ముసుగులో సైబర్ ఉచ్చు..

- చలానా పేరుతో నయా దగా
- వాట్సాప్‌లో వచ్చే 'ఏపీకే' ఫైళ్లే డిజిటల్ దొంగల ఆయుధాలు
- క్షణాల్లో బ్యాంక్ బ్యాలెన్స్ హుష్ కాకి!
- పండగ వేళ పంజా విసురుతున్న కేటుగాళ్లు

పార్వతీపురం రూరల్:

అరచేతిలో వైకుంఠం చూపిస్తున్న స్మార్ట్ ఫోన్.. ఇప్పుడు అమాయకుల పాలిట సైబర్ ఉచ్చులా మారుతోంది. సాంకేతికతను సామాన్యుడు సౌకర్యం కోసం వాడుకుంటుంటే, సైబర్ నేరగాళ్లు మాత్రం దానినే వలగా మారుస్తున్నారు. ఒకవైపు ట్రాఫిక్ నిబంధనల పేరుతో భయపెడుతునో, మరోపక్క పండగ వేళ ఆప్యాయంగా శుభాకాంక్షలు చెబుతునో జనాల జేబులకు చిల్లులు పెడుతున్నారు. వాట్సాప్ వేదికగా 'ఏపీకే' ఫైళ్ల రూపంలో వస్తున్న ఈ కొత్త రకం మోసం ఇప్పుడు కలకలం రేపుతోంది.

కంగారు పడేలా చేయడమే మొదటి ఎత్తుగడ

'అయ్యో! నా బండికి చలానా పడిందా? రెడ్ లైట్ క్రాస్ చేశానా?' అని సామాన్యుడు కంగారు పడేలా చేయడమే ఈ కేటుగాళ్ల మొదటి ఎత్తుగడ. వాహనదారుల ఫోన్ నంబర్లకు వాట్సాప్ ద్వారా అచ్చం పోలీసుల నుంచి వచ్చినట్లుగా ఒక సందేశం వస్తుంది. మీరు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించారని, అందుకు సంబంధించిన ఫొటోలు, ఆధారాలు చూడాలంటే కింద ఉన్న ఫైల్‌ని డౌన్లోడ్ చేసుకోవాలని ఆ మెసేజ్ సారాంశం. పోలీసులు పంపారేమో అనే భయం, అసలు ఏం జరిగిందో తెలుసుకోవాలనే ఆత్రుతతో జనం ఆ లింక్ లేదా ఫైల్‌పై క్లిక్ చేస్తున్నారు. ప్లే స్టోర్‌లో కాకుండా, ఇలా బయట నుంచి వచ్చే ఈ ఏపీకే ఫైల్‌ను ఇన్‌స్టాల్ చేసుకోగానే, ఫోన్‌లోకి ప్రవేశించే మాల్వేర్ ఫోన్‌ను పూర్తిగా వారి ఆధీనంలోకి తీసుకుంటుంది. క్షణాల్లో మొబైల్ హ్యాక్ అవుతుంది. ఇదిలా ఉంటే.. సంక్రాంతి, క్రిస్మస్, నూతన సంవత్సర వేళల్లో మన వాళ్లకి శుభాకాంక్షలు చెప్పుకోవడం ఆనవాయితీ. ఇదే అదనుగా సైబర్ మాయగాళ్లు మరో వేషం కడుతున్నారు. 2026 విషెస్ కోసం ఈ యాప్ వేసుకోండి, సంక్రాంతి గ్రీటింగ్స్ వీడియో కోసం ఇక్కడ క్లిక్ చేయండి..అంటూ ఆకర్షణీయమైన లింకులు పంపిస్తున్నారు. తీపి కబురు అనుకొని ఆశగా క్లిక్ చేస్తే.. అది చేదు అనుభవాన్ని మిగులుస్తోంది. ప్లే స్టోర్‌లో లేని ఈ థర్డ్ పార్టీ యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకుంటే, నట్టింట్లో దొంగను కూర్చోబెట్టినట్టేనని సైబర్ నిపుణులు నెత్తీ నోరు బాదుకుంటున్నారు.

'ఏపీకే' ఫైళ్లను ఓపెన్ చేయకండి..

ప్రజలారా తస్మాత్ జాగ్రత్త! ప్లే స్టోర్ లేదా యాపిల్ స్టోర్‌లో లేని ఏ యాప్‌నూ పొరపాటున కూడా డౌన్లోడ్ చేయవద్దు. ముఖ్యంగా వాట్సాప్‌లో వచ్చే ఏపీకే ఫైళ్లను అస్సలు ఓపెన్ చేయకండి. ఒకవేళ లింకులను ఎవరైనా మోసపోతే, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేస్తే పోయిన డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుంది.

వచ్చే బ్యాంక్ ఓటీపీలు నేరుగా వాళ్లకే వెళ్లిపోతాయి

ఒకసారి ఆ అప్లికేషన్ మన ఫోన్‌లో ఇన్‌స్టాల్ అయ్యిందంటే చాలు.. ఇక ఆ ఫోన్ మన చేతిలో ఉన్నా, దాని కంట్రోల్ అంతా ఆన్‌లైన్ నేరగాడి చేతిలో ఉంటుంది. మనకు వచ్చే బ్యాంక్ ఓటీపీలు నేరుగా వాళ్లకే వెళ్లిపోతాయి. మన ప్రమేయం లేకుండానే బ్యాంకు ఖాతాల్లోని సొమ్ము హుష్ కాకి అవుతుంది. అంతటితో ఆగకుండా, మన ఫోన్‌లో ఉన్న కాంటాక్ట్ నంబర్ల అందరికీ మన పేరు మీద అదే మోసపూరిత లింక్ వెళ్లిపోతుంది.

ఉచ్చులో పడొద్దు!

ప్రస్తుతం పండగ సమయాన్ని ఆసరాగా చేసుకొని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. ఆర్టీఓ చలానా పేరుతోనో, శుభాకాంక్షల యాప్ పేరుతోనో వాట్సాప్ ద్వారా వచ్చే 'ఏపీకే' ఫైళ్లను ఏ మాత్రం నమ్మవద్దు. ప్రభుత్వం తరఫున, పోలీస్ శాఖ తరఫున ఎప్పుడూ ఇలాంటి అజ్ఞాత లింకులు లేదా ఏపీకే ఫైళ్లు పంపడం జరగదు. ఎవరైనా మీకు తెలిసిన వ్యక్తుల్లా మెసేజ్ చేసి ఈ ఫైళ్లు పంపినా, పొరపాటున కూడా వాటిని తెరిచి ఇన్‌స్టాల్ చేయకూడదు. ఎందుకంటే.. ఈ ఫైళ్లు మీ మొబైల్ ఫోన్‌ను పూర్తిగా హ్యాక్ చేసి, మీ బ్యాంక్ ఖాతా వివరాలను, ఓటీపీలను దొంగిలించే ప్రమాదం ఉంది. మీ మొబైల్‌లో ప్లే స్టోర్ నుంచి మాత్రమే అప్లికేషన్లను డౌన్లోడ్ చేసుకోండి. అనుమానాస్పద లింకులు, ఆఫర్లకు దూరంగా ఉండండి. ఒకవేళ ఎవరైనా మోసానికి గురైతే, ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930కి కాల్ చేయండి లేదా దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి. త్వరితగతిన ఫిర్యాదు చేస్తే, పోగొట్టుకున్న డబ్బును రికవరీ చేయడానికి అవకాశం ఉంటుంది.

– ఎస్వీ మాధవ్‌రెడ్డి, ఎస్పీ, పార్వతీపురం మన్యం

వాట్సాప్‌లో ఆర్టీవో చలానా పేరిట వస్తున్న ఏపీకే ఫైల్

ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధిగా కోమటి జయరాం

సాక్షి, అమరావతి: ఉత్తర అమెరికా రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా కోమటి జయరాంను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర అమెరికా నుంచి నిధులు, మానవ, సాంకేతిక వనరులు, సాంస్కృతిక కళా రంగాలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ప్రతినిధిగా నియమిస్తున్నామని, ఈ ఉత్తర్వులు తక్షణం అమల్లోకి వచ్చినట్లు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆ పదవిలో ఈయన రెండేళ్లు కొనసాగుతారు.

రాష్ట్ర పండుగగా జగ్గన్నతోట ప్రభల తీర్థం

సాక్షి, అమరావతి: కోనసీమ జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా జరపడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. గురువారం సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కల్చర్ కమిషన్ చైర్‌పర్సన్ తేజస్వితో కలిసి మంత్రి మాట్లాడారు. కేబినెట్ నిర్ణయంతో కోనసీమ ప్రాంతం ఆధ్యాత్మిక పర్యాటకానికి గమ్యస్థానంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సంక్రాంతి తర్వాత కనుమ రోజున నిర్వహించే జగ్గన్నతోట ప్రభల తీర్థానికి 400 ఏళ్ల ప్రాచీన చరిత్ర ఉందని, కోనసీమ ప్రాంతంలోని 11 గ్రామాల్లో పురాతన శైవ ఆలయాల సంయుక్త భాగస్వామ్యంతో ఈ వేడుక జరుగుతుందన్నారు. ఈ వేడుకకు ఏటా సుమారు 6 లక్షల మంది భక్తులు వస్తారన్నారు. రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన నేపథ్యంలో వేడుకకు వచ్చే వారికోసం స్థానికంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. తేజశ్వి మాట్లాడుతూ ఈ వేడుకకు కేంద్ర పర్యాటక శాఖ గుర్తింపు ఇచ్చిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసిస్తూ రాసిన లేఖను ఆమె చూపారు.

విశాఖ ఉక్కు ఆస్తులను ప్రైవేట్‌కు అప్పగిస్తే జాతి క్షమించదు

సాక్షి, అమరావతి: రూ.వేల కోట్ల విలువైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తే చంద్రబాబు ప్రభుత్వాన్ని తెలుగు జాతి క్షమించదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఒకపక్క విశాఖ ఉక్కును కాపాడతామని చెబుతూనే మరోపక్క దాదాపు 2,500 ఎకరాల భూములను ప్రైవేట్ సంస్థలకు ధారాదత్తం చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం కుట్ర పూరితంగా ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్నారు. శ్రీకాకుళం నుంచి కాకినాడ వరకు 9 జిల్లాల పరిధిలో విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్(వీఈఆర్) పేర ఇటీవల ఒక ప్రణాళికను చంద్రబాబు ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ ప్రతిపాదనల్లో స్టీల్ ప్లాంట్‌కు చెందిన 2,500 ఎకరాల భూములు ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలని ఉండటం విచారకరమన్నారు. ఇప్పటికే 1,100 ఎకరాల భూములను ఎన్ఎండీసీ ముడి సరుకుల యార్డు కోసం 33 ఏళ్లపాటు లీజుకు తీసుకున్నప్పటికీ ఇప్పటి వరకు ఆ భూముల్లో నిర్మాణాలు చేపట్టలేదన్నారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ భూములను ధారాదత్తం చేసే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని, ప్లాంట్ విస్తరణకు మాత్రమే ఉపయోగించాలని డిమాండ్ చేశారు.

ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నాల్ని నమ్మొద్దు

మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధనరెడ్డి, ప్రభుత్వ విప్ శ్రీనివాసులు
తెలంగాణ సీఎం మాటలపై సమాధానం దాటవేత

సాక్షి, అమరావతి: మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అసత్య ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, వారి ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్దనరెడ్డి, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు కోరారు. గురువారం రాష్ట్ర సచివాలయంలోని ప్రచార విభాగంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పూర్తిచేశానని వైఎస్ జగన్ చెప్పడం అబద్ధమని, ఆయన ప్రభుత్వం డీపీఆర్ సిద్ధం చేసుకునే ముందు పనులు మాత్రమే చేసినట్టు అఫిడవిట్‌లో అంగీకరించారన్నారు. ఆ ప్రాజెక్ట్ పేరుతో రూ.900 కోట్లను దారి మళ్లించారని ఆరోపించారు. మరో జీవోలో అది సాగునీటి ప్రాజెక్ట్ కాదని, తాగునీటి పథకం అని ఆయనే ప్రకటించారని గుర్తు చేశారు. జీఓ–365తో ఆయన ప్రభుత్వం 198 సాగునీటి ప్రాజెక్టులను రద్దు చేసిందని, అందులో 102 రాయలసీమ ప్రాజెక్టులే ఉన్నాయన్నారు. మంత్రి బీసీ జనార్ధనరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్ రాయలసీమపై కపట ప్రేమ చూపుతున్నారన్నారు. ఐదేళ్ల పాలనలో ఆయన రాయలసీమ కోసం చేసిన ఒక్క అభివృద్ధి పని కూడా చూపించలేకపోయారని విమర్శించారు. ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ.. రాయలసీమ పేరెత్తే నైతిక హక్కు మాజీ సీఎం వైఎస్ జగన్‌కు లేదని, వాస్తవాలు తెలియక అబద్ధాలతో ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కాగా.. రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను చంద్రబాబుతో మాట్లాడి నిలిపివేయించానని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆ రాష్ట్ర శాసనసభలో చెప్పిన మాటలను రాష్ట్రంలో సీఎం, మంత్రులు ఎందుకు ఖండించలేదన్న పాత్రికేయుల ప్రశ్నకు మంత్రి పయ్యావుల సమాధానం దాటవేశారు.

రఫ్.. ఆడిస్తుంది

- చమురు రంగంలో నవశకం.. హెచ్‌పీసీఎల్‌లో అద్భుతం
- ప్రపంచంలో తొలి చమురు అవశేషాల శుద్ధి ప్లాంట్(రఫ్) ప్రారంభం
- 3.35 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఎల్‌సీ మ్యాక్స్ యూనిట్
- అవశేషాల నుంచి హైస్పీడ్ డీజిల్, ఎల్‌పీజీ, నాఫ్తా, గ్యాసోలిన్ ఉత్పత్తి

భారత దేశ ఇంధన భద్రతలో విశాఖ తీరప్రాంతం మరో మైలురాయిని అధిగమించింది. హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(హెచ్‌పీసీఎల్) విశాఖ రిఫైనరీని ఆధునికీకరించడమే కాకుండా, ప్రపంచంలోనే అత్యుత్తమ సాంకేతికత కలిగిన 'రెసిడ్యూ అప్‌గ్రేడేషన్ ఫెసిలిటీ'(ఆర్‌యూఎఫ్)ని అందుబాటులోకి తెచ్చింది. దీనిని కేవలం ఒక పరిశ్రమ విస్తరణలా మాత్రమే కాకుండా, భారత చమురు రంగం 'వ్యర్థం నుంచి అర్థం' వైపు వేసిన ఒక కీలక అడుగుగా పారిశ్రామిక వర్గాలు అభివర్ణిస్తున్నాయి. వ్యర్థంగా పారేసే చమురు అవశేషాల నుంచి అత్యంత నాణ్యమైన ఇం'ధనం' సృష్టించే ఈ 'బ్లాక్ గోల్డ్' మ్యాజిక్.. దేశ ఇంధన భద్రతలో ఒక గేమ్ ఛేంజర్‌గా మారనుంది.

– సాక్షి, విశాఖపట్నం

ప్రాజెక్టు విశేషాలు

- విస్తరణ: 8.33 ఎంఎంటీ నుంచి 15 ఎంఎంటీకి పెంపు
- కీలక విభాగం: ఆర్‌యూఎఫ్ (2019 మార్చిలో పనులు ప్రారంభం)
- టెక్నాలజీ: ఎల్‌సీ మ్యాక్స్
- సాంకేతిక సహకారం: షెవ్రాన్ లుమ్మస్ గ్లోబల్ (అమెరికా)
- రియాక్టర్ల బరువు: ఒక్కొక్కటి 2,200 టన్నులు
- ఆర్‌యూఎఫ్ సామర్థ్యం: ఏడాదికి 3.35 ఎంఎంటీ
- ఉత్పత్తులు: హైస్పీడ్ డీజిల్, ఎల్‌పీజీ, నాఫ్తా, గ్యాసోలిన్
- ప్రాసెసింగ్ సామర్థ్యం: అవశేషాల్లో 93 శాతం వరకు ఇంధనంగా మార్పు

సాధారణంగా ముడి చమురును శుద్ధి చేసేటప్పుడు పెట్రోల్, డీజిల్, ఏవియేషన్ ఫ్యూయల్ వంటివి వేరు చేసిన తర్వాత, చివరికి నల్లగా, చిక్కటి తారు వంటి పదార్థం(వాక్యూమ్ రెసిడ్యూ) అవశేషంగా మిగులుతుంది. దీనిని బాటమ్ ఆఫ్ ది బ్యారెల్ అని పిలుస్తారు. గతంలో ఈ పదార్థాన్ని తక్కువ ధరకు తారు రూపంలోనూ లేదా ఓడల ఇంధనంగానో విక్రయించేవారు. మార్కెట్‌లో వీటి విలువ చాలా తక్కువ. అయితే, ఇందులో ఉండే మిగులు ఇంధనాన్ని వెలికి తీసి వినియోగించుకోవడం దేశంలోని చమురు రిఫైనరీలకు పెద్ద సవాల్‌గా ఉండేది. దీనిపై సుదీర్ఘ పరిశోధనలు చేసిన తర్వాత హెచ్‌పీసీఎల్ ఈ సమస్యకు పరిష్కారాన్ని ఆవిష్కరించింది. అదే చమురు అవశేషాల శుద్ధి కర్మాగారం(ఆర్‌యూఎఫ్). విశాఖ హెచ్‌పీసీఎల్ ప్లాంట్‌ని 8.33 మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి 15 ఎంఎంటీ వరకూ చేపట్టిన విస్తరణ పనుల్లో భాగంగా ఈ ఆర్‌యూఎఫ్(రఫ్)ని కూడా ఏర్పాటు చేశారు. ఏడాదికి 3.35 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఇది అందుబాటులోకి వచ్చింది. చమురు అవశేషాల వ్యర్థాలను వృథా చేయకుండా తిరిగి ప్రాసెస్ చేసి, అత్యంత విలువైన డీజిల్, నాఫ్తా, ఎల్‌పీజీ, గ్యాసోలిన్ వంటి ఇంధనాలుగా ఈ ప్లాంట్‌లో మారుస్తారు.

ప్రపంచంలో తొలిసారిగా..

ఇప్పటివరకూ ఆర్‌యూఎఫ్ ప్లాంట్లు చమురు ఉత్పత్తి చేస్తున్న దేశాల్లో వేళ్లపై లెక్కపెట్టేవి మాత్రమే ఉన్నాయి. ప్రస్తుతం ఉన్నవన్నీ లిక్విడ్ కాటలిటిక్ ఫైనింగ్(ఎల్‌సీఎఫ్) యూనిట్లు. కానీ ప్రపంచంలో తొలిసారిగా అత్యాధునిక సాంకేతికతతో 'ఎల్‌సీ మ్యాక్స్' యూనిట్‌ని విశాఖలో ఏర్పాటు చేశారు. ఈ సాంకేతికతను అమెరికాకు చెందిన 'షెవ్రాన్ లుమ్మస్ గ్లోబల్' అనే సంస్థ అందించింది. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా అమలు చేస్తున్న సాంకేతికత. 'బ్లాక్ గోల్డ్' అని పిలిచే చిక్కటి చమురు మిగులు వ్యర్థాలను ఇది దాదాపు 93 శాతం వరకూ ప్రాసెస్ చేస్తుంది.

2019లో భారీ రియాక్టర్ల రాకతో..

ఈ ఆర్‌యూఎఫ్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద రియాక్టర్లను ఏర్పాటు చేశారు. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా ఎల్ అండ్ టీ సంస్థ తయారు చేసిన మూడు భారీ రియాక్టర్లను 2019 జూన్‌లో ఏర్పాటు చేయడం ద్వారా పనులు జోరందుకున్నాయి. ఒక్కో రియాక్టర్ ఏకంగా 2,200 టన్నుల బరువు ఉంటుంది. ఇవి సుమారు 420 డిగ్రీల ఉష్ణోగ్రత, 200 బార్ పీడనం వద్ద పనిచేస్తాయి. మన దేశంలో ఇలాంటి భారీ రియాక్టర్లను ఒకే చోట అమర్చడం ఇంజినీరింగ్ రంగంలోనే ఒక అద్భుతమని హెచ్‌పీసీఎల్ వర్గాలు చెబుతున్నాయి. ఆర్‌యూఎఫ్‌కి కీలకమైన క్రూడ్ డిస్టిలేషన్ యూనిట్ 2023 మార్చిలో అందుబాటులోకి వచ్చింది. ఆర్‌యూఎఫ్ యూనిట్ నిర్వహణలో ఏఐ వినియోగిస్తుండటం వల్ల, ఏ చిన్న లోపం తలెత్తినా ముందుగానే పసిగట్టవచ్చు. దీని వల్ల ప్రమాదాల ముప్పు తగ్గి, ఉత్పాదకత పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు.

హెచ్‌పీసీఎల్ ఆర్థిక, వ్యూహాత్మక అడుగులు

హెచ్‌పీసీఎల్ విస్తరణ ప్రాజెక్టు కోసం సుమారు రూ.26,264 కోట్ల నుంచి రూ.31 వేల కోట్ల వరకూ భారీ పెట్టుబడి పెట్టింది. 2018లో పనులు ప్రారంభమై, ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ ఈ స్థాయికి చేరుకుంది. ఇందులో ఆర్‌యూఎఫ్ ఏర్పాటు చేయడం వల్ల రిఫైనరీ గ్రాస్ రిఫైనింగ్ మార్జిన్ భారీగా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అంటే ప్రతి బ్యారెల్ ముడి చమురుపై వచ్చే లాభం పెరుగుతుందని హెచ్‌పీసీఎల్ వర్గాలు చెబుతున్నాయి. దేశీయంగా డీజిల్ ఉత్పత్తి పెరగడం వల్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. దీనికి తోడు సల్ఫర్ తక్కువగా ఉండే బీఎస్–6 ప్రమాణాలకు అనుగుణంగా ఇంధనాన్ని ఉత్పత్తి చేయడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంలోనూ ఇది కీలకపాత్ర పోషిస్తుందని చెబుతున్నారు.

పులికాట్‌లో పుత్తడి పక్షులు

సరస్సులో కొత్త విహంగాల విడిది | చెరువు గట్ల సమీపంలో విహారం

పక్షుల విడిది కేంద్రం... పులికాట్ సరసు.. ఓ దృశ్యకావ్యంగా మారింది.
చెరువుల్లో ఈత కొడుతూ.. కాట్ వాక్‌ను తలపిస్తున్న పక్షులు కొన్ని అయితే.. ఆకాశంలో విహరించే విహంగాలు మరికొన్ని..
నీటిపై తేలియాడుతున్న పలు వర్ణాల ఫ్లెమింగోలు ఇంకొన్ని..
ముక్కులతో పోట్లాడుకునే ఎర్రకాళ్ల కొంగలు మరికొన్ని..
ఇదంతా మాటలకందని వర్ణన. మరో ప్రపంచాన్ని తలపిస్తోంది.
పులికాట్‌కు చేరిన కొత్త వలస విహంగాలపై కథనం.

సూళ్లూరుపేట: వరుణుడు కరుణించడంతో పులికాట్ సరస్సుతోపాటు ఆ సరస్సు సమీప ప్రాంతాల్లోని చెరువులకు పుష్కలంగా నీరు చేరడంతో ఏటా వచ్చే విదేశీ విహంగాలే కాకుండా కొత్తరకం వలస విహంగాలు కూడా దర్శనమిస్తున్నాయి. మామూలుగా అయితే ఫ్లెమింగోలు, పెలికాన్స్, పెయింటెడ్ స్టార్క్స్, అనే రకాల బాతులు శీతాకాలంలో ఈ ప్రాంతంలో విడిది చేసి, సుమారు ఐదు నెలలు పాటు ఇక్కడే ఉండి సంతానోత్పత్తి చేసుకుని వెళ్లిపోతుంటాయి. అయితే పులికాట్ సమీపంలోని పొలాలు, చెరువుల లోతట్టు ప్రాంతాల్లో మరికొన్ని జాతులు పక్షులు కూడా దర్శనమిస్తున్నాయి. ఇలాంటి పక్షులు సంవృద్ధిగా నీరు చేరినపుడు మాత్రమే దర్శనమిస్తుంటాయి. ముఖ్యంగా పులికాట్ సమీపంలోని కుదిరి చెరువు, అటకానితిప్ప వద్ద మంచినీటి గుంత, సరస్సుకు సమీపంలోని అటవీప్రాంతంలో ఇలాంటి పక్షులు కనిపిస్తున్నాయి. వాటిల్లో నీలిబొల్లికోడి, బ్లాక్ విల్లింగ్‌స్టన్, వైట్ విల్లింగ్‌స్టన్, పాము మెడ పక్షి, శాలవ, తోకబాతు, తెల్ల పరజలు, బూడిద కలర్ ఫ్లెమింగో, శ్వేతవర్ణ రంగు ఫ్లెమింగోలు అక్కడక్కడ దర్శనమిస్తున్నాయి. ఈ ప్రాంతానికి వచ్చే పర్యాటక ప్రియులు మామూలుగా ఉండే పక్షులను కాకుండా కొత్తరంగా పక్షులను ఫొటోలు తీసేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు.

ఎర్రకాళ్ల కొంగలు

ఇవి పూర్తి విదేశీ వలస పక్షులైనప్పటికీ ఎప్పుడు ఇక్కడే నివాసం ఉంటున్నాయి. ఈ శీతాకాలంలో ఈ పక్షులు గుంపులు గుంపులుగా దర్శనమిస్తున్నాయి. ఇవి ఆహారవేటలో చేసే విన్యాసాలు బహు ముచ్చటగా ఉంటాయి. ఇవి జపం చేస్తాయి. వాటి పొడవాటి ముక్కులతో పోట్లాడతాయి.

నీలిబొల్లికోడి

ఈ కొత్తరకం పక్షి పులికాట్ సరస్సులో వేటాడదు. కేవలం కుదిరి, కారిజాత, చెరువుల సమీపంలోనే వుండి చేపలను వేటాడుతుంది. ఇది నీలిరంగు కలిగి కోడిలాగా ఉండడంతో దీనికి ఆ పేరు వచ్చినట్టుగా తెలుస్తోంది.

శాలవ

ఈ పక్షులు ఇక్కడే ఉంటాయి. ఎక్కువగా కోడి పిల్లలను వేటాడుతుంటాయి. ఈ శీతాకాలంలో మాత్రం పులికాట్ సరస్సు అంచున చిత్తడి చిత్తడిగా ఉండే ప్రాంతంలో తక్కువగా నీరు ఉండే ప్రాంతంలో ఉంటూ చేపల్ని వేటాడి ఆహారంగా తీసుకుంటాయి.

వైట్ విల్లింగ్‌స్టన్

ఈ పక్షులు బహు అరుదుగా కనిపిస్తాయి. ఈ పక్షులు సరస్సు ఒడ్డున, చిత్తడిగా ఉన్న నేలల్లో, చెరువుల చెంతన ఉండి చేపలను వేటాడుతుంటాయి. ఈ పక్షులు ఈసారి అక్కడక్కడ దర్శనమిస్తున్నాయి.

తెల్లపరజలు

ఈ పక్షులు వలస వచ్చే పక్షులే. ఇవి బాతుల ఆకారంలో ఉండి పులికాట్ సరస్సులో ఈత ఆడుతూ చేపల్ని వేటాడుతూ ఆహారాన్ని తీసుకుంటాయి. ఈ పక్షులు కూడా చాలా తక్కువగా కనిపిస్తాయి.

తోకబాతు

ఈ పక్షులు కూడా చాలా అరుదుగా కనిపిస్తాయి. ఇవి కూడా చిత్తడిగా వున్న ప్రాంతంలో, తక్కువగా నీళ్లున్న చోట గడ్డిమాటునుండి చేపల్ని వేటాడతాయి.

శ్వేతవర్ణ ఫ్లెమింగో



శ్వేత వర్ణం కలిగిన ఫ్లెమింగో ఇది. ఈ పక్షులు హంసను పోలివుంటాయి. పులికాట్ సరస్సు అడుగు భాగంలో నాచును బయటకు తీసి ఆహారంగా తీసుకుంటాయి. ఇవి గుంపులు గుంపులుగా కనిపిస్తుంటాయి. కాని ఒక్కటే ఆహారవేటలో ఉండగా తీసిన చిత్రమిది.

అతిగా వేడెక్కిన రాత్రుళ్లు...

అన్ని కాలాల్లో పోటెత్తిన వరదలు!





- 2025వ సంవత్సరంలో దేశవ్యాప్తంగా విపత్కర వాతావరణ పరిణామాలు నమోదయ్యాయి. రాత్రి పూట ఉష్ణోగ్రతలు పెరగటం, అన్ని సీజన్లలోనూ విపరీతమైన వర్షపాతంతో వరదలు పోటెత్తటం గమనార్హం
- 2025లో దేశం ఎనిమిదో అత్యంత వెచ్చని సంవత్సరాన్ని చవిచూసిందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) తెలిపింది.
- పగటిపూట వేడి కంటే, రాత్రి పూటల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఇది అన్ని సీజన్లలోనూ వాతావరణాన్ని విపత్కరంగా మార్చటంలో కీలక పాత్ర పోషించింది.
- 124 సంవత్సరాల్లో అత్యంత వెచ్చని శీతాకాలాన్ని దేశం చవిచూసింది. ఫిబ్రవరి ప్రారంభంలోనే వేడిగాలులు నమోదుకావటం మరో వైపరీత్యం!
- వర్షాకాలం ముందు, రుతుపవన కాలాల్లో కూడా వర్షపాతం గణనీయంగా పెరిగింది. దీనివల్ల వరదలు పోటెత్తాయి. కొండచరియలు విరిగిపడే సంఘటనలు పెరిగాయి.
- 2025లో 'వర్ష సంబంధిత విపత్తులు' అత్యంత ప్రాణాంతక వాతావరణ ముప్పుగా ముందుకొచ్చాయి. వాతావరణ సంబంధిత మరణాల్లో దాదాపు సగం వీటి వల్లే సంభవించాయి.

2025లో మన దేశం రికార్డు స్థాయిలో ఎనిమిదో అత్యంత వెచ్చని సంవత్సరాన్ని చవిచూసిందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) ఇటీవల విడుదల చేసిన వార్షిక వాతావరణ నివేదిక వెల్లడించింది. 2025లో జాతీయ సగటు ఉష్ణోగ్రత 1991–2020 దీర్ఘకాలిక సగటు కంటే 0.28 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా నమోదైంది. ఈ సంవత్సరం జాతీయ స్థాయిలో అత్యంత వేడిగా ఉన్న ఫిబ్రవరిని కూడా చూసింది. 2024 అత్యంత వేడి సంవత్సరంగా నమోదైన సంగతి మనకు తెలుసు. అత్యంత వెచ్చని ఐదు సంవత్సరాలు ఇవి: 2024 (+0.65 డిగ్రీల సెల్సియస్), 2016 (+0.54 డిగ్రీల సెల్సియస్), 2009 (+0.40 డిగ్రీల సెల్సియస్), 2010 (+0.39 డిగ్రీల సెల్సియస్) 2017 (+0.38 డిగ్రీల సెల్సియస్).

దీర్ఘకాలంలో పగటి పూట నమోదయ్యే గరిష్ట ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతున్నాయి. రాత్రి పూట నమోదయ్యే కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా స్థిరంగా పెరుగుతున్నాయి. వేడి ఒత్తిడి, విపత్కర వర్షపాతాలు, బహుళ–ప్రమాదకర విపత్తులను మరింతగా పెంపొందించటంలో స్థిరంగా పెరుగుతున్న రాత్రి ఉష్ణోగ్రతలు కీలకపాత్ర పోషిస్తున్నాయని ఐఎండి వివరించింది. పగటి వేడి కంటే రాత్రి ఉష్ణోగ్రతల్లో పెరుగుదల 2025 సంవత్సరంలో అన్ని సీజన్లలోనూ వాతావరణాన్ని తీవ్రంగా ప్రతికూలంగా ప్రభావితం చేసింది. అనూహ్యంగా ఆకస్మిక వరదలు విరుచుకుపడటం, కొండచరియలు విరిగిపడటం, వేడి ఒత్తిడి పెరిగిపోవటం వల్ల నష్టం పెరిగిపోయింది.

వేడెక్కుతున్న రాత్రులతో వేడి ఒత్తిడి

1901 తర్వాత కాలంలో మన దేశంలో నమోదైన 15 అత్యంత వేడి సంవత్సరాల్లో పది గత 15 సంవత్సరాల్లోనే నమోదయ్యాయి. ఈ పదీ 2011 – 2025 మధ్య కాలంలోనే నమోదయ్యాయి. 2016 నుంచి 2025 వరకు ఉన్న దశాబ్దం రికార్డు స్థాయిలో అత్యంత వేడి దశాబ్దం. ఉష్ణోగ్రత సగటున +0.32 డిగ్రీల సెల్సియస్ మేరకు అసాధారణంగా పెరిగింది.

1901– 2025 మధ్య 25 ఏళ్ల కాలంలో భారతదేశ 'సగటు వార్షిక ఉష్ణోగ్రత' శతాబ్దానికి 0.68 డిగ్రీల సెల్సియస్ చొప్పున పెరిగింది. పగటి 'గరిష్ట ఉష్ణోగ్రతలు' శతాబ్దానికి 0.89 డిగ్రీల సెల్సియస్ మేరకు పెరిగాయి. రాత్రి 'కనిష్ట ఉష్ణోగ్రతలు' 0.47 డిగ్రీల సెల్సియస్ మేరకు పెరిగాయి. వేడెక్కుతున్న రాత్రుల వల్ల వేడి ఒత్తిడి వేసవి నెలలకే పరిమితం కావటం లేదు. వేడెక్కుతున్న రాత్రులు వాతావరణంలో ఏడాదంతా అస్థిరతను మరింతగా పెంచుతున్నాయి.

గత శతాబ్దంలోనే అత్యంత వెచ్చని శీతాకాలం

శీతాకాలం, రుతుపవనాలకు ముందు, రుతుపవనాల సీజన్లలో 2025లో మొదటి 11 నెలల్లోని ఏడు నెలల్లో నమోదైన దేశ సగటు ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంది. 1901లో రికార్డుల నమోదు ప్రారంభమైనప్పటి నుంచి నమోదైన 10 అత్యధిక ఉష్ణోగ్రతల కాలాల్లో ఈ 7 నెలల్లోని అధిక ఉష్ణోగ్రతల కాలం ఒకటని ఐఎండి నెలవారీ నివేదికలను విశ్లేషిస్తూ 'డౌన్ టు ఎర్త్' వెల్లడించింది.

ఇండియా క్రాప్ లాస్ 2025

2025వ సంవత్సరంలో తీవ్ర ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల పంటల నష్టం భారీగా పెరిగింది. తొలి 11 నెలల్లో వాతావరణ విపత్కర సంఘటనల సంఖ్య, తీవ్రత 2022, 2023, 2024లతో పోల్చితే బాగా పెరిగాయి. 2022–2025 మధ్యకాలంలో వాతావరణ విపత్తుల వల్ల మనుషుల మరణాల సంఖ్య 47% పెరిగింది. నష్టపోయిన పంటల విస్తీర్ణం 2022తో పోల్చితే 2025లో 9 రెట్లు పెరిగింది. 2022లో 19.6 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగింది. ఇది 2023లో 20.9 లక్షల హెక్టార్లకు, 2024లో 36.1 లక్షల హెక్టార్లకు, 2025లో ఏకంగా 174.1 లక్షల హెక్టార్లకు పెరిగింది.



సౌత్

వాతావరణ విపత్కర సంఘటనలను చవిచూసిన రోజుల శాతం దక్షిణాది రాష్ట్రాల్లో ఇటీవలి సంవత్సరాల్లో బాగా పెరిగింది. 2023లో 24.39% రోజుల్లో ఎక్స్‌ట్రీమ్ వెదర్ ఈవెంట్స్‌ను దక్షిణాది రాష్ట్రాలు ఎదుర్కొన్నాయి. ఇది 2022లో 19.92% రోజులే. అయితే, 2025 నాటికి ఇది 31.71% రోజులకు ఎగబాకింది.

కనిష్ట ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల కలిగే ప్రభావం శీతాకాలంలో ప్రస్ఫుటంగా కనిపించింది. మన దేశం 124 సంవత్సరాలలో అత్యంత వెచ్చని శీతాకాలాన్ని 2025లో నమోదు చేసింది. జనవరి–ఫిబ్రవరి సగటు ఉష్ణోగ్రత సాధారణం కంటే 1.17 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా ఉందని ఐఎండి ప్రకటించింది.

2025 ఫిబ్రవరి దేశవ్యాప్తంగా అత్యంత వేడిగా ఉన్న ఫిబ్రవరి నెల. ఈ నెలలో సగటు ఉష్ణోగ్రత కన్నా 1.36 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఆ నెలలో అత్యధిక రాత్రి కనిష్ట ఉష్ణోగ్రత పెరుగుదల 1.20 డిగ్రీల సెల్షియస్. అంతే కాదు, పగటి గరిష్ట ఉష్ణోగ్రతలో కూడా 1.52 డిగ్రీల సెల్సియస్ అసాధారణ పెరుగుదల నమోదైంది. ఇది రెండో అత్యధిక రికార్డు కావటం విశేషం.

గత ఏడాది ఫిబ్రవరిలోనే వడగాడ్పులు వీచిన పరిస్థితులు చరిత్రలోనే మొదటి సారి నమోదయ్యాయి. ఫిబ్రవరి 25న గోవా, మహారాష్ట్ర రాష్ట్రాల్లో దేశంలో మొట్టమొదటి వడగాలులు వీచాయి. శీతాకాలంలో వడగాలులు వీయటం అపూర్వమైన సంఘటన అని ఐఎండి పేర్కొంది. గత జనవరి కూడా అసాధారణ రీతిలో వెచ్చగా ఉంది. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సిఎస్ఇ), డౌన్ టు ఎర్త్ ఇంటరాక్టివ్ అట్లాస్ గణాంకాల ప్రకారం.. గత ఏడాది 59 శీతాకాలపు రోజుల్లో 51 రోజుల్లో భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి వాతావరణ విపత్కర సంఘటనలు సంభవించాయి.

వర్షాకాలం ముందు (మార్చి–మే) నెలల్లో సాధారణం కంటే 0.29 డిగ్రీల సెల్సియస్ ఎక్కువ వేడి వాతావరణం నమోదైందని ఐఎండి తెలిపింది. మార్చి 15న ఒడిషా, జార్ఖండ్‌లలో గత సంవత్సరం మొట్టమొదటి వెచ్చని రాత్రి పరిస్థితులు నమోదయ్యాయి. ఇది 2024 కంటే దాదాపు రెండు వారాల ముందుగానే జరిగింది.

1901 తర్వాత మొట్టమొదటగా 2025 మే నెలలో దేశ వ్యాప్తంగా 126.7 మిల్లీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైంది. ఈ అధిక వర్షపాతం వరదలకు, కొండచరియలు విరిగిపడటానికి కారణమైంది. రుతుపవనాలు ప్రారంభమయ్యే ముందు కూడా విపరీత వాతావరణ స్థితిగతులు నమోదైన రోజుల సంఖ్య పెరిగింది.

ప్రీ–మాన్‌సూన్ సీజన్‌లో దాదాపు ప్రతి రోజూ అసాధారణ వాతావరణం ఏర్పడింది. సిఎస్ఇ–డిటిఇ విశ్లేషణ ప్రకారం.. 2022లో రుతుపవనాలు రాక ముందు సీజన్‌లో అసాధారణ వాతావరణం నమోదైన రోజులు 88 శాతం కాగా 2025లో ఇవి 99 శాతానికి పెరిగాయి.



సౌత్ క్రాప్స్

వరదలు, భారీ వర్షాలు, కరువు, వడగాలులు వంటి విపత్కర వాతావరణ పరిస్థితులు నెలకొన్న రోజుల సంఖ్యతో పాటు, వాటి తీవ్రత కూడా 2025లో పెరగటంతో దక్షిణాది రాష్ట్రాల్లో ప్రాణనష్టం 2022–2025 మధ్య 4 రెట్లు పెరిగింది. అదేవిధంగా దక్షిణాది రాష్ట్రాల్లో నష్టపోయిన పంటల విస్తీర్ణం 2022లో 12.3 లక్షల హెక్టార్లు, 2023లో 1.3 లక్షల హెక్టార్లకు తగ్గి, 2024లో 5.6 లక్షల హెక్టార్లకు పెరిగింది. 2025లో దక్షిణాదిలో రైతులు పంటలు నష్టపోయిన విస్తీర్ణం ఏకంగా 32.2 లక్షల హెక్టార్లకు పెరిగింది.

అత్యంత విధ్వంసకర వర్షాలు

గత ఏడాది నైరుతి రుతుపవనాల సమయం (జూన్– సెప్టెంబర్)లో సగటు ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 0.09 డిగ్రీల సెల్సియస్ మేరకు ఎక్కువగా ఉన్నాయి. జాతీయ వర్షపాతం దీర్ఘకాలిక సగటుకన్నా 8 శాతం ఎక్కువగా నమోదైందని ఐఎండి తెలిపింది. కానీ ఈ కాలంలో కుండపోత వర్షాల ప్రభావం కొన్ని వాయువ్య రాష్ట్రాల్లో సగటు కన్నా 27% అదనపు వర్షం కురవటంతో ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో సంభవించిన ఆకస్మిక వరదలు తీవ్ర నష్టం కలుగజేశాయి. ఇవి హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, పంజాబ్‌లను తీవ్రంగా దెబ్బతీశాయి. పంజాబ్ 1988 తర్వాత అత్యంత దారుణమైన వరదలను ఎదుర్కొంది. హిమాచల్ ప్రదేశ్‌లో 122 రుతుపవన రోజులకు గాను 98 రోజులు భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదైంది. మధ్య భారతదేశం 115 శాతం, దక్షిణాదిలో 110 శాతం వర్షపాతం నమోదైంది. తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో సగటు వర్షపాతంలో 80 శాతం మాత్రమే కురిసింది. ఈ విధంగా వర్షపాతం కొన్ని చోట్ల బాగా ఎక్కువగా, మరికొన్ని చోట్ల బాగా తక్కువగా కురిసింది.

13 రాష్ట్రాల్లో చలి గాలులు

వర్షాకాలం తర్వాత (అక్టోబర్–డిసెంబర్) వాతావరణం సాధారణం కంటే కొంచెం చల్లగా ఉందని, సగటు ఉష్ణోగ్రత కన్నా 0.10 డిగ్రీల సెల్సియస్ తక్కువ ఉష్ణోగ్రత నమోదైందని ఐఎండి తెలిపింది. 2022 కంటే ముందుగానే చాలా ప్రాంతాల్లో శీతల గాలులు వీచాయి.

దక్షిణాది సహా దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ గత నాలుగు సంవత్సరాలలోకెల్లా అత్యంత ముందుగానే 13 రాష్ట్రాల్లో చలి గాలులు వీచాయి. వర్షాకాలం తర్వాత కూడా వర్షపాతం కొనసాగింది.

దీర్ఘకాలిక సగటు కంటే 11 శాతం ఎక్కువగా పడింది. మొంథా తుఫాను, స్థానికంగా సంభవించిన భీకర కుండపోత వర్షాలు ప్రాణాంతకంగా మారాయి. కనీసం 300 మంది మరణించారు.

2,760 మంది మృతి

2019 తర్వాత కాలంలో ఐఎండి నివేదికలు పరిశీలిస్తే పిడుగుల వల్ల ప్రజలు ఎక్కువగా చనిపోయారు. వరదలది రెండో స్థానం. అయితే, 2025లో ఇది మారిపోయింది. కుండపోత వర్షాల వల్ల ఎక్కువ మంది చనిపోయారు. గత ఏడాది దేశవ్యాప్తంగా కనీసం 2,760 మరణాలు నమోదయ్యాయి. వీటిలో దాదాపు సగం మంది వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి వర్షాలకు సంబంధించిన విపత్తుల వల్ల 1,372 మంది చనిపోయారు. పిడుగుల వల్ల 1,317 మంది చనిపోయారు. వర్షాకాలంలోనే కాదు ఇతర సీజన్లలో కూడా తీవ్రతరం అవుతున్న భీకర వర్షాలే ఇప్పుడు దేశంలో 'అత్యంత ప్రాణాంతకమైన వాతావరణ ప్రమాదం'గా మారుతున్నదనటానికి ఈ మార్పు నిదర్శనంగా నిలిచింది. తెలంగాణ రాష్ట్రంలో పిడుగులు, వడగళ్ల వాన సంఘటనల సంఖ్య దక్షిణాదిలో ఏ ఇతర రాష్ట్రంలోనూ లేని రీతిలో పెరుగుతున్నట్లు ఐఎండి పేర్కొంది.

– నిర్వహణ:
పంతంగి రాంబాబు
సాక్షి సాగుబడి డెస్క్

పత్తి మోళ్లను ముక్కలు చేసి కలియదున్నాలి!

పత్తి పంట కాలం ముగిసినందున చేలలో మిగిలిన పత్తి మోళ్లను ష్రడ్డర్ పరికరాన్ని ఉపయోగించి చిన్న చిన్న ముక్కలుగా చేసి నేలలో కలియ దున్నితే వచ్చే వానాకాలం విత్తుకునే పత్తి పంటలో గులాబి రంగు పురుగు ఆశించడాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం అధిపతి, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి. లీలారాణి 'సాక్షి సాగుబడి'తో చెప్పారు.

పత్తి పంట మోళ్లను తీసివేసి నీటి వసతి ఉన్న చోట రెండో పంటగా నువ్వులు, పొద్దుతిరుగుడు, మొక్కజొన్న లేదా కూరగాయలు వంటి పంటలను సాగు చేయాలని ఆమె రైతులకు సూచించారు. ఉష్ణోగ్రతలు తగ్గి చలి పెరుగుతున్నందున వరి తదితర యాసంగి పంటలకు సంబంధించి రైతులకు ఆమె అందించిన వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు...

వరి



- తెలంగాణా జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతునందున వరి నారుమడిలో చలి ప్రభావం తగ్గించి నారు బాగుగా ఎదగడానికి పాలిథీన్ షీట్లతో నారుమడిని రాత్రిళ్ళు కప్పి ఉదయం వేళల్లో తీసివేయాలి. ప్రతి రోజు ఉదయం నారు మడి నుండి నీటిని తీసివేయాలి, ఆ వెంటనే నీరు పెట్టాలి.
- ప్రస్తుత చలి వాతావరణ పరిస్థితులు వరి నారుమళ్ళలో జింక్ దాతువు లభ్యతను తగ్గిస్తుంది. జింక్ లోప లక్షణాలు గమనిస్తే జింక్ లోప నివారణకు 2 గ్రా. జింక్ సల్ఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- ప్రస్తుత చలి వాతావరణంలో నారు బాగా పెరగటానికి 10గ్రా. ఫార్ములా 4 మందును లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి.
- ఒకే వరి పంట పండించే భూముల్లో ప్రతి మూడు పైర్లకు ఒకసారి గానీ.. లేదంటే ప్రతి యాసంగిలో ఆఖరి దమ్ములో ఎకరాకు 20 కిలోల జింకు సల్ఫేట్ వేయాలి.
- వరి ప్రధాన పొలంలో కాండం తొలుచు పురుగు ఉధృతి తగ్గించుకోవడానికి, వరి నారుమళ్ళలో కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను 200 చ.మీ. నారు మడికి (5 సెంట్లకు) ఒక కిలో చొప్పున నారు పీకడానికి వారం రోజుల ముందు చల్లుకోవాలి.

మొక్కజొన్న

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మొక్కజొన్నలో గులాబి రంగు కాండం తొలుచు పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణకు 0.3 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.2 మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం లేదా 5గ్రా. బ్యూవేరియా బాసియానా లేదా మెటార్హిజియం అనిసోప్లియా అనే జీవ శిలీంధ్ర నాశిని మందును లీటరు నీటికి కలిపి ఆకుల సుడుల లోపల తడిచేలా పిచికారీ చేయాలి. మోకాలు ఎత్తు దశలో ఉన్న పైరులో ఒక కిలో సున్నంతోపాటు 9 కిలోల ఇసుకను కలిపి మొక్క సుడుల్లో వేయాలి.

పప్పుధాన్యాలు

కంది: కందిలో గొడ్డు మోతు తెగులు కనిపిస్తోంది. దీని నివారణకు, 3 గ్రా. నీటిలో కరిగే గంధకం మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

వేరుశనగ: ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వేరుశనగలో పొగాకు లద్దె పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణకు, జల్లెడ ఆకులు ఏరి పురుగులను నాశనం చేయాలి. ఎకరానికి 10–15పక్షి స్థావరాలను ఏర్పర్చుకోవాలి. పురుగులు చిన్నవిగా ఉన్నప్పుడు 5 శాతం వేపగింజల కషాయం పిచికారి చేయాలి. ఎదిగిన లార్వా నివారణకు 1మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.2మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వేరుశనగలో పేనుబంక ఆశించడానికి అనుకూలం. నివారణకు 0.5 గ్రా. థయోమిథాక్సాం మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వేరుశనగలో వేరుశనగలో టిక్కాఆకుమచ్చ తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణకు 1.0 మి.లీ. టేబ్యుకోనజోల్ లేదా 2 గ్రా. క్లోరోథాలోనిల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

శనగ: ప్రస్తుత వాతావరణ పరిస్థితులు శనగలో మొదలు కుళ్ళు తెగులు (గ్భి ఖ్హొ ఖ్హొ) ఆశించడానికి అనుకూలం. నివారణకు 3 గ్రా. కాపర్–ఆక్సి–క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు నేల పూర్తిగా తడిచేటట్లు పిచికారీ చేయాలి.

ప్రస్తుత వాతావరణ పరిస్థితులు శనగలో ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం. నీటి వసతి గల రైతులు తేలికపాటి నీటి తడులు ఇవ్వడం వలన ఎండు తెగులు ఆశించకుండా నివారించవచ్చు.

కుసుమ: ప్రస్తుత వాతావరణ పరిస్థితులు నవంబర్ మాసంలో విత్తుకున్న శాకీయ దశలో ఉన్న కుసుమ పంటలో పెనుబంక ఆశించడానికి అనుకూలం. నివారణకు, 2 మి.లీ. డైమిథోయెట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

పెసర, మినుము: ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పెసర, మినుము పంటలో బూడిద తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణకు 0.5 గ్రా. మైక్లోబుటానిల్ లేదా 1 గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటికి కలిపి 10–15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

మామిడి పూత బాగా రావడానికి

ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మామిడిలో తేనెమంచు పురుగు, బూడిద తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణకు, తోట చుట్టూ కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలి. ఎకరాకి 40 పసుపు రంగు జిగురు అట్టలు అమర్చుకోవాలి. పూమొగ్గ దశలో ఒకసారి ఇమిడాక్లోప్రిడ్ ః 0.3మి.లీ. + అజాడిరక్టిన్ 1500పి.పి.యం ః 5మి.లీ. + హెక్సాకోనజోల్ ః 2మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

మోనో పొటసియం ఫాస్ఫేట్ (00–52–34)ః 5 గ్రా.+ ఫార్ములా –4 ః 2గ్రా + ప్లానోఫిక్స్ ః 0.1మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. పూత అంతా ఒకేసారి వచ్చాకే నీటి తడులు ఇవ్వాలి. పరపరాగ సంపర్కం జరిగేటప్పుడు పురుగు మందులు వాడకూడదు.

పశు పోషణ:

ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకటానికి అనుకూలం. నివారణకు, టీకాలు వేయించాలి. గొర్రెల్లో చిటుకు, పీపీఆర్, ఆవులు గేదెల్లో గొంతువాపు వ్యాధి సోకడానికి ప్రస్తుత వాతావరణ పరిస్థితులు అనుకూలం. వీటి నివారణకు, టీకాలు వేయించాలి. గొర్రెల్లో నట్టల నివారణకు డీవార్మింగ్ చేయాలి.

మిరప

ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో తామర పురుగులు ఆశించడానికి అనుకూలం. నివారణకు ఎకరానికి 8–10 (నీలం, పసుపు మరియు ఎరుపు రంగు) జిగురు అట్టలను అమర్చాలి. 2 మి.లీ. థయాక్లోప్రిడ్ లేదా 2మి.లీ. క్లోర్ఫెనపిర్ లేదా 2.5మి.లీ. టోల్ ఫెన్ పైరాడ్ లేదా 1.2గ్రా. డైఫెన్ థయూరాన్ మందును 5మి.లీ. 1500పిపియం వేపనూనెతో పాటు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో బూడిద తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణకు, 3గ్రా. నీటిలో కరిగే గంధకము లేదా 1మి.లీ. అజాక్సిస్ట్రోబిన్ లేదా 2.5గ్రా. టేబుకొనజోల్ + గంధకము లేదా 1.5గ్రా. కార్బండజిమ్ + మాంకోజేబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో పూత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణకు 1.6మి.లీ. కార్బోసల్ఫాన్ మందును 5 మి.లీ. 1500 పి.పి.యం వేపనూనెతో పాటు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. మిరపలో కాయతొలిచే పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణకు, 0.5 మి.లీ. ఫ్లూబెండమైడ్ + థయాక్లోప్రిడ్ లేదా 1.2మి.లీ. ఏమమేక్టిన్ బెంజోఏట్ + ఫిప్రోనిల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. మిరపలో తెల్ల నల్లి (క్రింది ముడత) ఆశించడానికి అనుకూలం. నివారణకు, 0.4గ్రా. ఎమమెక్టిన్ బెంజోఏట్ లేదా 1.5గ్రా. డైఫెన్ థయూరాన్ లేదా 1మి.లీ. స్పైరోమేసిఫెన్ లేదా 0.34మి.లీ. ఫెన్ ప్రోపాత్రిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

టమాట

ప్రస్తుత వాతావరణ పరిస్థితులు టమాటలో ఆకుమాడు తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణకు 3 గ్రా. మాంకోజేబ్ లేదా 1 మి.లీ. ప్రొపికొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

బిజినెస్ రీల్

ఐపీవోకి యాక్సియోమ్ గ్యాస్ ఇంజినీరింగ్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: హైదరాబాద్ ప్రధాన కార్యాలయంగా కార్యకలాపాలు సాగించే యాక్సియోమ్ గ్యాస్ ఇంజినీరింగ్ సంస్థ పబ్లిక్ ఇష్యూ సన్నాహాల్లో ఉంది. ఇప్పటికే ఎన్ఎస్ఈ ఎమర్జ్ నుంచి సూత్రప్రాయంగా అనుమతులు రాగా, ఈ నెలాఖరులోగా ముసాయిదా ప్రాస్పెక్టస్ దాఖలు చేయనున్నట్లు సంస్థ ప్రమోటర్ ఎంఎస్ బనాని తెలిపారు. ఇష్యూలో భాగంగా తాజాగా 94.92 లక్షల షేర్ల జారీ ద్వారా సుమారు రూ. 40–45 కోట్లు సమీకరించనున్నట్లు చెప్పారు. ఇందులో రూ. 27 కోట్లను మూలధన వ్యయాల కోసం, రూ. 7 కోట్లను ఇతరత్రా రుణాల చెల్లింపు కోసం వినియోగించుకోనున్నట్లు వివరించారు. ప్రైమ్ ఫ్యూయల్ బ్రాండ్ పేరిట ఆటో ఎల్‌పీజీ విక్రయ కార్యకలాపాలు నిర్వహిస్తున్న యాక్సియోమ్‌కి ప్రస్తుతం తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటకలో 22 ఔట్‌లెట్స్ ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరం రూ. 89.83 కోట్ల ఆదాయంపై రూ. 7.74 కోట్ల లాభం నమోదు చేసింది.

చిన్న వ్యాపారాలకు యాక్సిస్ ఫైనాన్స్ రుణాలు

న్యూఢిల్లీ: సూక్ష్మ, చిన్న తరహా వ్యాపారాల ఆర్థిక అవసరాలను తీర్చే దిశగా 'వ్యాపార్ బిజినెస్ లోన్' సొల్యూషన్‌ని ఆవిష్కరించినట్లు నాన్–బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ) యాక్సిస్ ఫైనాన్స్ వెల్లడించింది. దీని కింద సెమీ–అర్బన్, గ్రామీణ మార్కెట్లలోని రిటైల్, సర్వీస్, ట్రేడింగ్ విభాగాల్లోని ఔత్సాహిక వ్యాపారవేత్తలకు తనఖారహితంగా రూ. 10 లక్షల వరకు రుణాలివ్వనున్నట్లు వివరించింది. నిర్వహణ మూలధనం, వ్యాపార విస్తరణ, పరికరాల అప్‌గ్రేడేషన్ మొదలైన అవసరాల కోసం ఈ నిధులను ఉపయోగించుకోవచ్చని యాక్సిస్ ఫైనాన్స్ ఎండీ సాయి గిరిధర్ తెలిపారు. కొన్నాళ్ల క్రితమే ఆర్థికంగా బలహీన వర్గాలు (ఈడబ్ల్యూఎస్), అల్పాదాయ వర్గాలు (ఎల్ఐజీ) గృహ రుణాల అవసరాల కోసం దిశ, ప్రాపర్టీపై రుణాలకు సంబంధించి శక్తి పేరిట రుణ పథకాలను సంస్థ ప్రారంభించింది.

కోడిగుడ్లు (హోల్‌సేల్–నెక్ / 100కు రూ.లలో)

9-1-2026

విశాఖ	585–00
చిత్తూరు	603–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	585–00
విజయవాడ	600–00
రిటైల్ ధర (డజను)	84.00
హైదరాబాద్	560–00
వరంగల్	562–00
రిటైల్ ధర	6.20

నిఫ్టీ 50

టాప్ 5 గెయినర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
ETERNAL	283.15	0.78
SBILIFE	2,081.80	0.53
ICICIBANK	1,434.90	0.5
BAJFINANCE	970.1	0.13
BEL	415.65	0.01

నిఫ్టీ 50

టాప్ 5 లూజర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
HINDALCO	903	-3.78
JIOFIN	292.65	-3.57
ONGC	231.2	-3.29
WIPRO	261.9	-3.29
TECHM	1,575.90	-3.03

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	6,237
ఎన్ఎస్ఈ	1,08,954
ఎన్ఎస్ఈ(డెరివేటివ్స్)	1,73,976
ఎఫ్ఐఐ	- 3,367
డీఐఐ	+ 3,701

ముడిచమురు... (బ్యారెల్)

నైమెక్స్ లైట్ స్వీట్	57.30 (రాత్రి 11.30కు)	$ 55.09 (క్రితం ముగింపు)
బ్రెంట్	61.48 (రాత్రి 11.30కు)	$ 59.96 (క్రితం ముగింపు)

అప్రెంటిస్‌షిప్ పట్ల మహిళల్లో ఆసక్తి

- గత రెండేళ్లలో పెరిగిన భాగస్వామ్యం
- లింగ అంతరాలు తగ్గించడంలో కీలకం
- టీమ్‌లీజ్ – గాన్ గ్లోబల్ నివేదిక

న్యూఢిల్లీ: అప్రెంటిస్‌షిప్ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మహిళలు ఆసక్తి చూపిస్తున్నారు. ముఖ్యంగా గడిచిన రెండేళ్ల నుంచి ఈ కార్యక్రమాల్లో పాల్గొనే మహిళల సంఖ్య పెరుగుతూ వస్తున్నట్టు టీమ్‌లీజ్ – గాన్ గ్లోబల్ నివేదిక వెల్లడించింది. లింగపరమైన అంతరాలను తగ్గించడంలో నిర్మాణాత్మక శిక్షణా కార్యక్రమాలు పోషిస్తున్న పాత్రను ఈ నివేదిక గుర్తు చేసింది. అలాగే, నైపుణ్యాలను పొందడంలో, దేశవ్యాప్తంగా సమ్మిళిత శ్రామికశక్తి భాగస్వామ్యానికి అనుకూలిస్తున్నట్టు తెలిపింది. 2021–22లో మహిళా అప్రెంటిస్‌లు (శిక్షణార్థులు) 1,24,000 మంది ఉంటే, 2023–24 నాటికి 1,96,914కు పెరిగారు. గత దశాబ్ద కాలంలో వెయ్యికి పైగా సంస్థల్లో 10 లక్షల మందికి పైగా అప్రెంటిస్‌ల డేటాను ఈ నివేదిక పరిశీలించింది. అప్రెంటిస్‌షిప్ కార్యక్రమాలు సంఘటిత శ్రామికశక్తిలో మహిళలు పాల్గొనేలా చేస్తున్నాయని.. ఐటీ, బీపీఎం, రిటైల్, ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్స్, బీఎఫ్ఎస్ఐ, పర్యాటకం, ఆతిథ్యం, ఆహార శుద్ధి, లైఫ్ సైన్సెస్, లాజిస్టిక్స్, హెల్త్‌కేర్ రంగాల్లో వారి ప్రాతినిధ్యం పెరుగుతోందని ఈ నివేదిక వెల్లడించింది.

హైదరాబాద్ టాప్

మహిళా అప్రెంటిస్‌లలో 2024లో 42 శాతం మందికి హైదరాబాద్ కేంద్రంగా నిలిచింది. ఆ తర్వాత కోల్‌కతా, చెన్నైలోనూ వీరి భాగస్వామ్యం పెరిగింది. అయితే అప్రెంటిస్‌షిప్ కార్యక్రమాల్లో మహిళలు పాల్గొనే విషయమై కొన్ని సంస్థలు సవాళ్లను చూస్తున్నాయి. 38 శాతం సంస్థల్లో అసలు మహిళా అప్రెంటిస్‌లే లేరు. మరో 26 శాతం సంస్థల్లో వీరి భాగస్వామ్యం 1–10 శాతం మించి లేదని టీమ్‌లీజ్ నివేదిక ఆధారంగా తెలుస్తోంది.

కేవలం 2 శాతం సంస్థల్లోనే మహిళల ప్రాతినిధ్యం 50 శాతాన్ని మించడం గమనార్హం. కనుక మహిళలు మరింత పెద్ద ఎత్తున శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు లక్షిత కార్యక్రమాలు, స్థిరమైన దృష్టి అవసరమని ఈ నివేదిక అభిప్రాయపడింది. దేశ ఆర్థిక వ్యవస్థలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ జీడీపీలో వారి వాటా 18 శాతంగానే ఉందని, అందులోనూ అధిక శాతం మహిళలు సంఘటిత ఉపాధికి బయట ఉన్నట్టు ఈ నివేదిక ఎత్తి చూపింది. పైగా పనిచేసే వయసులోని మహిళల్లో 60 శాతం మంది అసలు పాలు పంచుకోవడం లేదు. 15–29 ఏళ్ల వయసు మహిళల్లో శ్రామిక భాగస్వామ్య రేటు 29 శాతంగానే ఉంది. అదే 15–59 ఏళ్ల వయసు వారిలో ఇది 45 శాతంగా, మొత్తం మీద అన్ని వయసుల్లోని మహిళల్లో 31.7 శాతం మించిలేదు. 2047 నాటికి మహిళ కార్మికుల సంఖ్య 25.5 కోట్లకు చేరుకుంటుందని.. వీరి భాగస్వామ్యం 45 శాతానికి పెరుగుతుందని ఈ నివేదిక అంచనా వేసింది. ''అప్రెంటిస్‌షిప్ కార్యక్రమాల్లో మహిళలు చేరడం గత మూడేళ్లలో 58 శాతం పెరిగింది. అయినప్పటికీ మొత్తం అప్రెంటిస్‌లలో వీరి వాటా 20 శాతంకంటే తక్కువగానే ఉంది. అంటే గణనీయమైన శక్తి సామర్థ్యాలను ఇంకా వెలుగుతీయాల్సి ఉంది''అని టీమ్‌లీజ్ డిగ్రీ అప్రెంటిస్‌షిప్ సీఈవో నిపున్ శర్మ తెలిపారు.

రికార్డు స్థాయిలో బీఎండబ్ల్యూ కార్ల విక్రయాలు

2025 అమ్మకాల సంఖ్య 18,001

ముంబై: జర్మనీ వాహన సంస్థ బీఎండబ్ల్యూ, మనదేశంలో గతేడాది రికార్డు స్థాయిలో కార్లు విక్రయించినట్లు గురువారం తెలిపింది. 2025లో మొత్తం 18,001 కార్లను విక్రయించామని., ఇందులో 730 యూనిట్లు మినీ బ్రాండ్‌కు చెందినవని ఉన్నట్లు పేర్కొంది. అంతకుముందు ఏడాది(2024)15,723 యూనిట్ల అమ్మకాలతో పోలిస్తే ఇవి 14% అధికం. నూతన ఉత్పత్తుల ఆవిష్కరణలు, సులభతర ఫైనాన్సింగ్ అంశాలు విక్రయాలకు దన్నుగా నిలిచాయని కంపెనీ తెలిపింది. దేశీయ లగ్జరీ ఎలక్ట్రిక్ విభాగంలో అత్యధిక వాటా కలిగిన ఈ సంస్థ గతేడాదిలో 3,573 ఈవీ కార్లను విక్రయించింది.

- గ్రూప్ మొత్తంగా 2025లో 23,842 వాహనాలను విక్రయించామని.. ఇందులో బీఎండబ్ల్యూ, మినీ బ్రాండ్ల కార్లు 18,001 ఉండగా, బీఎండబ్ల్యూ మోటరాడ్ బైక్‌లు 5,841 ఉన్నట్లు సంస్థ వెల్లడించింది. బీఎండబ్ల్యూ, మినీ బ్రాండ్, బీఎండబ్ల్యూ మోటరాడ్ మూడు బ్రాండ్లలో కలిపి మొత్తం 20 కొత్త ఉత్పత్తులను విడుదల చేసింది.
- ''మునుపెన్నడూ లేనంతగా 2025లో 18,001 కార్లను విక్రయించి రికార్డు సృష్టించాము. వార్షిక ప్రాతిదికన అమ్మకాలు 14% వృద్ధి నమోదు కావడం లగ్జరీ కార్లపై కస్టమర్ల ఆసక్తిని ప్రతిబింబిస్తోంది'' అని బీఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా ప్రెసిడెంట్ హర్మదీప్ సింగ్ బర్ తెలిపారు.

ఐనాక్స్ క్లీన్ నిధుల సమీకరణ

6% వాటా విక్రయంతో రూ. 3,100 కోట్లు

న్యూఢిల్లీ: పునరుత్పాదక ఇంధన రంగ కంపెనీ ఐనాక్స్ క్లీన్ ఎనర్జీ లిమిటెడ్ ఈక్విటీ నిధుల సమీకరణలో భాగంగా రూ. 3,100 కోట్లు సమీకరించింది. ఇందుకు 6 శాతం వాటా విక్రయించినట్లు తెలుస్తోంది. 2027–28కల్లా 10 గిగావాట్ల సామర్థ్యాన్ని అందుకునేందుకు వీలుగా నిధులను వినియోగించనున్నట్లు కంపెనీ పేర్కొంది. అనుబంధ సంస్థ ఐనాక్స్ సోలార్‌తో కలసి రూ. 3,100 కోట్ల విలువైన ఈక్విటీని విక్రయించేందుకు దేశ, విదేశీ ఇన్వెస్టర్లతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించింది. ఈక్విటీ రౌండ్‌లో ఇన్వెస్ట్ చేసిన సంస్థలలో కాల్‌పెర్స్, సన్ గ్రూప్ గ్లోబల్, ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్స్‌తోపాటు ఆకాశ్ భన్సాలీ, ఇతర ఫ్యామిలీ ఆఫీసులు, హెచ్ఎన్ఐలు ఉన్నట్లు కంపెనీ వివరించింది. కాగా.. కంపెనీ పబ్లిక్ ఇష్యూ చేపట్టే ప్రణాళికల్లో ఉంది. తద్వారా రూ. 6,000–10,000 కోట్ల మధ్య సమీకరించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

అమాగీ మీడియా @ రూ. 343-361

- ఈ నెల 13–16 మధ్య ఐపీవో
- రూ. 1,789 కోట్ల సమీకరణ

న్యూఢిల్లీ: క్లౌడ్ ఆధారిత ఎస్ఏఏఎస్(సాస్) కంపెనీ అమాగీ మీడియా ల్యాబ్స్ పబ్లిక్ ఇష్యూకి రూ. 343–361 ధరల శ్రేణి ప్రకటించింది. ఇష్యూ ఈ నెల 13న ప్రారంభమై 16న ముగియనుంది. దీనిలో భాగంగా రూ. 816 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. వీటికి జతగా ప్రస్తుత వాటాదారు సంస్థలు మరో 2.7 కోట్ల షేర్లను విక్రయానికి ఉంచనున్నాయి. వీటి విలువ దాదాపు రూ. 973 కోట్లుకాగా.. ఐపీవో ద్వారా మొత్తం రూ. 1,789 కోట్లవరకూ సమీకరించే యోచనలో ఉంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 12న షేర్లను ఆఫర్ చేయనుంది. లిస్టింగ్‌లో ఈ బెంగళూరు కంపెనీ విలువ రూ. 7,800 కోట్లుగా నమోదయ్యే వీలుంది. ఈక్విటీ జారీ నిధులలో రూ. 550 కోట్లు కంపెనీ టెక్నాలజీ, క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పటిష్టతకు, ఇతర కంపెనీల కొనుగోళ్లకు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వెచ్చించనుంది. దేశీయంగా మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ విభాగంలోని టాప్–50 జాబితా కంపెనీలకు అమాగీ సర్వీసులు అందిస్తోంది. గతేడాది(2024–25) ఆదాయం 31 శాతం ఎగసి రూ. 1,162 కోట్లకు చేరింది. ఈ ఏడాది(2025–26) తొలి ఆరు నెల(ఏప్రిల్–సెప్టెంబర్)లలో రూ. 705 కోట్ల ఆదాయం, రూ. 6 కోట్లకుపైగా నికర లాభం సాధించింది. ఈ నెల 21 బీఎస్ఈ, ఎన్ఎస్ఈలలో లిస్ట్‌కానుంది.

ఏథర్ 450ఎక్స్‌లో ఇన్ఫినిట్ క్రూయిజ్ ఫీచర్

బెంగళూరు: 450ఎక్స్, 450 ఎపెక్స్ మోడల్స్‌లో ఇన్ఫినిట్ క్రూయిజ్ ఫీచరును అందిస్తున్నట్లు ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ తెలిపింది. పట్టణ ప్రాంతాల్లో రద్దీ, బ్రేకింగ్, యాక్సిలరేషన్ అవసరాలకు అనుగుణంగా వాహనాన్ని నియంత్రించుకునేందుకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొంది. గంటకు 10–90 కి.మీ. వేగంలో ఇది పని చేస్తుందని సంస్థ తెలిపింది. తమ వాహనాల్లో దీన్ని ప్రామాణికంగా అందించనున్నట్లు ఏథర్ తెలిపింది. గతేడాది జనవరి తర్వాత కొనుక్కున్న దాదాపు 44,000 వాహనాలకు ఓవర్ ది ఎయిర్ ఈ ఫీచర్‌ను అందించనున్నట్లు వివరించింది. ఏథర్ 450ఎక్స్ ధర రూ. 1,47,998 నుంచి (బెంగళూరు ఎక్స్–షోరూం) ప్రారంభమవుతుంది.

వృద్ధి 7.5 శాతం: ఎస్‌బీఐ నివేదిక

ఆదాయంపై ప్రభావం ఉండదు



న్యూఢిల్లీ: దేశ జీడీపీ వృద్ధి రేటు 2025–26లో 7.5 శాతంగా ఉంటుందని ఎస్‌బీఐ నివేదిక తెలిపింది. జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్‌వో) తన తొలి ముందస్తు అంచనాల్లో 7.4 శాతం ఉండొచ్చని అంచనా వేయడం తెలిసిందే. ఆర్‌బీఐ అంచనా అయితే 7.3 శాతంగా ఉంది. చారిత్రకంగా చూస్తే ఆర్‌బీఐ, ఎన్ఎస్‌వో అంచనాల మధ్య 30–30 బేసిస్ పాయింట్ల వ్యత్యాసం ఉంటుందని, కనుక 7.4 శాతం వృద్ధి రేటు సాధ్యమేనని ఎస్‌బీఐ ఆర్థిక పరిశోధన విభాగం తన నివేదికలో పేర్కొంది. ''ఎన్ఎస్‌వో ద్వితీయ ముందస్తు అంచనాలు, అదనపు డేటా, సవరణలు అన్నవి 2026 ఫిబ్రవరి 27న విడుదల కానున్నాయి. 2022–23ను బేస్ సంవత్సరంగా పేర్కొంటే ఈ గణాంకాలన్నీ మార్పునకు గురికావొచ్చు''అని ఎస్‌బీఐ నివేదిక వివరించింది. ద్రవ్యలోటు గత నవంబర్ చివరికి రూ.9.8 లక్షల కోట్లు (బడ్జెట్ అంచనాల్లో 62.3 శాతం)గా ఉండడాన్ని ప్రస్తావించింది. 2025–26 బడ్జెట్‌లో అంచనాల కంటే పన్నుల ఆదాయం తక్కువగా ఉన్నప్పటికీ పన్నేతర ఆదాయం అధికంగా ఉందని.. కనుక మొత్తం మీద ఆదాయం ప్రభావితం కాకపోవచ్చని పేర్కొంది. వ్యయాలు కూడా తక్కువగా ఉన్నందున ద్రవ్యలోటు 15.85 లక్షల కోట్లకు పరిమితం కావొచ్చంటూ, బడ్జెట్ అంచనా రూ.15.69 లక్షల కోట్ల కంటే ఇది స్వల్ప అధికమేనని గుర్తు చేసింది. ద్రవ్యలోటు 4.4 శాతం వద్ద స్థిరంగా ఉండొచ్చని అంచనా వేసింది.

అలియెంజ్ వాటా బజాజ్ గ్రూప్ చేతికి

జేవీలో 23% కొనుగోలు పూర్తి

న్యూఢిల్లీ: బీమా రంగ అనుబంధ సంస్థలు బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్, బజాజ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో భాగస్వామి వాటాల కొనుగోలు పూర్తి చేసినట్లు ఫైనాన్షియల్ సర్వీసుల దిగ్గజం బజాజ్ ఫిన్‌సర్వ్ తాజాగా వెల్లడించింది. జర్మన్ దిగ్గజం అలియెంజ్ ఎస్ఈ నుంచి 23 శాతం చొప్పున భాగస్వామ్య కంపెనీ(జేవీ)లలో వాటాలను సొంతం చేసుకున్నట్లు పేర్కొంది. ఇందుకు అలియెంజ్ ఎస్ఈకి రూ. 21,390 కోట్లు చెల్లించినట్లు తెలియజేసింది. జనరల్ ఇన్సూరెన్స్‌లో వాటాకు రూ. 12,190 కోట్లు, లైఫ్ ఇన్సూరెన్స్‌లో వాటాకు రూ. 9,200 కోట్లు చొప్పున వెచ్చించినట్లు వివరించింది. బజాజ్ హోల్డింగ్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్, జమన్‌లాల్ సన్స్ ప్రయివేట్ లిమిటెడ్‌తో జతకట్టడం ద్వారా వాటాలను కొనుగోలు చేసినట్లు పేర్కొంది. ఫలితంగా బీమా రంగ సంస్థలలో బజాజ్ గ్రూప్ యాజమాన్య వాటా 74 శాతం నుంచి 97 శాతానికి బలపడినట్లు వెల్లడించింది. యాజమాన్య నియంత్రణ సంస్థ బజాజ్ ఫిన్‌సర్వ్ వాటా 75.01 శాతానికి చేరినట్లు తెలియజేసింది. వెరసి బజాజ్ ఫిన్‌సర్వ్, అలియెంజ్ ఎస్ఈ మధ్య 24ఏళ్ల విజయవంత భాగస్వామ్యానికి తెరపడినట్లు పేర్కొంది. కాగా.. బీమా కంపెనీలలో మిగిలిన 3 శాతం వాటాలు షేర్ల బైబ్యాక్‌లో భాగంగా రానున్న కొద్ది నెలల్లో బదిలీ అయ్యే వీలున్నట్లు తెలియజేసింది.

అవీవా లైఫ్ స్మార్ట్ వైటల్ టర్మ్ ప్లాన్

న్యూఢిల్లీ: అవీవా ఇండియా 'అవీవా స్మార్ట్ వైటల్ ప్లాన్'ను ప్రవేశపెట్టింది. ఇది నాన్ లింక్డ్, నాన్ పార్టిసిపేటింగ్ ప్లాన్. అంటే జీవిత బీమాకు రణ కల్పించే అచ్చమైన స్థిర ప్రయోజన పాలసీ. కనీసం రూ.10 లక్షల నుంచి బీమా రక్షణ మొదలవుతుంది. 49 తీవ్ర అనారోగ్యాల్లో (క్రిటికల్ ఇల్‌నెస్) ఏదేనీ బారిన పడి, 15 రోజుల పాటు జీవించి ఉంటే ఈ ప్లాన్‌లో రూ.10/15/20 లక్షలు ఒకే విడత ప్రయోజనం అందిస్తారు. పాలసీ తీసుకున్న 90 రోజుల తర్వాతే ఇది అమల్లోకి వస్తుంది. రోజువారీ నడక ద్వారా ఇందులో రివార్డులు జమ చేసుకోవచ్చు. వీటి ద్వారా బీమా రక్షణను రెండు రెట్లకు పెంచుకోవచ్చు. రూ.20–50 ఏళ్ల మధ్య వయసు వారు పాలసీని 10–15–20 ఏళ్ల కాలానికి తీసుకోవచ్చు.

అమెరికా తప్పకున్నా భారత్ ముందుకే

మిగిలిన దేశాలతో సోలార్ అలయన్స్

న్యూఢిల్లీ: అమెరికా వైదొలిగినప్పటికీ, మిగిలిన 125 దేశాలతో కలసి భారత్ అంతర్జాతీయ సోలార్ కూటమిని ముందుకు నడిపిస్తుందని అధికార వర్గాలు తెలిపాయి. గురుగ్రామ్ కేంద్రంగా పనిచేస్తున్న ఇంటర్నేషనల్ సోలార్ అలయెన్స్(ఐఎస్ఏ) అన్నది భారత్, ఫ్రాన్స్ సంయుక్త సహకారంతో ఏర్పడిన కూటమి. సౌర ఇంధన పరిష్కారాలతో వాతావరణ మార్పులపై పోరాటం కోసం ఏర్పాటైన సంస్థ. 2015లో పారిస్‌లో కాప్21 సదస్సు సందర్భంగా దీనికి బీజం పడింది. ఐక్యరాజ్యసమితిలోని అన్ని దేశాలూ ఇందులో చేరేందుకు అనుమతి ఉంది. ఇంటర్నేషనల్ సోలార్ అలయెన్స్ సహా 66 అంతర్జాతీయ సంస్థల నుంచి వైదొలుగుతున్నట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడం తెలిసిందే. వీటిల్లో భాగస్వామ్యం అమెరికా ప్రయోజనాలకు వ్యతిరేకమని పేర్కొనడం గమనార్హం. ఐఎస్ఏ నుంచి అమెరికా వైదొలుగుతున్నట్టు వచ్చిన మీడియా నివేదికలు ప్రభుత్వం దృష్టికి వచ్చినట్టు అధికార వర్గాలు తెలిపాయి. మిగిలిన దేశాలతో కూటమి యథావిధిగా కొనసాగుతుందని స్పష్టం చేశాయి. సౌర విద్యుత్ అభివృద్ధి, నిధుల సమీకరణ, సామర్థ్యం ఏర్పాటుపై కృషి కొనసాగుతుందని చెప్పాయి. భారత్ అధ్యక్షత వహిస్తున్న ఐఎస్ఏలో ఇప్పుడు 125 సభ్య దేశాలుగా ఉన్నాయి. సోలార్ ఇంధన సామర్థ్యం విస్తరణలో సభ్య దేశాలు ఎదుర్కొంటున్న సవాళ్లపై ఈ కూటమి దృష్టి సారిస్తుందని అధికార వర్గాలు తెలిపాయి. ఐఎస్ఏ ఏర్పాటైన నాటి నుంచి సౌర విద్యుత్‌ను ప్రోత్సహించే విషయంలో ఎంతో కృషి జరగడం గమనార్హం.

కస్టమ్స్ వివాదాలకు క్షమాభిక్ష

- చిక్కుముడిలో రూ.1.52 లక్షల కోట్లు
- పీడబ్ల్యూసీ అంచనా

న్యూఢిల్లీ: కస్టమ్స్ సుంకం వివాదాల్లో రూ.1.52 లక్షల కోట్ల మొత్తం చిక్కుకుపోయినందున, వాటికి ముగింపు పలికి, వ్యాపార సంస్థలకు స్పష్టతనిచ్చేందుకు 2026–27 బడ్జెట్‌లో ప్రభు త్వం క్షమాభిక్ష పథకాన్ని ప్రకటించే అవకాశముందని ప్రైస్ వాటర్‌హౌస్ అండ్ కో తెలిపింది. ఈ దిశగా పరిశ్రమ డిమాండ్ చేస్తున్నట్టు తెలిపింది. పలు దేశాలతో స్వేచ్ఛా వాణిజ్యఒప్పందాలు (ఎఫ్‌టీఏ) కుదుర్చుకున్నందున కస్టమ్స్ సుంకాల్లో శ్లాబులను ప్రస్తుతమున్న 8 నుంచి 5–6కు తగ్గించడాన్ని ప్రభుత్వం పరిశీలించొచ్చని అంచనా వేసింది. తయారీలోకి వినియోగించే ముడి సరుకుల ధరల కంటే.. వాణిజ్య ఒప్పందాల ఫలితంగా దేశంలోకి దిగుమతి అవుతున్న తుది ఉత్పత్తులు చౌకగా మారాయని, కనుక ముడి సరుకులపై కస్టమ్స్ డ్యూటీ తగ్గించాల్సిన సమయం ఇదేనని పేర్కొంది. న్యూజిలాండ్, యూకే, ఒమన్ తదితర దేశాలతో భారత్ ఎఫ్‌టీఏలు కుదుర్చుకోవడాన్ని ప్రస్తావించింది. 2025–26 బడ్జెట్‌లోనూ కేంద్రం కస్టమ్స్ డ్యూటీలను హేతుబద్ధీకరించి, సుంకాల శ్లాబులను 8కి తగ్గించినట్టు తెలిపింది. 2024 మార్చి నాటికి కస్టమ్స్ డ్యూటీకి సంబంధించి 38,014 కేసులు వివాదాల్లో ఉన్నట్టు పేర్కొంది.

భారత్ కోకింగ్ కోల్‌కు యాంకర్ నిధులు

- నేడు ఐపీవో షురూ
- ధరల శ్రేణి రూ. 21–23
- రూ. 1,071 కోట్ల సమీకరణ

న్యూఢిల్లీ: మైనింగ్ రంగ పీఎస్‌యూ దిగ్గజం కోల్ ఇండియా అనుబంధ కంపెనీ భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్(బీసీసీఎల్) యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ. 273 కోట్లు సమీకరించింది. ఇన్వెస్ట్ చేసిన ప్రధాన సంస్థలలో మ్యూచువల్ ఫండ్స్.. బంధన్, నిప్పన్ ఇండియా, యూటీఐసహా, ఎల్ఐసీ, సిట్రీన్ ఫండ్, సొసైటీ జనరాలి ఓడీఐ, మేబ్యాంక్ సెక్యూరిటీస్ తదితరాలున్నాయి. నేడు(9న) ప్రారంభంకానున్న పబ్లిక్ ఇష్యూకి రూ. 21–23 ధరల శ్రేణి ప్రకటించింది. ఇష్యూ ఈ నెల 13న ముగియనుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు రూ. 23 ధరలో 11.87 కోట్లకుపైగా షేర్లను ఆఫర్ చేసింది. ఇష్యూలో భాగంగా మాతృ సంస్థ కోల్ ఇండియా 46.57 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయానికి ఉంచింది. తద్వారా రూ. 1,071 కోట్లకుపైగా సమీకరించాలని భావిస్తోంది. కంపెనీ లిస్టింగ్‌లో రూ. 10,700 కోట్ల విలువ సాధించే అవకాశముంది. వెరసి కొత్త కేలండర్ ఏడాదిలో తొలి ఐపీవోగా బీసీసీఎల్ నిలవనుంది. బీఎస్ఈ, ఎన్ఎస్ఈలలో ఈ నెల 16న లిస్ట్‌కానుంది. రేటింగ్ దిగ్గజం క్రిసిల్ నివేదిక ప్రకారం కోకింగ్ కోల్ ఉత్పత్తిలో గతేడాది(2024–25) బీసీసీఎల్ అతిపెద్ద కంపెనీగా నిలిచింది. ఈ కాలంలో ఆదాయం రూ. 13,802 కోట్లుకాగా.. రూ. 1,204 కోట్ల నికర లాభం ఆర్జించింది.

భారత్ కోకింగ్ కోల్ ఐపీవో నేపథ్యంలో కోల్ ఇండియా షేరు బీఎస్ఈలో 1.5 శాతం నష్టంతో రూ. 425 వద్ద ముగిసింది.

కార్యకలాపాల విస్తరణ

1972లో ఏర్పాటైన బీసీసీఎల్ ప్రధానంగా స్టీల్, విద్యుత్ పరిశ్రమల్లో వినియోగించే కోకింగ్ కోల్, నాన్‌కోకింగ్ కోల్, వాష్డ్ కోల్ ఉత్పత్తి చేస్తోంది. కంపెనీ తొలుత ఝరియా(జార్ఖండ్), రాణిగంజ్(పశ్చిమ బెంగాల్) గనుల నుంచి కోకింగ్ కోల్ సరఫరా కోసం ఏర్పాటైంది. తదుపరి కాలంలో భారీస్థాయిలో కార్యకలాపాలు విస్తరించింది. 2025కల్లా 40.50 మిలియన్ టన్నుల కోల్‌ను ఉత్పత్తి చేసింది. 2022లో సాధించిన 30.51 మిలియన్ టన్నులతో పోలిస్తే ఇది 33 శాతం వార్షిక వృద్ధి. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) తొలి ఆరు నెలల్లో 15.75 మిలియన్ టన్నుల కోల్‌ను ఉత్పత్తి చేసింది. అయితే గతేడాది ఇదే కాలం(ఏప్రిల్–సెప్టెంబర్)లో ఉత్పత్తి చేసిన 19.09 మిలియన్ టన్నులతో పోలిస్తే క్షీణత నమోదైంది. 2025 సెప్టెంబర్‌కల్లా 34 గనులను నిర్వహిస్తోంది. వీటిలో 4 భూగర్భంలోనివికాగా.. 26 ఓపెన్‌కాస్ట్ గనులు.

'సిడ్నీ' ఆసీస్‌దే

- ఐదో టెస్టులో ఆస్ట్రేలియా ఘనవిజయం
- 5 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ ఓటమి
- 4-1తో 'యాషెస్' ఆసీస్ సొంతం
- 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' స్టార్క్

సిడ్నీ: ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన ఆస్ట్రేలియా జట్టు ప్రతిష్టాత్మక 'యాషెస్' సిరీస్‌ను 4-1తో కైవసం చేసుకుంది. గురువారం ముగిసిన చివరిదైన ఐదో టెస్టులో ఆతిథ్య ఆస్ట్రేలియా 5 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి మూడు టెస్టులు గెలిచి సిరీస్ చేజిక్కించుకున్న ఆసీస్... నాలుగో మ్యాచ్‌లో ఓడినా... ఆఖరి పోరులో తిరిగి సత్తా చాటింది. ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా చెలరేగి విజయంతో సిరీస్‌ను ముగించింది. ఓవర్‌నైట్ స్కోరు 302/8తో గురువారం ఐదోరోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్... చివరకు 88.2 ఓవర్లలో 342 పరుగులకు ఆలౌటైంది. జాకబ్ బెథెల్ (265 బంతుల్లో 154; 15 ఫోర్లు) భారీ సెంచరీ తన పేరిట లిఖించుకున్నాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్, వెబ్‌స్టర్ చెరో 3 వికెట్లు పడగొట్టారు. అనంతరం 160 పరుగుల లక్ష్యఛేదనలో ఆస్ట్రేలియా 31.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 161 పరుగులు చేసి గెలిచింది. లబుషేన్ (37; 4 ఫోర్లు, 1 సిక్స్), వెదరాల్డ్ (34; 5 ఫోర్లు), హెడ్ (29; 4 ఫోర్లు), కామెరాన్ గ్రీన్ (22 నాటౌట్; 3 ఫోర్లు) తలా కొన్ని పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో జోష్ టంగ్ 3 వికెట్లు పడగొట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో భారీ సెంచరీ నమోదు చేసిన ఆస్ట్రేలియా ఓపెనర్ హెడ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది. సిరీస్‌లో 31 వికెట్లు పడగొట్టడంతో పాటు 156 పరుగులు చేసిన ఆసీస్ పేసర్ స్టార్క్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డు లభించింది.

పెద్దగా కష్టపడకుండానే...

రెండో ఇన్నింగ్స్‌లో సహచరుల నుంచి పెద్దగా సహకారం లభించకపోయినా... ఒంటరి పోరాటంతో జట్టును కాపాడే ప్రయత్నం చేసిన బెథెల్ క్రితం రోజు స్కోరుకు మరో 12 పరుగులు మాత్రమే జోడించి వెనుదిరిగాడు. ఆఖర్లో మాథ్యూ పాట్స్ (18 నాటౌట్) కొన్ని విలువైన పరుగులు **చేయ**డంతో ఇంగ్లండ్ జట్టు ఆ మాత్రం స్కోరు **చేయ**గలిగింది. అనూహ్యంగా స్పందిస్తున్న పిచ్‌పై కనీసం 200 లక్ష్యాన్ని నిర్దేశిస్తే ఏదైనా అవకాశం ఉంటుందనుకున్న ఇంగ్లండ్‌కు అది సాధ్యపడలేదు. ఇక గాయం కారణంగా కెప్టెన్ బెన్ స్టోక్స్ రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేయకపోవడం కూడా ఇంగ్లండ్‌ను ఇబ్బంది పెట్టింది.

కష్టతరం కాని లక్ష్యఛేదనలో ఆస్ట్రేలియా ఆరంభం నుంచే దూకుడు కనబర్చింది. క్రీజులో అడుగుపెట్టిన ప్రతి బ్యాటర్ వేగంగా ఆడేందుకు ప్రయత్నించాడు. దీంతో కంగారూలు రెండో ఇన్నింగ్స్‌లో 5.13 రన్‌రేట్‌తో పరుగులు రాబట్టి మ్యాచ్‌తో పాటు సుదీర్ఘ సిరీస్‌ను ముగించారు. ఈ సిరీస్‌లోని ఐదు మ్యాచ్‌ల్లో నాలుగింట కెప్టెన్‌గా వ్యవహరించిన స్టీవ్ స్మిత్ మాట్లాడుతూ... 'చాలా సంతోషంగా ఉంది. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించారు. జట్టుకు అవసరమైన సందర్భాల్లో ఆదుకున్నారు. మంచి జట్టు లక్షణం అదే. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) నేపథ్యంలో ప్రతి మ్యాచ్ ముఖ్యమే' అని అన్నాడు. ఇక ఈ సిరీస్‌లో తమ జట్టు స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయిందని... ఐదు మ్యాచ్‌ల్లోనూ ఆస్ట్రేలియా అద్భుతంగా ఆడిందని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ పేర్కొన్నాడు. ఈ మ్యాచ్ ఐదు రోజుల పాటు రికార్డు స్థాయిలో 2,11,032 మంది అభిమానులు ఆటను ప్రత్యక్షంగా చూశారు.

ఖ్వాజాకు 'గార్డ్ ఆఫ్ ఆనర్'...

ఈ మ్యాచ్ ప్రారంభానికి ముందే టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన ఆస్ట్రేలియా వెటరన్ ప్లేయర్ ఉస్మాన్ ఖ్వాజాకు ఇంగ్లండ్ ఆటగాళ్లు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 92/3తో ఉన్న దశలో క్రీజులోకి అడుగుపెట్టిన ఖ్వాజాకు ఇంగ్లండ్ ఆటగాళ్లు 'గార్డ్ ఆఫ్ ఆనర్' ఇచ్చారు. చివరి ఇన్నింగ్స్ ఆడుతున్న ఖ్వాజాను ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ప్రత్యేకంగా అభినందించాడు. కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య ఆస్ట్రేలియా తరఫున ఆఖరిసారి మైదానంలో అడుగు పెట్టిన అతడు... బ్యాట్‌తో ఆకట్టుకోలేకపోయాడు. తొలి ఇన్నింగ్స్‌లో 17 పరుగులకే పరిమితమైన 39 ఏళ్ల ఖ్వాజా... రెండో ఇన్నింగ్స్‌లో 6 పరుగులే చేసి వెనుదిరిగాడు. అతడు అవుటై పెవిలియన్ చేరుతున్న సమయంలో అభిమానులు లేచి నిల్చొని కరతాళ ధ్వనుల మధ్య అతడికి వీడ్కోలు పలికారు. ఖ్వాజా కెరీర్‌లో 88 టెస్టులాడి 42.95 సగటుతో 6,229 పరుగులు చేశాడు. అందులో 16 సెంచరీలు, 28 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 40 వన్డేలు ఆడిన ఖ్వాజా 1554 పరుగులు చేశాడు. ఇందులో 2 సెంచరీలు, 12 అర్ధ సెంచరీలు ఉన్నాయి. 9 టి20లు ఆడిన ఖ్వాజా 241 పరుగులు సాధించాడు.

నైట్ క్లబ్ ఉదంతం... హ్యారీ బ్రూక్ క్షమాపణ

సిడ్నీ: మద్యం మత్తులో నైట్‌క్లబ్ వద్ద గొడవకు దిగిన ఇంగ్లండ్ పరిమిత ఓవర్ల కెప్టెన్ హ్యారీ బ్రూక్ క్షమాపణ చెప్పాడు. మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడనని ఇంగ్లండ్ క్రికెట్ బోర్డుకు వివరణ ఇచ్చాడు. గతేడాది అక్టోబర్‌లో సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో మూడో వన్డేకు ముందు బ్రూక్ వెల్లింగ్టన్‌లోని ఓ నైట్‌క్లబ్ వద్ద మద్యం మత్తులో గొడవకు దిగాడు. దీన్ని సీరియస్‌గా తీసుకున్న బోర్డు... 'ఫైనల్ వార్నింగ్' ఇవ్వడంతో పాటు 30,000 పౌండ్లు (సుమారు రూ. 36.21 లక్షలు) జరిమానా విధించింది. మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడకుండా గట్టి హెచ్చరికలు జారీ చేసింది. దీనిపై బ్రూక్ తాజాగా క్షమాపణ చెప్పాడు. 'నేను చేసింది తప్పు అని అంగీకరిస్తున్నా. ఇది నాకు, మా జట్టుకు తీవ్రంగా ఇబ్బంది పెట్టింది. ఇంగ్లండ్‌కు ప్రాతినిధ్యం వహించడం గొప్ప గౌరవం. తోటి ఆటగాళ్లు, శిక్షణ సిబ్బంది, అభిమానులను నిరాశ పరిచినందుకు చింతిస్తున్నా. ఈ ఘటన నుంచి పాఠాలు నేర్చుకుంటా. మరోసారి ఇలాంటివి జరగకుండా చూసుకుంటా. మైదానం లోపలా, బయట బాధ్యతగా ప్రవర్తిస్తా' అని బ్రూక్ ఒక ప్రకటనలో తెలిపాడు. ప్రస్తుతం ఇంగ్లండ్ వన్డే, టి20 జట్లకు బ్రూక్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. టి20 ప్రపంచకప్‌తో పాటు శ్రీలంకతో జరిగే సిరీస్‌ల్లో అతడి సారథ్యంలోనే ఇంగ్లండ్ బరిలోకి దిగనుంది. మరోవైపు యాషెస్ సిరీస్‌లో భాగంగా... ఆస్ట్రేలియాతో మూడో టెస్టుకు ముందు ఇంగ్లండ్ ప్లేయర్లు నోసా బీచ్ రిసార్ట్‌లో మద్యం మత్తులో మునిగి తేలినట్లు వార్తలు వచ్చాయి.

సర్ఫరాజ్ ఫాస్టెస్ట్ ఫిఫ్టీ

లిస్ట్ 'ఎ'లో ఈ ఘనత సాధించిన భారత క్రికెటర్‌గా రికార్డు • విజయ్ హజారే ట్రోఫీ

జైపూర్: టీమిండియా ఆటగాడు సర్ఫరాజ్ ఖాన్ లిస్ట్ 'ఎ' క్రికెట్‌లో భారత్ తరఫున అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ చేసిన ప్లేయర్‌గా రికార్డు సృష్టించాడు. ఎలైట్ గ్రూప్ 'సి'లో భాగంగా గురువారం పంజాబ్‌తో జరిగిన పోరులో సర్ఫరాజ్ 15 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలో అభిజిత్ కాలే, అతీత్ సేత్ (16 బంతుల్లో) పేరిట ఉన్న రికార్డును సర్ఫరాజ్ బద్దలు కొట్టాడు. సర్ఫరాజ్ దంచి కొట్టినా... ఈ మ్యాచ్‌లో ముంబైకి పరాజయం తప్పలేదు. ఆధిక్యం చేతులు మారుతూ సాగిన పోరులో పంజాబ్ జట్టు 1 పరుగు తేడాతో ముంబైని ఓడించింది. మొదట పంజాబ్ 45.1 ఓవర్లలో 216 పరుగులకు ఆలౌటైంది. రమణ్‌దీప్ సింగ్ (74 బంతుల్లో 72; 5 ఫోర్లు, 3 సిక్స్‌లు), అన్‌మోల్ ప్రీత్ సింగ్ (75 బంతుల్లో 57; 6 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్ సెంచరీలతో రాణించారు. అనంతరం లక్ష్యఛేదనలో ముంబై తడబడింది. 26.2 ఓవర్లలో 215 పరుగులకు ఆలౌటైంది. సర్ఫరాజ్ (20 బంతుల్లో 62; 7 ఫోర్లు, 5 సిక్స్‌లు) రికార్డు హాఫ్‌సెంచరీ సాధించగా... కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (34 బంతుల్లో 45; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. భారత టి20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (15), పేస్ ఆల్‌రౌండర్ శివమ్ దూబే (12) విఫలమవడంతో ముంబై లక్ష్యానికి ఒక పరుగు దూరంలో నిలిచిపోయింది. గురువారంతో లీగ్ దశ మ్యాచ్‌లు ముగిశాయి. ఈనెల 12న జరిగే క్వార్టర్ ఫైనల్స్‌లో కర్ణాటకతో ముంబై; ఉత్తరప్రదేశ్‌తో సౌరాష్ట్ర; 13న జరిగే క్వార్టర్ ఫైనల్స్‌లో పంజాబ్‌తో మధ్యప్రదేశ్; ఢిల్లీతో విదర్భ తలపడతాయి.

హైదరాబాద్ చేజేతులా...

జమ్మూ కశ్మీర్ చేతిలో ఓటమి

అఖీబ్ నబీ వీరోచిత సెంచరీ



రాజ్‌కోట్: విజయ్ హజారే ట్రోఫీలో హైదరాబాద్ జట్టు చేజేతులా పరాజయం మూటగట్టుకుంది. ఎలైట్ గ్రూప్ 'బి'లో భాగంగా తమ చివరి పోరులో హైదరాబాద్ 3 వికెట్ల తేడాతో జమ్మూ కశ్మీర్ జట్టు చేతిలో ఓడింది. లక్ష్యఛేదనలో ప్రత్యర్థిని ఒకదశలో 90/7తో కట్టడి చేసిన హైదరాబాద్... ఆ తర్వాత పట్టు వదిలేసింది. మొదట హైదరాబాద్ 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 268 పరుగులు చేసింది. అమన్‌రావు (60; 4 ఫోర్లు 3 సిక్స్‌లు), రాహుల్ సింగ్ (56; 8 ఫోర్లు, 2 సిక్స్‌లు), నితీశ్ రెడ్డి (54 నాటౌట్; 6 ఫోర్లు) ఆకట్టుకున్నారు. ఛేదనలో జమ్మూ కశ్మీర్ జట్టు ఒకదశలో 90 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పరాజయం అంచుల్లో నిలిచింది. ఇలాంటి దశలో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అఖీబ్ నబీ (82 బంతుల్లో 114 నాటౌట్; 10 ఫోర్లు, 7 సిక్స్‌లు) సెంచరీతో చెలరేగి జట్టును విజయ తీరాలకు చేర్చాడు. వన్షజ్ శర్మ (69 నాటౌట్; 7 ఫోర్లు, 3 సిక్స్‌లు)తో 8వ వికెట్‌కు 182 పరుగులు జోడించాడు. జమ్మూ కశ్మీర్ 47.5 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 272 పరుగులు చేసి గెలిచింది. హైదరాబాద్ 2 విజయాలు, 5 పరాజయాలతో 8 పాయింట్లతో ఆరో స్థానంలో నిలిచింది.

విజయంతో ఆంధ్ర ముగింపు

రాణించిన హేమంత్, సాకేత్ రామ్, మహీప్ కుమార్







ఆలూరు: సమష్టి ప్రదర్శనతో సత్తా చాటిన ఆంధ్ర క్రికెట్ జట్టు... దేశవాళీ వన్డే టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీని విజయంతో ముగించింది. ఎలైట్ గ్రూప్ 'డి'లో భాగంగా గురువారం జరిగిన మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు 5 వికెట్ల తేడాతో సర్వీసెస్‌పై గెలుపొందింది. ఈ సీజన్‌లో ఆంధ్ర జట్టుకిది రెండో విజయం. మొదట బ్యాటింగ్‌కు దిగిన సర్వీసెస్ 45 ఓవర్లలో 165 పరుగులకు ఆలౌటైంది. నకుల్ శర్మ (27), హర్షవర్ధన్ (23), వికాస్ (22), అభిషేక్ తివారీ (20) తలా కొన్ని పరుగులు చేశారు. ఆంధ్ర బౌలర్లలో జాగర్లపూడి సాకేత్ రామ్, మారంరెడ్డి హేమంత్ రెడ్డి చెరో మూడు వికెట్లు పడగొట్టారు. సత్యనారాయణరాజుకు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం లక్ష్యఛేదనలో ఆంధ్ర 38.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 168 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' మహీప్ కుమార్ (87 బంతుల్లో 68 నాటౌట్; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) అజేయ అర్ధశతకంతో ఆకట్టుకోగా... గత మ్యాచ్ సెంచరీ హీరో సీఆర్ జ్ఞానేశ్వర్ (28), యారా సందీప్ (22) ఫర్వాలేదనిపించారు. గ్రూప్ దశలో 7 మ్యాచ్‌లు ఆడిన ఆంధ్ర జట్టు 2 విజయాలు, 4 పరాజయాలు, ఒక 'టై'తో 10 పాయింట్లు ఖాతాలో వేసుకొని ఏడో స్థానంతో సరిపెట్టుకుంది.

రాంచీ రాయల్స్‌కు మూడో స్థానం

రాంచీ: హాకీ ఇండియా లీగ్ మహిళల టోర్నీని రాంచీ రాయల్స్ జట్టు మూడో స్థానంతో ముగించింది. గురువారం జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో రాంచీ రాయల్స్ 5-2 గోల్స్ తేడాతో ఎస్‌జీ పైపర్స్ జట్టును ఓడించింది. రాంచీ తరఫున లుసీనా (2వ, 47వ నిమిషాల్లో), హనా (55వ, 60వ నిమిషాల్లో) రెండు గోల్స్ చొప్పున చేయగా... సంగీత కుమారి (24వ నిమిషంలో) ఒక గోల్ సాధించింది. ఎస్‌జీ పైపర్స్ జట్టుకు నవ్‌నీత్ కౌర్ (10వ, 58వ నిమిషాల్లో) రెండు గోల్స్ అందించింది. శనివారం జరిగే ఫైనల్లో ఎస్‌జీ పైపర్స్ జట్టుతో ష్రాచి బెంగాల్ టైగర్స్ జట్టు తలపడుతుంది.

ఆనంద్‌కు అర్జున్ షాక్

టాటా స్టీల్ టోర్నీలో భారత దిగ్గజంపై తెలంగాణ గ్రాండ్‌మాస్టర్ విజయం

కోల్‌కతా: తొలి రోజు ఆశించినరీతిలో రాణించలేకపోయిన తెలంగాణ చెస్ గ్రాండ్‌మాస్టర్ ఇరిగేశి అర్జున్... టాటా స్టీల్ ర్యాపిడ్ టోర్నమెంట్‌లో రెండో రోజు అదరగొట్టాడు. భారత దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్‌తోపాటు చైనా గ్రాండ్‌మాస్టర్ వె యిపై అర్జున్ గెలుపొందాడు. భారత్‌కే చెందిన మరో గ్రాండ్‌మాస్టర్ అరవింద్ చిదంబరంతో గేమ్‌ను 'డ్రా' చేసుకున్నాడు. విశ్వనాథన్ ఆనంద్‌తో గురువారం జరిగిన నాలుగో రౌండ్ గేమ్‌లో నల్ల పావులతో ఆడిన అర్జున్ 58 ఎత్తుల్లో సంచలన విజయం సాధించాడు. వె యితో జరిగిన ఐదో గేమ్‌లో 63 ఎత్తుల్లో నెగ్గిన అర్జున్... అరవింద్ చిదంబరంతో జరిగిన ఆరో గేమ్‌ను 41 ఎత్తుల్లో 'డ్రా'గా ముగించాడు. 10 మంది గ్రాండ్‌మాస్టర్ల మధ్య 9 రౌండ్లపాటు ఈ టోర్నీ జరుగుతోంది. ఆరో రౌండ్ తర్వాత విశ్వనాథన్ ఆనంద్, నిహాల్ సరీన్ (భారత్) 4.5 పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నారు. వెస్లీ సో (అమెరికా) 4 పాయింట్లతో మూడో ర్యాంక్‌లో, 3.5 పాయింట్లతో అర్జున్ నాలుగో ర్యాంక్‌లో ఉన్నారు. నేడు జరిగే మరో మూడు రౌండ్ల గేమ్‌లతో ర్యాపిడ్ ఫార్మాట్ ముగుస్తుంది. మహిళల విభాగంలో ఆరో రౌండ్ తర్వాత హైదరాబాద్ గ్రాండ్‌మాస్టర్ ద్రోణవల్లి హారిక 2.5 పాయింట్లతో ఆరో ర్యాంక్‌లో నిలిచింది.

శ్రీలంక బ్యాటింగ్ కోచ్‌గా రాథోడ్

కొలంబో: భారత మాజీ క్రికెటర్, టీమిండియాకు గతంలో బ్యాటింగ్ కోచ్‌గా పని చేసిన విక్రమ్ రాథోడ్ కొత్త బాధ్యతల్లో కనిపించనున్నాడు. టి20 ప్రపంచ కప్‌లో పాల్గొనే శ్రీలంక జట్టుకు అతను బ్యాటింగ్ కోచ్‌గా వ్యవహరిస్తాడు. కన్సల్టెంట్ తరహాలో ప్రపంచ కప్ కోసమే రాథోడ్‌తో లంక క్రికెట్ బోర్డు ప్రత్యేకంగా ఒప్పందం కుదుర్చుకుంది. స్వదేశంలో ఇంగ్లండ్‌తో లంక ఆడే సిరీస్‌కు ముందు జనవరి 18న జట్టుతో కలవనున్న రాథోడ్ కాంట్రాక్ట్ మార్చి 10న ముగుస్తుంది. మార్చి 10 వరకు అతను లంక టీమ్‌కు తన సహకారం అందిస్తాడు. గతంలో న్యూజిలాండ్ జట్టుకు కూడా స్వల్ప కాలం పాటు రాథోడ్ కన్సల్టెంట్‌గా వ్యవహరించాడు. భారత్ తరఫున 6 టెస్టులు, 7 వన్డేలు ఆడిన రాథోడ్ భారత జట్టుకు ఐదేళ్ల పాటు బ్యాటింగ్ కోచ్‌గా పని చేశాడు. 2024 టి20 వరల్డ్ కప్‌ను గెలుచుకున్న తర్వాత అతని కాంట్రాక్ట్ ముగియగా... అనంతరం ఐపీఎల్‌లో రాజస్తాన్ రాయల్స్ జట్టు సహాయక సిబ్బందిలో భాగమయ్యాడు. ఇటీవల శ్రీలంక జట్టు భారత్‌కే చెందిన ఆర్.శ్రీధర్‌ను తమ ఫీల్డింగ్ కోచ్‌గా నియమించుకుంది. బౌలింగ్ కన్సల్టెంట్ కోచ్‌గా లసిత్ మలింగను కొనసాగించనున్న లంక...టి20 వరల్డ్ కప్‌లో దసున్ షనక జట్టుకు సారథ్యం వహిస్తాడని ప్రకటించింది.

ఆసియా ఇండోర్ అథ్లెటిక్స్ పోటీలకు నిత్య

న్యూఢిల్లీ: వచ్చే నెలలో చైనాలోని టియాన్‌జిన్‌లో జరిగే ఆసియా ఇండోర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో పోటీపడే భారత జట్టును ప్రకటించారు. మహిళల 60 మీటర్ల విభాగంలో తెలంగాణకు చెందిన నిత్య గంధే భారత్‌కు ప్రాతినిధ్యం వహించనుంది. ఫిబ్రవరి 6 నుంచి 8వ తేదీ వరకు ఈ మెగా ఈవెంట్ జరుగుతుంది. భారత్ నుంచి మొత్తం 17 మంది అథ్లెట్లు ఈ పోటీల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటారు. ఆసియా క్రీడల్లో రెండుసార్లు స్వర్ణ పతకాలు గెలిచిన షాట్‌పుటర్ తజిందర్‌పాల్ సింగ్ తూర్‌పై భారత్ మరోసారి ఆశలు పెట్టుకుంది. 2024లో టెహ్రాన్‌లో జరిగిన ఆసియా ఇండోర్ అథ్లెటిక్స్ పోటీల్లో తజిందర్ స్వర్ణ పతకం సాధించాడు.

సెమీస్‌లో నిఖత్

గ్రేటర్ నోయిడా: జాతీయ సీనియర్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ మహిళల విభాగంలో తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్ (51 కేజీలు) సెమీఫైనల్లోకి అడుగుపెట్టింది. గురువారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో నిఖత్ 5-0తో లాంచెన్‌బీ చాను (మణిపూర్)పై గెలుపొందింది. అస్సాం బాక్సర్, టోక్యో ఒలింపిక్స్ కాంస్య పతక విజేత లవ్లీనా బొర్గొహైన్ (75 కేజీలు), ప్రపంచ చాంపియన్ మీనాక్షి హుడా (48 కేజీలు), కామన్వెల్త్ గేమ్స్ స్వర్ణ పతక విజేత నీతూ ఘంఘస్ (51 కేజీలు), ప్రీతి పవార్ (54 కేజీలు) కూడా సెమీఫైనల్లోకి ప్రవేశించారు.

యూకీ జోడీ ఓటమి

బ్రిస్బేన్: భారత పురుషుల టెన్నిస్ డబుల్స్ నంబర్ వన్ యూకీ బాంబ్రీ కొత్త ఏడాదిని పరాజయంతో ప్రారంభించాడు. బ్రిస్బేన్ ఓపెన్ ఏటీపీ-250 టోర్నీలో రెండో సీడ్ యూకీ బాంబ్రీ (భారత్)-ఆండ్రీ గొరాన్‌సన్ (స్వీడన్) జంట ప్రిక్వార్టర్ ఫైనల్లో వెనుదిరిగింది. తొలి రౌండ్‌లో 'బై' పొందిన యూకీ-గొరాన్‌సన్ ద్వయం ప్రిక్వార్టర్ ఫైనల్లో 5-7, 4-6తో ఒర్లాండో లుజ్-రాఫెల్ మటోస్ (బ్రెజిల్) జంట చేతిలో ఓడిపోయింది. 79 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో యూకీ-గొరాన్‌సన్ ఎనిమిది ఏస్‌లు సంధించి, నాలుగు డబుల్ ఫాల్ట్‌లు చేశారు. ప్రిక్వార్టర్ ఫైనల్లో ఓడిన యూకీ-గొరాన్‌సన్‌లకు 3,510 డాలర్ల (రూ. 3 లక్షల 15 వేలు) ప్రైజ్‌మనీతో పాటు 20 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

సాకేత్-ఆదిల్ జంట పరాజయం



బెంగళూరు: స్వదేశంలో జరుగుతున్న బెంగళూరు ఓపెన్ ఏటీపీ చాలెంజర్ టెన్నిస్ టోర్నీ పురుషుల డబుల్స్ విభాగంలో భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాకేత్ మైనేని-ఆదిల్ కల్యాణ్‌పూర్ (భారత్)... ప్రజ్వల్ దేవ్-నితిన్ కుమార్ సిన్హా (భారత్)... నికీ కలియంద పునాచా (భారత్)-ప్రుచాయో ఇసారో (థాయ్‌లాండ్) జోడీలు క్వార్టర్ ఫైనల్లో వెనుదిరగ్గా... టాప్ సీడ్ శ్రీరామ్ బాలాజీ (భారత్)-నీల్ ఒబెర్‌లెట్నర్ (ఆస్ట్రియా) ద్వయం సెమీఫైనల్లోకి అడుగు పెట్టింది. క్వార్టర్ ఫైనల్స్‌లో సాకేత్-ఆదిల్ 7-5, 4-6, 8-10తో ఆర్థర్ రేమండ్-లుకా సాంచెజ్ (ఫ్రాన్స్) చేతిలో... ప్రజ్వల్-నితిన్ 7-6 (7/3), 3-6, 8-10తో నికోలస్ బరియంతోస్ (కొలంబియా)-బెంజమిన్ కిట్టీ (అమెరికా) చేతిలో... నికీ-ఇసారో 6-7 (2/7), 1-6తో మాక్స్ హుకెస్-నీల్స్ విస్కెర్ (నెదర్లాండ్స్) చేతిలో ఓడిపోయారు. శ్రీరామ్ బాలాజీ-నీల్ ఒబెర్‌లెట్నర్ 6-7 (6/8), 6-4, 10-6తో పీటర్ బిర్యుకోవ్ (రష్యా)-లొమాకిన్ (కజకిస్తాన్)లపై గెలిచారు. పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో దక్షిణేశ్వర్ సురేశ్ (భారత్)-6-7 (5/7), 2-6తో హరోల్డ్ మయోట్ (ఫ్రాన్స్) చేతిలో, మానస్ ధామ్నె (భారత్) 4-6, 6-7 (5/7)తో మటియో మార్టినెయు (ఫ్రాన్స్) చేతిలో పరాజయం పాలయ్యారు.

అమెరికాలోని లాస్ వెగాస్‌లో ఇటీవల జరిగిన సీఈఎస్ టెక్ షోలో అలరించిన రోబోలు ● చెల్లాచెదురుగా పడ్డ వస్తువులను ఏరే క్లట్టర్‌బాట్ రోబో ● ఇల్లు ఊడ్చే కొత్త రోబో ● పచ్చికను కత్తిరించే రోబో

రాజ్యసభ ఛైర్మన్‌గా డిప్యూటీ ఛైర్మన్ వ్యవహరించకూడదా?

న్యూఢిల్లీ: రాష్ట్రపతి లేనప్పుడు ఆయన విధులను ఉపరాష్ట్రపతి నిర్వహిస్తుండగా రాజ్యసభ ఛైర్మన్ లేని వేళ ఆయన అధికారాలను డిప్యూటీ ఛైర్మన్ ఎందుకు చలాయించరాదని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. తనపై రాజ్యసభలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని డిప్యూటీ ఛైర్మన్ తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ వేసిన పిటిషన్‌పై గురువారం విచారణ చేపట్టిన జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఎస్‌సీ శర్మల ధర్మాసనం పైవ్యాఖ్యలు చేసింది. తనపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ జరిపే అధికారం పార్లమెంటరీ కమిటీకి లేదని జస్టిస్ వర్మ పేర్కొన్నారు. న్యాయమూర్తు(విచారణ)చట్టం–1968 ప్రకా రం.. స్పీకర్‌కు లేదా రాజ్యసభ ఛైర్మన్‌కు మాత్రమే న్యాయమూర్తిపై ప్రవేశపెట్టే తీర్మానాన్ని తిరస్కరించే– అనుమతించే అధికారం ఉంటుందని జస్టిస్ వర్మ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. జస్టిస్ వర్మ ఢిల్లీ హైకోర్టు జడ్జిగా ఉండగా ఢిల్లీలోని ఆయన నివాసంలో జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిన నోట్ల కట్టలు పెద్ద సంఖ్యలో బయట పడటం తీవ్ర సంచలనం రేపింది. ఈ పరిణామం అనంతరం ఆయన అలహాబాద్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. గురువారం విచారణ సందర్భంగా జస్టిస్ వర్మ తరఫున సీనియర్ లాయర్లు ముకుల్ రోహత్గి, సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. ఛైర్మన్ లేని సమయంలో, ఆయనకున్న విచక్షణాధికారాలను డిప్యూటీ ఛైర్మన్ చలాయించలేరన్నారు. వాదనలు విన్న ధర్మాసనం అభ్యంతరాలపై వివరణ ఇవ్వాల్సిందిగా సంబంధిత పక్షాలను ఆదేశిస్తూ తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది.

రూ.60 కోట్ల కొకైన్ పట్టివేత

అమెరికాలో ఇద్దరు భారతీయ వలస డ్రైవర్ల అరెస్ట్

ఇండియానా: జనవరి 3, శనివారం మధ్యాహ్నం 1.30 గంటలు.. అది అమెరికాలోని ఇండియానా హైవే.. ఒక భారీ నీలం రంగు సెమీ–ట్రైలర్ ట్రక్కు వేగంగా దూసుకెళ్తోంది. దూరం నుంచి చూస్తే అది కేవలం సరుకు రవాణా చేసే వాహనంలాగే ఉంది. కానీ, ఆ స్టీరింగ్ పట్టుకున్న చేతుల్లో వణుకు.. ఆ కళ్లలో ఏదో తెలియని భయం..

ఏదో తేడాగా ఉందే..

హైవే పెట్రోలింగ్ చేస్తున్న పోలీసు అధికారికి ఆ ట్రక్కు వెళ్తున్న తీరు తేడాగా అనిపించింది. అది లైన్ తప్పుతూ.. రోడ్డు అంచులకు తగులుతూ వెళ్తోంది. 'ఏదో తేడా ఉంది!'.. అని అనుమానించిన అధికారి సైరన్ మోగించాడు.. ట్రక్కు ఆగిపోయింది. లోపలున్నది ఇద్దరు భారత సంతతి యువకులు.. గురుప్రీత్ సింగ్ (25), జస్వీర్ సింగ్ (30). 'ట్రక్కు ఖాళీగా ఉంది సార్.. ఏదో రెస్టారెంట్ దగ్గర ఆర్డర్ కోసం వెళ్తున్నాం'.. అని కథ వినిపించారు. కానీ, వారి మాటల్లో వణుకు నిజాన్ని దాచలేకపోయింది.

స్నిఫర్ డాగ్ ఎంట్రీ.. గుట్టు రట్టు!

పోలీసులు ట్రక్కు లోపల వెతకాలనుకున్నారు కానీ, నిందితులు అందుకు ఒప్పుకోలేదు. అంతే.. సీన్‌లోకి స్నిఫర్ డాగ్ ప్రవేశించింది. ఆ శునకం ట్రక్కు లోపల డ్రైవర్ పడుకునే క్యాబిన్ దగ్గరికి వెళ్లి గట్టిగా అరవడం మొదలుపెట్టింది. పోలీసులు అక్కడున్న పాత దుప్పట్లు, అట్టపెట్టెలను తీసి చూశారు. అంతే.. ఒక్కసారిగా అందరి కళ్లు బైర్లు కమ్మాయి..

లక్ష మందిని చంపేంత విషం!

అక్కడ ఉన్నది సాదాసీదా సామగ్రి కాదు.. ఏకంగా 140 కిలోల తెల్లటి మృత్యువు.. కొకైన్! ఈ ఒక్క లోడ్ గానీ మార్కెట్లోకి వెళ్తే.. ఏకంగా లక్షా పదమూడు వేల మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయేవి. అంతర్జాతీయ మార్కెట్లో దీని విలువ అక్షరాలా రూ.60 కోట్లు! విచారణలో తెలిసిన అసలు నిజం ఏంటంటే.. ఈ ఇద్దరూ అమెరికాలోకి దొడ్డిదారిన ప్రవేశించిన వలసదారులు.

'మంటలు'రేపిన మత్తుమందు!

ప్రస్తుతం ఈ 'డ్రగ్ డ్రామా' అమెరికా రాజకీయాల్లో మంటలు పుట్టిస్తోంది. నిందితులిద్దరూ కాలిఫోర్నియాలో నివసిస్తున్నారు. జస్వీర్ సింగ్ పాత నేరస్తుడు కూడా. గతంలో దొంగతనం కేసులో అరెస్టయినా బయట తిరుగుతున్నాడు. ఈ ఇద్దరి అరెస్టులతో అమెరికా రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. అక్రమ వలసదారులకు డ్రైవింగ్ లైసెన్సులు ఎలా ఇస్తారు? అంటూ కాలిఫోర్నియా ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే 17,000 మంది వలసదారుల లైసెన్సుల విషయంలో అమెరికా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుండటం తెలిసిందే. అక్రమ లైసెన్సుల వెనుక ఉన్న అసలు దొంగలెవరు? ఈ ముఠా వెనుక ఉన్న పెద్ద తలకాయలు ఎవరివి? అన్న దిశగా విచారణ సాగుతోంది. ఈ భారత్ డ్రైవర్లకు ఇప్పుడు జైలు శిక్షతో పాటు దేశ బహిష్కరణ కూడా ఖాయమైంది.

ఆ నౌకలో ముగ్గురు భారతీయులు

త్వరగా విడుదల చేయాలని రష్యా విజ్ఞప్తి

మాస్కో: ఉత్తర అట్లాంటిక్‌లో అమెరికా బుధవారం స్వాధీనం చేసుకున్న రష్యా చమురు నౌక మరినెరా(బెల్లా–1)లో ముగ్గురు భారతీయులు ఉన్నట్లు రష్యా స్థానిక మీడియా వెల్లడించింది. ఈ నౌకలోమొత్తం 28 మంది సిబ్బంది ఉండగా, అందులో ముగ్గురు భారతీయులు ఉన్నారని స్పష్టంచేసింది. వారంతా అమెరికా అధికారుల ఆధీనంలోనే ఉన్నారు. అంటే వారు ప్రస్తుతం బందీలు అని చెప్పొచ్చు. సిబ్బంది పట్ల మానవీయంగా, గౌరవంగా వ్యవహరించాలని రష్యా ప్రభుత్వం అమెరికాకు విజ్ఞప్తి చేసింది. విదేశీయులను సాధ్యమైనంత త్వరగా విడుదల చేయాలని కోరింది. ఈ నౌకలో ముగ్గురు భారతీయులతోపాటు 17 మంది ఉక్రెయిన్ పౌరులు, ఆరుగురు జార్జియావాసులు, ఇద్దరు రష్యా పౌరులు ఉన్నట్లు తెలిసింది. వారి విడుదల కోసం రష్యా ప్రయత్నాలు ప్రారంభించింది. నౌకలో పనిచేసే సిబ్బందిని నిర్బంధించడం అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని రష్యా చెబుతోంది. అమెరికా నయా సామ్రాజ్యవాద వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని రష్యా విదేశాంగ శాఖ గురువారం ఒక ప్రకటనలో స్పష్టంచేసింది. అమెరికా కోస్ట్‌గార్డు అధికారులు రెండు నౌకలను సీజ్ చేసిన సంగతి తెలిసిందే. వీటిపై రష్యా జెండాలు ఉన్నాయి. వెనెజువెలా నుంచి గోప్యంగా చమురును తరలిస్తుండగా, తాము స్వాధీనం చేసుకున్నామని అధికారులు చెబుతున్నారు.

గోడ మీద పులి

అనగనగా రాజస్థాన్‌లోని రణథంబోర్ నేషనల్ పార్క్.. అక్కడో అందమైన కోట. అక్కడికి పర్యాటకులు వస్తున్నప్పుడు.. కళ్లెదుట ఓ అద్భుతం జరిగింది. రాజసం ఉట్టిపడే చారిత్రక రణథంబోర్ కోట పార్కింగ్ ఏరియాలోకి ఒక బుల్లి పులి పిల్ల దర్జాగా నడుచుకుంటూ వచ్చింది.

అమ్మ లేనప్పుడు..

ఈ క్యూట్ కిల్లర్ రణథంబోర్ అడవిలో ప్రఖ్యాత పులి 'రిద్ధి' సంతానం. అమ్మ పక్కన లేని సమయం చూసి, మన బుజ్జిది బయటకు షికారు చేసింది. మెత్తని పాదాలతో, చారల చొక్కా వేసుకుని, అచ్చం పిల్లిలా మెల్లగా కోట పార్కింగ్‌లోకి అడుగుపెట్టింది.

దర్జా చూడు..

సఫారీ జీపుల్లోని పిల్లలు, పెద్దలు ఆశ్చర్యంగా వీడియోలు తీస్తుంటే.. ఈ బుజ్జి పులి మాత్రం 'నేను మీకంటే అందంగా ఉన్నాను కదా!'అన్నట్టుగా రాజసంగా నడుచుకుంటూ వెళ్లిపోయింది. ఒక సఫారీ జీపు ఏకంగా ఈ బుజ్జి కూనకు భయపడి వెనక్కి వెళ్లిందంటే నమ్ముతారా?

ఏ బిడ్డా.. ఇది నా అడ్డా..

కోట గోడల మీద నడుస్తూ, పాత కట్టడాల మధ్య దాగుడుమూతలు ఆడుతూ.. 'ఇది నా ఇలాకా'.. అని నిరూపించింది ఈ చిన్నారి పులి. చరిత్ర అంటే పుస్తకాల్లోనే కాదు, ఇలా పులి పిల్లల నడకల్లో కూడా ఉంటుందని రణథంబోర్ మరోసారి నిరూపించింది. 'ఇలాంటి క్షణాలే రణథంబోర్‌ను ప్రత్యేకం చేస్తాయి'అని రణతంబోర్ నేషనల్ పార్క్ ఇన్‌స్ట్రాగామ్ ఖాతాలో పేర్కొంది.

– సాక్షి, నేషనల్ డెస్క్

వచ్చే వారం డెన్మార్క్ వెళతా

గ్రీన్‌ల్యాండ్ ఎంత అవసరమో చెబుతా

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో

వాషింగ్టన్: ప్రపంచంలోనే అతిపెద్ద దీవి గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునే ప్రయత్నాలను అమెరికా మరింత వేగవంతం చేసింది. గ్రీన్‌ల్యాండ్‌తో అమెరికాకు ఎంత అవసరం ఉందో తెలిపేందుకు వచ్చే వారం డెన్మార్క్‌కు వెళ్లనున్నట్లు విదేశాంగ మంత్రి మార్కో రుబియో తెలిపారు. వెనెజువెలా అధ్యక్షుడు మదురో, ఆయన భార్యను బంధించి అమెరికాకు తీసుకు వచ్చిన తర్వాత అధ్యక్షుడు ట్రంప్..కొలంబియా, క్యూబా వంటి దేశాలతోపాటు గ్రీన్‌ల్యాండ్ గురించి కూడా మాట్లాడుతున్నారు. రష్యా, చైనాల నుంచి ఎక్కువవుతున్న రక్షణ పరమైన ముప్పును ఎదుర్కొనేందుకు గ్రీన్‌ల్యాండ్ అవసరం అమెరికాకు ఎంతో ఉందని ఆయన వాదిస్తున్నారు. సైనిక చర్య ద్వారా స్వాధీనం చేసుకోవడం కంటే దౌత్యమార్గాల్లో ఆ దీవిని కొనుగోలు చేస్తామని ఆయన అనుయాయులు అంటున్నారు. ఇందులో భాగంగానే, మార్కో రుబియోను కోపెన్‌హాగన్‌కు పంపిస్తున్నారు. డెన్మార్క్ విదేశాంగ మంత్రి లార్స్ లొక్కె రుస్ముస్సెన్‌తోపాటు గ్రీన్‌ల్యాండ్ విదేశాంగ మంత్రి వివియన్ మొట్జ్‌ఫెల్ద్‌తోనూ ఆయన అక్కడ సమావేశమవుతారు. వీరిద్దరితో భేటీకి రుబియో అంగీకరించారని గ్రీన్‌ల్యాండ్ ప్రభుత్వ వెబ్‌సైట్ తెలిపింది. గతంలో చేసిన ఇలాంటి వినతిని రుబియో పట్టించుకోలేదని పేర్కొంది. ట్రంప్ మొదటిసారిగా అధ్యక్షుడైనప్పటి నుంచి గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకోవడం గురించి మాట్లాడుతున్నారని రుబియో గుర్తు చేస్తున్నారు. గ్రీన్‌ల్యాండ్ విషయంలో నాటోతో సంబంధాలను తెంచేసుకుంటారా అన్న ప్రశ్నకు ఆయన నేరుగా సమాధానమివ్వలేదు. అయితే, అమెరికా అధ్యక్షుడిగా ఎవ్వరున్నా దేశ ప్రయోజనాలను కాపాడుకునే విషయంలో మిలటరీ కోణంలోనే ఆలోచిస్తారంటూ వ్యాఖ్యానించారు. వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ సైతం అధ్యక్షుడు ట్రంప్ మొదటి ఆప్షన్ దౌత్యమార్గమే..ఆ తర్వాత మాత్రమే సైనిక చర్య అని పేర్కొనడం గమనార్హం. కాగా, ట్రంప్ విధానాలపై యూరప్ దేశాల నేతలు ఆందోళన వెలిబుచ్చుతున్నారు. ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, పోలండ్, స్పెయిన్, యూకేతోపాటు డెన్మార్క్ ప్రధాని మెట్టె ఫ్రెడెరిక్సన్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. అపార ఖనిజ సంపద కలిగిన, ఆర్కిటిక్, ఉత్తర అట్లాంటిక్‌ను కలుపుతూ విస్తరించి ఉన్న గ్రీన్‌ల్యాండ్ అక్కడి ప్రజలకు మాత్రమే చెందుతుందంటూ వారు అందులో పేర్కొన్నారు.

ఎన్‌సీఆర్ పరిధి నోయిడాలో.. కలుషిత నీటితో పలువురికి అస్వస్థత

న్యూఢిల్లీ: దేశ రాజధాని ప్రాంతం(ఎన్‌సీఆర్)పరిధిలోని గ్రేటర్ నోయిడాలో నల్లా నీరు తాగి పలువురు అస్వస్థతకు గురయ్యారు. బుధ, గురువారాల్లో వాంతులు, జ్వరం, పొట్టనొప్పి, విరేచనాలతో ఇబ్బందులు పడ్డారు. తాగు నీటి సరఫరా పైపులైన్లలోకి మురుగు నీరు కలిసిపోవడం వల్లే ఇలా జరిగిందని డెల్టా ఒన్ సెక్టార్‌కు చెందిన స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే, అలాంటిదేమీ లేదని గ్రేటర్ నోయిడా ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ(జీఎన్ఐడీఏ) సీఈవో ఎన్‌జీ రవికుమార్ చెప్పారు. పలుమార్లు చేసిన పరీక్షల్లో నీరు స్వచ్ఛంగానే ఉన్నట్లు తేలిందన్నారు. తాము నీటిని సరఫరా చేసే అన్ని ప్రాంతాల్లోనూ ర్యాండమ్‌గా పరీక్షలు చేపడతామన్నారు.

శ్రీలంకకు 10 హెలికాప్టర్లను పంపిస్తాం: అమెరికా

కొలంబో: అమెరికా ప్రభుత్వం శ్రీలంకకు ఉచితంగా 10 హెలికాప్టర్లను పంపించనుంది. ఈ విషయాన్ని శ్రీలంకలో అమెరికా రాయబారి జూలీ చుంగ్ గురువారం ఎక్స్‌లో ప్రకటించారు. టెక్సాస్‌లో తయారైన యూస్ నేవీ టీహెచ్–57 రకం బెల్ 206 సీ రేంజర్ హెలికాప్టర్లను అందిస్తామని తెలిపారు. కొద్ది నెలల్లోనే ఇవి శ్రీలంకకు చేరుకుంటాయన్నారు. దిత్వాహ్ వంటి తుఫాన్లు సంభవించినప్పుడు శ్రీలంక ఎయిర్ ఫోర్స్‌కు ఎంతగానో సాయపడతాయని తెలిపారు.

సమాజ పురోగతికి కృత్రిమ మేధ

- విశిష్టమైన ఏఐ మోడల్స్ అభివృద్ధి చేయాలి
- ఏఐ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి
- రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రధాని మోదీ పిలుపు



సమావేశంలో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: ప్రపంచ దేశాలు భారత్‌ను ఎంతగానో విశ్వసిస్తున్నాయని, అదే మన బలమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. మన స్వదేశీ కృత్రిమ మేధ(ఏఐ) మోడల్స్ విశిష్టంగా ఉండాలని చెప్పారు. సమాజ పురోగతి కోసం కృత్రిమ మేధను ఉపయోగించుకోవాలని స్పష్టంచేశారు. డేటా గోప్యత సూత్రాలను పాటిస్తూ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పనిచేసే ఏఐ మోడల్స్ రూపొందించాలని సూచించారు. అదేసమయంలో నైతికతను దృష్టిలో పెట్టుకోవాలన్నారు. స్థానిక, స్వదేశీ కంటెంట్‌కు విశేషమైన ప్రాచుర్యం కల్పించాలని పేర్కొన్నారు. ప్రాంతీయ భాషలను పరిపుష్టం చేయడానికి ఏఐ అనేది చక్కటి వేదిక అని ఉద్ఘాటించారు. 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు–2026'త్వరలో జరుగనుంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ నేతృత్వంలో గురువారం ఇండియన్ ఏఐ స్టార్టప్‌ల రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఏఐ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని, ఆ దిశగా ఇప్పటినుంచే అంకితభావంతో కృషి చేయాలని స్టార్టప్‌లకు పిలుపునిచ్చారు. చౌకైన, సమగ్రమైన ఏఐ సాంకేతికతలను అభివృద్ధి చేయాలన్నారు. ఈ రంగంలో నూతన ఆవిష్కరణలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. భారతదేశ భవిష్యత్తుకు స్టార్టప్‌లు, ఏఐ ఔత్సాహికులే సహ రూపకర్తలు అని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సును వచ్చే నెలలో నిర్వహించబోతున్నామని, దీనిద్వారా టెక్నాలజీ రంగంలో మన ప్రాధాన్యం మరింత పెరుగుతుందని స్పష్టంచేశారు. అవతార్, భారత్ జెన్, ఫ్రాక్టల్, గాన్, జెన్‌లూప్, జ్ఞాని, ఇంటెల్లిహెల్త్, సర్వం, శోధ్ ఏఐ, సాకేత్‌ఏఐ, టెక్ మహీంద్ర తదితర సంస్థలు, స్టార్టప్‌ల సీఈఓలు, ప్రతినిధులు ఈ రౌండ్‌టేబుల్ సమావేశానికి హాజరయ్యారు.

స్టార్టప్‌ల పనితీరు అద్భుతం

యువతీ యువకులతో కృత్రిమ మేధ గురించి విస్తృతంగా చర్చించానంటూ ప్రధాని మోదీ 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఇదొక మర్చిపోలేని భేటీ అని ఉద్ఘాటించారు. ఏఐ ప్రపంచంలో వస్తున్న మార్పులు, అందులో భారత్ పాత్ర గురించి అభిప్రాయాలు పంచుకున్నామని తెలిపారు. ఈ–కామర్స్, మార్కెటింగ్, ఇంజనీరింగ్ స్టిమ్యులేషన్స్, మెటీరియల్ రీసెర్చ్, ఆరోగ్య సంరక్షణ, వైద్య పరిశోధన వంటి వేర్వేరు రంగాల్లో మన స్టార్టప్‌లు అద్భుతంగా పని చేస్తున్నాయని ప్రశంసించారు. చుట్టూ ఉన్న సమాజంలో సానుకూల మార్పుల కోసం ఏఐని ఉపయోగించుకోవడానికి అందుబాటులో ఉన్న మార్గాలపై చర్చించామని వివరించారు. కృత్రిమ మేధ అభివృద్ధి కోసం శ్రమిస్తున్న వారిని తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని గుర్తుచేశారు. 'మేడ్ ఇన్ ఇండియా, మేడ్ ఫర్ ద వరల్డ్' స్ఫూర్తిని మరింత బలోపేతం చేయడానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు.

వివాదాస్పద ప్రశ్న పత్రం

మహాసముంద్ (ఛత్తీస్‌గఢ్): ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన నాలుగో తరగతి ఆంగ్ల పరీక్ష పత్రం ఇప్పుడు రాష్ట్రంలో వివాదాస్పదమైంది. ఒక ప్రశ్నలో 'కుక్క పేరు'గా దైవనామమైన 'రామ్'ను ఆప్షన్‌గా ఇవ్వడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. బుధవారం జరిగిన అర్ధవార్షిక పరీక్షలో ఒక 'మల్టిపుల్ ఛాయిస్'ప్రశ్నను ఇలా ఇచ్చారు.. 'మోనా పెంచుకునే కుక్క పేరు ఏమిటి?.. ఆప్షన్లు: (ఎ) బాల, (బి) షేరు, (సి) ఎవరూ కాదు, (డి) రామ్'.

వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ నిరసన

కుక్క పేరుగా భగవంతుడి పేరును వాడటం మతపరమైన మనోభావాలను దెబ్బ తీయడమేనని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ వంటి సంస్థలు ఆందోళనకు దిగాయి. జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ముందు నిరసన తెలిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. వివాదం ముదరడంతో.. జిల్లా విద్యాశాఖాధికారి విజయ్ కుమార్ స్పందిస్తూ.. తాము పంపిన ఒరిజినల్ పేపర్ కాకుండా, ప్రింటింగ్ సమయంలో వేరే పేపర్ వచ్చిందని వివరించారు. విషయం తెలిసిన వెంటనే ఆ ఆప్షన్‌ను తొలగించి కొత్తది చేర్చామన్నారు.

స్వరం మార్చిన ట్రంప్

కొలంబియా అధ్యక్షుడికి ఆహ్వానం

వాషింగ్టన్: కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం మారింది. చర్చల కోసం పెట్రోను వైట్‌హౌస్‌కు ఆహ్వానించినట్లు వెల్లడించారు. వెనెజువెలాపై వారం క్రితం చేపట్టిన ఆపరేషన్ అనంతరం ట్రంప్..'కొలంబియా కూడా బలహీన దేశంగా మారింది. ఆ దేశాధ్యక్షుడు పెట్రో కొకైన్ తయారు చేస్తూ అమెరికాకు అక్రమంగా విక్రయిస్తున్నాడు'అంటూ ఆరోపించారు. 'ఆయన ఆ పనిని ఇకపై ఎంతోకాలం కొనసాగించలేరనే విషయం మీకు చెప్పదల్చుకున్నా. కొలంబియాలో అమెరికా జోక్యానికి కూడా అవకాశాలున్నాయి'అంటూ మీడియా ఎదుట వ్యాఖ్యలు చేయడం తెల్సిందే. తాజాగా బుధవారం రాత్రి తన ట్రూత్‌సోషల్ మీడియాలో.. 'కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రోతో మాట్లాడటం గొప్ప గౌరవంగా భావిస్తున్నా. అమెరికా, కొలంబియాల మధ్య ఇప్పటికే ఉన్న డ్రగ్స్ సంబంధిత, ఇతర ఒప్పందాల అమలు తీరుపై ఇద్దరం చర్చించాం. ఆయన చాలా బాగా మాట్లాడారు. త్వరలోనే ఆయనతో సమావేశం వైట్ హౌస్‌లోనే ఉంటుందని ఆశిస్తున్నా'అని ట్రంప్ వెల్లడించడం గమనార్హం. వెనెజువెలా రాజధాని కారకాస్‌పై దాడి చేసిన అమెరికా ప్రత్యేక బలగాలు ఆదేశాధ్యక్షుడు మదురో, ఆయన భార్యను బంధించి తీసుకురావడం తెల్సిందే.

ప్రపంచ పుస్తక మేళాకు ఉచిత ప్రవేశం

'ఇండియన్ మిలటరీ హిస్టరీ: వాలర్ అండ్ విజ్డమ్ @ 75'థీమ్‌తో వేడుక

న్యూఢిల్లీ: ప్రపంచంలోనే అతిపెద్ద 'బీ2సి' పుస్తక ప్రదర్శనగా పేరుగాంచిన 'న్యూఢిల్లీ వరల్డ్ బుక్ ఫేర్'53వ ఎడిషన్ సరికొత్త హంగులతో సిద్ధమైంది. జనవరి 10న ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో ఈ వేడుక ప్రారంభం కానుంది. పుస్తక ప్రదర్శన చరిత్రలో మొదటిసారిగా.. ఈ ఏడాది సందర్శకులకు ప్రవేశం పూర్తిగా ఉచితం. సామాన్యులకు పుస్తక జ్ఞానాన్ని చేరువ చేయడమే లక్ష్యంగా నేషనల్ బుక్ ట్రస్ట్ ఈ నిర్ణయం తీసుకుంది. భారత సాయుధ దళాల గౌరవార్థం 'ఇండియన్ మిలటరీ హిస్టరీ: వాలర్ అండ్ విజ్డమ్ @ 75'థీమ్‌తో ఈ వేడుక నిర్వహిస్తున్నారు. దేశ రక్షణలో ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ చేసిన త్యాగాలను స్మరిస్తూ ప్రత్యేక పెవిలియన్ ఏర్పాటు చేశారు. థీమ్ పెవిలియన్‌లో అర్జున్ ట్యాంక్, ఐఎన్ఎస్ విక్రాంత్, ఎల్‌సీఏ తేజస్ యుద్ధ విమానాల నమూనాలు పర్యాటకులను అలరించనున్నాయి. అలాగే 21 మంది పరమవీర చక్ర విజేతల వీరగాథలను ఇక్కడ ప్రదర్శించనున్నారు. స్మృతి ఇరానీ, హేమామాలిని, పీయూష్ మిశ్రా, కైలాష్ సత్యార్థి, రికీ కేజ్ తదితర ప్రముఖులు ఈ సాహిత్య వేదికపై మెరవనున్నారు. రోజూ సాయంత్రం రాజస్థానీ మంగనియార్ కళాకారుల ప్రదర్శనలు, రేఖ్తా ఫౌండేషన్ కవి సమ్మేళనాలు, భారత సైనిక దళాల అధికారిక బ్యాండ్ల సంగీత విభావరి పర్యాటకులను ఆకట్టుకోనున్నాయి. జనవరి 10న కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ 9 రోజుల పుస్తక పండుగను ప్రారంభించనున్నారు. ఈసారి 20 లక్షల మందికి పైగా సందర్శకులు వస్తారని అంచనా వేస్తున్నారు.

అమెరికాలో కాల్పులు.. ఇద్దరు మృతి

సాల్ట్ లేక్ సిటీ: అమెరికాలో మరోమారు కాల్పులమోత మోగింది. యూటా రాష్ట్రంలోని సాల్ట్‌లేక్ సిటీలోని 'ది చర్చ్ ఆఫ్ జీసస్ క్రైస్ట్ ఆఫ్ ల్యాటర్ డే సెయింట్స్'చర్చిలో ఒక సంస్మరణ సభకు పలువురు హాజరై ప్రార్థనలు చేస్తున్న సందర్భంలో చర్చి బయట ఈ కాల్పుల ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ''దీనిని మతవిద్వేష దాడిగా భావించట్లేము. అలా అని అనుకోకుండా జరిగిన కాల్పుల ఘటనగానూ ధృవీకరించట్లేము. ఈ ఘటనలో ఇంతవరకు ఎవరినీ నిందితులుగా అరెస్ట్‌చేయలేదు. టోంగా ద్వీపవాసులు సాధారణంగా ఈ చర్చిని ఉపయోగిస్తుంటారు''అని సాల్ట్ లేక్ సిటీ పోలీస్ చీఫ్ బ్రియాన్ రెడ్ చెప్పారు. కాల్పుల విషయం తెల్సి వెంటనే పోలీసు బలగాలు రంగంలోకి దిగాయి.

యెమెన్‌లో చిక్కుకుపోయి.. సౌదీ మీదుగా సురక్షితంగా భారత్‌కు

జెడ్డా: యెమెన్‌లోని సొకొత్రా దీవిలో చిక్కుకుపోయిన భారతీయ మహిళను భారత ఎంబసీ అధికారులు సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చారు. రక్కి కిషన్ గోపాల్ అనే ఈమె కొన్ని వారాలుగా సొకొత్రాలో ఉండిపోయారు. ఈ విషయం సౌదీ అరేబియాలోని భారత ఎంబసీ అధికారులకు తెలిసింది. అయితే, అంతర్యుద్ధంతో అతలాకుతలమవుతున్న యెమెన్ నుంచి ఆమెను బయటకు తీసుకువచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేయాల్సి వచ్చింది. ఈనెల 7వ తేదీన యెమెన్ నుంచి ప్రత్యేక విమానంలో సురక్షితంగా సౌదీలోని జెడ్డాకు తరలించారు. గురువారం ఉదయం అక్కడి నుంచి ఆమెను ఢిల్లీకి పంపించినట్లు జెడ్డాలోని భారత కాన్సులేట్ అధికారులు చెప్పారు. యెమెన్‌కు ఆమె ఎందుకు వెళ్లారు, అక్కడ చిక్కుబడిపోవడానికి కారణాలను మాత్రం వెల్లడించలేదు.

సౌదీ అధికారులతో పాక్ వైమానిక చీఫ్ భేటీ

ఇస్లామాబాద్: పాకిస్తాన్ వైమానిక దళం చీఫ్ మార్షల్ జహీర్ అహ్మద్ బాబర్ సిద్ధు ఇటీవల సౌదీ అరేబియాకు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడ ఆయన రాయల్ సౌదీ ఎయిర్ ఫోర్స్ లెఫ్టినెంట్ జనరల్ తుర్కి బిన్ బందర్ బిన్ అబ్దులజీజ్, చీఫ్ ఆఫ్ ది జనరల్ స్టాఫ్ జనరల్ ఫయాద్ బిన్ హమీద్ అల్–రొవాయిలీతో సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య సైనిక సహకారం పెంపునకు గల అవకాశాలపై చర్చలు జరిపారని గురువారం పాక్ మిటలరీ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రాంతీయంగా మారుతున్న భద్రతా సంబంధ పరిణామాలను కూడా వారు చర్చించారని పేర్కొంది. పాకిస్తాన్ వైమానిక దళంతో ఉమ్మడి శిక్షణ, కార్యాచరణ సహకారంపై సౌదీ అరేబియా ఆసక్తి కనబర్చిందని తెలిపింది.

ఎదురుదాడికి మేం సిద్ధం: ఇరాన్

బీరుట్: అమెరికా లేదా ఇజ్రాయెల్‌తో తాము యుద్ధం కోరుకోవడం లేదని ఇరాన్ పేర్కొంది. ఈ రెండు దేశాలు మరోసారి దాడులకు దిగితే తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేసింది. లెబనాన్‌లో రెండు పర్యటనకు వచ్చిన ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగ్చి గురువారం బీరుట్‌లో మీడియాతో మాట్లాడారు. అణు కార్యక్రమంపై అమెరికాతో చర్చలకు తాము సిద్ధమన్నారు. అయితే, చర్చలు పరస్పర గౌరవ పూర్వకంగా ఉండాలే తప్ప, ఆదేశాలిచ్చేవి కారాదని ఆయన స్పష్టం చేశారు. జూన్‌లో మాదిరిగానే మరోసారి ఇజ్రాయెల్ మరోసారి ఇరాన్‌పై దాడికి దిగవచ్చంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో మంత్రి అబ్బాస్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. జూన్‌లో ఇజ్రాయెల్, అమెరికాలు జరిపిన దాడులు వ్యూహాత్మకంగా విఫలమయ్యాయని ఆయన పేర్కొన్నారు. మళ్లీ దాడికి పాల్పడితే, అదే పునరావృతమవుతుందన్నారు.

హైకోర్టులకు బాంబు బెదిరింపులు

రాయ్‌పూర్/సిమ్లా/భువనేశ్వర్/చండీగఢ్: హిమాచల్ ప్రదేశ్, ఒడిశా, బిహార్ హైకోర్టులతోపాటు కొన్ని రాష్ట్రాల్లోని జిల్లా కోర్టులకు గురువారం దుండగులు బెదిరింపు మెయిళ్లు పంపారు. కోర్టు సముదాయాలను మందుపాతరలతో పేల్చేస్తామంటూ అందులో బెదిరించారు. న్యాయమూర్తులందరినీ వెంటనే బయటకు పంపేయాలని హెచ్చరించారు. అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం కోర్టు ప్రాంగణాల్లో బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో అణువణువు శోధించి, ఎటువంటి ప్రమాదకరమైన వస్తువులు లేవని నిర్ధారించింది. భువనేశ్వర్‌లోని ఒడిశా హైకోర్టుతోపాటు కటక్, సంబాల్‌పూర్, డియోగఢ్ జిల్లా కోర్టులకు, ఛత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గావ్, దుర్గ్, బిలాస్‌పూర్‌లలోని జిల్లా కోర్టులకు, కేరళలోని కాసర్‌గోడ్ జిల్లా కోర్టుకు, పంజాబ్‌లోని రోపార్, ఫెరోజ్‌పూర్ జిల్లా కోర్టులకు బిహార్ రాజధాని పట్నాలోని సివిల్ కోర్టుకు, అరారియా జిల్లా కోర్టుకు బెదిరింపు మెయిళ్లు అందాయని అధికారులు తెలిపారు. దీంతో, ఆయా న్యాయస్థానాల్లో ముందు జాగ్రత్తగా కార్యకలాపాలను నిలిపివేసి, ఖాళీ చేయించామన్నారు. సోదాల అనంతరం బెదిరింపులు వట్టివేనని తేలిందన్నారు. వీటిపై దర్యాప్తు జరుగుతోందని తెలిపారు.

ఎస్ఐఆర్‌పై విచారణ 13కు వాయిదా

న్యూఢిల్లీ: పలు రాష్ట్రాల్లో ఎన్నికల కమిషన్ చేపడుతున్న ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) ప్రక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 13వ తేదీకి వాయిదా వేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సారథ్యంలోని ధర్మాసనం ఈ మేరకు ప్రకటన చేశారు. ఎస్ఐఆర్‌ను చేపట్టే అధికారం, హక్కు తమకున్నాయంటూ ఈ నెల 6వ తేదీన జరిగిన విచారణ సందర్భంగా ఎన్నికల కమిషన్ వాదనలను వినిపించిన సంగతి తెలిసిందే.

స్థానిక స్వపరిపాలన పితామహుడు ఎవరు?

పీవీ నరసింహారావు హయాంలో.. పంచాయతీరాజ్ చట్టం కోసం 1991 లో రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ రాజ్యాంగ సవరణ బిల్లును 1992 డిసెంబర్ 22న లోక్‌సభ, డిసెంబర్ 23న రాజ్యసభ ఆమోదించాయి. దేశంలోని 17 రాష్ట్రాలు ఈ బిల్లును ఆమోదించాయి. 1993 ఏప్రిల్ 20న రాష్ట్రపతి ఈ బిల్లుపై సంతకం చేశారు.

జి.వి.కె.రావు కమిటీ

- గ్రామీణాభివృద్ధి సాధనకు ఉండాల్సిన సంస్థాగత ఏర్పాట్ల అధ్యయనం కోసం ప్రణాళిక సంఘం 1985లో జి.వి.కె. రావు అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

కమిటీ సూచనలు

- విధాన రూపకల్పన అమలుకు జిల్లా ప్రధాన యూనిట్‌గా ఉండాలి.
- నిర్ణీత గడువులోగా పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలి.
- పంచాయతీరాజ్ సంస్థలకు ఎక్కువ వనరులను అందుబాటులో ఉంచాలి.
- పేదరిక నిర్మూలన కోసం చేపట్టే పథకాల అమల్లో పంచాయతీరాజ్ సంస్థలు చురుకైన పాత్ర పోషించాలి.
- ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో జిల్లా పరిషత్ ప్రముఖ పాత్ర వహించాలి.
- రాష్ట్రస్థాయిలో కొన్ని ప్రణాళిక బాధ్యతలను జిల్లా ప్రణాళిక బోర్డులకు అప్పగించాలి.
- జిల్లా అభివృద్ధి అధికారి పేరుతో ఒక పదవిని సృష్టించాలి. ఇతనికి జిల్లా పరిషత్‌కు చెందిన ముఖ్య కార్యనిర్వాహక బాధ్యతలు అప్పగించాలి.
- అభివృద్ధి కార్యక్రమాల్లో కలెక్టర్ పాత్రను తగ్గించాలని ఈ కమిటీ సిఫార్సు చేసింది.

ఎల్.ఎం.సింఘ్వీ కమిటీ

- రాజీవ్ గాంధీ కాలంలో 1986లో పంచాయతీ రాజ్ సంస్కరణల కోసం ఎల్.ఎం. సింఘ్వీ కమిటీని నియమించారు.

కమిటీ సిఫారసులు

- పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగ హోదా కల్పించాలి. రాజ్యాంగ సవరణలు చేసి వీటిని రాజ్యాంగబద్ధం చేయాలి.
- కొన్ని గ్రామాలను కలిపి న్యాయ పంచాయతీలను ఏర్పాటు చేయాలి.
- గ్రామ పంచాయతీలకు ఆర్థిక వనరులు కల్పించాలి.
- పంచాయతీరాజ్ సంస్థలు, ఎన్నికలు, రద్దు మొదలైన అంశాలు పరిశీలించడం కోసం 'జ్యుడిషియల్' ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలి.
- రాజీవ్‌గాంధీ ప్రభుత్వం 64వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ సంస్థలకు, 65వ రాజ్యాంగ సవరణ ద్వారా నగర పాలక సంస్థలకు రాజ్యాంగ బద్ధత కల్పించాలని భావించింది. కానీ ఆ సవరణలు ఆమోదం పొందలేదు.

పి.కె. తుంగన్ కమిటీ

- కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పి.కె. తుంగన్ నాయకత్వంలో 1987లో ప్రధాని రాజీవ్ గాంధీ.. మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేశారు. పంచాయతీరాజ్ వ్యవస్థకు స్వయం సమృద్ధి కల్పించి, దేశం అంతటా వర్తించే పంచాయతీరాజ్ వ్యవస్థను రూపొందించాలనే లక్ష్యంతో ఈ సంఘాన్ని ఏర్పాటు చేశారు.

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
పాలిటీ

73వ రాజ్యాంగ సవరణ

- పంచాయతీరాజ్ చట్టం కోసం లోక్‌సభలో 1991లో రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. ఆ సమయంలో పి.వి.నరసింహారావు ప్రధానిగా ఉన్నారు.
- పంచాయతీరాజ్ వ్యవస్థపై ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లును 1992 డిసెంబర్ 22న లోక్‌సభ, డిసెంబర్ 23న రాజ్యసభ ఆమోదించాయి.
- 17 రాష్ట్రాలు ఈ బిల్లును ఆమోదించాయి. 1993 ఏప్రిల్ 20న రాష్ట్రపతి ఈ బిల్లుపై సంతకం చేశారు.
- 73వ రాజ్యాంగ సవరణ ద్వారా 1993లో నూతన పంచాయతీరాజ్ చట్టాన్ని రాజ్యాంగ బద్ధం చేశారు. రాజ్యాంగంలోని 9వ భాగంలో.. 11వ షెడ్యూల్లో ఆర్టికల్ 242(ఎ) నుంచి ఆర్టికల్ 243 ఎ(ఓ) వరకు వీటిని పొందుపర్చారు

- నూతన పంచాయతీరాజ్ చట్టం 1993 ఏప్రిల్ 24న అమల్లోకి వచ్చింది.
- ఆర్టికల్ 243 పంచాయతీల గురించి వివరిస్తుంది.
- ఆర్టికల్ 243(ఎ) ప్రకారం గ్రామసభ, ఆర్టికల్ 243(బి) ప్రకారం ప్రతి రాష్ట్రంలో మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ ఉంటుంది.
- ఆర్టికల్ 243(సి) పంచాయతీ నిర్మాణం, ఎన్నికల గురించి తెలుపుతుంది.
- ఆర్టికల్ 243(డి) ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలి. మహిళలకు 1/3వ వంతు స్థానాలు కేటాయించాలి.
- మహిళలకు 243(ఇ) ప్రకారం పంచాయతీల కాలపరిమితి ఐదేళ్లు.
- ఆర్టికల్ 243(హెచ్) ప్రకారం రాష్ట్రపతి, శాసన సభ చేసిన చట్టం ఆధారంగా పన్నులను వసూలు చేసే అధికారం పంచాయతీలకు ఉంటుంది.
- ఆర్టికల్ 243(ఐ) ప్రకారం రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని, ఆర్టికల్ 243(కె) ప్రకారం రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని.. గవర్నర్ ఏర్పాటు చేస్తారు.
- గ్రామంలోని ఓటర్లతో గ్రామసభ ఏర్పాటు చేయాలి.
- అన్ని రాష్ట్రాలు కచ్చితంగా మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.
- గ్రామాల్లో గ్రామ పంచాయతీ, మధ్యస్థాయిలో పంచాయతీ సమితిలు, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ ఏర్పాటు చేయాలి.
- పంచాయతీరాజ్ సంస్థలకు పోటీ చేయడానికి కావాల్సిన కనిష్ఠ వయస్సు 21 ఏళ్లు.
- ఏదైనా ఒక రాష్ట్రంలో 20 లక్షల కంటే తక్కువ జనాభా ఉంటే రెండో అంచె పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదు.
- 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీ రాజ్ వ్యవస్థ అమల్లో లేని రాష్ట్రాలు...
  జమ్మూ కశ్మీర్, నాగాలాండ్, మేఘాలయ, మిజోరాం; మణిపూర్‌లోని కొండ ప్రాంతాలు, పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్, గుర్కా హిల్ కౌన్సిల్ ప్రాంతం.
- 2000లో 83వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 243(ఎం)ను చేర్చి అరుణాచల్ ప్రదేశ్‌లో ఎస్సీలకు రిజర్వేషన్లు తొలగించారు.
- ఆంధ్రప్రదేశ్‌లో నూతన పంచాయతీరాజ్ చట్టం 1994 మే 30న అమల్లోకి వచ్చింది.
- 1994 నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం పంచాయతీరాజ్,మున్సిపాలిటీలలో ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 8 శాతం, బీసీలకు 33 శాతం, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించారు.
- పంచాయతీరాజ్ సంస్థలకు 11వ షెడ్యూల్లో 29 అధికారాలు కల్పించారు. వీటిపై పంచాయతీరాజ్ సంస్థల అధికార పరిధి ఉంటుంది.

11వ షెడ్యూల్లోని ముఖ్యాంశాలు

- వ్యవసాయం, భూ సంస్కరణలు, చిన్నతరహా సాగునీటి పథకాలు- చేపల పెంపకం, సామాజిక అడవులు, తాగునీటి వసతి, రోడ్లు, బీపీఎల్ పథకాలు, వైద్యం, గ్రంథాలయాలు, ప్రజాపంపిణీ వ్యవస్థ, కుటుంబ పరిరక్షణ, సామాజిక ఆస్తుల పర్యవేక్షణ, పారిశ్రామిక శిక్షణ- స్త్రీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. స్థానిక సంస్థల్లో ఓటింగ్ వయసు?
   ఎ) పదహారేళ్లు బి) పద్దెనిమిదేళ్లు
   సి) 21 ఏళ్లు డి) 25 ఏళ్లు
2. ఏ రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థ అమల్లో లేదు?
   ఎ) నాగాలాండ్ బి) కేరళ
   సి) త్రిపుర డి) అసోం

సమాధానాలు: 1) సి; 2) బి.

మాదిరి ప్రశ్నలు

1. 73వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని ఏ ప్రధాన మంత్రి హయాంలో రూపొందించారు?
   ఎ) రాజీవ్‌గాంధీ బి) చంద్రశేఖర్
   సి) వి.పి.సింగ్
   డి) పి.వి.నరసింహారావు
2. 73వ రాజ్యాంగ సవరణ చట్టం భారత రాజ్యాంగంలోని ఏ విభాగానికి సంబంధించింది?
   ఎ) Part-VII బి) Part-VIII
   సి) Part-IX డి) Part-X
3. భారత రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ జిల్లా ప్రణాళికా మండలి గురించి వివరిస్తుంది?
   ఎ) 243-ZE బి) 243-ZD
   సి) 243-ZB డి) 243-ZC
4. స్థానిక ప్రభుత్వ సంస్థలకు సంబంధించి మొదటి తీర్మానంగా దేన్ని అభివర్ణిస్తారు?
   ఎ) లార్డ్ రిప్పన్ తీర్మానం
   బి) లార్డ్ మెయో తీర్మానం
   సి) బ్రిటిష్ రాణి తీర్మానం
   డి) వికేంద్రీకరణ
5. స్థానిక స్వపరిపాలనపై ఏ జాతీయ నాయకుడికి ఎక్కువ గౌరవం, విశ్వాసం ఉండేవి?
   ఎ) జవహర్ లాల్ నెహ్రూ
   బి) మహాత్మాగాంధీ
   సి) లాల్ బహదూర్ శాస్త్రి
   డి) సుభాష్ చంద్రబోస్
6. ముంబై, కోల్‌కతా నగరాల్లో మున్సిపల్ కార్పొరేషన్లను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   ఎ) 1726 బి) 1687
   సి) 1787 డి) 1870
7. లార్డ్ మెయో స్థానిక ప్రభుత్వాలకు సంబంధించి ఆర్థిక వికేంద్రీకరణ తీర్మానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
   ఎ) 1770 బి) 1860
   సి) 1857 డి) 1870
8. స్థానిక స్వపరిపాలన పితామహుడు?
   ఎ) లార్డ్ కర్జన్ బి) లార్డ్ మింటో
   సి) లార్డ్ రిప్పన్ డి) లార్డ్ మాంటెంగ్
9. జి.వి.కె. రావు కమిటీని నియమించిన సంవత్సరం?
   ఎ) 1984 బి) 1985
   సి) 1986 డి) 1972
10. జిల్లా ప్రణాళికా వికేంద్రీకరణలో జిల్లా కలెక్టర్ ముఖ్యపాత్ర పోషించాలని సిఫారసు చేసిన కమిటీ?
    ఎ) సి.హెచ్.హనుమంతరావు కమిటీ – 1984
    బి) దంత్‌వాలా కమిటీ – 1978
    సి) ఎల్.ఎం.సింఘ్వీ కమిటీ – 1986
    డి) పి.కె.తుంగన్ కమిటీ – 1987
11. 73వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని ఎన్ని రాష్ట్రాలు ఆమోదించాయి?
    ఎ) 16 బి) 17 సి) 18 డి) 19
12. నూతన పంచాయతీరాజ్ చట్టం – 1993 ఎప్పుడు అమల్లోకి వచ్చింది?
    ఎ) 1993 ఏప్రిల్ 24
    బి) 1992 ఏప్రిల్ 25
    సి) 1993 ఏప్రిల్ 28
    డి) 1993 ఏప్రిల్ 26
13. పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగ హోదా కల్పించాలని ఏ కమిటీ సిఫారసు చేసింది?
    ఎ) జి.వి.కె.రావు కమిటీ
    బి) ఎల్.ఎం.సింఘ్వీ కమిటీ
    సి) పి.కె.తుంగన్ కమిటీ
    డి) దంత్‌వాలా కమిటీ
14. బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ ఎన్ని అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది?
    ఎ) రెండంచెలు బి) మూడంచెలు
    సి) నాలుగంచెలు డి) ఒక అంచె
15. ఏ రాష్ట్రంలో నాలుగంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ అమల్లో ఉంది?
    ఎ) పశ్చిమ బెంగాల్ బి) బిహార్
    సి) ఉత్తరప్రదేశ్ డి) హర్యానా
16. ఏయే రాష్ట్రాల్లో పంచాయతీరాజ్ వ్యవస్థకు తగిన ప్రాధాన్యం లేదు?
    ఎ) ఒడిశా, హర్యానా
    బి) బిహార్, ఉత్తరప్రదేశ్
    సి) మహారాష్ట్ర, కర్ణాటక
    డి) గుజరాత్, పశ్చిమ బెంగాల్
17. 73వ రాజ్యాంగ సవరణ చట్టం ఏయే రాష్ట్రాలకు వర్తించదు?
    ఎ) జమ్మూ-కశ్మీర్ బి) నాగాలాండ్
    సి) మేఘాలయ, మిజోరాం
    డి) పైవన్నీ
18. దంత్‌వాలా కమిటీ నివేదిక దేనికి సంబంధించింది?
    ఎ) పట్టణ ప్రణాళిక
    బి) రాష్ట్ర ప్రణాళిక
    సి) జిల్లా ప్రణాళిక
    డి) బ్లాక్ లెవల్ ప్రణాళిక

సమాధానాలు

1) డి; 2) సి; 3) బి; 4) ఎ; 5) బి; 6) ఎ; 7) డి; 8) సి; 9) బి; 10) బి; 11) బి; 12) ఎ; 13) బి; 14) బి; 15) ఎ; 16) బి; 17) డి; 18) డి.

వర్చువల్ వాటర్ అంటే ఏమిటి?

మానవ శరీరంలో రేడియోధార్మిక ప్రభావానికి మొదట గురయ్యే అవయవం ఊపిరితిత్తులు. ఉరఃకుహరంలో స్పాంజి మాదిరి స్థితిస్థాపక శక్తి ఉన్న రెండు ఊపిరితిత్తులు ఉంటాయి. కుడి ఊపిరితిత్తి పెద్దదిగా ఉంటుంది. ఇవి 950 గ్రాముల బరువు ఉంటాయి. ఊపిరితిత్తుల చుట్టూ ఉండే రెండు పొరలను ప్లూరా అంటారు. ఊపిరితిత్తుల అధ్యయాన్ని ప్లూరాలజీ/ పల్మనాలజీ అంటారు.

శ్వాసవ్యవస్థ

శ్వాసక్రియ అన్ని సజీవకణాల్లో జరిగే జీవక్రియ. ఇందులో ఆహారపదార్థాలు (గ్లూకోజ్) ఆక్సీకరణం చెంది కార్బన్ డై ఆక్సైడ్, నీరు, శక్తి విడుదలవుతాయి. శ్వాసక్రియను కింది విధంగా సూచిస్తారు.

$C_6H_{12}O_6 + 6O_2 + 6H_2O \rightarrow 6CO_2 + 12H_2O$ + 686 కి.కేలరీల శక్తి

లక్షణాలు:

- శ్వాసక్రియ ఒక ఆక్సీకరణ క్రియ. దీన్ని దహన క్రియతో పోల్చవచ్చు. శ్వాసక్రియలో శక్తి దశలవారీగా విడుదలైతే, దహన క్రియలో ఒకేసారి విడుదలవుతుంది.
- శ్వాసక్రియ ఒక శక్తి మోచక చర్య. దీనివల్ల జీవుల్లో శక్తి ఏర్పడుతుంది.
- శ్వాసక్రియ ఒక విచ్ఛిన్నక్రియ.
- శ్వాసక్రియలో కార్బన్ డై ఆక్సైడ్ విడుదలవుతుంది. ఈ క్రియలో ఆక్సిజన్‌ను గ్రహించవచ్చు లేదా గ్రహించకపోవచ్చు.
- వైరస్‌లు శ్వాసక్రియ జరపలేవు.
- అభివృద్ధి చెందిన మొక్కలు, జంతువుల్లో వాయుసహిత శ్వాసక్రియ జరుగుతుంది.
- అభివృద్ధి చెందని జీవులైన బ్యాక్టీరియా, నీలి ఆకుపచ్చ శైవలాలు, ఈస్టు శిలీంధ్రంలో అవాయు శ్వాసక్రియ జరుగుతుంది.
- మెదడుకు 5–7 సెకన్లపాటు ఆక్సిజన్ సరఫరా జరగకపోతే ఆ వ్యక్తి మరణిస్తాడు. ఉరితీసినపుడు మెదడుకు రక్తం ద్వారా ఆక్సిజన్ అందదు. మెడలోని హయాయిడ్ ఎముక విరుగుతుంది.ఈ కారణాల వల్లే మనిషి చనిపోతాడు.
- మెదడుకు ఆక్సిజన్ సరఫరా తగ్గినపుడు ఆవలింతలు వస్తాయి.
- శరీరం మొత్తం బరువులో మెదడు బరువు రెండు శాతం మాత్రమే. కానీ అది శరీరం తీసుకొనే మొత్తం ఆక్సిజన్‌లో 20 శాతాన్ని వినియోగించుకుంటుంది
- సాధారణ మానవుడు నిమిషానికి 1.5 లీటర్ల ఆక్సిజన్‌ను తీసుకుంటాడు. చిన్న పిల్లలకు నిమిషానికి 3 లీటర్ల ఆక్సిజన్ అవసరం. క్రీడాకారులు నిమిషానికి 4 లీటర్ల ఆక్సిజన్ తీసుకుంటారు.
- నీటిలో కరిగి ఉన్న ఆక్సిజన్ పరిమాణం 4 మి.గ్రా./లీ. కంటే తక్కువ ఉండకూడదు.
- కృత్రిమ శ్వాసను అందించేందుకు వాడే ఆక్సిజన్ సిలిండర్‌లో నైట్రోజన్, ఆక్సిజన్ మిశ్రమం ఉంటుంది. లేదా 10 శాతం కార్బన్ డై ఆక్సైడ్, 90 శాతం ఆక్సిజన్ (కార్బొజైన్ మిశ్రమం) ఉంటుంది.
- శ్వాసక్రియలో ఆక్సిజన్, కార్బన్ డై ఆక్సైడ్ వాయువుల మార్పిడి జరుగుతుంది.
- మానవ శరీరంలో అత్యధికంగా లభించే వాయువు ఆక్సిజన్.

శ్వాసక్రియ- దశలు

శ్వాసక్రియ మూడు దశల్లో జరుగుతుంది. అవి

బాహ్య శ్వాసక్రియ: శ్వాసాంగాల ద్వారా గ్రహించిన ఆక్సిజన్‌ను రక్తంలోకి, రక్తంలోని కార్బన్ డై ఆక్సైడ్‌ను బయటకు పంపడాన్ని బాహ్య శ్వాసక్రియ అంటారు. దీన్నే వెంటిలేషన్ (వాయు ప్రసరణం) అని కూడా అంటారు. ఇది శ్వాసక్రియలో మొదటి దశ.

ప్రసరణ దశ: ఈ దశలో రక్తంలోని హిమోగ్లోబిన్ ద్వారా ఆక్సిజన్ శరీరంలోని వివిధ కణాలకు రవాణా అవుతుంది. కార్బన్ డై ఆక్సైడ్ వ్యతిరేక దిశలో రవాణా అవుతుంది. ఇది రెండో దశ.

అంతర శ్వాసక్రియ/ఆక్సీకరణ క్రియ: కణాలు ఆక్సిజన్‌ను గ్రహించి కార్బన్ డై ఆక్సైడ్‌ను విడుదల చేసే క్రియను అంతర శ్వాసక్రియ/కణ శ్వాసక్రియ/శక్తి విడుదల అంటారు. ఇది రక్తం, కణజాలాల మధ్య జరిగే వాయువుల మార్పిడి.

- శ్వాసక్రియను నిర్వర్తించే కణాంగం మైటోకాండ్రియా. ఇందులో శక్తి నిల్వ ఉంటుంది. కాబట్టి మైటోకాండ్రియాలను కణశక్తి భాండాగారాలు అంటారు.
- ATP అనేది అధిక శక్తి బంధాలున్న అణువు. శక్తి ATPల రూపంలో నిల్వ ఉంటుంది. ATPని ఎనర్జీ కరెన్సీ అంటారు.
- మైటోకాండ్రియాలో శక్తి ఉత్పత్తి అయ్యే ప్రక్రియ ఆక్సీకరణ ఫాస్ఫారిలేషన్.

గమనిక: ఒక గ్లూకోజ్ అణువు వాయుసహిత శ్వాసక్రియలో పూర్తిగా ఆక్సీకరణం చెందినపుడు 36 లేదా 38 ATP అణువులు ఏర్పడతాయని భావించేవారు. కానీ 30 లేదా 32 ATP అణువులు మాత్రమే ఏర్పడతాయని ఇటీవలి పరిశోధనల ద్వారా తేలింది.

శ్వాసక్రియ రకాలు

శ్వాసక్రియ రెండు రకాలు. అవి..

వాయు శ్వాసక్రియ: వాతావరణంలోని ఆక్సిజన్ సహాయంతో గ్లూకోజ్ సంపూర్ణంగా విచ్ఛిన్నం చెందటం.

$C_6H_{12}O_6 + 6O_2 + 6H_2O \rightarrow CO_2 + 12H_2O$ + 686 కి.కేలరీల శక్తి

ఈ ప్రక్రియ ఉన్నత శ్రేణి మొక్కలు, జంతు కణాల్లో జరుగుతుంది.

అవాయు శ్వాసక్రియ: ఆక్సిజన్ లేకుండా గ్లూకోజ్ పాక్షికంగా విచ్ఛిన్నం చెందుతుంది. ఉదా. బ్యాక్టీరియాలు (బాసిల్లస్, క్లాస్ట్రీడియం), నీలిఆకుపచ్చ శైవలాలు (అనబినా, నాస్టాక్).

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం
బయాలజీ

- ఈస్ట్ అనే శిలీంధ్రం, మొలకెత్తే విత్తనాలు, కండరాల్లో జరిగే శ్వాసక్రియ.
  $C_6H_{12}O_6 \rightarrow 2CO_2 + 2\,C_2H_5OH$ (ఇథనాల్) + 2ATP/56కి.కేలరీ (ఈస్ట్‌లో)
  $C_6H_{12}O_6 \rightarrow 2C_3H_6O_3 +$ (లాక్టికామ్లం) + 2ATP/56 కి.కేలరీ (వేగంగా సంకోచించే కండరంలో)

గమనిక: వేగంగా సంకోచించే కండరాల్లో లాక్టికామ్లం ఏర్పడటం వల్ల కండరాలు త్వరగా అలసిపోవడాన్ని 'కండర గ్లాని' అంటారు.

- అవాయు శ్వాసక్రియనే కిణ్వనం అని అంటారు. కిణ్వన ప్రక్రియను ఉపయోగించి చక్కెర పదార్థాలను సూక్ష్మజీవుల సమక్షంలో పులియబెట్టి ఆల్కహాల్ తయారుచేస్తారు.
- ఈస్ట్ శిలీంధ్రాల నుంచి వేరుచేసిన ఎంజైమ్ జైమేజ్. ఈస్ట్ పారిశ్రామికంగా అతి ముఖ్యమైంది. దీని లాభాలు..
  1. ద్రాక్ష, చక్కెర పదార్థాల నుంచి ఆల్కహాల్ తయారీ.
  2. ఇడ్లీ, దోశ పిండి పులియ బెట్టడం.
  3. బ్రెడ్, కేక్స్ లాంటి బేకరీ పరిశ్రమల్లో ఈస్ట్‌ను ఉపయోగిస్తారు.బ్రెడ్‌పై రంధ్రాలు ఏర్పడటానికి,బ్రెడ్ మెత్తగా ఉండటానికి అవాయు శ్వాసక్రియలో కార్బన్ డై ఆక్సైడ్ బయటకు రావడమే కారణం. రొట్టెలను బేకింగ్(వేడి) చేయటం వల్ల ఆల్కహాల్ ఆవిరవుతుంది.

శ్వాసక్రియ విధానం

ఊపిరితిత్తులలో జరిగే శ్వాసక్రియనే పుపుస శ్వాసక్రియ అంటారు. ఇది రెండు దశల్లో జరుగుతుంది.

1. **ఉచ్ఛ్వాసం:** వాతావరణం నుంచి గాలిని ఊపిరితిత్తుల్లోకి పీల్చుకోవడాన్నే ఉచ్ఛ్వాసం అంటారు. పీల్చే గాలిలో ఆక్సిజన్ 21 శాతం, కార్బన్ డై ఆక్సైడ్ 0.03 శాతం ఉంటాయి.
2. **నిచ్ఛ్వాసం:** ఊపిరితిత్తుల నుంచి గాలిని బయటకు పంపడాన్నే నిచ్ఛ్వాసం అంటారు. బయటకు వదిలే గాలిలో ఆక్సిజన్ 16 శాతం, కార్బన్ డై ఆక్సైడ్ 4.4 శాతం ఉంటాయి. పీల్చే, వదిలే గాలిలో నైట్రోజన్ 78.048 శాతం ఉంటుంది. నైట్రోజన్‌కు రంగు, రుచి, వాసన ఉండదు.

- సముద్ర అంతర్భాగంలో శ్వాసక్రియ కోసం ఆక్సిజన్, నైట్రోజన్ మిశ్రమాన్ని ఉపయోగిస్తారు.
- మానవునిలో శ్వాసక్రియ ఒక అసంకల్పిత, అనియంత్రిత చర్య.
- శ్వాసక్రియను మజ్జాముఖం(మెడుల్లా అబ్లాంగేటా) నియంత్రిస్తుంది.
- శ్వాసక్రియకు పురుషుల్లో డయాఫ్రం(విభాజక పటలం), స్త్రీలలో పక్కటెముకలు సహాయపడతాయి.
- ఎత్తుకు వెళ్లే కొద్దీ శ్వాసక్రియ వేగం పెరుగుతుంది. అందుకే ఎత్తయిన ప్రాంతాల్లోని జీవుల్లో ఎర్రరక్త కణాలు అధికంగా ఉంటాయి.

మానవుని శ్వాసక్రియ నిర్మాణం

మానవుని శ్వాసక్రియలో ఏడు భాగాలు ఉంటాయి. అవి ముక్కు (నాసిక), గ్రసని, స్వరపేటిక, వాయునాళం, శ్వాసనాళం, శ్వాసనాళికలు- వాయుగోణులు, ఊపిరితిత్తులు.

1. ముక్కు (నాసిక): ఇది శ్వాసవ్యవస్థలో మొదటి భాగం. ముక్కు ద్వారా గాలి లోపలికి ప్రవేశిస్తుంది. నాసికలో రెండు నాసికా కుహరాలు ఉంటాయి. నాసికా కుహరాన్ని, అస్యకుహరాన్ని వేరు చేసే మృదులాస్థి నిర్మాణమే అంగిలి. అంగిలి ఉండటం క్షీరదాల ముఖ్యలక్షణం. పాములోని ఘ్రాణ గ్రాహకాన్ని జాకబ్‌సన్ అవయవం అంటారు. ఘ్రాణ గ్రాహకాలు పాములు, ఎలుకలు, కుక్కల్లో ఎక్కువగా అభివృద్ధి చెందాయి. కుక్కల ఘ్రాణ గ్రాహకం మనిషి కంటే 40 రెట్లు ఎక్కువ. అందుకే నేరస్తులను పట్టుకోవడానికి వీటిని ఉపయోగిస్తారు.

2. గ్రసని: ఇది వాయు, ఆహారమార్గాల కూడలి. గ్రసని కంఠబిలం ద్వారా స్వరపేటికలోకి తెరచుకుంటుంది. కంఠబిలం మీద మృదులాస్థితో ఏర్పడిన ఉపజిహ్వక మూతలా ఉంటుంది. ఆహారం స్వరపేటికలోకి పోకుండా ఇది అడ్డుకుంటుంది.

3. ధ్వనిపేటిక /స్వరపేటిక: ఇది వాయునాళం మొదటిభాగం. స్వరపేటిక లో ఒక జత స్వరతంత్రులు ఉంటాయి. ఇవి శబ్దాన్ని ఉత్పత్తి చేస్తాయి. పురుషుల స్వరపేటిక స్త్రీల స్వరపేటిక కంటే పొడవుగా, మందంగా ఉంటుంది. కాబట్టి పురుషుల స్వరం గంభీరంగా ఉంటుంది. స్వరకోశాల పౌనఃపున్యం తక్కువ ఉండి, కంపనపరిమితి ఎక్కువగా ఉండటం వల్ల మగవారి స్వరం, సింహం గర్జన గంభీరంగా ఉంటాయి.

- స్వరకోశాల పౌనఃపున్యం ఎక్కువ, కంపనపరిమితి తక్కువగా ఉండటం వల్ల చిన్నపిల్లలు, స్త్రీల గొంతు కీచుగా ఉంటుంది. ధ్వని పౌనఃపున్యం పెరిగితే కీచుమనే శబ్దం వస్తుంది. ఉదా: దోమ, ఈగ.
- పక్షుల్లో 'శబ్దిని' వల్ల శబ్దం ఉత్పత్తి అవుతుంది.

4. వాయునాళం: ఇది గాలి గొట్టం. దీనిలో 'C' ఆకారపు మృదులాస్థి ఉంగరాలు ఉంటాయి. కప్పలో మెడ లేకపోవడం వల్ల వాయునాళం లేదు. పెంగ్విన్ పక్షుల్లో రెండు వాయునాళాలు ఉంటాయి. బొద్దింకలో వాయునాళం శ్వాసక్రియ జరుపుతుంది.

5. శ్వాసనాళం: వాయునాళం ఛాతిలోకి ప్రయాణించి రెండు శ్వాసనాళాలుగా విడిపోతుంది.

6. శ్వాసనాళికలు: ప్రతి శ్వాసనాళం ఊపిరితిత్తిలో ప్రవేశించి తిరిగి విభజన చెంది అనేక శ్వాసనాళికలను ఏర్పరుస్తుంది. శ్వాసనాళం, శ్వాసనాళికలు, వాయుకోశ గోణులు కలిసి తలకిందులుగా ఉండే శ్వాసవృక్షాన్ని ఏర్పరుస్తాయి.

7. ఊపిరితిత్తులు: ఊపిరితిత్తుల అధ్యయాన్ని ప్లూరాలజీ/ పల్మనాలజీ అంటారు. ఇవి 950 గ్రాముల బరువు ఉంటాయి. మానవ శరీరంలో రేడియోధార్మిక ప్రభావానికి మొదట గురయ్యే అవయవం ఊపిరితిత్తులు. ఉరఃకుహరంలో స్పాంజి మాదిరి స్థితిస్థాపక శక్తి ఉన్న రెండు ఊపిరితిత్తులు ఉంటాయి. కుడి ఊపిరితిత్తి పెద్దదిగా ఉంటుంది. ఊపిరితిత్తుల చుట్టూ ఉండే రెండు పొరలను ప్లూరా అంటారు. కుడి ఊపిరితిత్తిలో 3 తమ్మెలు, ఎడమ ఊపిరితిత్తిలో 2 తమ్మెలు ఉంటాయి. రెండు ఊపిరితిత్తుల్లో కలిపి సుమారు 60 కోట్ల వాయుగోణులు ఉంటాయి. వాయుగోణులు ఊపిరితిత్తుల నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణాలు. వాయుగోణుల్లో వాయు మార్పిడి జరుగుతుంది. ఊపిరితిత్తుల్లో శుభ్రపడిన రక్తం, పుపుస సిర ద్వారా ఎడమ కర్ణిక, ఎడమ జఠరికలను చేరి మహాధమని ద్వారా శరీరంలోని అన్ని భాగాలకు సరఫరా అవుతుంది.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. ఆక్సిజన్ ట్యూబ్‌లో కృత్రిమ శ్వాసక్రియకు ఆక్సిజన్ తోపాటు ఏ వాయువును వాడతారు?
   1) నత్రజని 2) హీలియం
   3) ఆర్గాన్
   4) బొగ్గుపులుసు వాయువు
2. వర్చువల్ వాటర్ అంటే?
   1) సముద్రం నుంచి లభించే తాగునీరు
   2) బోరుబావి నుంచి లభించే నీరు
   3) ఒక ఉత్పత్తి తాను ఉత్పత్తిగా మారే ప్రక్రియలో వినియోగించుకునే నీరు
   4) మనిషి లేదా జంతువు శరీరంలో ఉండే నీటి పరిమాణం
3. శాస్త్రీయంగా పులియబెట్టడమంటే?
   1) ఆక్సిజన్‌లో చక్కెరను అసంపూర్ణంగా ఆక్సీకరణం చెందించడం
   2) ఆక్సిజన్ లేకుండా చక్కెరను సంపూర్ణంగా ఆక్సీకరణం చెందించడం
   3) ఆక్సిజన్ లేకుండా చక్కెరను అసంపూర్ణంగా ఆక్సీకరణం చెందించడం
   4) ఆక్సిజన్‌లో చక్కెరను సంపూర్ణంగా ఆక్సీకరణం చెందించడం
4. సిరా రక్తాన్ని ఆక్సిజన్ కోసం ఊపిరితిత్తులకు చేరవేసేది ఏది?
   1) పుపుస సిరలు
   2) పుపుస ధమనులు
   3) కుడి జఠరిక
   4) మహాసిర
5. గాలిలో 78 శాతం ఉండేది?
   1) ఆక్సిజన్
   2) కార్బన్ డై ఆక్సైడ్
   3) కార్బన్ మోనాక్సైడ్
   4) నైట్రోజన్
6. సగటు మనిషి ఊపిరితిత్తుల్లో ఎన్ని లీటర్ల గాలి ఉంటుంది?
   1) 2 లీటర్లు 2) 3 లీటర్లు
   3) 4 లీటర్లు 5) 1 లీటరు

సమాధానాలు

1) 1 2) 3 3) 3 4) 2
5) 4 6) 1.

'హైదరాబాద్ ఆసామీ షక్మి చట్టం' ఎప్పుడు అమల్లోకి వచ్చింది?

వ్యవసాయం, సంబంధిత రంగాల్లో విప్లవాత్మక మార్పులు భూ సంస్కరణల ద్వారానే సాధ్యమవుతాయని కాంగ్రెస్ పార్టీ భావించింది. దీనికి అనుగుణంగా 1919 నుంచి అనేక తీర్మానాలు చేసింది. అందువల్ల స్వాతంత్ర్యం వచ్చాక అధికారంలోకి రాగానే భూ సంస్కరణలు ప్రవేశపెట్టి వ్యవసాయ రంగంలో మార్పులు తెచ్చింది. ఆ రంగ అభివృద్ధికి సహాయపడింది.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ ఎకానమీ

ఎం.ఎస్. భరుచా కమిటీ

హైదరాబాద్ స్టేట్‌లో కౌలు రైతుల, వ్యవసాయ రంగ పరిస్థితులను తెలుసుకోవడానికి రెవెన్యూ శాఖ 1347 ఫసలీ(1937)లో ఎం.ఎస్.భరుచా అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ కౌలుదారుల స్థితిగతులను పరిశీలించి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని సూచించింది. లేని పక్షంలో వ్యవసాయ రంగానికి, దేశానికి ఇబ్బందికరమని హెచ్చరించింది. అవసరమైన మార్పులను సూచిస్తూ కౌలుదారీ చట్టం నమూనాను సూచించింది. ఈ కమిటీ సూచనలకు అనుగుణంగా 1944లో 'హైదరాబాద్ ఆసామీ షక్మి చట్టం' అమల్లోకి వచ్చింది.

ఆసామీ షక్మి చట్టంలోని ముఖ్యాంశాలు:

ఈ చట్టం ప్రకారం.. వరుసగా ఆరేళ్లపాటు భూమిని కౌలుకు తీసుకొని సేద్యం చేసినవారు ఆసామీ షక్మి (రక్షిత కౌలుదార్లు) అవుతారు. చట్ట వ్యతిరేక లెవీ పద్ధతి, సెస్‌లు, పన్నులు, వెట్టి చాకిరిని ఈ చట్టం ద్వారా నిషేధించారు. ఈ చట్టం ద్వారా తీవ్ర దుష్ఫలితాలు తలెత్తాయి. భరుచా కమిటీ (1939) పరిశీలన ప్రారంభించిన కాలం నుంచే భూస్వాములు కౌలుదార్లను వెళ్లగొట్టారు. తమకున్న అధికార బలంతో అధిక కౌలురేట్లను పొందగలిగారు.

ఓ విధంగా ఈ చట్టం నిరుపయోగమైందని చెప్పొచ్చు. 1901–21 మధ్యకాలంలో కౌలుదార్ల సంఖ్య 40 వేల నుంచి 7.62 లక్షలకు పెరగ్గా.. 1931లో వీరి సంఖ్య 4.41 లక్షలకు తగ్గింది. చట్టపరమైన హక్కులను పొందాలనుకున్న జాగీర్దారులు, పెద్ద భూస్వాముల ఆర్థిక, సాంఘిక బలం వల్ల ఈ చట్టం అమల్లోకి రాలేకపోయింది.

రాజకీయ అంశాలు

స్వాతంత్ర్యానంతరం దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో మొదటి దఫా (1947–1970) భూసంస్కరణలు ప్రవేశపెట్టారు. దీనికి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ విధానాలు, తీర్మానాలే ముఖ్య కారణం. 1885లో ఆవిర్భవించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రాంతాల్లోని విద్యావేత్తలతో ప్రారంభమైంది. అప్పుడు పెట్టుబడిదారులు, వ్యాపారులు, మధ్య తరగతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం, సివిల్ సర్వీస్ పరీక్షల నిర్వహణ, కార్పొరేషన్ అధికారాలు, శాసనసభల్లో ప్రాతినిధ్యం తదితర అంశాలపై పోరాడేవారు. 1885–1915 మధ్యకాలంలో దేశంలో పారిశ్రామికీకరణ జరపాలని, స్వదేశీ పరిశ్రమలకు రక్షణ కల్పించాలని, విదేశీ వస్తువులను బహిష్కరించాలని, స్వదేశీ వస్తువుల్నే ఉపయోగించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాలు జరిగాయి.

గాంధీజీ రాజకీయ జీవితం 1915 తర్వాత రైతాంగం పోరాటంతో ప్రారంభమైంది. 1917–18లో బిహార్‌లోని చంపారన్ రైతుపోరాటం, ఖేడా జిల్లా రైతు విముక్తి పోరాటాలు, గ్రామీణ ప్రాంతాల్లోని బీద వర్గాల్లో చైతన్యం తీసుకొచ్చాయి. ఫలితంగా వీరంతా స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వాములయ్యారు. భారతదేశ సమస్యలకు పరిష్కారం న్యాయవాదులు, డాక్టర్లు, ధనిక భూస్వాముల నుంచి రాదని.. ఇది రైతాంగం నుంచే వస్తుందని గాంధీజీ అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర్య సముపార్జనలో గ్రామీణ రైతాంగమే ముఖ్యమైన శక్తిగా ఉండాలని, ఉంటుందని గాంధీజీ భావించారు.

సహాయ నిరాకరణ, పన్నుల నిరాకరణ, శాసనోల్లంఘన మొదలైన ఉద్యమాలు పట్టణ ప్రాంతాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించాయి. ఈ కార్యక్రమాల్లో రైతాంగం చురుగ్గా పాల్గొంది. వ్యవసాయదారుల సమస్యలను జాతీయ సమస్యలుగా అఖిల భారత జాతీయ కాంగ్రెస్ గుర్తించింది. గాంధీజీ అభిప్రాయం ప్రకారం.. స్వాతంత్ర్యం అంటే దేశాన్ని విదేశీ పాలన నుంచి విముక్తి చేయడమే కాదు. భారత పెట్టుబడిదారులు, భూస్వాముల దోపిడీ నుంచి రైతాంగాన్ని విముక్తి చేయటమే. 1919లో అమృత్‌సర్‌లో జరిగిన కాంగ్రెస్ సభలో దున్నేవారికే భూమి యాజమాన్యం కల్పించాలని, రైతులపై భాటకానికి బదులు పన్ను విధించాలని, జమీందారీ ప్రాంతాల్లోని కౌలుదార్లకు యాజమాన్య హక్కులు ఇవ్వాలని తీర్మానం చేశారు.

భూస్వాముల తొలగింపు కాంగ్రెస్ కార్యక్రమంలో ప్రధాన పాత్ర వహించాలని జవహర్‌లాల్ నెహ్రూ కోరుకున్నారు. భారతదేశ భవిష్యత్తు రైతాంగం మీదే ఆధారపడి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. 1929 మే నెలలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశం జరిగింది. దేశ ప్రజల దారిద్ర్యాన్ని తొలగించడానికి, దేశ ఆర్థిక, సామాజిక నిర్మాణంలోని అసమానతలను రూపుమాపడానికి విప్లవాత్మక మార్పులు అవసరమని ఈ సమావేశంలో తీర్మానించారు. ఇందుకు అనుగుణంగా 1931లో కరాచీలో జరిగిన కాంగ్రెస్ సభ జమీందారీ వ్యవస్థ రద్దు చేయాలని తీర్మానించింది. 1931లో లక్నో, ఫైజాపూర్‌లో ఈ అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ వ్యవసాయ పథకాన్ని రూపొందించింది.

1936 ఎన్నికల మ్యానిఫెస్టోలో భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిచ్చారు. ఎన్నికల తర్వాత వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఆ పార్టీ ఏర్పాటు చేసిన ప్రభుత్వాలు.. బిహార్‌లో కౌలు భాటకాన్ని తగ్గించడం, ఉత్తరప్రదేశ్‌లో కౌలు భాటకాలు, పాత బాకీలపై, రుణాలపై మారిటోరియం విధించడం, మధ్యప్రదేశ్‌లో కౌలుదారులకు రక్షణ కల్పించడం వరకే పరిమితమయ్యాయి. 1946 ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా మధ్యవర్తులను తొలగిస్తామని తెలిపారు. మధ్యవర్తుల హక్కులను తొలగిస్తున్నందువల్ల వారికి సరైన పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. స్వాతంత్ర్యం తర్వాత జైపూర్ కాంగ్రెస్ మహాసభలో జె.సి.కుమారప్ప అధ్యక్షతన వ్యవసాయ సంస్కరణల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సూచనల ఆధారంగా వివిధ రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు వివిధ రకాల భూ సంస్కరణల చట్టాలు తీసుకొచ్చాయి.

హైదరాబాద్ ప్రాంతంలో స్వాతంత్ర్యానికి పూర్వం ప్రజలకు ఎటువంటి పౌరహక్కులు ఉండేవికావు. నిజాం ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని గుర్తించపోవడమే గాక, 1946 వరకు నిషేధించింది. అందువల్ల ఈ ప్రాంతంలోని కాంగ్రెస్ వాదులంతా సంఘటితం కాలేకపోయారు. దీనికి ప్రత్యామ్నాయంగా ఆర్యసమాజ్, ఆంధ్ర జనసంఘం మొదలైన సంఘాలు తెలంగాణ ప్రజల్లో చైతన్యం తీసుకుని రావడానికి ప్రయత్నించాయి. తెలంగాణ ప్రాంతంలో 1948కు ముందు కాంగ్రెస్ ప్రభావం తక్కువగా ఉన్నప్పటికీ అధికారంలో వచ్చాక భూ సంస్కరణ చట్టాల రూపకల్పన, అమలు చేయడంలో ఆ పార్టీ ప్రధానపాత్ర పోషించింది. వ్యవసాయం, సంబంధిత రంగాల్లో విప్లవాత్మక మార్పులు భూ సంస్కరణల ద్వారానే సాధ్యమవుతాయని 1919 నుంచి కాంగ్రెస్ అనేక తీర్మానాలు చేసింది. అందువల్ల స్వాతంత్ర్యం వచ్చాక అధికారంలోకి రాగానే భూ సంస్కరణలు ప్రవేశపెట్టి వ్యవసాయ రంగంలో మార్పులు తెచ్చి, ఆ రంగ అభివృద్ధికి సహాయపడింది.

కౌలు చెల్లింపులు - కౌలు రేట్లు

హైదరాబాద్ ప్రాంతంలో కౌలు చెల్లింపుల విధానం మూడు రకాలుగా ఉండేది.

1. బెతాయి లేదా పంటలో భాగం (క్రాప్ షేరింగ్): పంటలో కొంత భాగం ధాన్యాన్ని కౌలుగా చెల్లించేవారు. ఇది పంటలో 20 శాతం నుంచి 40 శాతం వరకు ఉండేది.

2. గల్లామక్తా: ఉత్పత్తితో సంబంధం లేకుండా, పండించిన పంటలో స్థిరమైన భాగం చెల్లించే పద్ధతి లేదా ఉత్పత్తితో సంబంధం లేకుండా ఒక ఎకరానికి కనీస మొత్తంగా ధాన్యరూపంలో చెల్లించే స్థిరమైన కౌలు. కొన్ని సందర్భాల్లో ఈ కౌలు పరిమాణం 2/3 వంతు ఉండేది.

3. ద్రవ్య రూప కౌలు/ నగదు రూప కౌలు: ఒక ఎకరానికి నగదు రూపంలో చెల్లించే స్థిరమైన కౌలు. ఈ కౌలు రేట్లు నికర ఉత్పత్తిలో 2/3 వంతు కంటే ఎక్కువగా ఉండేవని, నగదు రూప కౌలు భూమి అసెస్‌మెంట్ కంటే 5 నుంచి 12 రెట్లు అధికంగా ఉండేదని భరూచా కమిటీ నివేదిక తెలిపింది. ఇదిగాక భూమిని కౌలుకు తీసుకునే ముందు రెన్యువల్ కోసం అనేక నజరానాలు చెల్లించాల్సి వచ్చేది.

భూ యాజమాన్య కేంద్రీకరణ

స్వాతంత్ర్యానికి పూర్వం తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల్లో భూకేంద్రీకరణ చాలా అధికంగా ఉండేది. జమీందారీ, జాగీర్దారీ, ఇనాందారీ విధానాలే కాకుండా వడ్డీ వ్యాపారం వల్ల భూ యాజమాన్యం వ్యవసాయదారుల నుంచి వ్యవసాయం చేయని, చేయలేని వర్గాల చేతుల్లోకి పోయింది. దీని వల్ల పెద్ద కమతాల వ్యవసాయం ఎక్కువగా కౌలుదార్లు చేసేవారు. వారికి సరైన ప్రోత్సాహం లేకపోవడం వల్ల ఉత్పత్తి పెరగలేదు. తెలంగాణలోని నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాల్లో 500 ఎకరాలకు పైగా భూమి ఉన్న పట్టాదారుల(భూస్వాములు) సంఖ్య 550. వీరి యాజమాన్యంలో.. మొత్తం సాగుబడిలో ఉన్న భూమిలో 60 నుంచి 70 శాతం వరకు ఉండేదని 1950–51లోని పరిపాలనా నివేదిక ద్వారా తెలుస్తోంది. మేజర్ ఇనాం భూములు కూడా కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతమై ఉండేవి. భూకేంద్రీకరణ వల్ల ఏర్పడే సమస్యలను పరిష్కరించడానికి భూ గరిష్ట పరిమితి చట్టం ఆవశ్యకత ఏర్పడింది. ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు డి.ఆర్.గాడ్గిల్ భూకమతాల గరిష్ట పరిమితిని సమర్థించారు.

రైతాంగ ఉద్యమాలు

హైదరాబాద్ రాష్ట్రంలో, ప్రత్యేకించి తెలంగాణ రైతాంగం ఫ్యూడల్ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసింది. ఈ ప్రాంతంలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలను నిషేధించారు. అందువల్ల ఈ పార్టీలు రైతు లేదా వ్యవసాయ కార్మిక సంఘాలను ప్రారంభించ లేకపోయాయి. కానీ రైతాంగం ఫ్యూడల్ భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించింది. 1920లో విస్నూరు దేశ్‌ముఖ్‌కు వ్యతిరేకంగా షేక్ బందగీ అనే ముస్లిం రైతు పోరాటం చేశాడు.

1921లో తెలుగు భాషాభిమానులు భాషాభివృద్ధి కోసం, గ్రంథాలయ స్థాపన కోసం 'ఆంధ్ర జనసంఘం' ప్రారంభించారు. 1928లో ఇది ఆంధ్ర మహాసభగా మారింది. పరిపాలనా యంత్రాంగంలో కొన్ని సంస్కరణలు చేపట్టాలని, పౌర హక్కులు కల్పించాలని, జాగీర్ రైతుల సమస్యలను పరిష్కరించాలని, పన్నులను తగ్గించాలని, వెట్టిచాకిరి రద్దు చేయాలని ఆంధ్ర మహాసభ తీర్మానాలు చేసింది. వెట్టిచాకిరి, వ్యాపారస్థుల సంఘం అనే రెండు కరపత్రాలు ప్రచురితమయ్యాయి. క్రమంగా 1940 నుంచి వామపక్ష వాదుల సంఖ్య పెరిగింది. 1945లో ఖమ్మంలో జరిగిన మహాసభలో జాగీర్దార్లు, దేశ్‌ముఖ్‌లు, నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతాంగ సాయుధ పోరాటం చేయాలని తీర్మానించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కొనసాగిన సాయుధ పోరాటంలో రజాకార్లు, నిజాం పోలీసుల సాయుధ దాడులను తిప్పికొట్టడానికి పదివేల మందితో గ్రామదళాన్ని, రెండు వేల మంది గెరిల్లా సభ్యులతో శక్తిమంతమైన సాయుధ బలగాన్ని కమ్యూనిస్టులు నిర్మించుకోగలిగారు.

సుమారు 3000 గ్రామాల్లో 16,000 చదరపు మైళ్ల వైశాల్యంలో గ్రామసభలను ఏర్పాటు చేసి నిజాంకు విశ్వాసపాత్రులైన జాగీర్దారులు, దేశ్‌ముఖ్‌లను గ్రామాల నుంచి వెళ్లగొట్టారు. గ్రామ కమిటీల ద్వారా 10 లక్షల ఎకరాల భూమిని పునఃపంపిణీ చేశారు. వెట్టిచాకిరీ, వడ్డీ వ్యాపారం(నాగుల పద్ధతి), ఇతర నిర్బంధ వసూళ్లు, నిర్బంధ లెవీ మొదలైన వాటిని రద్దు చేయటంతోపాటు బంజర భూములను పునఃపంపిణీ చేశారు. వ్యవసాయ కార్మికుల వేతనాలు పెంచారు. ఈ ప్రాంతంలో సుమారు 12 నుంచి 18 నెలల వరకు గ్రామపాలన మొత్తం రైతు కమిటీల ఆధ్వర్యంలో సాగింది. ఈ పోరాటంలో నాలుగు వేల మంది కమ్యూనిస్టులు హత్యకు గురయ్యారు. పదివేల మంది బందీలయ్యారు. 1945 నుంచి భారత సైన్యం ఈ సంస్థానంలోకి ప్రవేశించే వరకు నిజాం, రజాకార్లు, దేశ్‌ముఖ్‌లపై ఉన్న ద్వేషంతో గ్రామీణ ప్రజలు సాయుధ పోరాటానికి మద్దతు పలికారు. పోలీసు చర్య తర్వాత సాయుధ పోరాటం అవసరం లేదని కాంగ్రెస్ భావించింది. కమ్యూనిస్టుల ప్రభావాన్ని తగ్గించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించింది. భూ సంస్కరణల చట్టాలను ప్రవేశపెట్టి రైతాంగ పోరాటాలను అణగదొక్కింది. తెలంగాణ ప్రాంతంలోని రైతాంగ పోరాటాల ఫలితంగా అతి స్వల్పకాలంలోనే హైదరాబాద్ రాష్ట్రంలో విప్లవాత్మక భూ సంస్కరణ చట్టాలు అమలయ్యాయి. తెలంగాణ ప్రాంతంలో భూ సంస్కరణల చట్టాలను తీసుకొని రావడానికి రైతాంగ పోరాటాలే కారణం. నిజాంకు వ్యతిరేకంగా ఆదిలాబాద్ కోలామ్ – గోండు ఆదివాసీ గిరిజనులు కొమురం భీమ్ నాయకత్వంలో పోరాటం చేశారు. 1941లో వీరి ఆధ్వర్యంలోనే 'భాభిజరీ (జోడేఘాట్) పోరాటం' జరిగింది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 339 ప్రకారం రాష్ట్రపతి గిరిజనుల సంక్షేమాన్ని పరిశీలిస్తారు. ఇందు కోసం ఐదేళ్లకు ఒకసారి తగిన చర్యలు తీసుకుంటారు. ఆర్టికల్ 342 ప్రకారం గిరిజనులను షెడ్యూల్డ్ ట్రైబ్ (ఎస్టీ)గా పేర్కొని వీరికి కొన్ని ప్రత్యేక అవకాశాలు కల్పించారు.

Bridge is used in which layer?

ISO/OSI MODEL IN COMMUNICATION NETWORKS

In the late 1970s, two projects began independently, with the same goal: to define a unifying standard for the architecture of networking systems. One was administered by the International Organization for Standardization (ISO), while the other was undertaken by the International Telegraph and Telephone Consultative Committee (CCITT). These two international standards bodies each developed a document that defined similar networking models. In 1983, these two documents were merged to form a standard called The Basic Reference Model for Open Systems Interconnection. The concept of a seven-layer model was provided by the work of Charles Bachman at Honeywell Information Services

The ISO-OSI model consists of seven layer architecture. It defines seven layers or levels in a complete communication system.

Layer 7	Application
Layer 6	Presentation
Layer 5	Session
Layer 4	Transport
Layer 3	Network
Layer 2	Data Link
Layer 1	Physical

Layer 1: The Physical Layer

The bottom most layer of the OSI model is the physical layer. It addresses the physical characteristics of the network i.e., it activates, maintain and deactivate the physical connection. Voltages and data rates needed for transmission. In this layer data will be in the form of electronic signals called bit stream (0 and 1). Devices used in this layer are Repeater and Hub.

BANK EXAMS
COMPUTER AWARENESS

Layer 2: Data Link Layer

Data Link Layer is the second layer in the OSI model. In data link layer data is transformed in the form of frames. In this layer devices like Switch and Bridge are used.

IEEE 802 divides the data link layer into two sub layers:

1) Media Access Control (MAC) layer:
It contains the address of each device on a network which is assigned to the device during its manufacturing.

2) Logical Link Control (LLC) layer:
In this layer the redundant data and error data can be detected using cyclic redundancy check.

Layer 3: The Network Layer

This layer provides the functional & procedural means of transferring variable length data sequences (called datagram's) from one node to another connected to the same network. In this layer router is used to connect devices of different networks. It routes the signal through different channels to the other end. It acts as a network controller. It decides by which route data should take. It divides the outgoing messages into packets and to assemble incoming packets into messages for higher levels.

Layer 4: Transport Layer

The main purpose of transport layer is to ensure that packets are moved over the network without errors and data loss. It decides if data transmission should be on parallel path or single path. Functions such as multiplexing, segmenting or splitting on the data done by layer four that is transport layer. Transport layer breaks the message (data) into small units so that they are handled more efficiently by the network layer.

Layer 5: The Session Layer

Session layer manages and synchronize the conversation between two different applications. Transfer of data from one destination to another session layer streams of data are marked and are resynchronized properly, so that the ends of the messages are not cut prematurely and data loss is avoided. In session layer during large file transfers it maintains check points.

Layer 6: The presentation Layer

Presentation layer takes concern that the data is sent in such a way that the receiver will recognize the information (data) and will be able to use the data. Data encryption, decryption, compression and decompression is done in the presentation layer.

Layer 7: Application Layer

It is the top layer. Manipulation of data (information) in various ways is done in this layer. Transferring of files disturbing the results to the user is also done in this layer. Mail services, directory services, network resource etc are services provided by application layer.

PREVIOUS QUESTIONS ON ISO/OSI MODEL

1. In which layer data will be in the form of bit stream
a) Physical layer
b) Data link layer
c) Application layer
d) Network layer
e) Session layer
2. Data encryption and decryption is done in which layer
a) Network layer
b) Physical layer
c) Transport layer
d) Presentation layer
e) None of these
3. OSI Stands for
a) Open Source Interconnect
b) Open System Interconnect
c) Open Systems Interconnection
d) Open Sources Interconnected
e) None of these
4. ISO stands for
a) International Standardization Organization
b) International Standard Organization
c) International Standard for Organization
d) International Organization for Standardization
e) None of These
5. MAC layer is a sub layer of ______layer
a) Physical layer
b) Data link layer
c) Application layer
d) Network layer
e) Session layer
6. Repeater is used in which layer
a) Network layer
b) Physical layer
c) Transport layer
d) Presentation layer
e) None of these
7. Router is used in which layer
a) Physical layer
b) Data link layer
c) Application layer
d) Network layer
e) None of these
8. Cyclic Redundancy Check is done in which layer
a) Network layer
b) Physical layer
c) Transport layer
d) Presentation layer
e) LLC Layer
9. Check points are maintained ___ layer
a) Physical layer
b) Data link layer
c) Application layer
d) Network layer
e) Session layer
10. IPX stands for __________
a) Internet Packet Exchange
b) Internet Protocol Exchange
c) Internetwork Packet Exchange
d) Intranet Protocol Exchange
e) None of these
11. Which protocol is considered as connectionless protocol?
a) SMTP b) FTP c) TCP
d) UDP e) IP
12. IP protocol is used in which layer
a) Physical layer
b) Data link layer
c) Application layer
d) Network layer
e) None of these
13. Bridge is used in which layer
a) Session layer
b) Physical layer
c) Application layer
d) Network layer
e) Data link layer
14. The concept of OSI seven layers was proposed by_________
a) Charles Babbage
b) Von Neumann c) Lovelace
d) Hopper e) Charles Bachman
15. LLC stands for
a) Logic Layer Control
b) Logical Control Layer
c) Logic Link Control Layer
d) Logic Links Centre Layer
e) None of These

Answers:

1) a; 2) d; 3) c; 4) d; 5) b; 6) b; 7) d; 8) e; 9) e; 10) c; 11) d; 12) d; 13) e; 14) e; 15) c.

Model Questions on Computer Networks

1. The Internet began with the development of
a) USENET b) ARPANET
c) Ethernet d) Intranet
e) None of these
2. A global network made up of thousands of privately owned computers and networks is called the:
a) World Wide Web
b) Internet
c) Specialized search engine
d) Internet2 e) None of these
3. A peer-to-peer LAN is an appropriate network architecture for__
a) The Internet
b) Home network
c) Network requiring a server with shared resources
d) wide area network
e) None of these
4. What is a serial port that adds a direct connection to a network?
a) FireWire b) NIC
c) USB d) Server
e) None of these
5. The________ runs the front-end applications software in a network.
a) Client
b) Database
c) Server d) USB
e) None of these
6. This device is used to connect your computer with a telephone line, so that can access information from other servers and ordinary users too, said device is called ___________
a) Modem b) Set Top Box
c) LAN Card
d) UPS e) None of these
7. Device on one network can communicate with devices on another network via
a) File Server b) Utility Server
c) Printer Server
d) Gateway e) None of these
8. Which of the following will connect you to the Internet?
a) An commercial online service
b) An internet service provider
c) A network connection
d) All of the above
e) None of these
9. The word FTP stands for______
a) File Translate Protocol
b) File Transits Protocol
c) File Typing Protocol
d) File Transfer Protocol
e) None of these

Answers:

1) b; 2) b; 3) b; 4) b; 5) a; 6) a; 7) d; 8) b; 9) d;